



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం

: fb.com/vaartha Digital

Published from Srikakulam ,Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem

19-11-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 288 పేజీలు: 16 వెల: 6.50







19-11pg2exHMNWJQEPCK.qxd:19-11pg2exHMNWJQEPCK.qxd 1/1/02 7:19 AM Page 1





మావోయిస్టుల నుంచి స్వాధీనం చేసుకున్న ఆయుధాలను చూపుతున్న పోలీసులు

# నిఘా పెట్టి మట్టుపెట్టాం

**రంపచోడవరం నవంబర్ 18 ప్రభాతవార్త:** పటిష్టంగా రాష్ట్రంలో పోలీస్ నిఘా తో ఉక్కిరిబిక్కిరి అయిన మావోలు షెల్టర్ తీసుకునేందుకు ఆంధ్ర వైపు వచ్చినట్టు పోలీసులకు పక్కా సమాచారం ఉన్నట్లు ఇంటెలిజెంట్ ఐజి మహేష్ చంద్రలడ్డ తెలిపారు. మంగళవారం ఉదయం రంపచోడవరంలో మంగళవారం రాష్ట్ర ఇంటెలిజెంట్ డీజీ మహేష్ చంద్రలడ్డ విలేకరులతో మాట్లాడారు. గత రెండు నెలలుగా నిఘా పెంచి మావోల కదలికలను నిశితంగా గమనిస్తున్నట్లు వెల్లడించారు. మావోలు పట్టణాలలో షెల్టర్ తీసుకునేందుకు ప్రయత్నించారని అన్నారు. గత రెండు రోజులుగా అందుతున్న పక్కా సమాచారంతో అల్లూరి జిల్లా పోలీసులు మారేడుమిల్లి అటవీ ప్రాంతాన్ని జల్లెడ పట్టడం మొదలుపెట్టారని అన్నారు. మంగళవారం ఉదయం 6 నుండి 7 గంటల మధ్యలో మావోలు ఎదురుపడ్డారని ఎన్కౌంటర్లో ఆరుగురు మృత్యువాత పడ్డారని అన్నారు. మృతుల్లో మావోయిస్టు అగ్రనేత సెంట్రల్ కమిటీ కమాండర్ హిడ్మా అతని భార్య రాజే, మరో నలుగురు మావోయిస్టులు చనిపోయినట్లు తెలిపారు. పదిహేను మంది మావోయిస్టులు తప్పించుకున్నట్లు తెలిపారు. తమకు లభించిన సమాచారంతో విజయవాడ కాకినాడ లో భారీ సంఖ్యలో మావోయిస్టులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.

# నిందితుల పోలీసు కస్టడీకి అనుమతి

>>కోవచ్చని తెలిపింది. గతంలో వారం రోజుల పాటు నిందితులను ఎక్సైజ్ అధికారులు విచారించారు. మరిన్ని కీలక విషయాలు రాబట్టేందుకు నిందితులను విచారించనున్నారు. ప్రస్తుతం నిందితుడు జనార్ధన్ రావు నెల్లూరు కేంద్రకారాగారం, జగన్మోహన్ రావు విజయవాడ జిల్లా జైల్లో జ్యుడీషియల్ రిమాండ్ లో ఉన్నారు.

# మావోయిస్టు అగ్రనేత హిడ్మా హతం

>> ఆక్టోపస్ బలగాలు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో మొత్తం 57 మంది మావోయిస్టులను అరెస్టు చేశారు. అరెస్టయిన మావోయిస్టులందరూ ఛత్తీస్‌గఢ్‌కు చెందినవారుగా, హిడ్మా అనుచరులుగా పోలీసులు గుర్తించారు. అరెస్ట్ అయిన వారిలో 12 మంది మహిళలు కూడా ఉన్నారు. నలుగురు కీలక నేతలు ఉన్నట్లు సమాచారం. స్థానిక పోలీసుల సహాయంతో ఆక్టోపస్ బలగాలు మావోయిస్టులను అరెస్ట్ చేసింది. అరెస్టయిన మావోయిస్టులు కానూరు పరిసర ప్రాంతాల్లో నాలుగు చోట్ల డంప్‌లు (ఆయుధాలు, పేలుడు పదార్థాలు దాచిన స్థావరాలు) ఏర్పాటు చేసినట్లు పోలీసులకు సమాచారం అందింది. ప్రస్తుతం ఈ డంప్‌లను స్వాధీనం చేసుకునేందుకు పోలీసులు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.

అపార్ట్‌మెంట్లో తనిఖీలు..

కృష్ణా జిల్లా పెనమలూరు, ఎన్టీఆర్ జిల్లా విజయవాడ నగరంలో ఆయుధాల కలకలం రేగింది. ఈ ప్రాంతంలోని ఒక భవనంలో ఆయుధాలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.

**ఇంటలిజెన్స్-ఆక్టోపస్ బృందాల జాయింట్ ఆపరేషన్ : ఎస్పీ విద్యాసాగర నాయుడు**

విజయవాడ,ఆటోనగర్‌లో మావోయిస్టులు ఉన్నారన్న సమాచారంతో ఇంటలిజెన్స్, ఆక్టోపస్ బృందాలు జాయింట్ ఆపరేషన్ చేపట్టినట్లు కృష్ణాజిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు తెలిపారు. ఖచ్చితమైన సమాచారంతో సోదాలు చేశామన్నారు. విజయవాడతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా పలు చోట్ల సోదాలు నిర్వహించామన్నారు,మావోయిస్టులకు సంబంధించి 5 జిల్లాల్లో ఆపరేషన్ జరుగుతోందని చెప్పారు.'ఆటోనగర్ లోని కానూరులో మావోయిస్టులు షెల్టర్ తీసుకున్నట్లు సమాచారం వచ్చింది. వారందర్నీ అదుపులోకి తీసుకున్నాం. పట్టుబడిన వారిలో ఎక్కువ మంది ఛత్తీస్‌గఢ్‌కు చెందినవాళ్లున్నారు. మావోయిస్టు సెంట్రల్ కమిటీ సెక్రటరీ తిప్పిరి తిరుపతి బృందాన్ని పట్టుకున్నాం. పట్టుబడిన మావోయిస్టులకు సంబంధించిన సమాచారం రేపు వెల్లడిస్తాం'అని అన్నారు.

**ఏపీ పోలీసు మావోయిస్టులకు గట్టి షాక్:** ఏపీ పోలీసు మావోయిస్టులకు గట్టి షాక్ ఇచ్చింది. ఇప్పటి వరకు విజయవాడలో 28, కాకినాడలో 2, ఏలూరులో 15 మందిని మిగతా ప్రాంతాల్లో మరికొంతమందితో కలుపుకుని మొత్తం రాష్ట్రంలో 57 మందికి పైగా మావోయిస్టులను అరెస్టు చేశారు. అలానే రాష్ట్రవ్యాప్తంగా మావోయిస్టు డంప్‌ల కోసం గాలింపు కొనసాగుతుంది. హిడ్మా డైరీ ఆధారంగా రాష్ట్రవ్యాప్తంగా పోలీసులు సోదాలు నిర్వహిస్తున్నారు. సోదాలు జరిపిన బలగాలు సుమారు 28 మందిని అదుపులోకి తీసుకుని ప్రశ్నించేందుకు రహస్య ప్రాంతాలకు తరలించారు. ఇంక ప్రత్యేక వాహనంలో పేలుడు పదార్థాలు, తుపాకులు పోలీసులు తరలించారు. మొత్తం భవనాన్ని కొత్త ఆటోనగర్ ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకుని విస్తృతంగా తనిఖీలు జరుపుతున్నారు. భద్రతా బలగాలు అదుపులోకి తీసుకున్న మావోయిస్టుల్లో 21 మంది మహిళలు, మరో ఏడుగురు కీలక హోదాల్లోని వ్యక్తులున్నట్లు పోలీసులు తెలిపారు. సానుభూతిపరులు, మిలీషియా సభ్యులను విజయవాడతోపాటు ఇతర ప్రాంతాల్లో రెక్కీ నిర్వహించేందుకు తమవెంట తీసుకొచ్చి ఉంటారని అనుమానిస్తున్నారు. నాలుగు చోట్ల డంప్‌లు ఏర్పాటు చేసినట్లు పోలీసులకు అందిన సమాచారంతో వాటి ఆచూకీ కోసం గాలిస్తున్నారు.

**ఊరు మారినా తప్పని హిడ్మా తప్పని మృతి:** పోలీసులు అత్యంత అవసరమైన క్రిమినల్,మావోయిస్టు హిడ్మా మృతి అనుష్య పరిణామం,మావోయిస్టు ఉద్యమంలో కీలకం వ్యవహరిస్తూ వచ్చినవాడ్మా. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని దక్షిణ సుక్మాలోని పూర్వర్తి గ్రామంలో హిడ్మా జన్మించాడు. 10వ తరగతి పూర్తి చేసిన తర్వాత, మావోయిస్టు పార్టీలో చేరాడు. సైనిక ఆపరేషన్, గెరిల్లా యుద్ధతంత్రంలో ప్రధాన వ్యూహకర్తగామారాడు. పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ బెటాలియన్ నంబర్ 1 యొక్క ఏరియా కమాండర్ గా ఎదిగాడు. సుక్మా, దంతేవాడ, బీజాపూర్ ప్రాంతాల్లో పనిచేసే దిశ (మావోయిస్ట్) దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీలో క్రియాశీల సభ్యుడిగా వ్యవహరించాడు. 2017లో సుక్మా దాడితో పాటు 2021లో సీఆర్పీఎఫ్ జవాన్లపై దాడిలో ప్రధాన నిందితుడు హిడ్మా. దాదాపు ఇరవై ఆరు వేర్వేరు దాడులకు హిడ్మా బాధ్యుడని పోలీసుల సమాచారం.



మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబుకు స్వాగతం పలుకుతున్న స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

# ముఖ్యమంత్రికి ఘన స్వాగతం

**పుట్టపర్తి, నవంబరు 18, ప్రభాతవార్త:** భగవాన్ సత్యసాయి బాబా శతాబ్ది ఉత్సవాలలో పాల్గొనేందుకు విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్య, ఐటి, శాఖల మంత్రి నారాలోకేష్ లకు మంత్రులు, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. గన్నవరం విమానాశ్రయం నుండి ప్రత్యేక హెలీకాప్టర్‌లో బయలుదేరి సాయంత్రం 5:20 గంటలకు శ్రీసత్యసాయి విమానాశ్రయంకు చేరుకున్నారు. అక్కడ మంత్రులు రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, మంత్రి సవితమ్మ, ఎంపి బి.కె.పార్థసారథి, ఎమ్మెల్యేలు పల్లె సింధూర రెడ్డి, కందికుంట వెంకటప్రసాద్, ఎం.ఎస్.రాజు, దగ్గుపాటి ప్రసాద్, బండారు శ్రావణి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, బిజెపి సీనియర్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, ధర్మవరం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్, ఆర్‌టిసి ఛైర్మన్ పూలనాగరాజు, చీఫ్ సెక్రెటరీ విజయానంద్, జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, జిల్లా ఎస్‌పి సతీష్‌కుమార్, జెసి మౌర్య భరద్వాజ్ తదితర ప్రముఖులు వారికి ఘన స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏయిర్‌పోర్ట్ సమీపంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరంలో బస చేయడం జరిగింది.

# ఎపిని కేన్సర్ రహితం చేస్తాం

>>పాటు ప్రజాప్రతినిధులను కూడా భాగస్వాములను చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఎన్‌సీడీ 3.0 సర్వేలో ఆరోగ్యశాఖ 225 ప్రశ్నలు అడిగింది. అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాబట్టడం అనేది ఇబ్బందిగా మారింది. 4.0 సర్వేలో ప్రశ్నలను 28కి తగ్గించారు. 18 ఏళ్ల పైబడిన 4.10 కోట్ల మంది ఉన్నారు. వారి నుంచి ఈ ప్రశ్నలకు సమాధానాలు రాబడతారు. పురుషుల్లో నోటి క్యాన్సర్, మహిళల్లో రొమ్ము, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ లక్షణాలు ఉన్నవారి వివరాలు సేకరిస్తారు. ప్రాథమిక స్థాయిలో సర్వేతో ఓ అంచనాకు వచ్చిన తరువాత వైద్యుల సమక్షంలో మరోసారి పరీక్షి స్తారు. అనుమానిత కేసులని తేలితే వారిని బోధన ఆసుపత్రుల్లోని ప్రివెంటివ్ ఆంకాలజీ విభాగాలకు పంపిస్తామన్నారు. ఎన్‌సీడీ 4.0 సర్వేలో ఇప్పటి వరకు అనుమానిత నోటి క్యాన్సర్ కేసులు 31,391 గుర్తిస్తే, గర్భాశయ ముఖద్వార కేసులు 20,298, రొమ్ము క్యాన్సర్ కేసులు 11,694 గుర్తించారు. వీరిని నిపుణుల సమక్షంలో మరోసారి పరీక్షి ంచి 125 గర్భాశయ ముఖద్వార, 170 రొమ్ము, 137 నోటి క్యాన్సర్ అనుమానిత కేసులను ప్రివెంటివ్ ఆంకాలజీ యూనిట్లకు రిఫర్ చేశారు. ఆయా కేసుల్లో ఇప్పటి వరకు యూనిట్లకు వెళ్లి పరీక్షి ంచుకున్నది 32 కేసులే. క్యాన్సర్ లక్షణాలు ఉన్నా కొందరు పరీక్షలకు వెనకాడడంతో క్షేత్రస్థాయి వాస్తవ చిత్రం మాత్రం వెలుగులోకి రావట్లేదు. అవగాహన కల్పిస్తే పరిస్థితిలో మార్పు రావచ్చు. ఎన్‌సీడీ 3.0 సర్వేలో క్యాన్సర్ పీడితుల స్క్రీనింగ్‌లో 225 ప్రశ్నలు అడిగేవారు. వీటికి సమాధానాలు రాబట్టడం సాధ్యం కాక ఆ సర్వేలో స్పష్టమైన ఫలితాలు రాలేదు. దాంతో 4.0 సర్వేలో ప్రశ్నలను 28కి కుదించారు. క్షేత్రస్థాయిలో మరింత అవగాహన కల్పించేందుకు సీహెచ్‌వోలు, ఏఎన్‌ఎంలు, మెప్మా రిసోర్స్ పర్సన్లు, సెర్ప్ విలేజ్ ఆర్గనైజింగ్ అసిస్టెంట్లనూ భాగస్వాములను చేశారు. శాఖల మధ్య సమన్వయం, కచ్చితమైన సమాచార సేకరణ, అవగాహన కార్యక్రమాలు, పర్యవేక్షణ, వైద్య పరీక్షలతో బాధితులను గుర్తించి ప్రివెంటివ్ ఆంకాలజీ యూనిట్లలో చేర్పించడం లాంటి లక్ష్యాలను వైద్యారోగ్య కుటుంబ సంక్షేమ శాఖ నిర్దేశించుకుంది. ఇవి సాకారమైతే లక్ష్యాలు చేరుకునే వీలుంది.

# తిరుమల 'వైకుంఠద్వారం' ఆన్‌లైన్

>> నేరుగా తిరుమలకు వచ్చినా సామాన్యభక్తులను యధావిధిగా సర్వదర్శనంలో అనుమతిస్తారు. డిసెంబర్ 30,31,జనవరి 1తేదీల్లో మూడురోజులు ఆన్‌లైన్‌లో సర్వదర్శనం టోకెన్లు తప్ప మిగిలిన అన్ని దర్శనాలు రద్దుచేశారు. వివిఐపిలు, విఐపిలు స్వయంగా వస్తేనే వారికి వైకుంఠద్వార దర్శనాలు కల్పిస్తారు. జనవరి 2వతేదీ నుండి 8వరకు ఆన్‌లైన్‌లో 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశదర్శనాల టిక్కెట్లురోజుకు 15వేలు, శ్రీవాణి ట్రస్ట్ దర్శనాలు రోజుకు వెయ్యిలెక్కన ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. గత ఏడాది వరకు సామాన్యభక్తుల కోసం ఆఫ్‌లైన్‌లో అమలైన టోకెన్ల విధానం పూర్తిగా రద్దుచేశారు. ఈ ఏడాది డిసెంబర్ 30,31తేదీల్లో వైకుంఠ ఏకాదశి, ద్వాదశి దర్శనాలతోబాటు అదనంగా మరో ఎనిమిదిరోజులవైకుంఠ ద్వార దర్శనాల విధానంపై మంగళవారం తిరుమల అన్నమయ్యభవనంలో టిటిడి ధర్మకర్తలమండలి అత్యవసర సమావేశమైంది. టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ కీలక సమావేశంలో టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి,సివిఎస్‌ఒ కెవి మురళీకృష్ణ, ఆలయ డిప్యూటీ ఇఒ ఎం.లోకనాథం, వింగ్ విఎస్‌ఒ ఎన్టీవిరామ్‌కుమార్, బోర్డు సభ్యులు భానుప్రకాశ్‌రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, నర్సిరెడ్డి, పనబాకలక్ష్మి, శాంతారామ్, జాస్తిపూర్ణసాంబశివరావు, సదాశివరావు, ఎంఎస్ రాజు,సిపిఆర్‌ఒ డాక్టర్ తలారి రవి,పిఆర్‌ఒ నీలిమ తదితరులు పాల్గొన్నారు.

**గతంకంటే భిన్నంగా:** 2020వ సంవత్సరం వరకు తిరుమల ఆలయంలో వైకుంఠద్వార దర్శనం ఏకాదశి,ద్వాదశి ఘడియల్లోమాత్రమే 48గంటలు పాటు ద్వారాలు తెరచి భక్తులను అనుమతించేవారు. ఆ తరువాత సామాన్యభక్తుల నుండి వచ్చిన వినతులు, వైష్ణవాలయం శ్రీరంగంలో అమలవుతున్న పదిరోజుల వైకుంఠ ద్వార దర్శనాలను అప్పటి వైసిపి బోర్డు అమలుచేసింది. అయితే ఆన్‌లైన్‌తోబాటు ఆఫ్‌లైన్‌లో తిరుపతిలో పదికౌంటర్లలో ఉచిత సర్వదర్శన టోకెన్లు జారీచేసి అనుమతించేవారు. ఈ ఏడాది జనవరిలో జరిగిన విషాద ఘటనలతో టోకెన్లకోసం వచ్చి ఆరుగురు ప్రాణాలు కోల్పోవడం, యాభైమందివరకు క్షతగాత్రులయ్యారు. ఈ ఘటనతో టిటిడి ప్రస్తుత బోర్డు కొన్ని మార్పులు చేపట్టింది. గత ఏడాది వరకు పదిరోజుల వైకుంఠద్వార దర్శనాల్లో అమలైన ఆఫ్‌లైన్‌ను పూర్తిగా రద్దుచేశారు. ఆ స్థానంలో ఆన్‌లైన్‌లో ఈ డిప్ విధానం అందూబాటులోకి తీసుకువచ్చారు. మంగళవారం జరిగిన బోర్డు సమావేశంలో కీలకంగా నిర్ణయాలు తీసుకున్నారు. డిసెంబర్ 30నుండి 2026 జనవరి 8వతేదీ వరకు పదిరోజులు వైకుంఠద్వార దర్శనాలు అమలవుతాయి. 182 గంటలు దర్శన సమయంలో 164 గంటలు దర్శనం సామాన్యభక్తులకుకేటాంచారు. సామాన్యభక్తులకు ప్రాధాన్యతనివ్వడం కోసం తొలిమూడురోజులు ఎస్ఇడి టిక్కెట్లు, శ్రీవాణి టిక్కెట్లు రద్దుచేశారు. అన్ని ఆర్జితసేవలు,ప్రత్యేక దర్శనాలు నిలుపుదలచేశారు. స్వయంగా వచ్చే ప్రోటోకాల్ ప్రముఖులకు మాత్రమే దర్శనాలు అనుమతిస్తారు. సిఫార్సులేఖలు స్వీకరించరు.

**పవిత్రమైన 30,31తేదీల్లో ఆన్‌లైన్‌లోనే టోకెన్లు:** డిసెంబర్ 30,31 వైకుంఠ ఏకాదశి,ద్వాదశి పర్వదినాలతోబాటు జనవరి 1కి సంబంధించి అన్ని టోకెన్లు ఆన్‌లైన్‌లో ఈ డిప్ ద్వారానే కేటాయించేందుకు నిర్ణయించారు. ఇందుకు పారదర్శకంగా అమలుచేసేందుకు భక్తులు టిటిడి వెబ్‌సైట్, మొబైల్‌యాప్, వాట్సాప్‌ద్వారా ఈ డిప్‌కోసం తెలుగు,తమిళం, హిందీ,కన్నడ,ఆంగ్ల భాషల్లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. నవంబర్ 27వతేదీ నుండి డిసెంబర్ 1వతేదీ వరకు టోకెన్ల కోసం ఈ డిప్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. డిప్‌లో ఎంపికైన వారికి డిసెంబర్ 2వతేదీ దర్శన సమాచారాన్ని పంపుతారు. తిరుపతి,తిరుమలలో ఉంటున్న స్థానికులకు జనవరి 6,7,8తేదీల్లో వైకుంఠద్వార దర్శనాలకు రోజుకు ఐదువేల టోకెన్లు మొదట వచ్చినవారికి మొదట అనే విధానంలో ఆన్‌లైన్‌లో టోకెన్లు జారీచేస్తారు. పదిరోజులు తొమ్మిదిలక్షలమందివరకు భక్తులకు వైకుంఠద్వార దర్శనాలు చేయించాలని ప్రణాళికలు సిద్ధంచేశారు. అయితే ఆఫ్‌లైన్‌లో టోకెన్లు విడుదల లేకపోవడంతో సామాన్యభక్తులు నిరాశచెందుతున్నారు.

# జోగి రమేష్‌పై మరిన్ని కేసులు

>> నరసాపురానికి చెందిన తమ్ము కల్యాణ్‌కుమార్ ఫిర్యాదు మేరకు కృత్తివెన్ను జడ్పీటీసీ మైలా రత్నకుమారి, జోగి ప్రధాన అనుచరుడు శ్రీనివాసరెడ్డి, మైలా రమేశ్, మైలా మహేశ్‌రాజు, వై.వెంకటరాజుపై ఐపీసీ సెక్షన్లు 420, 386, 506 రెడ్ విత్ 34 కింద కేసు కట్టారు. ఇంతేరులో సర్వే నం.94లోని 30 ఎకరాల మడ, పంచాయతీ భూమిని ప్రైవేటు భూమి అని చెప్పి ఎకరం రూ.3 లక్షలకే ఇస్తున్నామంటూ బేరం పెట్టారు. ఒక్కొక్కరికి 2.5 ఎకరాలు అగ్రిమెంట్ చేస్తామని 12 మంది నుంచి రూ.7.50 లక్షలు చొప్పున వసూలు చేశారు. భూమి తమదేనని నమ్మించేందుకు అగ్రిమెంట్లు చేసుకొని తొలుత అడ్వాన్స్ తీసుకుని జోగి వద్దకు వెళ్లి మాట్లాడాక మిగిలిన డబ్బులు తీసుకున్నారని బాధితులు వాపోతున్నారు. నెలలు గడుస్తున్నా రిజిస్ట్రేషన్ చేయట్లేదని కృత్తివెన్ను తహసీల్దార్ కార్యాలయంలో భూముల గురించి విచారించారు. అవి మడ భూములని తేలడంతో తమ డబ్బులు తిరిగి ఇవ్వాలని జోగి, ఆయన అనుచరులను అడితే ప్రభుత్వం తమదేనని, ఏదో విధంగా రిజిస్ట్రేషన్ చేయించి ఇబ్బంది లేకుండా చూస్తామని నమ్మించారు. 2021లో ఘటన జరిగినా అప్పుడు జోగి మంత్రిగా ఉండడం, డబ్బులు అడిగితే చంపుతామంటూ అనుచరులు బెదిరింపులకు దిగడంతో ఎక్కడా ఫిర్యాదు చేయలేదు. ప్రభుత్వం మారాక తమ డబ్బులు ఇప్పించాలని పోలీసులను ఆశ్రయించారు. దీంతో జోగి రమేష్, ఆయన అనుచరుల అరాచకాలు వెలుగులోకి వచ్చాయి. ఆధారాలను బాధితుడు పోలీసులకు అందించారు. త్వరలో జోగిపైనా కేసు నమోదు కానుందని సమాచారం.

# రాష్ట్రమంతా ధాన్యం కొనుగోళ్లు ముమ్మరం

>> పోల్చుకుంటే ఇప్పటివరకు ధాన్యం అమ్మిన రైతుల సంఖ్య 36 కు పెరిగిందన్నారు. వీరిలో ఎక్కువగా చిన్న సన్నకారు రైతులు ఉన్నారని దాదాపు 6,600 మంది కౌలు రైతులు కూడా సద్వినియోగం చేసుకోగలిగారన్నారు.

గత సంవత్సరం సుమారు రూ. 12 వేల కోట్ల దాకా ధాన్యం కొనుగోలు చేసినప్పుడు 48 గంటల్లో డబ్బులు చెల్లిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చెప్పిన మాట నెరవేర్చుతూ రైతుల ఖాతాల్లో నగదు చెల్లిస్తున్నామన్నారు. దేశంలోనే తొలిసారి 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వమన్నారు. ఈసారి ఒక ఛాలెంజ్ గా రైతులకు నగదు చెల్లింపుల విషయాన్ని సవాల్ గా తీసుకుని 48 గంటలు కాస్తా 24 గంటలకే రైతుల ఖాతాలో నగదు జమ చేసేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఇప్పటివరకు రూ. 560 కోట్ల 48 లక్షల మంది రైతుల ఖాతాల్లో 24 గంటల్లోనే జమ చేయడం జరిగిందన్నారు. దీనికొక ఉదాహరణగా గుంటూరు మండలంలోని పత్తిపాటి సుబ్బారావు అనే రైతు ఆయన ఖాతాలోకి రూ. 2 లక్షల 8 వేల ను 6 గంటల్లోనే జమ చేయడం జరిగిందన్నారు. అదే విధంగా ఏలూరు జిల్లా భీమడోలు లో నీలం త్రిమూర్తులు అనే రైతు ఖాతాలోకి 5 గంటల్లోనే జమ చేయడం జరిగిందన్నారు. గోనె సంచుల సమస్య లేకుండా 6 కోట్ల 34 లక్షల గోతాలను రైతు సహాయ కేంద్రాల్లో రైతాంగానికి అందుబాటులో ఉంచామన్నారు. ప్రతి వాహనానికి జిపిఎస్ డివైస్ ఏర్పాటు చేసి పూర్తి పర్యవేక్షణ చేస్తున్నామన్నారు. ఈ నెల 23, 24 తేదీల్లో అల్పపీడన తుఫాన్ హెచ్చిరికల నేపథ్యంలో 50 వేల టార్పాలిన్ లు ప్రతి రైతు సహాయ కేంద్రాల్లో జిల్లా స్థాయిలో అందుబాటులో ఉంచామన్నారు. అందులో భాగంగా ఇప్పటివరకు సుమారు 19 వేల టార్పాలిన్ లు రైతు సహాయ కేంద్రాల్లో రైతాంగానికి ఉచితంగా అందించడం జరిగిందన్నారు. దేశంలోనే తొలిసారిగా వాట్సాప్ ద్వారా రైతాంగానికి వాళ్ళు ధాన్యాన్ని ఎక్కడ, ఏ టైమ్ కు, ఏ రోజు, ఏ మిల్లుకి అమ్ముకోవాలనేది వాళ్ళే నిర్ణయించుకునే వెసులుబాటు కల్పించామన్నారు. ఈరోజు వరకు దాదాపు 500 మంది రైతులు ఈ వాట్సాప్ సేవలను సద్వినియోగం చేసుకున్నారన్నారు.

## వారం - వర్జ్యం

19-11-2025, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయణం
శరద్ ఋతువు, శుక్లపక్షం
చతుర్దశి ఉ.9.44
స్వాతి ఉ.7.59, విశాఖ కార్తె
వర్జ్యం : మ.2.17-4.05
దు.ఉ.11.31-12.36
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం:** పట్టుదల, ఓర్పుతో ముందుకుసాగుతారు. ఆర్థిక లావాదేవీలు లాభిస్తాయి. అనుకోని అతిథుల నుండి శుభవార్తలు అందుకుంటారు.

**వృషభం:** సంఘంలో మీ మాటకు గౌరవం లభిస్తుంది. నూతన ఉద్యోగాలలో ప్రవేశిస్తారు. ఆచితూచి నిర్ణయాలు తీసుకొంటారు.

**మిథునం:** నూతన ప్రయత్నాలకు సన్నిహితుల సహాయ సహకారాలు లభిస్తాయి. దూర ప్రాంతాల నుండి అరుదైన ఆహ్వానాలు అందుకుంటారు.

**కర్కాటకం :** వాహనాలు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు. వాహన సౌఖ్యం కలదు.

**సింహం:** నూతన పెట్టుబడులు అనుకూలంగా ఉంటాయి. పోటీ పరీక్షలలో పాల్గొంటారు. చర్చలు, శుభకార్యాలలో ఎక్కువగా పాల్గొంటారు.

**కన్య :** భాగస్వామ్య వ్యాపారాలలో ఆశించిన నిర్ణయాలు తీసుకోవడం మంచిది. జీవిత భాగస్వామి నుండి ధనలాభం పొందుతారు.

**తుల :** ముఖ్యమైన వ్యవహారాలు సకాలంలో పూర్తి చేస్తారు. ఉద్యోగులకు పదోన్నతులు. క్రయ విక్రయాలకు దూరంగా వుండండి.

**వృశ్చికం:** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. బంధువుల కలయిక. సంతానం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తారు.

**ధనుస్సు:** సంతాన విషయంలో కొంత ఆందోళన చెందుతారు. దైవ సంబంధిత కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**మకరం:** నిర్మొహమాటమైన మీ మాటల వల్ల సన్నిహితులు దూరమవుతారు. మెలుకువలో వ్యవహరించండి. సోదరుల కలయిక.

**కుంభం:** విదేశాలలో ఉన్న మిత్రుల నుండి కానుకలు అందుకుంటారు. సాంకేతిక విషయాలపై ఆసక్తి చూపుతారు.

**మీనం :** నూతన వ్యాపార యత్నములను, కొద్ది కాలం వాయిదా వేయడం మంచిది. వివాదాలకు దూరంగా ఉండండి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# వైభవంగా సత్యసాయి రథోత్సవం

>>ను హత్తుకొనే స్వామి వారి కీర్తనలతో గతంలో కంటే భిన్నంగా వేణుగోపాల స్వామి రథోత్సవం స్థానంలో సత్యసాయి రథోత్సవాన్ని శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ వర్గాలు నిర్వహించాయి. వేద పండితుల వేద పఠనంతో మంగళవారం ఉదయం నుండే సాయినామ స్మరణలు, వివిధ కళారూపాల ప్రదర్శనలతో ఆధ్యాత్మికత శోభతో పుట్టపర్తి పుర వీధులు పులకించాయి. భానుడి ఉదయపు కిరణాలు తాకగానే పెద్దవెంకమరాజు కళ్యాణ మండపం వద్ద రథోత్సవం వైభవోపేతంగా ముందుకు కదిలింది. సత్యసాయి రథోత్సవాన్ని పురస్కరించుకొని నూతనంగా తయారు చేసిన వెండి రథం కళాకృతులు భక్తులను మంత్రముగ్ధులను చేశాయి. ముఖ్యంగా రథం పైభాగంలో గోపురాకార శిరస్సు, చుట్టూ స్వామివారి జీవన సందేశాలను స్మరింపజేసే శిల్పాలు, గంటల అలంకరణలతో దేదీప్యమానంగా వెలుగొందుతున్న శ్రీసత్యసాయి రథం యొక్క పసిడి కాంతుల తేజస్సు చూస్తూ భక్తులు తమను తాము మైమరచి పోయారు. తొలుత జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ సత్యసాయి నూతన రథాన్ని రిమోట్ సహాయంతో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు, రాష్ట్ర మంత్రులు అనగాని సత్యప్రసాద్, సవితమ్మ, సత్యకుమార్ యాదవ్, పయ్యావుల కేశవ్, ట్రస్ట్ సభ్యులు నాగనంద, స్థానిక శాసనసభ్యులు సింధూరరెడ్డి, పరిటాల సునీతమ్మ, మాజీమంత్రిపల్లె రఘునాథ్ రెడ్డి, స్వచ్ఛందకార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభి రామ్, సినీ నటుడు మురళీమోహన్, బీజేపీ నాయకుడు విష్ణువర్ధన్ రెడ్డి తదితర ప్రముకులు పాల్గొన్ని బాబా పసిడి విగ్రహం, వెండి రథం, ఆధ్యాత్మిక కళాప్రదర్శనలను ప్రత్యక్షంగా వీక్షించి మధురానుభూతి చెందారు. ప్రత్యేక డ్రోన్‌ల ద్వారా సత్యసాయి రథోత్సవం సందర్భంగా పూల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా ప్రశాంతి నిలయంలో 1,100 మంది దంపతులు భక్తిశ్రద్ధలతో శ్రీ సాయి సత్యనారాయణ వ్రతంను ఆచరించారు.

**సాయివిగ్రహ దర్శనానికి ఎగబడిన భక్తకోటి:** నూతనరథం ప్రశాంతి నిలయం ఉత్తర గోపుర ద్వారం వద్దకు చేరుకోగానే ప్రత్యేకంగా తయారు చేయించిన భగవాన్ సత్యసాయి పసిడి ఉత్సవ విగ్రహాన్ని రథంపై ఉంచుతున్న వేళ భక్తులు సంభ్రమాశ్చర్యాలతో వీక్షించాలన్న ఆకాంక్షతో భారీ సంఖ్యలో ఎగబడ్డారు.

# నేడు ప్రధాని పుట్టపర్తి రాక

## సత్యసాయి సమాధి సందర్శన, ప్రత్యేక నాణెం, పోస్టల్ స్టాంపు విడుదల

**అనంతపురం, నవంబరు 18 ప్రభాతవార్త బ్యూరో:** శ్రీ సత్యసాయి బాబా 100వ జయంతి (శత జయంతి) వేడుకల సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నవంబర్ 19వ తేదీన పుట్టపర్తిలో పర్యటించనున్నారు. పుట్టపర్తి విమానాశ్రయంలో ప్రధాని నరేంద్ర మోడీకి సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రులు నారా లోకేష్ , ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,తదితర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, శ్రీ సత్య సాయి సెంటర్ ట్రస్ట్ తరపున రత్నాకర్, తదితర ప్రతినిధులు స్వాగతం పలుకుతున్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ ఉదయం 10 గంటల ప్రాంతంలో సత్యసాయి బాబా మహాసమాధిని దర్శించుకొని నివాళులర్పిస్తారు. తదనంతరం సత్యసాయి హిల్ వ్యూ స్టేడియంలో జరిగే శత జయంతి ఉత్సవాల ప్రధాన కార్యక్రమంలో ఆయన పాల్గొనిప్రసంగిస్తారు. అనంతరం 100 (వంద రూపాయల) స్మారక నాణెం , ప్రత్యేక పోస్టల్ స్టాంపు సెట్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విడుదల చేయనున్నారు. అనంతరం ప్రధానమంత్రి తమిళనాడులోని కోయంబత్తూరుకు చేరుకుంటారు. మధ్యాహ్నం 1:30 గంటలకు నిర్వహించే దక్షిణ భారత సహజ వ్యవసాయ సదస్సును ఆయన అధికారికంగా ప్రారంభిస్తారు. ఈ వేదికపై ప్రధానమంత్రి పిఎం ప్రధాన మంత్రి యోజన 21వ విడతను విడుదల చేస్తారు.

# 21న రాష్ట్రపతి ముర్ము శ్రీవారి దర్శనం

**తిరుమల,నవంబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** భారతరాష్ట్రపతి ద్రౌపదిముర్ము 21వతేదీ శుక్రవారం తిరుమలకు వస్తున్నారు. రెండు రోజుల తిరుపతి జిల్లా పర్యటనలో భాగంగా 20వతేదీ సాయంత్రం 3.25గంటలకు రేణి గుంట విమానాశ్రయం చేరుకుంటారు. అక్కడ నుండి రోడ్డుమార్గంలో తిరుచానూరుకు చేరుకుని పద్మావతిఅమ్మవారిని దర్శనం చేసుకుని రోడ్డు మార్గంలో సాయంత్రం తిరుమల పద్మావతి అతిధిగృహం వస్తారు. రాత్రికి ఇక్కడే బస చేస్తున్న రాష్ట్రపతి 21వతేదీ ఉదయం 9.30 గంటలకు ఆలయ క్షేత్ర ప్రాశస్త్యాన్ని పాటిస్తూ వరాహస్వామిని దర్శించుకుంటారు. అనంతరం ఉదయం 10గంటలకు తిరుమల ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకుని ఆశీస్సులందుకుంటారు. అనంతరం తిరుపతి విమానాశ్రయం నుండి హైదరాబాద్‌కు ప్రయాణమవుతారు.

# పరకామణికేసులో నిష్పాక్షిక విచారణ

>> టిటిడి బోర్డులో కూడా చర్చచేశారు. ఓ ఉద్యోగి ఏకంగా కానుకలనే చోరీచేయడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందనేది బలమైన ఆరోపణలు. ఈ నేపథ్యంలో సిఐడి అధికారులు లోతైన విచారణ చేస్తున్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో రెండో ప్రాకారం నిర్మాణానికి ఈనెల 27వతేదీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు భూమిపూజలో పాల్గొంటారని ఛైర్మన్ నాయుడు తెలిపారు. ఈ సమావేశంలో టిటిడిఆలయ డిప్యూటీ ఇఒ ఎం.లోకనాథం, వింగ్ విఎస్‌ఒ ఎన్టీవిరామ్‌కుమార్, బోర్డు సభ్యులు భానుప్రకాశ్‌రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, నర్సిరెడ్డి, పనబాకలక్ష్మి, శాంతారామ్, జాస్తిపూర్ణసాంబశివరావు, సదాశివరావు, ఎంఎస్ రాజు,సిపిఆర్‌ఒ డాక్టర్ తలారి రవి,పిఆర్‌ఒ నీలిమ తదితరులు పాల్గొన్నారు.

## సానుకూల స్పందన

>> కూడా దశలవారీగా ప్రారంభమయ్యాయని, కొనుగోలు ప్రక్రియ మొదలైందని తెలిపారు. అయితే మోంథా తుఫాన్ ప్రభావంతో పత్తి నాణ్యత సిసిఐ నిర్దేశించిన ప్రమాణాలకు విరుద్ధంగా ఉండడంతో రైతులు ఎదుర్కొంటున్న కష్టాలను దృష్టిలో ఉంచుకొని, మిగిలిన మూడు అంశాలైన ఎల్1, ఎల్2, ఎల్3 జిన్నింగ్ మిల్లులను ఒకేసారిప్రారంభి ంచేలాచర్యలు, వాతావరణం కారణంగా తేమ శాతం 12శాతం నుండి 18శాతం వరకు ఉన్న పత్తిని కొనుగోలు చేస్తారని తెలిపారు.

## షాక్‌కు గురయ్యాం: హైకోర్టు

>> అధికారులు సైతం పాల్గొనేందుకుకోర్టు వెసులుబాటు కల్పించింది. తదుపరి విచారణను న్యాయస్థానం డిసెంబరు 2కి వాయిదా వేసింది.

## రాష్ట్రంలో స్థానిక ఎన్నికల సందడి

**విజయవాడ, నవంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో స్థానిక ఎన్నికలకు సంబంధించిన సందడి ఆరంభం కానున్నది, ఈ నెలాఖరు లోగా ఓటర్ల జాబితా ప్రచురణ ఎన్నికల అధికారుల నియామకం పూర్తి చేయాల్సి ఉందని ఇటీవల ఎస్ఇసి వెల్లడించారు.

ఈ నెల 30లోగా పోలింగ్ కేంద్రాల ఖరారు చేసి, ఈవీఎంల సన్నాహాలు పూర్తిచేయాలని ఎన్నికల సంఘం భావిస్తోంది. ఓటింగ్ ఈవీఎంలపై నిర్వహించాలా, బ్యాలెట్ బాక్స్‌ల్లో నిర్వహించాలనే అంశం దిశలో ఎన్నికల సంఘం ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. పోటీల్లో నిలిచే ఎస్ఇసీ ప్రణాళిక సిద్ధం చేసిందని సమాచారం. నోటిఫికేషన్ తరువాత ప్రస్తుతం అధికారంలో ఉన్న స్థానిక సంస్థల పాలక వర్గాలు తమ పవర్స్ కొల్పోతాయి.

## అమిత్ షా డెడ్‌లైన్‌కు ముందే హిడ్మా ఎన్‌కౌంటర్!

**న్యూఢిల్లీ, నవంబర్ 18:** అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో కేంద్ర కమిటీ సభ్యుడు మద్వి హిడ్మా మృతిచెందాడు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా విధించిన డెడ్‌లైన్ కంటే ముందే హిడ్మాను ఎన్‌కౌంటర్ చేశారు. నవంబర్ 30లోపే హిడ్మా ఆటకట్టించాలని భద్రతా బలగాలను అమిత్‌షా ఆదేశించినట్లు సమాచారం. 2026 మార్చి నాటికి దేశంలో నక్సలిజాన్ని నిర్మూలించాలని అమిత్ షా గడువు విధించారు. ఈ క్రమంలో జరిగిన భద్రతా సమీక్షా సమావేశంలో నవంబర్ 30లోగా హిడ్మా పనిపట్టాలని భద్రతా బలగాలకు ఆదేశాలు ఇచ్చారు. అయితే ఆ డెడ్‌లైన్ కన్నా ముందుగానే ఇరువర్గాల మధ్య జరిగిన కాల్పుల్లో హిడ్మా మృతిచెందడం గమనార్హం అని సంబంధిత వర్గాలు పేర్కొన్నారు. ప్రస్తుతం జరుగుతోన్న ఆపరేషన్లను చూస్తుంటే మార్చి కంటే ముందుగానే నక్సలిజం తుడిచిపెట్టుకుపోతుందని అంచనావేశాయి.

19-11Pg3exHNWMJQE.qxd:19-11Pg3exHNWMJQE.qxd 1/1/02 7:22 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM
తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
శ్రీకాకుళం
: fb.com/vaartha Digital

సంబరాల జీవితం సౌభాగ్యాల సౌరభం
కపిల్ చిట్స్
KAPIL GROUP
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

Published from Srikakulam ,Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem
19-11-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 288 పేజీలు: 16 వెల: 6.50

# రాష్ట్రమంతా ధాన్యం కొనుగోళ్లు ముమ్మరం



ఇప్పటిదాకా 2.36 లక్షల మె.ట ధాన్యం కొనుగోలు

పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్

**విజయవాడ,నవంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పారదర్శకంగా 32,793 మంది రైతుల నుండి 2,36,284 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు చేసి దాదాపు రూ. 560 కోట్ల రైతుల ఖాతాల్లో జమ చేశామని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. విజయవాడ రూరల్ లోని కానూరు సివిల్ సప్లైస్ భవన్ లో మంగళవారం ధాన్యం కొనుగోళ్లపై ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ రైతులు మాపై ఉంచిన నమ్మకం, భరోసా తో నిజాయితీగా, పారదర్శకంగా ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు చేస్తున్నామన్నారు. రైతులు ఆశించిన మేరకు క్షేత్ర స్థాయిలో దాదాపు 16,000 మంది సిబ్బంది ఇందుకు కృషి చేస్తూ జిల్లా స్థాయిలో కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు నిరంతరం కొనగోళ్ల ప్రక్రియను పర్యవేక్షి స్తున్నారు. దీనిలో భాగంగా నేటి వరకు 32,793 మంది రైతుల నుండి 2,36,284 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు చేసి రూ. 560 కోట్ల 40 లక్షలు రైతుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. ఇది గత సంవత్సరంతో పోల్చితే 30 అదనంగా పెరిగిందన్నారు. గత ఏడాది ఇదే రోజున 1,81,885 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందన్నారు. తమ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా క్షేత్ర స్థాయిలో కొనుగోళ్ల ప్రక్రియ నిర్వహిస్తూ రైతాంగానికి కనీస మద్దతు ధర లభించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గతంలో కొంతమంది రైతులకి కొన్ని ప్రాంతాల్లో రైస్ మిల్లర్లకు లబ్ధి చేకూర్చేలా గత ప్రభుత్వాలు చేసిన నిర్వాహకాలు అందరికే తెలిసిందేనన్నారు. గత ఏడాదితో >>2

# మారేడుమిల్లిలో భారీ ఎన్‌కౌంటర్

## మావోయిస్టు అగ్రనేత హిడ్మా హతం

భార్య రాజె సహా మరో నలుగురు ఎన్‌కౌంటర్

హిడ్మాపై కోటి రూపాయల రివార్డు, రాజెపై 50 లక్షలు

మరి కొందరు మావోయిస్టులను అదుపులోకి తీసుకొన్న పోలీసులు

విజయవాడ, రాష్ట్రంలోనే వివిధ ప్రాంతాల్లో మొత్తం 57 మంది అరెస్టు



హిడ్మా(ఫైల్)

**విజయవాడ,నవంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** మోస్ట్‌వాంటెడ్ మావోయిస్టు అగ్రనేత మద్వి హిడ్మా,మారేడుమిల్లి ఎన్‌కౌంటర్‌లో ఖతమైనట్లు ఏపీ డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా ధృవీకరించారు. పోలీసులతో మావోయిస్టులు జరిపిన ఎదురు కాల్పుల్లోఆరుగురు చనిపోయారని,వారిలో అతని భార్య రాజే ఉన్నట్లు తెలిపారు. రాష్ట్రంలో మావోయిస్టుల ఆటలను సాగనిచ్చేది లేదన్నారు. రాష్ట్రం లో మావోయిస్టుల కదలికలను గుర్తించిన నేపథ్యంలో అయిదు జిల్లా మావోయిస్టులను అదుపులో తీసుకున్నామని తెలిపారు. క్యాంబింగ్ ఇంకా జరుగుతుందన్నారు. కృష్ణాజిల్లా, విజయవాడ, కాకినాడలో మావోయిస్టులను అరెస్టు చేశాం. మొత్తం 31 మంది మావోయిస్టులను అరెస్టు చేశాం. అరెస్ట్ చేసిన వారిలో 9 మంది సెంట్రల్ కమిటీ సభ్యులు ఉన్నారు. ఈరోజు ఉదయం 6.30 నుంచి 7 గంటల సమయంలో ఎన్‌కౌంటర్ జరిగింది. రెండ్రోజులుగాఇంటలిజెన్స్ సమాచారంతో గాలింపుచర్యలువిస్తృతం చేశామనివివ రించారు.



మంగళవారం విజయవాడ ఆటోనగర్ ప్రాంతంలో మావోయిస్టుల కోసం వెతుకుతున్న పోలీసులు

**విజయవాడలో 57 మంది మా వోయిస్టుల అరెస్టు:** కానూరు లోని కొత్త ఆటో నగర్ ప్రాంతంలో పోలీసులు, >>2

# ఎపిని కేన్సర్ రహితం చేస్తాం

ఆ వ్యాధితో రాష్ట్రంలో యేటా 30వేలమంది మృతి

కొత్తగా 75 వేల కేసులు వస్తున్నాయి

బాధితుల గుర్తింపునకే ఎన్‌సిడి 4.0కు శ్రీకారం: సిఎం చంద్రబాబు



**విజయవాడ,నవంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీని క్యాన్సర్ రహితంగా మార్చాలనే ప్రభుత్వ సంకల్పానికి ప్రజలు అండగా ఉండాలని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పిలుపు నిచ్చారు. క్యాన్సర్ బాధితులను గుర్తించడానికి వీలుగా నిర్వహిస్తున్న ఎన్‌సీడీ 4.0 సర్వేకు సహకరించాలని విజ్ఞప్తి చేసారు. సకాలంలో గుర్తిస్తే కాన్యర్స్‌ను ప్రాణాంతకం కాకుండా రోగులను సంరక్షించవచ్చునన్నారు. రొమ్ము క్యాన్సరును నియంత్రించడం చాలా సులభతర పరిస్థితులు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఈ దిశలో ప్రపంచ స్థాయిలో వైద్యరంగ సంస్థలతో ప్రభుత్వం పలు ఒప్పందాలు చేసుకుందని తెలిపారు. ఈ మేరకు సీఎం చంద్రబాబు స్థానిక సంస్థలు, విద్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలకు,ఆస్పత్రులకు వైద్య ఆరోగ్యశాఖ ద్వారా సమాచార పత్రాలను పంపించారు. ఈ పత్రాల్లోని సమాచారాన్ని అనుసరించి రాష్ట్రంలో క్యాన్సర్‌తో ఏటా 30 వేల మంది చనిపోతున్నారు. 75 వేల కొత్త కేసులు వెలుగు చూస్తున్నాయి. ఈ పరిస్థితిని చక్కదిద్దేందుకు ప్రాథమిక స్థాయిలోనే క్యాన్సర్‌ను గుర్తించి వారికి సరైన వైద్యం అందించి తీవ్రతను తగ్గించాలని ప్రభుత్వం భావిస్తోంది. బాధితులను గుర్తించడానికి గతంలో చేపట్టిన ఎన్‌సీడీ (అసాంక్రమిక వ్యాధుల) 3.0 సర్వే ఫలితాలు సంతృప్తికరంగా రాలేదు. దీంతో ఈ సంవత్సరం ఏప్రిల్ 21 నుంచి సెప్టెంబరు 10వరకు 18 వేల మంది వైద్యులు, సహాయకులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. క్యాన్సర్ బాధితులను గుర్తించడానికే ఎన్‌సీడీ 4.0 సర్వేకు శ్రీకారం చుట్టారు. 2026 ఏప్రిల్ నాటికి ఈ సర్వే పూర్తి అయితే వాస్తవ పరిస్థితిపై స్పష్టత రానుంది. క్యాన్సర్ కేసులను గుర్తించే అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఈ క్రమంలోనే ప్రముఖ క్యాన్సర్ వైద్యనిపుణుడు డాక్టర్ నోరి దత్తాత్రేయుడిని సలహాదారుగా నియమించింది. ఈయన నేతృత్వంలో రాష్ట్రంలో క్యాన్సర్ కట్టడి చర్యలు మొదలయ్యాయి. ఎన్టీఆర్ వైద్యసేవ పరిధిలో నమోదైన క్యాన్సర్ కేసులతో పాటు ఇతర వైద్యశాలల్లో చికిత్స పొందుతున్న కేసుల వివరాలను ఒకచోట క్రోడీకరించడం, ఎన్‌సీడీ 4.0 సర్వే ద్వారా గుర్తించిన కేసుల ఆధారంగా రాష్ట్రంలో వాస్తవ పరిస్థితిపై స్పష్టతకు రానున్నారు. ఈ డేటా, మ్యాపింగ్‌లతో ఏయే జిల్లాల్లో, మండలాల్లో, ప్రాంతాల్లో కేసుల తీవ్రత ఎక్కువగా ఉంది? ప్రమాద కారకాలేంటి? నివారణ చర్యలకు ప్రణాళికలు తదితర అంశాలతో క్యాన్సర్ అట్లాస్ రూపొందిస్తారు. ఈ సమగ్ర నివేదిక రాచపుండు కట్టడికి మార్గదర్శకమవుతుందని భావిస్తున్నారు. గత సంవత్సరం నవంబర్‌లో నిర్వహించిన ఎన్‌సీడీ 3.0సర్వేలో రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్ బాధితులను గుర్తించారు. నోటి, రొమ్ము, గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ లక్షణాలు ఉన్నవారిలో కొందరు వివరాలు చెప్పడానికి, పరీక్షలకు చేయించుకునేందుకు ఆసక్తి చూపడం లేదు. తద్వారా వాస్తవ పరిస్థితులు అనేవి వెలుగులోకి రావడం రాలేదు. తాజా సర్వేలో కేవలం క్యాన్సర్ లక్షణాలు ఉన్న వారిని మాత్రమే గుర్తించనున్నారు. సర్వే లక్ష్యాలపై జనంలో అవగాహన కల్పించేందుకు సామాజికమాధ్యమాల్లో విస్తృతప్రచారంతో >>2

## సతీష్ మృతిపై షాక్‌కు గురయ్యాం: హైకోర్టు

**విజయవాడ,నవంబరు 18,ప్రభాత వార్తప్రతినిధి:** పరకామణి చోరీ కేసు ఫిర్యాదుదారు సతీష్ మృతిపై షాక్‌కు గురయ్యామని ఏపీ హైకోర్టు పేర్కొంది. ఫిర్యాదుదారులు,సాక్షులకు భద్రత కల్పించాలని ఆదేశించింది. పరకామణి చోరీ కేసుపై ఏపీ హైకోర్టులో విచారణ జరిగింది. టిటిడి మాజీ ఏవీఎస్‌వో సతీష్‌కుమార్ మృతి నేపథ్యంలో కోర్టు కీలక ఉత్తర్వులు ఇచ్చింది. సాక్షులతో పాటు నిందితుడు రవికుమార్‌కు పోలీసు రక్షణ కల్పించాలని ఆదేశించింది. దర్యాప్తు పూర్తయ్యేవరకు రక్షణ కల్పించాలని సీఐడీ డీజీకి ఆదేశాలు ఇచ్చింది. ఈ కేసు దర్యాప్తులో సీఐడీ డీజీ, కింది స్థాయి >>2

## జోగి రమేష్‌పై మరిన్ని కేసులు!

**విజయవాడ,నవంబరు 18,ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ మంత్రి జోగి రమేష్‌పై పోలీసులు మరిన్ని కేసులు నమోదు చేసే దిశలో కీలక సాక్ష్యాధారాలు సేకరిస్తున్నారు. ఈ క్రమంలో తాజాగా ఆయన అనుచరులు అయిదుగురిపై ఈ కేసులు నమోదు చేసారు. ఈ కేసుల్లో జోగిని నిందితునిగా నమోదు చేసేందుకు అవసరమైన సాక్ష్యాలు పోలీసులు దగ్గర ఉన్నాయంటున్నారు. కృత్తివెన్ను మండలం ఇంతేరులోని మడ, పంచాయతీ భూములను ప్రైవేటు భూములని చెప్పి పలువురు నుంచి రూ. 90లక్షలు వసూలు చేసిన వైనంపై ఆయన అనుచరులు ఐదుగురిపై కృత్తివెన్ను పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. >>2

## నకిలీ మద్యం కేసు
## నిందితుల పోలీసు కస్టడీకి అనుమతి

**విజయవాడ,నవంబరు 18,ప్రభాత వార్తప్రతినిధి:** నకిలీ మద్యం కేసులో నిందితుల పోలీసు కస్టడీకి 2వ సారి న్యాయస్థానం అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది . నకిలీ మద్యం కేసులో కీలక నిందితులు జనార్ధన్ రావు, జగన్మోహన్ రావులను 5 రోజుల పాటు కస్టడీకి కోరుతూ ఎక్సైజ్ అధికారులు పిటీషన్ దాఖలు చేశారు. పిటీషన్ పై విచారణ జరిపిన ఎక్సైజ్ కోర్టు ఏ1 జనార్ధన్ ,ఏ2 జగన్మోహన్ లను 4 రోజుల పాటు కస్టడీకి అనుమతించింది. ఈ నెల 19 నుంచి 22వ తేదీ వరకు విచారించుకోవచ్చని ఎక్సైజ్ అధికారులను ఆదేశించింది. ఉదయం 8 నుంచి సాయంత్రం 6 వరకు విచారించు >>2



## పత్తిరైతుల సమస్యలపై కేంద్రం సానుకూల స్పందన: మంత్రి అచ్చెన్నాయుడు

**సచివాలయం,నవంబరు 18,ప్రభాతవార్త :** రాష్ట్రంలోని పత్తరైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరిచేందుకు గతంలో కేంద్ర ప్రభుత్వానికి పంపిన ప్రతిపాదనలపై మంచి పురోగతి జరుగుతోందని వ్యవసాయ, సహకార, పశుసంవర్ధక, మార్కెటింగ్, పాల, మత్స్య శాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. గతంలో లేఖద్వారా కేంద్రానికి సూచించిన ఆరు కీలక అంశాలపై ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకొని మూడు అంశాల అమలు ప్రక్రియను ప్రారంభించింది. దీనివల్ల పత్తి కొనుగోలులో ఏర్పడిన సమస్యలు పరిష్కారం వైపు సాగుతున్నాయి. కొనుగోలు కేంద్రాలు >>2

# పరకామణికేసులో నిష్పాక్షిక విచారణ

టిటిడి బోర్డు నిర్ణయం

బాధ్యులెవరైనా క్రిమినల్ కేసులు నమోదుచేయాలని తీర్మానం

**తిరుమల,నవంబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** దేశవ్యాప్తంగా సంచలనం రేకెత్తించిన తిరుమల పరకామణిలోచోరీ కేసు ఉదంతంపై భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకుని, నిష్పక్షపాతంగా విచారణచేయాలని టిటిడి బోర్డు నిర్ణయించింది. ఇందుకు సిఐడి అధికారులకు అవసరమైన సహకారం టిటిడి అందిస్తుందన్నారు. ఈ కేసులో ఎంతటివారున్నా, ఎంతటివారైనా క్రిమినల్ కేసులు నమోదు చేసి సమగ్రదర్యాప్తు చేయాలని తీర్మానించారు. మంగళవారం తిరుమల అన్నమయ్యభవనంలో తిరుమల అన్నమయ్యభవనంలో టిటిడి ధర్మకర్తలమండలి అత్యవసర సమావేశమైంది. టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ కీలక సమావేశంలో టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి,సివిఎస్‌ఒ కెవి మురళీకృష్ణ,బోర్డు సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవునికి భక్తులు విశ్వాసంతో సమర్పించే కానుకలు పరకామణి భవనంలో లెక్కించేసమయంలో రవికుమార్ అనే ప్రైవేట్ ఉద్యోగి 2023లో 920 అమెరికన్ డాలర్లు చోరీ చేసినవిషయం పై సిఐడి విచారణ సాగిస్తోంది. ఈ కేసులో కీలకమైన,ఫిర్యాదిదారుడు పూర్వ ఏవిఎస్‌ఒ వై.సతీశ్‌కుమార్ హత్యకు గురవడంతో టిటిడి బోర్డులో తీవ్రంగా చర్చించారు. అనేక మలుపులు తిరిగిన ఈ చోరీ కేసు ఉదంతంలో లోక్‌అదాలత్‌ద్వారా రాజీ చేసిన వెనుక కుట్ర ఎవరిది,ఎవరు హస్తం ఉందనేది ఇప్పుడు తేలిపోనుంది. ఇందులో దర్యాప్తు పారదర్శకంగా, వేగంగా సాగుతున్న సమయంలో పూర్వ ఏవిఎస్‌ఒ హత్యకు గురైనట్లు ఆరోపణలపై >>2



రథాన్ని లాగుతున్న మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, ఆర్.జె.రత్నాకర్, మంత్రులు సత్యప్రసాద్, అనగాని

# వైభవంగా సత్యసాయి రథోత్సవం

హాజరైన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, పలువురు మంత్రులు, ప్రముఖులు

సత్యసాయి శతజయంతి వేడుకలకు భారీ ఏర్పాట్లు

**శ్రీసత్యసాయి జిల్లా, నవంబరు 17, ప్రభాతవార్త ప్రతినిధి:** సత్యసాయి బాబా శతజయంతి మహోత్సవాలలో భాగంగా పుట్టపర్తి పుర వీధులు సర్వం సాయి మయంగా మారాయి. ఆశేష జనవాహిని మధ్య 'సత్యసాయిరథోత్సవం' వైభవంగా జరిగింది. భక్తుల హృదయాల >>2

**నేడు ప్రధాని మోడీ పుట్టపర్తి రాక**

# తిరుమల 'వైకుంఠద్వారం' ఆన్‌లైన్

తొలి మూడురోజులు ఇ-డిప్ సర్వదర్శన టోకెన్లు

ఆ వారంరోజులు నేరుగా వస్తే సాధారణ సర్వదర్శనమే

టిటిడి బోర్డు కీలక నిర్ణయం



మంగళవారం సమావేశమైన టిటిడి బోర్డు

**తిరుమల,నవంబరు 18ప్రభాతవార్తప్రతినిధి:** వైఖానస ఆగమంప్రకారం పూజలందుకుంటున్న తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పదిరోజుల వైకుంఠద్వారదర్శనాలను పూర్తిగా ఈ ఏడాది ఆన్‌లైన్‌లోనే విడుదలచేసేలాతిరుమల తిరుపతి దేవస్థానం నిర్ణయించింది. గతంకంటే భిన్నంగా డిసెంబర్ 30వతేదీ వైకుంఠ ఏకాదశి, 31న ద్వాదశి ,2026 నూతన ఆంగ్ల సంవత్సరం జనవరి 1న దర్శనాలకు సంబంధించి పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో ఈ డిప్ ద్వారా సర్వదర్శనం టోకెన్లు విడుదల చేస్తారు. ఈ టోకెన్లు పొందిన వారిని మాత్రమే వైకుంఠద్వార దర్శనానికి అనుమతిస్తారు. జనవరి 2వతేదీ నుండి 8వతేదీ వరకు వారం రోజులు ఎటువంటి దర్శన టిక్కెట్లు, టోకెన్‌లు లేకుండా >>2

19-11P g8exHMNWJQE.qxd:19-11P g8exHMNWJQE.qxd 1/1/02 7:26 AM Page 1



# త్వరలో ఆస్పత్రుల్లో 13 క్రిటికల్ కేర్ బ్లాకులు

**రూ.600కోట్లతో 24సిసిబిల నిర్మాణాలు**
**పురోగతిని సమీక్షించిన మంత్రి సత్యకుమార్**

సచివాలయం, నవంబరు 18 ప్రభాతవార్త: అత్యవసర వైద్య సేవల కోసం రాష్ట్రంలోని ముఖ్యమైన 24 ప్రభుత్వాసుపత్రుల్లో కొత్తగా క్రిటికల్ కేర్ బ్లాకులు (సిసిబి) రాబోతున్నాయి. వచ్చే నెలాఖరు నాటికి 13, 2026 ఆగస్టు నాటికి మరో 11 సీసీబీలను వినియోగంలోనికి తెచ్చేందుకు వైద్య ఆరోగ్య శాఖ చర్యలు తీసుకుంటోంది. వీటి ద్వారా అదనంగా 1,275 పడకలు అందుబాటులోనికి వస్తాయి వీటి నిర్మాణాల పురోగతిని అధికారులు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ కు వివరించారు. ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ మిషన్ (పిఎం ఎబిహెచ్ఐఎం) కింద రూ.600 కోట్ల వ్యయంతో చేపట్టిన వీటి నిర్మాణాలను దశల వారీగా వచ్చే ఏడాది ఆగస్టులోగా పూర్తిచేయాలని అదికారులను మంత్రి ఆదేశించినట్లు వైద్య ఆరోగ్య శాఖ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపింది. కోవిడ్19 సమయంలో అత్యవసర వైద్యం రోగులకు అందడంలో సవాళ్లు ఎదురయ్యాయి. ఆ సమయంలో నాన్ కొవిడ్ కేసుల వారికి సరైన వైద్యం అందలేదు. భవిష్యత్తులో ఇటువంటి పరిస్థితులు పునరావృతం కాకుండా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా 621 సీసీబీల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. దీని ప్రకారం గుంటూరు మినహా 16 బోధనాసుపత్రులు, తెనాలి, అనకాపల్లి, హిందూపురం జిల్లా ఆసుపత్రులు (3), నరసరావుపేట, పాలకొండ, భీమవరం, రాయచోటి, చీరాల ఏరియా (5) ఏరియా ఆసుపత్రుల్లో వీటి నిర్మాణాలు జరుగుతున్నాయి. ప్రస్తుతానికి నెల్లూరు, ఒంగోలు బోధనాసుపత్రుల్లోని సీసీబీల నిర్మాణాలు దాదాపుగా పూర్తయ్యాయి. వచ్చే నెలాఖరు నాటికి కడప, కర్నూలు, తిరుపతి, హిందూపురం, అనంతపురం, అనకాపల్లి, రాజమహేంద్రవరం, విశాఖ, శ్రీకాకుళం, విజయవాడ, విజయనగరం, 2026 మార్చి నాటికి తెనాలి జిల్లా ఆసుపత్రి, ఆగస్టు నాటికి చీరాల, పాడేరు, ఏలూరు, మచిలీపట్నం, పాలకొండ, నంధ్యాల, భీమవరం, నరసరావుపేట, రాయచోటి, కాకినాడ ఆసుపత్రుల్లో నిర్మాణాలు పూర్తవుతాయి. 50 పడకలతో ఏర్పాటయ్యే 22 సీసీబీల్లో ఒక్కొక్క దానికి (పరికరాలు/ యంత్రాలతో కలిపి) రూ.23.75 కోట్లు చొప్పున వ్యయంచేస్తున్నారు. 75 పడకలతో ఉన్న నరసరావుపేటలోని ఏరియా ఆసుపత్రిలో సీసీబీ నిర్మాణానికి రూ.36.35 కోట్లు, వంద పడకలతో తెనాలి జిల్లా ఆసుపత్రిలో రూ.44.50 కోట్లతో సీసీబీ ఏర్పాటు కాబోతుంది. ప్రతి ఆసుపత్రిలో సుమారు రూ.7 కోట్లను పరికరాలు/ యంత్రాల కోసం వ్యయం చేస్తున్నారు. ప్రతి 50 పడకల సీసీబీలో పది పడకలతో ఒక ఐసీయూ, ఆరు పడకలతో మినీ ఐసీయూ (స్టెప్ డౌన్), 24 ఐసోలేషన్ పడకలతో పాటు విడిగా డయాలసిస్ పడకలు, మెటర్నిటీ పడకలు, క్యాజువాల్టీ వార్డు అందుబాటులోనికి వస్తుంది. గుండె, శ్వాసకోశ సంబంధిత కేసులు, పాయిజన్ కేసులు, డయాలసిస్, మెటర్నల్ అండ్ చైల్డ్ హెల్త్ ఇతర కేసులు ఇక్కడ చూస్తారు.



నెల్లూరులో ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ఐసిసి బ్లాక్



# విజయవాడ ఐఐటీ, నీట్ ఎక్సలెన్సీ సెంటర్లలో మంత్రి స్వామి ఆకస్మిక తనిఖీ

విజయవాడ, నవంబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి: విజయవాడలో ఐఐటీ, నీట్ ఎక్సలెన్సీ సెంటర్లలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మంగళవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నగరంలోని డా.బి.ఆర్ అంబేద్కర్ స్టడీ సర్కిల్‌లో ఐఐటీ, నీట్‌లో తృటిలో అవకాశం కోల్పోయిన డా.బి. ఆర్ అంబేద్కర్ గురుకులాల విద్యార్థులకు ఐఐటీ నీట్ లాంగ్ టర్మ్ కోచింగ్ ఇస్తున్నారు. ఈ నేపథ్యంలో మంత్రి స్వామి ఆకస్మిక తనిఖీ చేశారు. స్టడీ సర్కిల్లో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు అడిగి తెలుసుకున్న అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ ఎస్సి, ఎస్టీ విద్యార్థుల సంక్షేమం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. డా. బి.ఆర్ అంబేద్కర్ గురుకులాల విద్యార్థులకు ఐఐటీ, నీట్ కోచింగ్ సెంటర్లను 3 నుంచి 10కి పెంచాం. విజయవాడ కబేలా సెంటర్‌లో రూ.80 లక్షలతో శాశ్వత ఐఐటీ నీట్ లాంగ్ టర్మ్ కోచింగ్ సెంటర్ నిర్మిస్తున్నాం. పేద విద్యార్థుల కోసం కూటమి ప్రభుత్వం ఎంత ఖర్చునైనా భరిస్తుంది. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు అందిపుచ్చుకొని విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థితిలో స్థిరపడాలని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.

# సమన్వయంతో పనిచేయండి

**భవానీ దీక్షల విరమణ విజయవంతం చేద్దాం**
**జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, సిపి రాజశేఖర్‌బాబు**



ఇంద్రకీలాద్రి, నవంబర్ 18, ప్రభాతవార్త: దుర్గమ్మవారి ఆలయంలో జరగబోయే భవానీ దీక్షల విరమణలు విజయవంతం చేయాలని దీనికోసం అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మిషా, సిపి రాజశేఖర్ బాబు అన్నారు. మంగళవారం విజయవాడలో అన్ని శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతు సుమారు ఆరు లక్షల మంది భక్తులు వస్తారని అంచనా వేశామని ఆ మేరకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాన్నారు. 41 రోజుల పాటు దుర్గమ్మవారి భక్తులు దీక్ష చేసి దర్శనానికి వచ్చే ఈ సమయంలో దీక్ష విరమణకోసం ఇరుముడుల సమర్పణ, క్యూలైన్లు, కేశఖండన శాలలు, పుణ్యస్నానాలు, అన్నప్రసాద స్వీకారం, లడ్డూ, పులిహోర తదితర ప్రసాదాలు ఇతర ఏర్పాట్లను సంపూర్తిగా చేయాలన్నారు. 5రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో చివరి రెండు రోజుల్లో 1.5 లక్షల మంది వస్తారని అంచనాతో ఏర్పాటు చేయాలని, అవసరమైతే భక్తుల సంఖ్య పెరిగినా సౌకర్యాల కల్పనకు సిద్దంగా వుండాల న్నారు. ఏర్పాట్లు పరిశీలించేందుకు 36 సెక్టార్లు ఏర్పాటు చేసి ఒక్కో సెక్టార్‌కు ఒక్కో అదికారిని నియమించామన్నారు. ఇతర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు నిరంతరం సమాచారం అందించేలా సమాచార కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. లడ్డూ ప్రసాద విక్రయం, ఉచిత భోజన ప్రసాదం పెంచాలని, నాణ్యతగా అందించాలనా న్నరు. క్యూమార్గంలో వాటర్‌ప్రూఫ్ షామియానాలు, క్యూయిర్ మాట్లు ఏర్పాటు, చేయాలని, మాటు ్ల మూడోరోజు మారవాలన్నారు. తాత్కాలిక మరుగుదొడ్లు భక్తులకు అందుబాటులో వుంచాలన్నారు. దీక్ష విరమణ వస్త్రాలను సేకరించటానికి సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు. కమాండ్ కంట్రోల్‌రూంలో అన్ని శాఖలు ఇద్దరు సిబ్బందిని నియమించాలన్నారు. అన్ని శాఖలు నిరంతరం పర్య వేక్షణ పరిశీలన కనుగుణంగా చర్యలు తీసుకోవాలన్నారు.

సిపి రాజశేఖర్ బాబు మాట్లాడుతూ 300 సిసిటివిలు భక్తుల భద్రతకోసం ఏర్పాటు చేస్తున్నామన్నారు. డ్రోన్ కెమేరాలు కూడా ఏర్పాటు చేస్తామన్నారు. ఎక్కడ సమస్య ఎదురయినా తక్షణం స్పందించేలా అధికారులు, పోలీస్ సిబ్బంది సిద్దంగా వుండాలన్నారు. భవానీ దీక్షల విరమణలకు ప్రణాళికాబద్దంగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. త్వరలో ఏర్పాట్లు పూర్తవుతాయన్నారు. డిసెంబర్ 4న నిర్వహించే కలశజ్యోతి ఉత్సవాలను కూడా కట్టుదిట్టంగా భద్రత, తదితర ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. క్యూలైన్లు, మంచినీరు, మెడికల్‌క్యాంప్స్, కేశఖండన, పుణ్యస్నానాలకు తదితర ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. గిరి ప్రదక్షణకు సకల సౌకర్యాలు పూర్తి చేసి సేవలందించటానికి సిద్దం చేస్తామన్నారు. 850మంది నాయీ బ్రాహ్మణులను కేశఖండనకోసం ఏర్పాటు చేసామ న్నారు. క్లోక్‌రూంలు పెంచుతామన్నారు. 14 కౌంటర్ల ద్వారా లడ్డూ విక్రయాలుంటా యన్నారు. 20 లక్షల లడ్డూలు, 15 లక్షల వాటర్ బాటిల్స్ అందుబాటులో వుంచుతా మన్నారు. కార్యక్రమంలో డిసిపి జి రామకృష్ణ, డిఆర్‌ఓ ఎం లక్ష్మి నరసింహం, మున్సిపల్ అదనపు కమీషనర్ చంద్రశేఖర్, ఆలయ ఇఇలు కోటేశ్వరరావు, పి రాంబాబు, అన్ని శాఖల అదికారులు పాల్గొన్నారు.



## ఎంఎస్ఎంఈ ఎకోసిస్టంను బలోపేతం చేయాలి

విజయవాడ, నవంబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలు జరుగుతున్న ఎంఎస్ఎంఈ ముఖ్యమైన ప్రాజెక్టుల పురోగతి, భవిష్యత్తులో చేపట్టాల్సిన ప్రాజెక్టుల గురించి రాష్ట్ర ఎంఎస్ఎంఈ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మంగళవారం ఢిల్లీలో కేంద్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల శాఖ అదనపు కార్యదర్శి, అభివృద్ధి కమిషనర్ డా.రజనీష్‌ను కోరారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్, కేంద్ర ఎంఎస్ఎంఈ అదనపు కార్యదర్శితో సమావేశమయ్యారు. ఎంఎస్ఎంఈ శాఖ ద్వారా రాష్ట్రంలో అభివృద్ధికి ఉన్న అవకాశాలు, ఎంఎస్ఎంఈలను మరింతగా బలోపేతం చేసేందుకు అవసరమైన ఎకోసిస్టమ్‌ను బలపరిచేందుకు ఉన్న భౌగోళిక స్థితిగతులు, అవకాశాల గురించి చర్చించారు. రాష్ట్రంలో ఎంఎస్ఎంఈ క్లస్టర్ల ఏర్పాటుకు కావలసిన మౌళిక సదుపాయాలు, వాటి అభివృద్ధికి ఉన్న అవకాశాల గురించి డా. రజనీష్ దృష్టికి తీసుకెళ్లారు. పెద్ద ఎత్తున చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటు దిశగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను మంత్రి ఆయనకు వివరించారు. రాష్ట్రంలో చిన్నతరహా పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన మౌళిక సదుపాయాల కల్పనకు కేంద్ర ప్రభుత్వ సహకారాన్ని అందించాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కోరారు.

## అర్ధరాత్రి ఏలూరు ఆసుపత్రిలో ఎంపి ఆకస్మిక తనిఖీ

ఏలూరు, నవంబరు 18 ప్రభాతవార్త: ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం రాత్రి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. రాత్రి 11.30 సమయంలో ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రి కి వచ్చిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ దాదాపు 45 నిమిషాలు అన్ని విభాగాలను కలియ తిరిగి పలువురు రోగులతో మాట్లాడి, వారికి అందుతున్న వైద్యం, ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. పలువురు రోగులకు, వారి సహాయకులకు తన ఫోన్ నెంబర్‌తో కూడిన విజిటింగ్ కార్డును స్వయంగా ఇచ్చిన ఎంపీ.. సరైన వైద్యం అందకపోయినా, ఆసుపత్రిలో ఏదైనా ఇబ్బందులు ఎదురైనా లేదా వారు అందరి ముందు చెప్పుకోలేని సమయాలను తనకు నేరుగా కాల్ చేసి చెప్పాలని సూచించారు. ఐసీయూ, అత్యవసర విభాగం, జనరల్ వార్డ్ మరియు మహిళా ప్రసూతి ఆసుపత్రిలో పిల్లలకు మరియు తల్లులకు అందుతున్న సేవలను పరిశీలించిన ఎంపీ రాత్రి డ్యూటీ రిజిస్టర్ తనిఖీ చేసి, విధుల్లో ఉన్న డాక్టర్లు, ఇతర ఆసుపత్రి సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆస్పత్రిలో రోగులకు అందించే మెడిసిన్స్ తనిఖీ చేసారు. డ్యూటీలో ఉన్న వైద్యులు, నర్సులతో మాట్లాడుతు వారి సమస్యలను కూడా అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సిబ్బంది కొరతను ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు నర్సింగ్ సిబ్బంది. ప్రభుత్వంతో, ఆరోగ్య శాఖ అధికారులతో మాట్లాడి సిబ్బంది కొరత తొలగించేందుకు ప్రయత్నిస్తానని ఎంపీ వారికి హామీ ఇచ్చారు.




## రొయ్యల సాగుకు ఏఐ టెక్నాలజీ

**అధిక దిగుబడికి కౌంట్ 366**
**శిక్షణకు 30 మంది రైతుల ఎంపిక**
**జిల్లా కలెక్టర్ నాగరాణి కృషి**

భీమవరం, నవంబరు 18 ప్రభాతవార్త: మంగళవారం వశిష్ట సమావేశ మందిరం నందు మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన "కౌంట్ 366 ఆక్వా సాగులో ఇంటర్నెట్ ఆఫ్ థింక్స్" కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పాల్గొని ఆక్వా రైతులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఆక్వా రైతులు తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడిని సాధించేందుకు ఆలోచన చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కలెక్టర్ల సమావేశంలో దిశా నిర్దేశం చేయడం జరిగిందన్నారు. ఈ దిశగా ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ తో పనిచేసే కౌంట్ 366 వారి స్ట్రీమ్ అనే పరికరాన్ని ఆక్వా రైతులకు పరిచయం చేసి పనితీరును పరిశీలించేందుకు జిల్లా వ్యాప్తంగా 30 మంది రైతులను ఎంపిక చేసి నేడు ఈ సమావేశంలో పరికరాలు అందించేందుకు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆక్వా సాగు అనేది కష్టమైన, ఒడిదుడుకులతో కూడుకున్నదని, పర్యావరణ మార్పులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సాంకేతికతను జోడిస్తే ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. కౌంట్ 366 వారు రూపొందించిన ఆక్వా పరికరాన్ని సెల్ ఫోన్ కు అనుసంధానం చేసి ఎప్పటికప్పుడు డివో, పీహెచ్, టెంపరేచర్ వంటివి తెలుసుకోవడానికి వీలు కలుగుతుందని, దీనికి అనుగుణంగా తక్షణ చర్యలకు అవకాశం ఉంటుందన్నారు. కౌంట్ 366 కంపెనీ ప్రయోగాత్మకంగా మన జిల్లాలోని రైతులకు ఒక పంట కాలానికి సంబంధించి ఉచితంగా పరికరాలను అందించడానికి ముందుకు వచ్చిందని, వీటి పనితీరును క్షేత్రస్థాయిలో పరిశీలించిన తరువాత, మిగతా ఆక్వా రైతులకు మీ ద్వారా సమాచారాన్ని, పని తీరును, ఈ పరికరం వినియోగించడం వలన కలిగే లాభాలను తెలియజేయాలన్నారు. జిల్లాలోని సుమారుగా 1.30 లక్షల ఎకరాల్లో ఆక్వా సాగు జరుగుచున్నదని, ప్రతి రైతు ఈ పరికరం పై అవగాహన పెంచుకుని వినియోగించి పరిశీలించాలన్నారు. సాంకేతికతను జోడించడం ద్వారా ఉత్పత్తి ఖర్చు తగ్గి లాభం పెరుగుతుందన్నారు.

రానున్న 24 గంటలలో వాతావరణం మార్పుల కారణంగా చేపట్టవలసిన చర్యలను ముందుగానే ఈ పరికరం ద్వారా తెలుసుకోవచ్చు అన్నారు. ఆక్వా చెరువులకు నిరంతరాయంగా ఏరియేటర్స్ ను వినియోగించడం జరుగుతుందని, ఈ పరికరం ద్వారా ఏరియేటర్స్ ఏ మేరకు వినియోగించాలో తెలుసుకోవడం కారణంగా కరెంటు కూడా పెద్ద మొత్తంలో ఆదా చేయవచ్చు అన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఆక్వా సెక్టార్‌లో నూతన సాంకేతిక పద్ధతులను అవలంబిస్తే మార్కెటింగ్ కూడా బాగుంటుందన్నారు. విద్యుత్ ఆదా అవటంతో పాటు, రొయ్యి సీడ్ దశ నుండి పట్టుబడి పట్టే వరకు బాగా అభివృద్ధి చెంది దిగుబడి పెరుగుతుందన్నారు. ఈ సమావేశంలో మత్స్య శాఖ సహాయ సంచాలకులు ఎల్ ఎల్ ఎన్ రాజు, ప్రసాదరావు, ఆక్వాజెనిక్స్ ప్రో మార్కెటింగ్ సేల్స్ హెడ్ ఏఈ వరప్రసాద్, మార్కెటింగ్ డైరెక్టర్ కొమ్ముల మురళీకృష్ణ, స్టేట్ ఆక్వా మెడిసిన్ డీలర్స్ ప్రెసిడెంట్ సిహెచ్ కృష్ణంరాజు, ఆక్వా ఫార్మర్స్ సెక్రటరీ సుబ్బరాజు, మెంబర్స్ గోపాలకృష్ణ, బాబి, ఆక్వా రైతులు, మత్స్య శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




## అల్‌ఫలా వర్సిటీ చుట్టూ బిగుస్తున్న ఉచ్చు

**వర్సిటీ కేంద్రాలపై ఇడి ఆకస్మిక సోదాలు**

**ఫరీదాబాద్, నవంబరు 18:** దేశ రాజధాని ఢిల్లీలో పేలుడు ఘటనపై అధికారులు ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నారు. ఎర్రకోట కారు పేలుడు కేసు దర్యాప్తు ముఖ్యంగా అల్ ఫలాహ్ యూనివర్సిటీ చుట్టూ తిరుగుతున్నది. అందులో పనిచేస్తున్న పలువురు వైద్యులు ఢిల్లీ పేలుడు కేసులో అరెస్టైన విషయం తెలిసిందే. దాడి ప్లాన్ వెనుక వారి హస్తం ఉన్నట్లు ఆరోపణలు రావడంతో దర్యాప్తు అధికారులు వారిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. ఇక అరెస్టైన వైద్యులంతా హర్యానాలోని అల్‌ఫలాహ్ విశ్వవిద్యాలయానికి చెందిన వారు కావడంతో ఈ కేసు దర్యాప్తు వర్సిటీ చుట్టే తిరుగుతోంది. ఈ వర్సిటీ ఉగ్రకార్యకలాపాలకు అడ్డా అంటూ ఇప్పటికే వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. ఇక దర్యాప్తులో భాగంగా అల్ ఫలాహ్ విశ్వవిద్యాలయ నిధులపై అధికారులు దర్యాప్తు ముమ్మురం చేశారు. ఇందులో భాగంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు మంగళవారంఉదయం ఢిల్లీ సహా దాదాపు 25 ప్రదేశాల్లో దాడులు చేశారు. ఓఖ్లాలోని అల్ ఫలాహ్ వర్సిటీ ఆఫీస్, యూనివర్సిటీ ట్రస్టీలు, సంబంధిత వ్యక్తులు, వర్సిటీకి సంబంధం ఉన్న సంస్థల్లో సోదాలు చేపట్టారు. విశ్వవిద్యాలయం నిధులపై దర్యాప్తు చేయాలని ప్రభుత్వ ఆదేశాలతో ఈడీ ఈ మేరకు సోదాలు చేపట్టింది. విశ్వవిద్యాలయానికి అందుతున్న నిధులు, వాటి మూలాలపై దర్యాప్తును షురూ చేసారు.

# ఐ బొమ్మ వెబ్‌సైట్ గోల్‌మాల్ రంగంలోకి ఇడి

**- సమాచారమివ్వాలని పోలీసులకు లేఖ**
**- రిమాండ్ రిపోర్టులో కీలక విషయాలు**



హైదరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త: దేశ వ్యాప్తంగా అనేక భాషల సినిమాలను, ఓటిటి కంటెంట్లను పైరసీ చేస్తూ బెట్టింగ్ యాప్‌లతో కుమ్మక్కైన ఐ బొమ్మ వెబ్‌సైట్ వ్యవహారంలో మంగళవారం నాడు కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఈ గోల్‌మాల్ వ్యవహారంలో నిజాలను నిగ్గు తేల్చేందుకు కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) రంగంలో దిగింది. దీనికి సంబంధించిన అన్ని వివరాలను తమకు ఇవ్వాలని ఈడీ అధికారులు సిటీ పోలీసు అధికారులను కోరుతూ లేఖ రాశారు. తెలుగుతో పాటు అనేక భాషల సినిమాలను, ఓటిటి కంటెంట్లను విడుదలకు ముందే అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో పైరసీ చేస్తూ సినీ రంగాన్ని తీవ్ర సంక్షోభంలో నెట్టిన ఐ బొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవి వ్యవహారంలో బెట్టింగ్ యాప్స్ వుండడం, క్రిప్టో కరెన్సీ లావాదేవీలు బయట పడడంతో ఇందులోని నిజాలను రట్టు చేసేందుకు ఈడీ రంగంలో దిగింది. బెట్టింగ్ యాప్స్‌ల అక్రమాలపై ఈడీ దేశ వ్యాప్తంగా పలుచోట్ల కేసులు నమోదు చేసి విచారిస్తుండడం తెలిసిందే. ఈడీ విచారణకు హాజరైన వారిలో సినీ తారలతో పాటు క్రికెటర్లు కూడా వుండడం విదితమే. ఈ విచా రణ ఇంకా కొనసాగుతోంది. ఈ క్రమంలో ఐ బొమ్మ వ్యవహారం రట్టవగా ఇందులో బెట్టింగ్ యాప్స్ పాత్ర వుండడంతో దీనికి సంబంధించిన పూర్తి వివరాలను తమకు ఇవ్వాలని ఈడీ అధికారులు సిటీ పోలీసులకు లేఖ రాశారు. అవసరం అయితే దీనిపై తాము వేరుగా కేసు నమోదు చేసి, రవిని అరెస్టు చేసి, కస్టడీలోకి తీసుకుని అతన్ని మరింతగా విచారించేందుకు ఈడీ అధికారులు రెడీ అవుతున్నారు. ప్రస్తుతం చంచల్‌గూడ జైల్లో రవి వుండగా అతని అక్రమాలపై ఈడీ అధికారులు ఇప్పటికే మీడియాలో వచ్చిన వివరాలు, అతనిపై సిని వర్గాల వారు చేసిన ఫిర్యాదులను తీసుకుని పరిశీలిస్తున్నారు.

### రిమాండు రిపోర్టులో కీలక విషయాలు

ఇదిలావుండగా ఐ బొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవి రిమాండు రిపోర్టులో పోలీసులు కీలక విషయాలు వెల్లడించారు. రవి తన గోల్‌మాల్ తన కార్యకలాపాల కోసం ఐ బొమ్మ, బప్పం టివిల పేరుమీద మొత్తం 17 వెబ్‌సైట్లను ఏర్పాటు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఇందులో ఐ బొమ్మ పేరిట ఐబొమ్మ, ఐబొమ్మ నెక్సాస్, ఐబొమ్మ మార్కెట్, ఐబొమ్మ వన్ వుండగా బప్పం టివి పేరిట బప్పం టివి, బప్పం సిని, బప్పం కొ ఇన్, బప్పం నెట్, బప్పం ఓఆర్‌జి, బప్పం ఈయు వుంది, కాగా ఇమ్మడి రవి పైరసీ సినిమాలు ఉచితంగా తన టివిలలో చూపినందుకు వినియోగదారుల వ్యక్తిగత వివరాలను వారికి తెలియకుండా కాజేయడం తెలిసిందే. ఇలా కోట్లాది మంది వివ రాలను ఇతను కాజేసి వాటిని బెట్టింగ్ యాప్స్ నిర్వాహకులకు ఇచ్చి దండిగా డబ్బులు తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఇందుకుగానూ రవి బెట్టింగ్ యాప్స్‌ల నిర్వాహకుల నుంచి క్రిప్టో కరెన్సీ వాలెట్ల ద్వారా తన ఐసిఐసిఐ ఎన్‌ఆర్‌ఈ ఖాతాకు భారీగా డబ్బులను వేయించుకునేవాడని పోలీసులు తమ రిమాండు రిపోర్టులో తెలిపారు. తన గోల్ మాల్ కార్యకలాపాలు యధేచ్ఛగా సాగేందుకు ఐ బొమ్మకు బెట్టింగ్ సైట్లకు మధ్య ట్రేడర్స్ ఇన్.కం, మార్కెట్ ఇండియా

## ఇద్దరు బిడ్డలతో సహా తండ్రి గోదావరిలో దూకి ఆత్మహత్య

**కోనసీమ జిల్లా లక్కవరంలో విషాదం**

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబరు 18, ప్రభాతవార్త: ఏం జరిగిందో ఏమో ఎంతో భవిష్యత్తు ఉన్న తన ఇద్దరు పిల్లలతో సహా గోదావరి నదిలోకి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడో వ్యక్తి. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గం మల్కిపురం మండలం లక్కవరం గ్రామానికి చెందిన శిరిగినీడి దుర్గాప్రసాద్ (43) ఫైనాన్స్ వ్యాపారం నిర్వహిస్తున్నాడని తెలిపారు. వ్యాపారంలో వచ్చిన నష్టాలో ఏమో తెలియదు గానీ జీవితంపై విరక్తి చెంది తనతో పాటు కుమారుడు మోహిత్ (14), కుమార్తె చిట్టి (11)లను అనంత లోకాలకు తీసుకుపోయాడు. సోమవారం సాయంత్రం సమయంలో ఆధార్ కార్డులు అప్డేట్ చేయించే నిమిత్తం తన మోటార్ సైకిల్ పై ఇద్దరు పిల్లలను ఎక్కించుకొని ఇంటి నుండి వెళ్లినట్లు సమాచారం. చించినాడ బ్రిడ్జిపై దుర్గాప్రసాద్ మోటార్ సైకిల్‌తో పాటు, ముగ్గురి పాదరక్షలు అక్కడ ఉండడంతో ఆత్మహత్యకు పాల్పడినట్లు అనుమానం వ్యక్తం చేశారు. మోటార్ సైకిల్ కవర్‌లో దుర్గాప్రసాద్ పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, ఫోన్ నెంబర్ కలిగిన కాగితం లభించడంతో వారే నదిలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు భావించారు. మంగళవారం ముగ్గురి మృత దేహాలు లభ్యమైనట్లు సమాచారం. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. దీంతో లక్కవరం గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.



# నెల్లూరు జిల్లాలో 100 డెయిరీలు

**ఎపి డెయిరీ అభివృద్ధి సహకార సమాఖ్య ఓఎస్‌డి రమణ**

నెల్లూరు అగ్రికల్చర్, నవంబర్ 18, ప్రభాతవార్త: నెల్లూరు జిల్లాలో 100 మహిళా సహకార సంఘాల డెయిరీల ఏర్పాటు ప్రభుత్వ లక్ష్యమని, ఆంధ్ర ప్రదేశ్ డెయిరీ డెవలప్మెంట్ కోఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్, ఓఎస్‌డి కెవి. రమణ తెలిపారు. నెల్లూరులోని జిల్లా పశుసంవర్ధక శాఖ కార్యాలయ సమావేశ మందిరంలో మహిళా డెయిరీ సహకార సంఘాల నిర్వహణపై కార్యదర్శులకు ఏర్పాటుచేసిన శిక్షణా కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ సహకారంతో మహిళా డెయిరీ సహకార సంఘాలను బలోపేతం చేస్తున్నామన్నారు. తద్వారా మహిళలు ఆర్థికంగా ఎదిగే అవకాశం కలుగు తుందన్నారు. జిల్లాలో ఇప్పటికే ఏపీ డీడీసీఎఫ్ లిమిటెడ్ ద్వారా 49 భవనాలను నిర్మించడం జరిగిందన్నారు. ఆ గ్రామా లన్నిటిలో సహకార సంఘాలు ఏర్పాటు చేసి, వాటిని మహిళా డెయిరీ సహకార సంఘాల ద్వారా నిర్వహించాలని జిల్లా సంయుక్త సంచాలకులు కే.రమేష్ నాయక్ కు సూచించారు. ఆంధ్రప్రదేశ్ లో మహిళా డెయిరీ సహకార సంఘాల ఏర్పాటులో నెల్లూరు జిల్లాను ముందు వరుసలో నిలిపేందుకు కృషిచేసిన జేడీ కె.రమేష్ నాయక్, సహాయ సంచాలకులు డాక్టర్ ఎస్.శశిధర్, డాక్టర్ వి.వి.సాయి చక్రవర్తిని ఆయన అభినందించారు. అనంతరం జాయింట్ డైరెక్టర్ కె. రమేష్ నాయక్ మహిళా డెయిరీ సహకార సంఘాల ఆవశ్యకతను వివరించారు. ఈ సమావేశానికి ఆ శాఖ డిప్యూటీ డైరెక్టర్లు డాక్టర్ టి.సోమయ్య, డాక్టర్ నాగమణి హాజరై తమ విలువైన సలహాలు సూచనలను అందించారు. ఈ కార్యక్రమంలో మహిళా కార్యదర్శిలకు, రైతులకు డెయిరీ మెటీరియల్ తో పాటు, బైలాస్ అందించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో 16 మండలాల ఏహెచ్‌ఎలు, డెయిరీ మహిళా సహకార సంఘాల కార్యదర్శులు పాల్గొన్నారు.

# షేక్ హసీనాను భారత్ అప్పగిస్తుందా?

- బంగ్లా వినతిపై ఇంకా స్పందించని వైనం
- ప్రస్తుతం భారత్ ఆశ్రయంలో ఉన్న హసీనా



**ధాకా, నవంబరు 18:** బంగ్లాదేశ్‌లో మరణశిక్ష పడిన షేక్ హసీనాను ఆ దేశానికి అప్పగిస్తారా లేదా అనేది ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. షేక్ హసీనాను దోషిగా తేల్చిన ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రిబ్యునల్ ఆమెకు మరణశిక్ష విధించింది. దీంతో ఆమెను తక్షణమే తమకు అప్పగించాలని బంగ్లాదేశ్ భారత్‌కు విజ్ఞప్తి చేసింది. ఈ నేపథ్యంలోనే ఆమె మరణశిక్షపై స్పందించిన భారత్ ఆమెను అప్పగించాలన్న విజ్ఞప్తిపై మాత్రం ఎలాంటి సమాధానం ఇవ్వలేదు. బంగ్లాదేశ్ మాజీ ప్రధానమంత్రి షేక్ హసీనాకు ఆ దేశ కోర్టు మరణశిక్ష విధించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఆమె భారత్‌లో ఆశ్రయం పొందుతుండగా షేక్ హసీనాకు ఆ దేశ ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రిబ్యునల్ మరణశిక్ష విధించినందున ఆమెను తమకు అప్పగించాలని బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం భారత్‌ను కోరింది. ఈ నేపథ్యంలోనే ఇప్పుడు షేక్ హసీనా అప్పగింత అంశం భారత్‌బంగ్లాదేశ్ దౌత్య సంబంధాల్లో కీలక మలుపుగా మారింది. ప్రస్తుతం భారత్‌లో ఉంటున్న హసీనాను వెంటనే తమకు అప్పగించాలని ధాకాలోని తాత్కాలిక ప్రభుత్వం న్యూఢిల్లీని కోరింది. 2024 జూలైలో బంగ్లాదేశ్‌లో చెలరేగిన విద్యార్థుల తిరుగుబాటును అణచివేసేందుకు అప్పటి ప్రధాని షేక్ హసీనా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినందుకు గాను హెలికాప్టర్లు, డ్రోన్‌లు, మారణాయుధాలను ఉపయోగించి విద్యార్థి నిరసనకారులను చంపడానికి ప్రయత్నించారనే ఆరోపణలపై షేక్ హసీనాకు ట్రిబ్యునల్ మరణశిక్ష విధించింది. భారత్‌బంగ్లాదేశ్ మధ్య ఉన్న ఒప్పందం ప్రకారం శిక్ష పడిన షేక్ హసీనా, అసదుజ్జమాన్ ఖాన్‌లను అప్పగించడం న్యూఢిల్లీకి తప్పనిసరి బాధ్యత అని పేర్కొంది. మానవత్వానికి వ్యతిరేకంగా నేరాలకు పాల్పడిన వీరిద్దరికీ ఆశ్రయం కల్పించడం స్నేహపూర్వకం కాని చర్యగా పరిగణిస్తామని హెచ్చరించింది. షేక్ హసీనాకు విధించిన మరణశిక్ష తీర్పుపై స్పందించిన భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ తాము తీర్పును గమనించామని తెలిపింది. అయినప్పటికీ షేక్ హసీనాను అప్పగించాలనే ధాకా డిమాండ్‌పై మాత్రం స్పందించలేదు. పొరుగు దేశంగా బంగ్లాదేశ్ ప్రజల ప్రయోజనాల కోసం శాంతి, ప్రజాస్వామ్యం, స్థిరత్వం ఉండేలా చూస్తామని తెలిపింది. ఈ లక్ష్యాలను సాధించడానికి తాము నిర్మాణాత్మకంగా వ్యవహరిస్తామని స్పష్టం చేసింది. ఒప్పందం ప్రకారం అభ్యర్థనలను సాధారణంగా గౌరవించినప్పటికీ షేక్ హసీనాను బంగ్లాదేశ్‌కు భారత్ అప్పగించే అవకాశం చాలా తక్కువగా ఉందని తెలుస్తోంది. భారత చట్టాలు, ద్వైపాక్షిక ఒప్పందం రెండూ మన దేశానికి చాలా వెసులుబాటును కల్పిస్తున్నాయి. ఒప్పందంలోని ఆర్టికల్ 8 ప్రకారం నిందితుడిపై ఉన్న అభియోగాలు అన్యాయమైనవి లేదా అణచివేతకు గురిచేసేవి అని నిరూపించగలిగితే అప్పగింత అభ్యర్థనను తిరస్కరించే అవకాశం ఉంటుంది. షేక్ హసీనాపై ఉన్న ఆరోపణలు రాజకీయ ప్రేరేపితమైనవి కావచ్చనే కారణంతో భారత్ ఈ విజ్ఞప్తిని తిరస్కరించే అవకాశం ఉంది. ఆర్టికల్ 6 ప్రకారం హత్య, ఉగ్రవాదం వంటి తీవ్రమైన నేరాలు మినహా రాజకీయ స్వభావం ఉన్న నేరాలకు నిందితులను అప్పగించడాన్ని తిరస్కరించవచ్చు. షేక్ హసీనాపై ఉన్న కొన్ని ఆరోపణలు దీని పరిధిలోకి రాకపోవచ్చని సంబంధిత వర్గాల ద్వారా తెలుస్తోంది.

పరస్పర అప్పగింత ఒప్పందం 1962లోని సెక్షన్ 29 భారత ప్రభుత్వానికి రాజకీయ ప్రేరేపిత అభ్యర్థనలను న్యాయ ప్రయోజనాలకు విరుద్ధంగా ఉన్న అభ్యర్థనలను తిరస్కరించే అధికారాన్ని ఇస్తుంది.



# బంగ్లాలో రేగిన హింస

## పలు ప్రాంతాల్లో పేలుళ్లు, వాహనాల ధ్వంసం

### ఇద్దరు మృతి, పలువురికి గాయాలు

### బంద్‌కు అవామీలీగ్ పిలుపు

**ధాకా, నవంబరు 18:** బంగ్లాదేశ్ మరోమారు హింసాకాండతో రగిలిపోతోంది. మాజీ ప్రధాని షేక్ హసీనాకు అంతర్జాతీయ నేరాల ట్రిబ్యునల్ మరణశిక్ష విధించడంతో బంగ్లాదేశ్‌లో మళ్లీ హింసాకాండ చెలరేగింది. ఐసిటి తీర్పును నిరసిస్తూ బంగ్లాదేశ్ బంద్‌కు హసీనా పార్టీ అవామీ లీగ్ పిలుపునిచ్చింది. సోమవారం మొదలైన హింసాత్మక ఘర్షణలు మంగళవారం కూడా కొనసాగాయి. విద్యార్థి ఉద్యమాలతో సంబంధమున్న వ్యక్తులు కొందరు బంగ్లాదేశ్ వ్యవస్థాపకుడు షేక్ ముజిబుర్ రెహమాన్ ఇంటికి నిప్పుపెట్టడానికి ప్రయత్నించగా, హసీనా మద్దతుదారులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఘర్షణ చెలరేగింది. దాదాపు ఐదారు జిల్లాల్లో ప్రభుత్వ, ప్రైవేటు వాహనాలకు నిప్పుపెట్టారు. కార్యాలయాల్లోకి చొరబడి ఫర్నీచర్ ధ్వంసం చేశారు. రెండు విద్యాసంస్థల్లోకి ఆందోళనకారులు చొరబడి బీభత్సం సృష్టించారు. అనేక చోట్ల బాంబులు పేలాయి. కోట్లిపారాలో జరిగిన బాంబు పేలుడులో ముగ్గురు పోలీసులు గాయపడ్డారు. ఇద్దరు మృతి చెందారు. పలువురు ఆందోళనకారులు కూడా గాయపడినట్లు అధికారులు తెలిపారు. నిరసనకారులను చెదరగొట్టడానికి పోలీసులు టియర్ గ్యాస్ షెల్స్ ప్రయోగించారు. లాఠీచార్జ్ చేశారు. అనేక సౌండ్ గ్రనేడ్లను ఉపయోగించారని డిప్యూటీ పోలీస్ కమిషనర్ మసూద్ ఆలం తెలిపారు. అవామీ లీగ్ బంద్ పిలుపు నేపథ్యంలో దేశవ్యాప్తంగా ప్రజారవాణ నిలిచిపోయింది. వ్యాపార సముదాయాలు, ప్రభుత్వ కార్యాలయాలు మూసివేశారు. సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఐసిటి తీర్పు పక్షపాతంతో కూడినది, రాజకీయంగా ప్రేరేపించబడిన ప్రతీకారం అని అవామీ లీగ్ పార్టీ అగ్రనేత జహంగీర్ కబీర్ నానక్ అభివర్ణించారు. బంగ్లాదేశ్ ప్రజలు ఈ నిర్ణయాన్ని ఎప్పటికీ అంగీకరించరని పేర్కొన్నారు. ఈ మేరకు సోషల్ మీడియాలో వీడియో విడుదల చేశారు. ఐసిటి తీర్పు నేపథ్యంలో యూనస్ అవామీ లీగ్‌ను నిషేధించడం గమనార్హం.

# ట్రంప్ గాజా శాంతి ప్రణాళికకు భద్రతా మండలి ఆమోదం



**న్యూయార్క్, నవంబరు 18:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతిపాదించిన గాజా శాంతి ప్రణాళికకు ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి ఆమోదం తెలిపింది. రెండేళ్లుగా సాగుతున్న ఇజ్రాయెల్-హమాస్ యుద్ధానికి ముగింపు పలికేందుకు 20 సూత్రాల ప్రణాళికను డొనాల్డ్ ట్రంప్ ప్రతిపాదించిన విషయం తెలిసిందే. అంతర్జాతీయ బలగాల నియోగం, యుద్ధ విరామం, పునర్నిర్మాణం, పాలనకు మార్గదర్శకాలు ఇందులో ఉన్నాయి. ఈ ఒప్పందంపై ఇజ్రాయెల్-పాలస్తీనా తీవ్రవాద గ్రూపు హమాస్ గత నెల 10న సంతకాలు చేశాయి. ఐక్యరాజ్య సమితిలో సోమవారం జరిగిన ఓటింగ్‌లో అమెరికా, యుకె, ఫ్రాన్స్, సోమాలియా సహా మొత్తం 13 దేశాలు గాజా శాంతి ప్రణాళికకు మద్దతు పలికాయి. వీటో అధికారం ఉన్న రష్యా, చైనా ఓటింగ్‌కు దూరంగా ఉన్నాయి. గత నెలలో యుద్ధ విరామం, బందీల విడుదల ఒప్పందంతో ప్రణాళిక మొదటి దశను అమలు చేసిన సంగతి తెలిసిందే. బోర్డ్ ఆఫ్ పీస్ అనే తాత్కాలిక సంస్థను ఏర్పాటు చేసి.. గాజా పునర్నిర్మాణాన్ని పర్యవేక్షించాలన్నది గాజా ప్లాన్ ఉద్దేశం. కాగా, ఈ తీర్మానాన్ని హమాస్ ఖండించింది. ఇది గాజా ప్రజల స్వతంత్రతను హరించడమేనని మండిపడింది. పాలస్తీనా ప్రజల స్వాతంత్ర్యం, స్వయంపాలన హక్కులను ఈ తీర్మానం గౌరవించడం లేదని, ఇక్కడి ప్రజల రాజకీయ ఆకాంక్షలను పక్కనపెట్టి తాత్కాలిక పాలనా సంస్థ పేరుతో ఇతర దేశాల నిర్ణయాలను రుద్దే ప్రయత్నంగా కనిపిస్తున్నదని విమర్శించింది. గాజా భవిష్యత్తును గాజా ప్రజలే నిర్ణయించాలని, విదేశీ బలగాలు, పాలనా సంస్థలు తమ అభిప్రాయాలను రుద్దకూడదని పేర్కొంది. రెండేళ్ల క్రితం ఇజ్రాయెల్‌పై హమాస్ అనూహ్య దాడితో యుద్ధం మొదలైన సంగతి తెలిసిందే. 2023 అక్టోబరు 7న ఇజ్రాయెల్‌పై హమాస్ మెరుపు దాడికి దిగింది. దాదాపు 1,200 మందిని హతమార్చి, 250 మందికిపైగా బందీలుగా చేసుకుంది. హమాస్ దాడికి ప్రతీకారంగా గాజాపై ఇజ్రాయెల్ చేపట్టిన దాడుల్లో 67,000 మందికిపైగా పాలస్తీనా పౌరులు మరణించారు. ఇజ్రాయెల్ దాడుల్లో వేలాది ఇళ్లు నేలమట్టం కాగా లక్షలాది మంది ప్రజలు నిరాశ్రయులై టెంట్లలో తలదాచుకుని జీవిస్తున్నారు.

## ఐదు కోర్టు కాంప్లెక్స్‌లు, విద్యాసంస్థలకు బాంబు బెదరింపులు!

**న్యూఢిల్లీ, నవంబరు 18:** ఢిల్లీలో ఐదు కోర్టు కాంప్లెక్స్‌లకు బాంబు బెదింపు ఇమెయిల్స్ వచ్చాయి. దీనితో అన్ని జిల్లాకోర్టుల్లోను బందోబస్తును పెంచారు. అదనపు దళాలను నియమించారు. బాంబు డిస్పోజల్ స్క్వాడ్‌ప్రస్తుతం అన్ని కోర్టులను తనిఖీలుచేస్తోంది. ముందుగా సాకేత్‌కోర్టు ఆవరణలో తనిఖీలుచేపట్టింది. మధ్యాహ్నం వరకూ ఈ కోర్టులో విచారణలు నిలిపివేసారు. అంతేకాకుండా ఈ కోర్టు ఆవరణలన్నింటినీ హైరిస్క్ ప్రాంతాలుగా ప్రకటించారు. అదనపు బలగాలను తక్షణమే అక్కడకు పంపించారు. జైషే మహ్మద్ పేరిట ఐదు జిల్లా కోర్టులు, పాటియాలా కోర్టు, సాకేత్ కోర్టు, రోహిణి కోర్టు, ద్వారక కోర్టు వీటన్నింటిని బాంబులతో పేల్చివేస్తామని ఈమెయిల్ పంపించారని పోలీసులు చెప్పారు. ఉదయం 11 గంటలకు బాంబులతో పేల్చేస్తామని తమకు వార్నింగ్ వచ్చిందని ఒక న్యాయవాది చెప్పారు. అలాగే లాయర్స్ ఛాంబర్ బ్లాక్‌నుపేల్చివేస్తామని చెప్పడంతో వెంటనే ఖాలీచేయించామన్నారు. జైషే మహ్మద్‌పేరిట ఈ మెయిల్ వచ్చినట్లు నిర్ధారించారు. న్యాయాధికారులు, బార్ అసోసియేషన్‌లకు కూడా ఈ సమాచారం వచ్చింది. తక్షణమే ఆ ప్రాంతాలను ఖాళీ చేయించామని బార్ అసోసియేషన్ తెలిపింది. అలాగే సిఆర్‌పిఎఫ్ స్కూళ్లకు కూడా బాంబు బెదిరింపులు వచ్చాయి. ద్వారకా, ప్రశాంత్ విహార్‌లలో ఉన్న స్కూళ్లను బాంబులతో పేల్చేస్తామన్నారు.

# ఇవిఎంలలో పోలింగ్‌కు ముందే 25 వేల ఓట్లు

**స్పందించిన ఇసి**

**పాట్నా,నవంబరు 18:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో పోలింగ్‌కు ముందే ఈవీఎంలలో 25 వేల ఓట్ల చొప్పున ఓట్లు పడ్డాయన్న ఆర్జేడీ సీనియర్ నేత జగదానంద సింగ్ ఆరోపణలపై ఎన్నికల సంఘం స్పందించింది. ఆయన ఆరోపణలను ఖండిస్తున్నట్లు తెలిపింది. బీహార్ తీర్పు ప్రజల అభీష్టాన్ని ప్రతిబింబించ లేదని, ఈవీఎంలలో అవకతవకలు జరిగినందున న్యాయస్థానాన్ని ఆశ్రయించే అవకాశం లేకపోలేదని ఆర్జేడీ సోమవారం పేర్కొంది. పోలింగ్ ప్రారంభానికి ముందే ప్రతి ఈవీఎంలలో 25 వేల ఓట్లు పడ్డాయని, అయినప్పటికీ తాము 25 సీట్లు సాధించామని జగదానంద సింగ్ అన్నారు. ఈ ఆరోపణలపై స్పందించిన ఎన్నికల సంఘం, ఇది సాంకేతికంగా అసాధ్యమని స్పష్టం చేసింది. ఎన్నికల ప్రక్రియలో అనుసరించిన నిబంధనల ప్రకారం ఇవి తప్పుడు ఆరోపణలని పేర్కొంది. పోలింగ్‌కు ముందు 25 వేల ఓట్లు ఉండటం అనేది అసాధ్యమని తెలిపింది. ఈవీఎంలకు బ్లూటూత్, ఇంటర్నెట్, ఇతర కనెక్షన్లు ఏవీ ఉండవని గుర్తు చేసింది. బయటి నుంచి ఈవీఎంను యాక్సెస్ చేయడం లేదా డిజిటల్ ట్యాంపరింగ్ చేయడం అసాధ్యమని తెలిపింది. పోలింగ్‌కు ముందు ఈవీఎంలలో ప్రతి అభ్యర్థికి సున్నా ఓట్లు కనిపిస్తాయని తెలిపింది. పార్టీల ఏజెంట్ల సమక్షంలోనే మాక్ పోలింగ్ నిర్వహిస్తారని తెలిపింది. ఆ తర్వాత మాక్ పోల్ ఓట్లను కూడా తొలగిస్తారని వెల్లడించింది. ఈవీఎంల పంపిణీ కూడా ర్యాండమ్‌గా ఉంటుందని, కాబట్టి ఏ ఓటింగ్ యంత్రం ఏ పోలింగ్ కేంద్రానికి వెళుతుందో ఎవరూ చెప్పలేరని స్పష్టం చేసింది. పోలింగ్ ప్రక్రియ ప్రతి దశలో పార్టీల ఏజెంట్లు ఉంటారని తెలిపింది. రెండు విడతల్లోనూ ఆర్జేడీ ఒక్కసారి కూడా అభ్యంతరాలు చెప్పలేదని ఎన్నికల సంఘం తెలిపింది.

## డ్రగ్స్ మాఫియా కట్టడికి

# సైనిక చర్యలు చేపట్టాల్సిందే



**వెనిజులా, మెక్సికో, కరీబియన్ దేశాలకు ట్రంప్ హెచ్చరిక**

**వాషింగ్టన్, నవంబరు 18:** వెనిజులాతోపాటు మెక్సికో ఇతర సమీపదేశాలు కేంద్రంగా పెచ్చుమీరిన డ్రగ్ దందాలను కట్టడిచేసేందుకు అవసరమైతే సైనిక చర్యలుసైతం ఉంటాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ హెచ్చరించారు. ఈ డ్రగ్స్ మాఫియాలవల్లనే నేరాలు, ఘోరాలు పెరిగిపోతున్నాయని ఆయన అన్నారు. అలాగే వెనిజులా కేంద్రంగా కూడా డ్రగ్స్ మాఫియాలు రెచ్చిపోతున్నాయని, అవసరమైతే సైనిక చర్యను ఎంతమాత్రం సందేహించబోమని ఆయన అన్నారు. ఓవల్ ఆఫీసులో మాట్లాడిన ట్రంప్ వెనిజులా, మెక్సికో దేశాలతోపాటు ఇతర కరీబియన్ దేశాల్లో అమెరికా సైనికదళాలు మొహరింపు, వైమానిక విన్యాసాలకు కారణం కేవలం డ్రగ్ అక్రమ రవాణాయేనని ఆయన అన్నారు. డ్రగ్స్‌ను కట్టడిచేసేందుకు మెక్సికోపైనా సైనిక చర్యకు వెనుకాడేది లేదనానరు. అయితే వెనిజులా అద్యక్షుడు నికొలాస్‌మదురోతో చర్చలు జరిపేందుకు తాను ఏక్షణం అయినా సిద్ధమేనని స్పష్టంచేసారు. అయితే అమెరికాతో సహా మరెవ్వరితోనూ కూడా తాను ముఖాముఖి చర్చలు జరిపేదిలేదని టివిషోలో స్పష్టం చేసారు. అమెరికాలో ఉన్న ఏ ఒక్కరితోనూ తాను చర్చలుజరిపేందుకు ఇష్టంలేదని అన్నారు. అమెరికా తమ ప్రాంతంలో మిలిటరీని మొహరిస్తోందని, ఇవుడు ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్లు, అనేక యుద్ధనౌకలు, యుద్ధ విమానాలుఅనేకం వచ్చాయని ఆయన ఆరోపించారు. అయితే ట్రంప్ మాత్రం వెనిజులా అధ్యక్షుడు ఉగ్రవాద డ్రగ్ సిండికేట్‌ఌ కొనసాగిస్తున్నారని ఆరోపించారు. అయితే నికొలస్ కుటుంబం తీవ్రంగా వనయతిరేకించింది. సెప్టెంబరునుంచి అమెరికా దళాలు అంతర్జాతీయ జలాల్లో వైమానిక దాడులునిర్వహించింది. ఈదాడుల్లో 83 మంది చనిపోయారు. వీరంతా డ్రగ్ అక్రమరవాణా చేస్తున్నట్లు అమెరికా ఆరోపిస్తోంది. అలాగే ట్రినిడాడ్‌లో కూడా అమెరికా నావికాదళాలు మిలిటరీ కవాతులు నిర్వహించాయి. ట్రినిడాడ్‌టొబాగోలో నెలలో రెండుసార్లు కవాతులు చేయడంపై ఆదేశం మండిపడుతోంది.

# నా తల్లిదండ్రుల పరిస్థితిపై దర్యాప్తు చేయండి

## కేంద్రాన్ని కోరిన లాలూ ప్రసాద్ పెద్ద కుమారుడు తేజప్రతాప్ యాదవ్



**పాట్నా, నవంబర్ 18:** బీహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూప్రసాద్ యాదవ్ కుటుంబంలో చీలికలు ఏర్పడిన విషయం తెలిసిందే ఈ నేపథ్యంలో లాలూ పెద్ద కుమారుడు తేజ్ ప్రతాప్ యాదవ్ తన కుటుంబ పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేశారు. తేజస్వి యాదవ్ సహాయకులు తమ కుటుంబాన్ని, పార్టీని ముక్కలు చేస్తున్నారని ఆరోపించారు. అటువంటి ద్రోహుల వల్ల తమ తల్లిదండ్రులు కూడా మానసిక వేధింపులకు గురవుతున్నట్లు తెలిసిందన్నారు. ఈ విషయంపై దర్యాప్తుకు ఆదేశించాలని ప్రధాని నరేంద్ర మోడీని, రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ముఖస్తుతి చేసేవారి కుట్రపూరిత రాజకీయాల వల్ల ఆర్జేడీని బలమైన పార్టీగా మార్చడానికి ఎన్నోఏళ్లు కష్టపడిన వారిని విస్మరిస్తున్నారు. దురాశ, అహంకారంతో విర్రవీగుతున్న తేజస్వీ సహాయకులు నా తల్లిదండ్రులు లాలూప్రసాద్, రబ్రీదేవిలను మానసికంగా, శారీరకంగా వేధింపులకు గురిచేస్తున్నట్లు తెలిసింది. నా తండ్రి ఇప్పటికే అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ పరిస్థితుల్లో వారు ఒత్తిడిని తట్టుకోలేరు. ఈ విషయంపై దర్యాప్తుకు ఆదేశించాలని ప్రధాని నరేంద్ర మోడీని, కేంద్ర మంత్రి అమిత్ షా, బీహార్ ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నాను అని తేజ్‌ప్రతాప్ పేర్కొన్నారు. తాను రాజకీయాల నుంచి వైదొలుగుతున్నానని, కుటుంబంతోనూ సంబంధాలను తెంచుకుంటున్నానని లాలూప్రసాద్‌కుమార్తె రోహిణి ఆచార్య ప్రకటించిన విషయం తెలిసిందే. ఆర్జేడీ ఎంపి సంజయ్‌యాదవ్, తేజస్వి మిత్రుడు రమీజ్‌ఖాన్ కారణంగానే పార్టీని వీడుతున్నట్లు తెలిపారు. అనంతరం లాలూ మరో ముగ్గురు కుమార్తెలు కూడా పాట్నాలోని ఆయన ఇంటి నుంచి ఢిల్లీకి వెళ్లిపోయారు. ఈ నేపథ్యంలో తన కుటుంబంలో జరుగుతున్న గొడవలకు తేజస్వీ సహాయకులే కారణమని తేజ్ ప్రతాప్ యాదవ్ ఆరోపిస్తున్నారు. కాగా ఈ విషయంపై లాలూప్రసాద్ స్పందిస్తూ తమ కుటుంబంలోని అంతర్గత విషయాలను తామే పరిష్కరించుకుంటామని వ్యాఖ్యానించారు.

# సంక్షిప్తంగా..

## ఎన్ఐఏ కస్టడీలో 'ఎర్రకోట' నిందితుడు

**న్యూఢిల్లీ, నవంబరు 18:** ఢిల్లీ లాల్‌ఖిలా బాంబు పేలుడులో పాల్గొన్న ఆత్మాహుతి బాంబు ఉమర్‌నబీ సన్నిహితుడు జసీర్ బిలాల్ వానికి ఢిల్లీకోర్టు పదిరోజులు ఎన్ఐఏ కస్టడీకి అనుమతించింది. 15 మంది మృతిచెందిన ఢిల్లీ పేలుడు కేసులో ఉమర్‌నబీకి అత్యంత సన్నిహితంగా బిలాల్‌వాని ఉన్నట్లు ఎన్ఐఏ గుర్తించి అదుపులోకి తీసుకుంది. ప్రిన్సిపల్ జిల్లా సెషన్స్ జడ్జి అంజుబజాజ్ చందనా ఎన్ఐఏ అభ్యర్థనను స్వీకరించింది. నిందితుడిని కస్టడీ విచారణచేసుకోవచ్చని ఆమోదించారు. ఈ విచారణ మొత్తం ఇన్‌కెమేరా వ్యవస్థలో జరిగింది. మీడియాను కూడా అనుమతించలేదు.



పోలీస్,ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్‌ను కోర్టు ఆవరణలో మొహరించారు. ఎలాంటి దాడులు జరిగినా ఎదుర్కొనేందుకు వీలుగా అదనపు దళాలు అక్కడ సిద్ధంగా ఉన్నాయి. జసీర్ ఉమర్‌నబీకి సాంకేతిక సహకారం అందించినట్లు విచారణలో తేలింది.

## బస్సుపై విరిగిపడిన కొండచరియలు, వియత్నాంలో ఆరుగురి మృతి

**హనోయ్, నవంబరు 18:** వియత్నాం ఆర్థిక రాజధాని హోచిమిన్‌లో ఆదివారం కురిసిన భారీ వర్షాలకు పర్వత మార్గంలో ప్రయాణిస్తున్న బస్సుపై కొండచరియలు విరిగిపడి ఆరుగురు మృతి చెందినట్లు స్థానిక మీడియా పేర్కొంది. మరో 19 మంది గాయపడ్డారు. హోచిమిన్ సిటీ నుంచి 32 మంది ప్రయాణికులతో బయలుదేరిన బస్సు తీరప్రాంత నగరమైన న్హాట్రంగాకు వెళ్తుండగా ఆదివారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. సెంట్రల్ హైల్యాండ్స్‌లోని ఖాహ్ లె పాస్ గుండా పర్వత మార్గంలో ప్రయాణిస్తుండగా కొండచరియలు విరిగిపడి



బస్సు ముందు భాగాన్ని ఢీకొట్టాయి. ఈ ఘటనలో ఆరుగురు మరణించారు. క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రికి తరలించారు.

## సరిహద్దుల్లోకి చొచ్చుకువచ్చిన 235 పాక్ డ్రోన్లు కూల్చివేత

**చండీఘర్, నవంబరు 18:** పాకిస్తాన్ భారత్ సరిహద్దుల్లోకి చొరబడిన 235 డ్రోన్లను ఈ ఏడాది కూల్చివేసామని సరిహద్దుభద్రతా దళం ఫ్రాంటియర్ అధికారులు వెల్లడించారు. డ్రగ్స్, ఆయుధాలను రవాణాచేస్తున్నట్లుగా గుర్తించిన ఈడ్రోన్లను ఎక్కడికక్కడ కూల్చివేసామన్నారు. సరిహద్దుల్లో స్మగ్లింగ్ కార్యకలాపాలను కట్టడిచేసే నిఘాలో భాగంగానే వీటిని కూల్చివేసామని చెప్పారు. అమృత్‌సర్‌లో మీడియాతో మాట్లాడుతూ బిఎస్ఎఫ్ ఐజి అతుల్ ఫుల్జేలే మంచుకకురిసే రోజుల్లో కొంతమేర దృశ్యవీక్షణం కష్టం అవుతున్నదని అయితే అయినప్పటికీ



స్మగ్లర్ల ఆటలు కట్టడిచేసినట్లు తఎ లిపారు. ఇందుకోసం ప్రత్యేక నిఘా సామగ్రిని రప్పించామని, మంచుకురిసే రోజుల్లోకూడా వీటిని వినియోగించవచ్చని ఆయన అన్నారు. అలాగేసరిహద్దుల్లోకి వస్తున్న వ్యక్తులపైనా నిఘా పెంచామన్నారు.

## మరోసారి మోడీని ప్రశంసించిన కాంగ్రెస్ నేత శశిథరూర్

**న్యూఢిల్లీ, నవంబర్ 18:** మోడీ సర్కార్ పట్ల అనుకూల వ్యాఖ్యలు చేస్తూ సొంత పార్టీ నుంచి విమర్శలు ఎదుర్కొంటున్న కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ మరోసారి ప్రధానిని ప్రశంసించారు. ఢిల్లీలో జరిగిన ఓ ప్రైవేట్ కార్యక్రమానికి తనను ఆహ్వానించారని ఆ కార్యక్రమంలో ప్రధాని మోడీ భారత్ నిర్మాణాత్మక అభివృద్ధి గురించి ప్రసంగించారని అన్నారు. ఎప్పుడూ ఎలక్షన్ మోడ్‌లో ఉంటానని అందరూ అంటారని తన ప్రసంగంలో మోడీ వెల్లడించిన అంశాన్ని థరూర్ గుర్తు చేశారు. కానీ ప్రజల సమస్యల విషయంలో ప్రధాని ఎప్పుడూ ఎమోషనల్ మోడ్‌లో ఉంటారని కితాబిచ్చారు. దేశంలో విద్యపై వలసవాదం ప్రభావం ఏ విధంగా ఉందనే విషయం గురించి మోడీ చెప్పిన మాటలను ఆయన గుర్తు చేసుకున్నారు. వలసవాద ఆలోచనా విధానం నుంచి బయట పడాలంటే భారతదేశ వారసత్వం, భాషలు, విజ్ఞాన వ్యవస్థలను తిరిగి పునరుద్ధరిం చాల్సిన అవసరముందని ఆయన చెప్పారన్నారు.

# రేపు సిఎంగా నితీశ్ ప్రమాణం

- ప్రధాని మోడీ, అమిత్‌షా, కేంద్ర మంత్రులురాక - ఎన్‌డిఏ పాలిత సిఎంలకు ఆహ్వానం
- ప్రతిపక్ష నేతగా ఉండలేను: తేజస్వి - ఓటమికి నాదే బాధ్యత: ప్రశాంత్ కిశోర్



**పాట్నా, నవంబరు 18:** బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ ఈ నెల 20వ తేదీ గురువారం ప్రమాణస్వీకారం చేయనున్నారు. సిఎంగా నితీశ్ బాధ్యతలు చేపట్టడం ఇది పదోసారి. ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి పాట్నాలో ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. మరోవైపు ప్రధానమంత్రి నరేంద్రమోడీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, జెపి నడ్డా, రాజ్‌నాథ్ సింగ్, ధర్మేంద్ర ప్రధాన్‌తోపాటు పలువురు కేంద్ర మంత్రులు, ఎన్‌డిఏ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులను ప్రమాణ స్వీకారోత్సవానికి ఆహ్వానించారు. ఇటు మంత్రివర్గ కూర్పుపై ఎన్‌డిఏ నేతలతో సిఎం నితీశ్‌కుమార్ సమాలోచనలు జరుపుతున్నారు. ఆరుగురు ఎమ్మెల్యేలకు ఒక మంత్రి చొప్పున బిజెపికి 15 లేదా 16, జెడియుకు 14, ఎల్‌జెపికి 3, హెచ్ఏఎం 1, ఆర్ఎల్ఎంకు 1 మంత్రి పదవి దక్కనున్నట్లు సమాచారం. జెడియు వర్కింగ్ ప్రెసిడెంట్ సంజయ్ కుమార్ ఝా మీడియాతో మాట్లాడుతూ.. "నితీశ్ కుమార్ నేతృత్వంలో ఎన్‌డిఏ ప్రభుత్వాన్ని బీహార్ ప్రజలు ఇటీవల ఎన్నికల్లో భారీ మెజారిటీతో ఆశీర్వదించారు. ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికి కృషి చేస్తాం. గురువారం నితీశ్ నేతృత్వంలో ఎన్‌డిఏ ప్రభుత్వం కొలువుదీరనుంది. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. ప్రధాని మోడీ, బిజెపి సీనియర్ నాయకులు, కేంద్ర మంత్రులు హాజరవుతున్నారు" అని తెలిపారు. నితీశ్‌తోపాటు ఎంత మంది మంత్రులు ప్రమాణస్వీకారం చేయబోతున్నారని మాత్రం ఖచ్చితంగా చెప్పలేనని సంజయ్ కుమార్ ఝా తెలిపారు. ఎన్‌డిఏ కూటమిలోని అన్ని పార్టీలకు కేబినెట్‌లో ప్రాతినిధ్యం ఉంటుందని స్పష్టం చేశారు. మరోవైపు నేడు జరుగనున్న బిజెపి లెజిస్లేటివ్ పార్టీ నాయకుడి ఎన్నిక కోసం కాషాయ పార్టీ పార్లమెంటరీ బోర్డు కేంద్ర పరిశీలకులను నియమించింది. బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి అర్జున్ సఇంగ్, ఉత్తర్‌ప్రదేశ్ డిప్యూటీ సిఎం కేశవ్ ప్రసాద్ మౌర్యలను నియమించింది. అటు కాంగ్రెస్ పార్టీ 43 మంది నేతలకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఇటీవల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల ఓటమికి కారణమయ్యారని, అలాగే పార్టీ నిబంధనలు అతిక్రమించారని తాఖీదులిచ్చింది. ఆర్‌జెడి శాసనసభాపక్ష నేతగా ఎన్నికైన తేజస్వీ యాదవ్, ప్రతిపక్ష నేతగా కొనసాగలేనని పార్టీ అధిష్టానానికి తెలియ జేశారు. విపక్ష నేతగా మరో సీనియర్ నాయకుడిని ఎన్నుకోవాలి. ఏకాభిప్రాయంతో నియమించాలని లాలూప్రసాద్‌కు స్పష్టంగా చేసారు.

## ఒడిశా ప్రముఖ గాయకుడు హుమేన్‌సాగర్ కన్నుమూత



**భువనేశ్వర్, నవంబరు 18:** ఒడియాలో ప్రముఖ గాయకుడు హుమేన్‌సాగర్ 35వ ఏట అస్వస్థతతో కన్నుమూసారు. స్థానిక ఎయిమ్స్‌లో చికిత్స పొందుతున్న సాగర్ బహుళ అవయవాలు విఫలం చెందడంతో అత్యవసర వార్డులోనే చికిత్స పొందుతూ చనిపోయినట్లు ఎయిమ్స్ వైద్యులు శ్రీకాంత్ బెహెరా వెల్లడించారు. ఈనెల 14వ తేదీ ఎయిమ్స్‌లో చేరారని బైలేటరల్ న్యుమోనియా, అక్యూట్ క్రానిక్ లివర్ ఫెయిల్యూర్, డైలేటెడ్ కార్డియోమైయోపథి, తీవ్రస్థాయి ఎల్వీ సిస్టొలిక్‌డిస్‌ఫంక్షన్, మల్టీ ఆర్గాన్ డిస్‌ఫంక్షన్ సిండ్రోమ్ మోడ్స్, రిఫ్రాక్టరీషాక్, తీవ్రస్థాయిలో శ్వాసకోస ఇబ్బందులు, అనూరిక్ అక్యూట్ కిడ్నీ గాయాలు, ఎన్‌సెఫలోపతి, హెపటోపథీ, థ్రంబోసైటోపెనియా, కోగ్యులోపతి వంటి రుగ్మ తలు ఆయన్ను చుట్టుముట్టాయి. చికిత్సకు కూడా స్పందిం చడం లేదని, వ్యాధులు తీవ్రస్థాయికి చేరుకున్నాయని ఆయన వివరించారు. ఆయన్ను అత్యవసర ఐసియులోనే ఉంచి నిపుణులైన వైద్యబృందం ఆయన్ను 24 గంటలపాటు పర్యవేక్షించిందని సోమవారం రాత్రి కన్నుమూసినట్లు తెలిపారు.

19-11Pg6exHMNWJQE.qxd:19-11Pg6exHMNWJQE.qxd 1/1/02 6:27 AM Page 1





ఆలయం రెండో ప్రాకారం డిజైన్

## అమరావతిలో వెంకటేశ్వరస్వామి ఆలయానికి రెండో ప్రాకారం

### - 27న సిఎం శంకుస్థాపన

**విజయవాడ,నవంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి రాజధాని ప్రాంతం వెంకటపాలెంలో టిటిడి నిర్మించిన వేంకటేశ్వరస్వామి ఆలయానికి రెండో ప్రాకారం నిర్మించాలని టిటిడి నిర్ణయించింది. ఈ నెల 27న సిఎం చంద్రబాబు చేతుల మీదూ ఈ పనులకు శంఖుస్థానన చేయించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆ రోజు ఉదయం 11.30 గంటల మధ్య ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. తిరుమల మాదిరిగా ఇక్కడ కూడా రెండో ప్రాకారం రూపుదిద్దుకోనుంది. పడమర,ఉత్తరం, దక్షిణం,దిక్కుల్లో 5 అంతస్థులో గాలి గోపురాలు...తూర్పు వైపున 7 అంతస్థులతో మహా రాజగోపురం నిర్మించనున్నారు. అంతర్భాగంలో మహా రాజగోపురానికి అభిముఖ్యంగా ఆంజనేయ స్వామి ఆలయం,ఉత్సవ మండపం, కోనేరు మొదలైనవి రానున్నాయి. వెంకటపాలెం వెంకటేశ్వరాల యానికి అతి తక్కువ కాలంలోనే విశేష ప్రాచుర్యం లభించింది.ఈ ఆలయానికి శనివారంతో పాటు ఇతర దినాల్లోను వేర్వేరు ప్రాంతాలను భారీగా భక్త జనం తరలివస్తుంటారు.ఆలయంలో స్వామివారి మూలవిరాట్ సందర్శనానికి భక్తులకు టీటీడీ నేరుగా అవకాశం కల్పించింది.

## రెండోఘాట్‌లో ద్విచక్రవాహనదారుడిపై పడిన బండరాయి

తిరుమల,నవంబర్ 18ప్రభాతవార్తప్రతినిధి: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తోడు మంగళవారం వేకువజాము నుండి బలమైన వర్షం కురవడంతో తిరుమలకు వచ్చే రెండోఘాట్‌లో బండరాయిజారి ద్విచక్రవాహన దారుడిపై పడింది. ప్రమాదవశాత్తు అతను హెల్మెట్ ధరించి ఉండటంతో ప్రాణాలు దక్కాయి. తిరుమలలోని లగేజీ కౌంటర్‌లో బాయ్‌గా పనిచేస్తున్న లోకేశ్(40)గా గుర్తించారు. తిరుపతి నుండి తిరుమలకు విదులకు వెళుతున్న సమయంలో రెండోఘాట్‌లో ఉన్నఫళంగా బండరాయిజారి తలపై పడింది. ఈ సంఘటనతో అతను రోడ్డుపై కుప్ప కూలాడు. తీవ్రరక్తస్రావం కావడంతో అపస్మారకస్థితిలో చేరాడు. తోటి భక్తులు విజిలెన్స్‌కు సమాచారం అందించడంతో 108 అంబులెన్స్‌లో తిరుమల అశ్విని ఆస్పత్రికి తరలించి ప్రథమచికిత్స చేశారు.అనంతరం స్విమ్స్ ఆస్పత్రికి తరలించారు. కాగా అతని ఆరోగ్యం నిలకడగానే ఉందని వైద్యులు తెలిపారు. వర్షం కురుస్తుండటంతో ఘాట్‌లో వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని అలిపిరి టోల్‌గేట్‌లో విజిలెన్స్ సిబ్బంది జాగ్రత్తలు చేసి పంపుతున్నారు. వర్షం కురుస్తుండటంతో బండరాళ్ళు జారిపడు తున్నాయి.

## రైలు ఢీకొని ఇంజనీరింగ్ విద్యార్థిని మృతి

**కావలి (నెల్లూరు), నవంబర్ 18, ప్రభాతవార్త :** రైలు ఢీకొని పూండ్ల అవిలాష్ రూన్ (19) ఇంజినీరింగ్ విద్యార్థిని మృతి చెందిన సంఘటన కావలి పట్టణంలో జరిగింది.కొండాపురం, మండలం సాయి పేట గ్రామానికి చెందిన పూండ్ల సురేష్, అనిత దంపతుల కుమార్తె పూండ్ల అవిలాష్ రూన్ రైలు ఢీకొని మంగళవారం అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది.జిఆర్పి పోలీసుల, కుటుంబ సభ్యుల సమాచారం మేరకు అవిలాష్ రూన్ అనే విద్యార్థిని పట్టణంలోని విట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో తృతీయ సంవత్సరం కళాశాల హాస్టల్‌లో ఉంటూ చదువుతుందని తెలియజేశారు. ఇటీవల అనారోగ్య కారణంగా స్వగ్రామం నుంచి కళాశాలకు వచ్చి వెళుతుండదని తెలియజేశారు.మంగళవారం యధావిధిగా వారి గ్రామం నుంచి కళాశాలకు రావడం జరిగిందని తెలియజేశారు. నేడు పరీక్షలు ఉన్నందున రికార్డ్స్ కొరకు రైల్వే ట్రాక్ దాటుకొని వెళుతున్న క్రమంలో కాన్పూర్ నుండి బెంగళూరుకు వెళుతున్న సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు ఢీకొని అక్కడికక్కడే మృతి చెందడం దిగిందని తెలియజేశారు.మృతదేహం వద్ద లభించిన ఆధారాలను బట్టి కుటుంబ సభ్యులకు సమాచారం అందించడం జరిగింది.

## ప్రమాణ స్వీకారానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్‌ను ఆహ్వానించిన నితీశ్‌కుమార్

**విజయవాడ,నవంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** బిహార్ ముఖ్యమంత్రిగా నితీశ్ కుమార్ ప్రమాణ స్వీకారానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ ను ఆహ్వానించారు. ఈ నెల 20వ తేదీన సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ బిహార్ వెళ్లనున్నారు. పాట్నాలో జరిగే నితీశ్ కుమార్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఇరువురు నేతలు హాజరుకానున్నారు. బిహార్ ఎన్నికల్లో వి.దీ.తి. తరపున మంత్రి లోకేష్ ఎన్నికల ప్రచారం చేశారు. బిహార్ పారిశ్రామికవేత్తలతో ఏర్పాటు చేసిన పలు సమావేశాల్లో మంత్రి లోకేష్ పాల్గొన్నారు.

## విశాఖ ఉక్కు కార్మికులపై సిఎం చంద్రబాబు వ్యాఖ్యలుఅభ్యంతరకరం: వైఎస్ షర్మిల



**విజయవాడ,నవంబరు 18,ప్రభాత వార్తప్రతినిధి:** విశాఖ ఉక్కు కార్మికులపై ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు చేసిన వ్యాఖ్యలు అభ్యంతరకరం మని ఎపిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల తెలిపారు. ఈ వ్యాఖ్యలను పార్టీ తీవ్రంగా ఖండి స్తోందని " ఎక్స్'న వేదికగా చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. సిఎం తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని, ఉక్కు పరిశ్రమ కార్మికులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కార్మికులకు పెండింగ్ జీతాలు ఇప్పించాలని, ప్రైవేటీకరణ లేదని ప్రధానితో బహిరంగ ప్రకటన చేయించాలని డిమాండ్ చేశారు. ఎంత ఉత్పత్తికి అంతే వేతనం అంటూ అధికారులు సర్క్యులర్ జారీ చేయడాన్ని షర్మిల తప్పుబట్టారు. 30 వేల మంది కార్మికులను 18 వేలకు కుదించారని, ఉక్కు ఉత్పత్తికి కావాల్సిన ముడి సరుకు తగ్గించారని, 45 రోజుల పాటు సరిపాడా నిల్వ ఉండాల్సిన ముడి సరుకును కేవలం 5 రోజులకు మించి నిల్వలు పెట్టడం లేదన్నారు. ఐరన్ ఓర్ అందక నెలకు వారం రోజులు ఉత్పత్తి ఆపుతున్నారని తెలిపారు. తప్పులన్నీ యాజమాన్యం దగ్గర పెట్టుకుని కార్మికులపై నిందలు మోపడం సరికాదన్నారు. విశాఖ కార్మికులకు సీఎం చంద్రబాబు తీరని అన్యాయం చేయాలనుకుంటున్నారన్నారు. ఆయన మాటలకు విశాఖ స్టీల్స్ జరుగుతున్న దానికి భిన్నమైన పరిస్థితులున్నాయన్నారు.,సీఎం విశాఖ స్టీల్స్ ప్రైవేటీకరణ జరగదంటారు.కేంద్రం మరో విధంగా వ్యవహరిస్తుందన్నారు.ఈ విషయంలో కేంద్రం స్పష్టమైన ప్రకటన చేయాలన్నారు. కూటమి ప్రభుత్వ నిరక్ష ్యం దూది రైతుకు దుఃఖం తెచ్చి పెట్టింది. ఏపీ ప్రభుత్వం మక్క రైతుల రెక్కలు విరుస్తుందని షర్మిల ఎక్స్‌వేదికలోనే మరో పోస్టింగ్‌లో ఆరోపించారు. మద్దతు ధర లేక రాష్ట్రంలో పత్తి రైతు చిత్తు అవుతుంటే, మొక్కజొన్న రైతు విలవిలలాడుతున్నాడు అన్నారు. మోంతా తుఫాను ధాటికి దిగుబడి తగ్గి రైతు దిగాలు పడుతుంటే.. చేతికొచ్చిన అరకొర పంటకైనా గిట్టుబాటు ధర పెట్టకుండా కూటమి ప్రభుత్వం చోద్యం చూస్తోంది అన్నారు. పొలం మీదే పంటలకు రైతులు నిప్పు పెడుతుంటే రైతు సుభిక్షం లాంటి మాటలు చంద్రబాబు గారు చెప్పడం సిగ్గుచేటు అన్నారు. క్వింటా పత్తికి కనీస మద్దతు ధర రూ.8110 ఉంటే మార్కెట్ లో గరిష్టంగా రూ.7వేలు పెట్టడం లేదు అన్నారు. వర్షాలకు రంగు మారిందని, తేమ ఉందని, పురుగు సోకిందని కొర్రీలు పెట్టడం దుర్మార్గం అన్నారు. ఎకరాకు రూ.50 వేలు పెట్టుబడి పెట్టి పత్తి పండిస్తే 6 క్వింటాలు కూడా దిగుబడి రాలేదని అన్నారు మార్కెట్ ధరతో పోల్చితే ఇంకా రూ 10 వేలు నష్టమేనన్న రైతుల బాధలు వర్ణనాతీతం అన్నారు. మొక్కజొన్నలకు కనీస మద్దతు ధర రూ. 2400 ఉండగా మార్కెట్ లో ధర రూ. 1400 కూడా ఇవ్వకపోవడం అన్యాయం అన్నారు. తుఫాను ప్రభావంతో ఎకరాకు దిగుబడి 10 క్వింటాలకు తగ్గితే, రూ.35వేలు పెట్టిన పెట్టుబడికి వచ్చే రాబడి రూ.20వేల కన్నా ఎక్కువ లేకపోవడం ఆందోళనకరం అన్నారు. పత్తి, మొక్కజొన్నే కాదు.. చంద్రబాబు గారి ఏడాదిన్నర పాలనలో ఏ పంటకు మద్దతు ధర లేదు అన్నారు. మిరపకు రూ.12 వేలు మద్దతు ధర ఉంటే రైతుకి దక్కింది రూ.6వేలే అన్నారు. వేరుశెనగకు రూ.8వేలు ఉంటే రైతుకి ఇచ్చింది రూ.4వేలు. కంది పంటకు మద్దతు ధర మీద రూ.2వేలు నష్టం అన్నారు. పెసరకు రూ. 3500 నష్టం. మినుములకు క్వింటాకు రూ. 14 వందల నష్టం. పొగాకు పంట క్వింటాకు రూ.13వేల నష్టానికి, ఉల్లి గడ్డ కిలో 4 రూపాయలకు అమ్ముకున్న దుస్థితి పట్టింది .

# రాజధాని వరద ముంపు నివారణకు రెండో పంపింగ్ స్టేషన్‌కు టెండర్లు

**- 595 కోట్ల వ్యయంతో నిర్మాణం,8,400 క్యూసెక్కుల సామర్థ్యం - కొండవీటి వాగు వరద నీటిని ఎత్తిపోసేందుకు పథకం - గుంటూరు ఛానల్‌పై రెండు వరసల బ్రిడ్జి**

**విజయవాడ,నవంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని వరద నివారణ ప్రణాళికలో భాగంగా రెండో పంపింగ్ స్టేషన్ నిర్మాణానికి అమరావతి అభివృద్ధి సంస్థ (ఏడీసీ)సోమవారం టెండర్ ప్రకటన విడుదల చేసింది. మొత్తం రూ.595 కోట్ల వ్యయంతో(పన్నులతో కలిపి) 8400 క్యూసెక్కుల సామర్థ్యంతో ఈ పంపింగ్ స్టేషన్‌ను నిర్మిస్తారు. ఉండవల్లి వద్ద 2014-19 మధ్య నిర్మించిన మొదటి పంపింగ్ స్టేషన్‌కు పక్కనే దీన్ని నిర్మిస్తారు. పంపింగ్ స్టేషన్‌ను గుత్తేదారు సంస్థే 15 ఏళ్ళ పాటు నిర్వహించేలా టెండర్ నిబంధన రూపొందించారు.ఇప్పుడు కట్టబోయే పంపింగ్ స్టేషన్‌లో ఒక్కొక్కటి 6వేల హార్స్‌పవర్ సామర్థ్యం గల 13 మోటార్లు ఉంటాయి.కొండవీటి వాగు రాజధాని అమరావతి మీదుగా వెళ్ళి ప్రకాశం బ్యారేజీ వద్ద కృష్ణానదిలో కలుస్తుంది. అమరావతికి ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షంతో పాటు,పాలవాగు వంటి ఇతర చిన్న వాగులు,వంకలు కూడా కొండవీటి వాగులో కలుస్తాయి. కృష్ణా నదికి వరద లేనప్పుడు...కొండవీటి వాగు కూడా ఉధృతంగా ప్రవహిస్తే ఆ నీను కృష్ణానదిలో కలవకుండా వెనక్కి తన్నుతుంది. అలాంటి పరిస్థితి తలెత్తినప్పుడు రాజధాని ప్రాంతం ముంపునకు గురి కాకుండా ఉండేందుకు వరద నివారణ ప్రణాళికను సీఆర్‌డీఏ తయారు చేసింది. కొండవీటి వాగుకు తీవ్ర స్థాయిలో వరద పోటెత్తితే గరిష్టంగా 23 వేల క్యూసెక్కుల జలాలు వస్తాయని అంచనా.వాటిని కృష్ణానదిలోకి ఎత్తిపోసేందుకు మూడు పంపింగ్ స్టేషన్లు అవసరమవుతాయని ప్లాన్ చేశారు. ఈ మేరకు మొదటిది ఉండవల్లి వద్ద 5,000క్యూసెక్కుల సామర్థ్యంలో 2019కి ముందే నిర్మించారు. ఇప్పుడు 8,400 క్యూసెక్కుల సామర్థంతో రెండో పంపింగ్ స్టేషన్ నిర్మాణానికి టెండర్లు పిలిచారు. మూడో పంపింగ్ స్టేషన్‌ను వైకుంఠపురం వద్ద 8,400 క్యూసెక్కుల నీటిని ఎత్తిపోసే సామర్థంతో నిరి ్మస్తారు.ప్రకాశం బ్యారేజి సమీపంలో కొండవీటి వాగు,గుంటూరు ఛానల్‌పై ప్రస్తుతం ఉన్న బ్రిడ్జికి సమాంతరంగా...రెండు వరసల బ్రిడ్జి,షిప్‌లాక్ నిర్మాణానికి రూ.55.85 కోట్ల అంచనా వ్యయంతో ఏడీసీ టెండర్లు పిలిచింది. కృష్ణా కరకట్ట మీదుగా రాజధాని లోకి రాకపోకలు ప్రస్తుతం ఈ బ్రిడ్జి మీదుగానే సాగుతున్నాయి. కరకట్ట రహదారిని నాలుగు వరుసలుగా విస్తరించాలన్నది ప్రతిపాదన.దానికి తగ్గటుట్టగా నాలుగు వరుసల బ్రిడ్జిపలు కూడా అవసరం. ఇందులో భాగంగా తొలుత రెండు వరుసల బ్రిడ్జి నిర్మిస్తారు. అది అందుబాటులోకి వచ్చాక... ప్రస్తుతం ఉన్న సన్నటి బ్రిడ్జిని తొలగించి..అక్కడ రెండు వరుసలతో బ్రిడ్జి నిర్మిస్తారు. రాజధానిలో అభివృద్ధి చేస్తున్న కాలువల్లో జల విహారానికి కూడా సీఆర్‌డీఏ ఏర్పాటు చేస్తోంది.రాజధానిలోని కాలువల్లోంచి బోట్లు కృష్ణానదిలోకి వెళ్ళేందుకు వీలు గా..ఇప్పుడు నిర్మించనున్న బ్రిడ్జికి షిప్‌లాక్ ఏర్పాటు చేయనున్నారు.

## మాజీ సిఎం జగన్ అక్రమాలస్తుల కేసు బ్యాంకు గ్యారంటీతో స్థిరాస్తి పత్రాల విడుదల

**విజయవాడ,నవంబరు 18,ప్రభాత వార్తప్రతినిధి:**వైసిపి అధినేత జగన్ అక్రమాలస్తుల కేసు దర్యాప్తులో భాగంగా సిబిఐ స్థంభింపచేసిన జగతి పబ్లికేషన్స్,ఇందిరా టెలివిజన్ కరెంట్ ఖాతాల నిర్వహణ నిమిత్తం హామీగా సమర్పించిన రేవన్ ఇన్‌ఫ్రాకు చెందిన స్థిరాస్తి పత్రాలను రూ.4.95 కోట్లకు బ్యాంకు గ్యారంటీ తీసుకుని విడుదల చేయాలంటూ సిబిఐ కోర్టును తెలంగాణ హైకోర్టు నిన్న ఆదేశించింది. బెంగుళూరు సమీపంలో నల్లూరు లోని రేవన్ ఇన్‌ఫ్రాకు చెందిన రూ.6.30 కోట్ల విలువైన 9 ఎకరాల స్థిరాస్థి పత్రాలకు బదులుగా నిందితులుగా ఉన్న కంపెనీల నుంచి బ్యాంకు గ్యారంటీ తీసుకోవాలని ఆదేశాలిచ్చింది. 2012 లో ఇదే కోర్టు ఆదేశాలతో హామీగా సమర్పించిన రేవన్ ఇన్‌ఫ్రాకు చెందిన మూడు స్థిరాస్థులను విడుదల చేయాలంటూ జగతి పబ్లికేషన్స్,జనని ఇన్‌ఫ్రా,ఇందిరా టెలివిజన్‌లు పిటీషన్లు వేశాయి. వీటిపై జస్టిస్ జె.శ్రీనివాస రావు విచారించారు. పిటీషనర్ల తరపు న్యాయవాది జి.అశోక్‌రెడ్డి వాదిస్తూ తమ ఖాతాలకు రేషన్ ఇన్‌ఫ్రా ఇచ్చిన హామీ ఉపసంహరించుకుంటున్నందున ప్రత్యామ్నా యంగా బ్యాంకు గ్యారంటీ లేదంటే ఫిక్స్‌డ్ డిపాజిట్‌లను గ్యారంటీగా ఇస్తామన్నారు. సిబిఐ ప్రత్యేక న్యాయవాది శ్రీనివాస్ కపాటియా వాదిస్తూ సండూర్ కంపెనీ నుంచి క్లాసిక్ రియాల్టీ,దాన్నుంచి రేవన్ ఇన్‌ఫ్రాకు నిధులు వచ్చాయన్నారు. అందువల్ల ఇది జగన్ అక్రమాస్థుల కేసులో నేరపూరిత సొమ్మేనని,కేసు విచారణ పూర్తయ్యేదాకా ఆస్థుల పత్రాలను విడుదల చేయరాదని కోరారు. వాదనలు విన్న న్యాయమూర్తి రేషన ఇన్‌ఫ్రా ఆస్థులకు ప్రత్యామ్నాయంగా పిటీషనర్ కంపెనీలు బ్యాంకు గ్యారంటీ సమర్పిస్తున్నందున దర్యాప్తు సంస్థకు ఎలాంటి నష్టం వాటిల్లదన్నారు. పిటీషనర్ల నుంచి బ్యాంకు గ్యారంటీ తీసుకొని రేవన్ ఇన్‌ఫ్రా స్థిరాస్థి పత్రాలు విడుదల చేయాలని ఆదేశించారు.

## హిడ్మా ఎన్కౌంటర్ పై న్యాయ విచారణ జరిపించాలి

### సిపిఐ జాతీయ కార్యదర్శి కె రామకృష్ణ

**విజయవాడ, నవంబర్ 18:** అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లిలో మావోయిస్టు కేంద్ర కమిటీ నాయకుడు హిడ్మా, అతని భార్య, మావోయిస్టులను ఎన్కౌంటర్ చేయడంపై సమగ్ర న్యాయ విచారణ జరిపించాలని సిపిఐ జాతీయ కార్యదర్శి కె రామకృష్ణ డిమాండ్ చేశారు. ఈ మేరకు కె రామకృష్ణ నేడు ఒక ప్రకటన విడుదల చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లిలో ఈరోజు మావోయిస్టు కేంద్ర కమిటీ నాయకుడు హిడ్మాను, అతని భార్యతో సహా ఆరుగురిని పోలీసులు ఎన్కౌంటర్ చేసి చంపటం దుర్మార్గం. ప్రభుత్వంతో చర్చలకు సిద్ధమంటూ మావోయిస్టు నేతలు ప్రకటించినప్పటికీ కేంద్రం దమనకాండ కొనసాగించటం గర్హనీయం. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికైన ప్రభుత్వం చర్చల ద్వారా సమస్యను పరిష్కరించాల్సింది పోయి, ఎన్కౌంటర్ల పేరుతో నిర్ధాక్షి ణ్యంగా చంపటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఆంధ్ర, తెలంగాణ బోర్డర్లో ఈరోజు జరిగిన ఎన్కౌంటర్ పై న్యాయ విచారణ జరిపించాలి.

## సామాజిక పరిస్థితుల రీత్యా క్రైస్తవ సంఘాలన్ని ఐక్యంగా ఉండాలి : రాష్ట్ర యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ నేతలు




ఎపి యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ లోగో ఆవిష్కరణ దృశ్యం

**విజయవాడ,నవంబరు18,ప్రభాతవార్తప్రతినిధి:** సమకాలీన సామాజిక పరిస్థితుల రీత్యా క్రైస్తవ సంఘాలన్ని ఐక్యంగా ఉండాలని ఏపీ యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ నేతలు పిలుపునిచ్చారు. పాస్టర్లు, దైవజనులంతా సంఘటితంగా ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో తీవ్ర సమస్యగా మారిన క్రైస్తవ స్మశానవాటికలరు స్థలాల కేటాయింపు, రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సంస్థ నుండి చర్చిల నిర్మాణం, క్రిస్టియన్ సామాజిక భవనాలు నిర్మాణం, జెరుసులేం యాత్ర తదితరాల నిమిత్తం రూ.500కోట్లు ఏడాదికి కేటాయించవలసి ఉందని వారన్నారు.

ఈ దిశలో ఏపీ యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ పనిచేస్తుందని స్పష్టం చేసారు.

అర్హత కలిగిన పాస్టర్లకు ప్రభుత్వం నుంచి జిల్లా కలెక్టర్ల ద్వారా మ్యారేజీ రిజిస్ట్రేషన్ లైసెన్స్ ఇచ్చే విధంగా కృషి చేస్తామన్నారు.ఏపీ యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ కాల్‌సెంటర్ 9398185701 ద్వారా పాస్టర్లకు వైద్యసేవ లభిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీ యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్‌లోగోను నేతలంతా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ఫెలోషిప్ వ్యవస్థాపక అధ్యక్షులు బిషప్ జయప్రకాశ్ గంజికుంట అధ్యక్షత వహించారు.

దహించి అగ్ని మినిస్ట్రీస్(రాజమండ్రి) వ్యవస్థాపకులు డాక్టర్ థామస్,విశిష్ట అతిథులుగా ఎపియుపిఎఫ్ రాష్ట్ర చీఫ్ అడ్వైజర్(క్రిస్టియన్ ఎఫైర్స్) రెవ.పాదర్ ఇన్నయ్య బెల్లంకొండ.స్టేట్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస్ వడ్లమూడి,ఈ కార్యక్రమంలో ఎపియుపిఎఫ్ ఉపాధ్యక్షుడు బిసప్ పి.సుందరరావు,బిషప్ నతానియేల్, ప్రధాన కార్యదర్శి పాస్టర్ ప్రకాశ్, కార్యదర్శి రెవరెండ్ పి.యోహుషవా, కోశాధికారి కె.మోజెస్.ముఖ్య సలహదారు డాక్టర్ పి,మాణిక్యాలరావు,.రెవరెండ్ డి దేవసహాయం, బ్రదర్ గాంధీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి సర్కిల్ క్యాజువల్ లేబర్ సిబ్బందిని కొనసాగించాలి

### కేంద్ర పురావస్తు శాఖ

**విజయవాడ,నవంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** ఉమ్మడి కడపలోని గండికోట, సిద్ధవటం, ఒంటిమిట్ట, పుష్పగిరి గ్రూప్ ఆఫ్ టెంపుల్స్, దానవలపాడు, పెద్దముడియం తదితర ప్రాంతాల్లో 11 మంది పనిచేస్తున్నా సర్కిల్ క్యాజువల్ సిబ్బందికి న్యాయస్థానం ఆదేశాల మేరకు 1/30 స్టేటస్ ఇవ్వాలని కేంద్ర పురావస్తు శాఖకు ఆదేశాలు ఇచ్చింది.రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలైన లేపాక్షి ,గండికోట నాగార్జునకొండ, అమరావతి, గండికోట, శాలిగుండం, తదితర ప్రాంతాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి కేంద్ర పురావస్తు శాఖ డైరెక్టర్ జనరల్ యదుబీర్ సింగ్ రావత్ కు, కేంద్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షె కావత్ కు ఢిల్లీలో మంగళవారం వినతి పత్రాన్ని అందించిన అఖిల భారత పంచాయతీ పరిషత్ (ఢిల్లీ) జాతీయ ఉపాధ్యక్షులు మరియు అమరావతి అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ జాస్తి వీరాంజనేయులు.రాష్ట్రంలోని ప్రముఖ స్మారకాలు కట్టడాలు అయిన అమరావతి, నాగార్జున కొండ,బట్టిప్రోలు, గుంటుపల్లి,గండికోట, లేపాక్షి , గుత్తి కోట, చంద్రగిరి పోర్టు, శాలిగుండం,శంకరం లాంటి ప్రముఖ చారిత్రక పర్యాటక ప్రాంతాల్లో సేవలు కొనసాగిస్తున్నార.

# తిరుమల సమాచారం

## టిటిడి బర్డ్‌ట్రస్ట్‌కు భారీ విరాళం



**తిరుమల,నవంబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి బర్డ్ ట్రస్ట్‌కు ఓ దాత భారీ విరాళం అందించాడు. మంగళవారం రాత్రి హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ ఛైర్‌పర్సన్ రోషిణినాడార్ బర్డ్ ట్రస్ట్‌కు 2కోట్ల రూపాయలు డిడిని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి ఆలయంలోపల అందజేశారు.

## తెలుగు రాష్ట్రాల్లో వచ్చే వేసవిలో సద్గమయ



**తిరుమల,నవంబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** విద్యార్థుల్లో నైతిక విలువలు, మానవీయధర్మాలు వ్యక్తిత్వవికాసం నిర్మాణానికి శిక్షణనిర్వహించేందుకు వచ్చే వేసవిలో సద్గమయ కార్యక్రమం నిర్వహించాలని టిటిడి హిందూ ధర్మప్రచారపరిషత్ కార్యనిర్వాహక కమిటీ నిర్ణయించింది. తెలుగురాష్ట్రాల్లో 8,9,10 తరగతులు చదువుతున్న విద్యార్థులకు ఈ శిక్షణ నిర్వహించేందుకు నిర్ణయించారు. తిరుమలలో అఖండహరినామసంకీర్తనకు 7,856 భజన బృందాలు రిజిష్టర్ అయ్యాయని, వాటి నైపుణ్యాన్ని పరిశీలించి జిల్లా స్థాయిలో భజనప్రదర్శనలను ఏర్పాటుచేసి వాటినిక్రమ బద్ధీకరించేందుకు నిర్ణయించారు. టిటిడి హిందూ ధర్మప్రచారపరిషత్ కార్యనిర్వాహక కమిటీసమావేశం మంగళవారం సాయంత్రం టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్‌తో కలసి బోర్డు సభ్యులు జానకిదేవి, మహేందర్‌రెడ్డి, హెచ్‌డిపిపి కార్యదర్శి శ్రీరామ్‌రఘునాథ్ పాల్గొన్నారు.

## వడ్డీకాసుల వెంకన్నకు వజ్రాలు పొదిగిన యజ్ఞోపవీతం



**తిరుమల,నవంబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** వడ్డీకాసుల వేంకటేశ్వరస్వామికి ప్రియభక్తుడు వజ్రాలుపొదిగిన బంగారు యజ్ఞోపవీతం బహుకరించారు. నీలోఫర్‌కేఫ్ యజమాని బాబురావు కుటుంబం గతంలో తిరుమలకు వచ్చి ఇష్టదైవాన్ని దర్శించుకున్న సమ యంలో సాక్షాత్తు స్వామివారే తనకు యజ్ఞోపవీతం కావాలని కోరినట్లు మనసులో తోచింది. దీంతో దాదాపు కిలో బంగారం ,కోటి రూపాయలు వజ్రాలతో తయారుచేయించిన ఈ అమూల్యమైన విరాళం యజ్ఞోపవీతాన్ని బాబురావు కుటుంబం టిటిడికి అందజేసింది. గతంలో దర్శనానికి వచ్చినపుడు స్వామివారు అడగటం తన భక్తితో ఆ దేవునికి ఇప్పు డు సమర్పించుకోవడం జరిగిందని దాత తెలిపారు. ఆలయ అధికారులు ఈ విరాళాన్ని అందుకున్నారు.

## వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలి : ప్రముఖులు



**తిరుమల,నవంబర్ 18ప్రభాత వార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని, అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రముఖులు ఆకాంక్షించారు. మంగళవారం ఉదయం విఐపి బ్రేక్‌లో తెలంగాణ మంత్రి పొన్నంప్రభాకర్, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దంపతులు, సినీనిర్మాత నాగవంశీ వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకున్నారు ఉదయం విఐపి బ్రేక్‌లో వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. జోరువాన కురుస్తున్నా భక్తులు స్వామివారిని దర్శించుకోవడం విశేషం.

## మరింత లోతుగా అప్పన్నకు సిట్ ప్రశ్నలు



**తిరుమల,నవంబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల లడ్డూల తయారీకి కల్తీనెయ్యితో సరిపెట్టుకున్నారని బలమైన ఆరోపణలపై సిబిఐ సిట్ అధికారులు మాజీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి పిఏ చిన్నఅప్పన్నను కస్టడీలో విచారణ చేశారు. రెండవరోజు మంగళవారం అలిపిరి సిట్ కార్యాలయం మరికొన్ని ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టినట్లు తెలిసింది. టిటిడి వ్యవహారాల్లో ఎవరు కలగజేసుకోమన్నారు, నెయ్యి సరఫరా చేసిన డెయిరీలతో పిఏగా నీకు ఎలాంటి అర్హత ఉంది, భారీగా నగదు ఎలా వచ్చింది అనే కోణంలో వివరాలు రాబట్టారని, కొన్నిటికి సమాధానాలు దాటవేశాడనేది తెలుస్తోంది. ఇప్పటికే ఈ కేసులో నలుగురు ప్రధాన నిందితులు తమిళనాడు ఏఆర్ డెయిరీ ఎండి రాజశేఖరన్, నెయ్యిసరఫరా దారులు ఉత్తరప్రదేశ్‌లోని పరాగ్‌డెయిరీ,ప్రీమియర్ అగ్రిపుడ్స్,అల్ఫామిల్క్‌పుడ్స్, ఉత్తరాఖండ్ రూర్కే బోలేబాబాడైరీకి చెందిన అప్పటి డైరెక్టర్లు విపిన్‌జైన్, పోమిల్‌జైన్, వైష్ణవీడైరీ (పెనుబాక)సిఇఒఅపూర్వవినయ్‌కాంత్‌చావ్డాలను సిట్ నాలుగునెలల క్రిందటే అరెస్టుచేసిన విషయం విదితమే. వారినుండి రాబట్టిన కీలక సమాచారంతో అప్పన్న వైవి సుబ్బారెడ్డి చెబితే కల్తీనెయ్యి వ్యవహారంలో తలదూర్చాడనేది సిట్ వద్ద ఆధారాలు. కొందరు టిటిడి మార్కెటింగ్ ,కొనుగోళ్ళ ఉద్యోగులను సిట్ అధికారులు లోతుగా విచారణ సాగించినట్లు తెలిసింది. 2020-24 మధ్య కాలంలో వైవి వ్యవహారాలను చక్కబెట్టడం, లావాదేవీలు,ఆర్థికపరమైన అంశాల్లో కీలకంగా వ్యవహరిచాడనేది సిట్ వద్ద ఉన్న సమాచారం. దానిమేరకు ఇప్పుడు పలుకోణాల్లో విచారణలో కొన్ని వాటికి సమాధానం చెప్పడంలేదనేది తెలిసింది. అప్పన్న ఖాతాలో పెద్దమొత్తంలో ఆర్థికలావాదేవీలపై ప్రధానంగా దృష్టి సారించింది. కల్తీనెయ్యి కొనుగోలుచేసిన వ్యవహారంలో ప్రస్తుతం మాజీలుగా ఉన్న టిటిడిలో పనిచేసిన కీలక నేతలు, అధికారులను నేటి నుండి విచారణ చేయనుంది. త్వరలోనే సిట్ అధికారులు గత బోర్డులో కొనుగోళ్ళకమిటీ సభ్యులను విచారణకు పిలిచే అవకాశం ఉందని తెలుస్తోంది.సిబిఐ డిఐజి మురలీరాంభా నేతృత్వంలోని తిరుపతి అడిషనల్ ఎస్పీ వెంకట్రావు, డిఎస్పీలు, సిఐలు అసలు సూత్రధారులను పట్టుకునే దిశగా సిద్ధమవుతున్నారు. త్వరలోనే ఈ కేసు క్లైమాక్స్‌కు తీసుకురానున్నారు.

## కేసులోని వారందరికీ భద్రత కల్పించాలి

### పరకామణి కేసులో హైకోర్టు కీలక ఆదేశాలు

**తిరుమల,నవంబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** సంచలనం కలిగించిన తిరుమల పరకామణి భవనంలో చోరీ కేసు విచారణ తుదిదశకు చేరుకోవడంతో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసుకు సంబంధించి విచారణకు హాజరై రెండోసారి విచారణకు వస్తున్న పూర్వ ఏవిఎస్ఒ సతీశ్‌కుమార్ అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన విషయాన్ని న్యాయస్థానం పరిగణనలోనికి తీసుకుంది. ఈ కేసులో నిందితులు, సాక్షుల భద్రతపై ఆందోళన వ్యక్తం చేసింది. ఈ కేసులో కీలకనిందితుడు రవికుమార్‌తో బాటు సాక్షులు అందరికీ పూర్తిస్థాయి భద్రత కల్పించాలని రాష్ట్ర సిఐడి డిజి రవిశంకర్‌అయ్యన్నార్‌ను మంగళవారం ఆదేశించింది. కేసు విచారణ ముగిసేంత వరకు వారికి ఎలాంటి హానికలగకుండా రక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టంచేసింది. విచారణ సమయంలో కూడా అనవసర ఇబ్బందులు తలెత్తకుండా ,సాక్షుల భద్రతకు ప్రాధన్యాతనివ్వాలని సూచించింది. పరకామణి చోరీ కేసు విచారణ వేగంగా సాగుతున్న సమయంలో ఇటీవల పూర్వ ఏవిఎస్ఒ సతీశ్‌కుమార్ అసహజంగా మరణించడం తీవ్ర కలకలం రేపింది. మొదట అనుమానాస్పదమృతిగా కేసు చూసినా ఆ తరువాత హత్యగా నమోదైంది. ఈ పరిణామాల నేపథ్యంలో సాక్షుల భద్రతకు ప్రాధాన్యత నివ్వాలని హైకోర్టు ఆదేశాలు ఇచ్చిం.ది తదుపరి డిసెంబర్ 2వతేదీకి విచారణ వాయిదా వేసింది. ఇప్పటికే సిఐడి అధికారులు ఈ కేసులో దర్యాప్తును కూడా హైకోర్టుకు తెలిపినట్లు తెలిసింది.

19-11P g7exHMNWJQE.qxdo:/19-11P g7exHMNWJQE.qxd 1/1/02 6:48 AM Page 1



# కోనలో వైభవంగా నృసింహుని స్వర్ణ గరుడోత్సవ సేవ



రాపూరు(నెల్లూరు), నవంబరు 18, ప్రభాతవార్త: ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీపెనుశిల లక్ష్మీనరసింహా స్వామి వారికి మంగళవారం స్వర్ణ గరుడోత్సవ సేవ నిర్వహించారు. స్వామివారి జన్మనక్షత్రమైన స్వాతి నక్షత్రం సందర్భంగా తెల్లవారుజామున స్వామి వారి మూల మూర్తికి అభిషేకం, చందనాలంకారం నిర్వహించారు. ఉదయం 9 గంటలకు స్వామి వారికిశాంతి హోమం నిర్వహించిన అనంతరం స్వామి వారి నిత్యకళ్యాణం వైభవంగా నిర్వహించారు. సాయంత్రం స్వామి వారికి అత్యంత ప్రీతిప్రాతమైన స్వర్ణ గరుడవాహనంపై వుంచి స్వామివారికి క్షేత్రోత్సవం నిర్వహించారు. మంగళ వాయిద్యాలు, గిరిజన వాయిద్యాల మధ్య నిర్వహించిన స్వామివారి స్వర్ణ గరుడవాహన క్షేత్రోత్సవంలోపెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావల్సిన భోజన, వసతి ఏర్పాట్లును ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో సినియర్ సహాయకుడు పాలవల్లి లక్ష్మీ నారాయణ, ఎఇ వినోద్, సిబ్బంది నరసింహా, వెంకట సుబ్బయ్య, తదితరులున్నారు. స్వామి వారి పూజా కార్య క్రమాలను శాస్త్రోక్తంగా ఆలయ ప్రధానార్చకులు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామి, అర్చక స్వాములు గుండ్లూరు శశి స్వామి, మధు స్వామి, వర్ధన్ స్వామి, వెంకట బాలజీ స్వామి, వినోద్ స్వామి, నాగరాజు స్వామి, సాయి స్వామి తదితరులు నిర్వహించారు.





# జలసంరక్షణలో ఎపికి జాతీయ అవార్డులు

**కేంద్ర జలశక్తి మంత్రి సిఆర్ పాటిల్ చేతుల మీదుగా అవార్డులందుకున్న నెల్లూరు, ప్రకాశం జిల్లాల కలెక్టర్లు**

## నీటి సంరక్షణలో నెల్లూరు టాప్

నెల్లూరు, నవంబరు 18 ప్రభాతవార్త: దేశ స్థాయిలో శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ప్రత్యేక గుర్తింపు పొందింది. జల్ సంచయ్ జన్ భగీదారీ కార్యక్రమంలో భాగంగా వర్షపు నీటిని ఒడిసి పట్టి భూగర్భ జలాల పెంపుతో పాటు జల సంరక్షణలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల నేతృత్వంలో అధికారుల పనితీరుకు జాతీయ స్థాయిలో అవార్డు లభించింది. మంగళవారం న్యూఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర జల శక్తి మంత్రి సిఆర్ పాటిల్ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల జాతీయస్థాయి అవార్డు అందుకున్నారు. జిల్లా కలెక్టర్‌తో పాటు డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ గంగాభవాని కూడా అవార్డు స్వీకార కార్యక్రమంలో పాల్గొన్నారు. నీటి సంరక్షణ కార్యక్రమాల్లో విశిష్ట ప్రతిభ కనబర్చిన నెల్లూరు జిల్లాకు దేశ స్థాయిలో జల్ సంచయ్ జన్ భగీదారి 1.0 జాతీయస్థాయి అవార్డు లభించింది. జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా) ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ పథకమైన జల్ సంచయ్ జన్ భగీదారీ కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేసినందుకు, నీటి భద్రతతో కూడిన భవిష్యత్తు కోసం నీటి సంరక్షణ సమర్థవంతంగా అమలు చేసిన నేపథ్యంలో సౌత్ జోన్‌లో జిల్లాకు ఈ పురస్కారం లభించింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో నెల్లూరు జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద ఫారం పాండ్లు 856, ఇంకుడు గుంటలు 3,495, ఊట చెరువులు 112, చెక్ డ్యామ్‌లు 166, డగౌట్ పాండ్లు, వాటర్ హార్వెస్టింగ్ పాండ్లు 512, రూఫ్ టాప్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలు 54, రింగ్ ట్రెంచులు 12, సరిహద్దు కందకాలు 34, నీటి నిల్వ కందకాలు 14, చెరువుల పూడికతీత పనులు 247, మొత్తం 5,502 భూగర్భ జలాల రీఛార్జ్ పనులు చేపట్టడం ద్వారా ఈ అవార్డును సాధించారు. జల్ సంచయ్ జన్ భగీదారి అంటే ప్రభుత్వ యంత్రాంగం సమష్టిగా పనిచేసి ప్రతి నీటి చుక్కను సంరక్షి ంచడం, భవిష్యత్తు తరాల కోసం నీటి భద్రతను కాపాడడానికి నీటి సంరక్షణలో ప్రజల భాగస్వామ్యంగా జరిగిన ఈ కార్యక్రమాల ద్వారా వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల రీఛార్జ్, నీటి కొరత నివారణ, ప్రజల్లో నీటి ప్రాముఖ్యతపై అవగాహన పెంపొందించడం జరిగింది.

## వాటర్ షెడ్ పనుల్లో ప్రకాశం భేష్

ఒంగోలు, నవంబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి: వాన నీటిని ఒడిసిపట్టడములో జిల్లా యంత్రాంగం చేసిన కృషి ఫలించింది. అడుగంటిన భూగర్భ నీటి మట్టాన్ని తిరిగి ఆశవాహస్థితికి తీసుకురావడంలో సఫలీకృతమైంది. ఏకంగా కేంద్ర ప్రభుత్వమే మెచ్చి... ప్రశంసా పత్రం ఇచ్చి... శభాష్ అంటూ వెన్నుతట్టి అభినందించింది. ఔను... వాటర్ షెడ్ పనులలో భాగంగా ప్రకాశం జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలో చేపట్టిన నీటి సంరక్షణ పనులకు కేంద్ర జలశక్తి శాఖ మురిసిపోయింది. జిల్లా యంత్రాంగం చేసిన కృషికి గుర్తింపుగా ద్వితీయ జాతీయ ఉత్తమ నీటి పురస్కారం అవార్డును ప్రకటించింది. మంగళవారం ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవంలో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సి.ఆర్.పాటిల్ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు ఈ అవార్డు అందుకున్నారు. ఆరవ జాతీయ ఉత్తమ జల పంచాయతీ అవార్డుకు కనిగిరి నియోజకవర్గం, పెదచెర్లోపల్లి మండలం, మురుగమ్మి గ్రామ పంచాయతీ ఎంపికైంది. 2022- 23 సంవత్సరంలో జిల్లాలో డ్వామా ఆధ్వర్యంలో వాటర్ షెడ్ పథకంలో భాగంగా నీటి సంరక్షణ పనులను చేపట్టారు. ఉత్తమ నీటి యాజమాన్య పద్ధతులు పాటించారు. ఇందులో భాగంగా రిడ్జ్ టు వ్యాలీ విధానంలో వివిధ రకాలైన సహజ వనరుల యాజమాన్యపు పనులు చేసి వర్షపు నీటిని ఒడిసి పట్టడంలో మరియు భూగర్భ జలమట్టాలను పెంపొందించడంలో ఉత్తమ పద్ధతులను పాటించారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది జూన్ నెలలో కేంద్ర బృందం వచ్చి క్షేత్రస్థాయి పరిస్థితిని పరిశీలించింది. భౌగోళికంగా భిన్న పరిస్థితులు ఉన్న ప్రకాశం జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలో నీటి సంరక్షణ పనులలో సాధించిన పురోగతిని అభినందిస్తూ జిల్లాకు జాతీయస్థాయిలో రెండో ఉత్తమ పురస్కారాన్ని ప్రకటించింది. జిల్లా కలెక్టరుకు ఒక ట్రోఫీ, ప్రశంసాపత్రం, రూ.1.5 లక్షల నగదును అందించింది. ఈ పథకం అమలులో జిల్లాకు జాతీయస్థాయిలో గుర్తింపు వచ్చేలా పనులను పర్యవేక్షి ంచిన డ్వామా పిడి జోసెఫ్ కుమారును కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, వివిధ శాఖల ఉన్నతాధికారులు అభినందించారు.

# నేడు కడప జిల్లాకు సిఎం చంద్రబాబు

- ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే కృష్ణచైతన్యరెడ్డి, జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



పెండ్లిమర్రి, నవంబరు 18, ప్రభాతవార్త: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 19న కడప జిల్లా పర్యటన సందర్భంగా మంగళవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే పుత్తా చైతన్యరెడ్డి, జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, అధికారులతో కలిసి పెండ్లిమర్రి మండలంలోని పలు ప్రాంతాలను పరిశీలించారు. పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పథకంలో 194047 మంది రైతులకు రూ.131.37 కోట్ల లబ్ధి మొత్తాన్ని రైతులకు పంపిణీ చేసి రచ్చబండ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఎంపిక చేసిన పలు ప్రాంతాలను మంత్రి, ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరు పరిశీలించారు. చిన్నదాసరిపల్లె పంట పొలాలు, భైరవ గుట్ట వద్ద ఏర్పాటు చేసే రచ్చబండ కార్యక్రమం, వెల్లటూరులోని గ్రోమోర్ ఫర్టిలైజర్, సీడ్స్ ఫెస్టిసైడ్ సెంటర్‌ను, వెల్లటూరులోని పీఎం జడ్పీ హైస్కూలు ప్రాంగణంలో హెలిప్యాడ్ ఏర్పాట్లను మరియు పనులను పరిశీలించి అధికారులకు సూచనలను మంత్రి చేశారు. భద్రతా ఏర్పాట్లపై జిల్లా పోలీసు యంత్రాంగం, సిఎంఓ భద్రతా అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ కృపాదాస్, కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్డీవోలు జాన్ ఇర్విన్, సాయిశ్రీ, చంద్రమోహన్, చిన్నయ్య, కేవీకే శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి చంద్రా నాయక్, ఉద్యాన శాఖ జిల్లా అధికారి సతీష్‌కుమార్, డ్వామా, డీఆర్‌డీఏ, మెప్మా పీడీలు ఆదిశేషారెడ్డి, రాజ్యలక్ష్మి, కిరణ్‌కుమార్ నాయకులు పుత్తా నరసింహారెడ్డి, రెడ్డప్పగారి శ్రీనివాసులురెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎండిఎంఏ కేసులో కీలక పరిణామం వైఎస్సార్సీ నేత కొండారెడ్డి ప్రమేయం?

విజయవాడ, నవంబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి: ఎండీఎంఏ కేసులో అరెస్టు అయి నెల్లూరు కేంద్ర కారాగారంలో రిమాండ్‌లో ఉన్న లోహిత్ యాదవ్‌ను మాచవరం పోలీసులు విచారించినట్లు కీలక సమాచారం. వైఎస్సార్సీపీ నేత కొండారెడ్డి, మరికొంత మంది కలిసి తరచూ డ్రగ్స్, మత్తు పదార్థాలను తీసుకునే వాళ్లమని లోహిత్ వెల్లడించాడు అని పోలీసుల వర్గాల సమాచారం. దాదాపు 20 మంది వరకు విశాఖలో తరచూ కలుస్తుంటాం. దొరికితే ఎండీఎంఏతో పార్టీ చేసుకుంటాం. లేని పక్షంలో గంజాయి, మద్యం తీసుకుంటాం అని, బెంగళూరు నుంచి మధుసూదన్ అలియాస్ మ్యాడీ నుంచి డ్రగ్స్‌ను తెప్పించుకునే వారమని చెప్పాడు. తన పుట్టిన రోజు వేడుకలో డ్రగ్స్‌ను వినియోగించేందుకే బెంగళూరు నుంచి శ్రీవాత్సవ్, హవీలా ద్వారా తెప్పించుకుంటుండగా వారు విజయవాడలో పోలీసులకు పట్టుబడ్డారని వివరించినట్లు కథనం. బెంగళూరులో ఉంటున్న మ్యాడీ ఎలా పరిచయం అయ్యాడని పోలీసులు లోహిత్ యాదవ్‌ను ప్రశ్నించినప్పుడు తనకు సన్నీ, హరీష్ ద్వారా పరిచయం అయ్యాడని చెప్పాడు. నెల్లూరుకు చెందిన హరీష్ విశాఖపట్నంలో చదువుతున్నాడు. శ్రీవాత్సవ్‌కు విశాఖలో పరిచయమై స్నేహితుడిగా మారాడు. నెల్లూరుకు చెందిన సన్నీకి హరీష్‌తో గతంలో పరిచయం ఉందని విచారణలో చెప్పాడు. ఎండీఎంఏను మ్యాడీ సరఫరా చేస్తుంటాడని సన్నీ ద్వారా హరీష్ తెలుసుకున్నాడు. ఇలా పలుసార్లు శ్రీవాత్సవ్ బెంగళూరు వెళ్లి ఎండీఎంఏ తీసుకొచ్చేవాడని సమాధానమిచ్చాడు. తాను విశాఖ నుంచే యూపీఐ ద్వారా మ్యాడీకి డబ్బులు బదిలీ చేసేవాడినని, తర్వాత బెంగళూరు నుంచి తెప్పించేవారమన్నాడు. గతంలో చాలాసార్లు తెప్పించామని, తొలిసారిగా దొరికిపోయింది ఇప్పుడే అని విచారణలో ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పాడు. ఇటీవల బెంగళూరులో పోలీసులు వీరికి డ్రగ్స్ సరఫరా చేసిన మ్యాడీని అరెస్టు చేయడంతో పలు కీలకమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. దీంతో మరింత లోతుగా విచారించేందుకు కోర్టు అనుమతితో లోహిత్ యాదవ్‌ను ఉదయం నుంచి సాయంత్రం వరకు నెల్లూరు జైలులో పోలీసులు ప్రశ్నించారు. ఈ విచారణలో మరి కొన్ని కీలకమైన అంశాలను కూడా వెల్లడించినట్లు సమాచారం. మరికొందరి పాత్ర గురించి బయటకు వచ్చినట్లు తెలిసింది. ఇటీవల ప్రైవేట్ ట్రావెల్స్‌లో ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు డ్రగ్స్ సరఫరా చేస్తున్నారనే పక్కా సమాచారంతో ఈగల్ బృందం నిఘా పెట్టింది. ఈ క్రమంలో నగరంలోని మహానాడు జంక్షన్ వద్ద తనిఖీలు చేపట్టింది. బెంగళూరు నుంచి విశాఖ వెళ్తున్న బస్సులో శ్రీవాస్తవ, హవిలా అనే ఇద్దరు వ్యక్తుల నుంచి 18 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్‌ను ఈగల్ బృందం స్వాధీనం చేసుకున్నది, ఈ క్రమంలో విశాఖపట్నం నగర యువతీ,యువకులు బెంగళూరు నుంచి 19.1 గ్రాములు డ్రగ్స్‌ను తరలిస్తుండగా దొరికారు. ముందస్తు సమాచారంతోనే వారిని పోలీసులు పట్టుకుంటున్నారు. ఆఫ్రికా నుంచి వచ్చి చదువుతున్న విద్యార్థుల్లో కొందరు దీనిని ఆదాయ వనరుగా మార్చుకున్నారు. ఆర్థిక అవసరాలకు దీనిని సరఫరా చేస్తున్నారు. వీరు బాగా నమ్మకస్తులకే అందిస్తారు. ఫోన్ చేస్తే చాలు రెక్కలు కట్టుకుని వచ్చి వాలిపోతున్నారు. నిఘా కళ్లుగప్పి తెస్తున్నారు. బస్సులు, రైళ్లలో విజయవాడకు తెస్తున్నారు.



# ఆధ్యాత్మిక కేంద్రాలుగా ఆలయాలు

- రూ.603 కోట్లతో 498 ఆలయాల అభివృద్ధి
- అధికారులందరూ చిత్తశుద్ధితో పనిచేయాలి
- దేవాదాయశాఖ సమీక్షలో మంత్రి రామనారాయణరెడ్డి

నెల్లూరు(వైద్యం), నవంబరు 18 ప్రభాతవార్త: భక్తులకు దేవాదాయ శాఖపై నమ్మకం, భగవంతునిపై ప్రగాఢ విశ్వాసం కలిగించేలా దేవాదాయ శాఖ అధికాఉలందరూ భగవంతుని సేవలో చిత్తశుద్ధితో పని చేస్తూ, ఆలయాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం నెల్లూరు సంతపేటలోని క్యాంపు కార్యాలయంలో నెల్లూరు జిల్లాలోని దేవాదాయశాఖ అధికారులు, ఇంజనీర్లు, స్తపథులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలోని ఆలయాల పునర్నిర్మాణ పనులు, ధూపదీప నైవేద్యం పథకం అమలు, గ్రామ దేవతల ఆలయాల నిర్మాణాలపై చర్చించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ... కాశీ బుగ్గ తరహా ఘటనలు జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ప్రైవేటు ఆలయ నిర్మాణాలపై దేవాదాయవాఖ అధికారుల పర్యవేక్షణ ఉండేలా త్వరలోనే చట్టం తీసుకొస్తున్నట్లు మంత్రి చెప్పారు. భగవంతుని ఆరాధ కేంద్రాలైన ఆలయాల్లో ఎవరు ఎటువంటి తప్పులు చేసిన శిక్షలు తప్పవని మంత్రి ఆనం రామానారాయణరెడ్డి అన్నారు. ఆగమశాస్త్ర విషయాల్లో కేవలం వేదపండితులు, ఆలయ అర్చకులకే పూర్తి నిర్ణయాధికారాలు ఉంటాయని, అధికార యంత్రాంగానికి స్థానం లేదని, కేవలం పరిపాలనా పరమైన అంశాల్లో మాత్రమే అధికారుల ప్రమేయం ఉండేలా చట్టం తీసుకొచ్చినట్లు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు.

### ఆలయాల పునర్నిర్మాణ పనులకు నిధులు మంజూరు

తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పురాతన, చారిత్రాత్మక ఆలయాల పనర్నిర్మాణాలకు కోట్లాది రూపాయలను మంజూరు చేసినట్లు చెప్పారు. తమ ప్రభుత్వం కేవలం ఈ నెల 18 నెలల పాలనలో 288 ఆలయాలకు 221 కోట్లను మంజూరు చేసినట్లు చెప్పారు. గతంలో ఉన్న పాతవి, తాము మంజూరు చేసినవి అన్నీ కలిపి సుమారు 498 ఆలయాల అభివృద్ధికి 603 కోట్ల రూపాయలను దేవాదాయశాఖ, దాతల సహకారంతో ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. నెల్లూరు జిల్లాలో 58 ఆలయాల పునర్నిర్మాణ పనులు చేపడుతున్నట్లు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు. ఆధ్యాత్మికంగా, పర్యాటకంగా ఆలయాలను అభివృద్ధి చేస్తూ, సనాతన హింధూధర్మం, ఆలయాల పవిత్రతను కాపాడుతూ భక్తుల జయజయధ్వానాలతో ఆలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలు దేదీప్యమానంగా వెలుగొందేలా చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పునరుద్ఘాటించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా దేవాదాయశాఖ అధికారి కోవూరు జనార్ధన్‌రెడ్డి, అన్ని ఆలయాల ఈవోలు, ఇంజనీర్లు స్తపథులు తదితరులు పాల్గొన్నారు.



# తాడిపత్రి బుగ్గ రామలింగేశ్వర స్వామి సేవలో మెగా ఎండి కృష్ణారెడ్డి

అనంతపురం, నవంబరు 18 ప్రభాతవార్త బ్యూరో: అనంతపురం జిల్లా తాడిపత్రిలో వెలసిన బుగ్గ రామలింగేశ్వర స్వామిని ప్రముఖ నిర్మాణ సంస్థ అయిన మెగా ఇంజనీరింగ్ సంస్థ (మెయిల్) మేనేజింగ్ డైరెక్టర్ మెగా కృష్ణారెడ్డి మంగళవారం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా తెలుగుదేశం నాయకుడు జెసి పవన్ రెడ్డి, ప్రముఖ పారిశ్రామికవేత్త విష్ణువర్ధన్ రెడ్డి, తాడిపత్రి శాసనసభ సభ్యులు జేసీ అస్మిత్‌రెడ్డి తదితరులు బుగ్గ రామలింగేశ్వర స్వామి గుడిలో ప్రత్యేక పూజలు చేసిన వారిలో ఉన్నారు. మెగా సంస్థ ఎండి మెగా కృష్ణారెడ్డి తాడపత్రికి వచ్చిన సందర్భంగా ఎమ్మెల్యే జేసి అస్మిత్ రెడ్డి దగ్గరుండి అతిథి మర్యాదలు చేశారు.

# వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి మా లక్ష్యం


## వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర అధ్యక్షులు బి. నారాయణ

తిరుపతి హెల్త్, నవంబరు 18 ప్రభాతవార్త: మెట్ట ప్రాంతాలైన రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం జిల్లాలు సాగునీరు, త్రాగునీరు లేక మిట్ట ప్రాంతాల ప్రజలు ఇంకా ఇబ్బందులు పడుతూనే ఉన్నారని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర అధ్యక్షులు బి. నారాయణ అన్నారు. ప్రాజెక్టులు ప్రారంభించి 40 సంవత్సరాలు గడుస్తున్న కొందరు చేసిన పరిపాలన వ్యవహార శైలితో ఇంకా వెనకబాటుతనాన్ని చూస్తున్నామన్నారు. పరిశ్రమలు లేక ఉద్యోగ అవకాశాలు లేక యువత బయట దేశాలకు ఇతర ప్రాంతాలకు వలసలు వెళుతున్నారన్నారు. మంగళవారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో మాట్లాడుతూ... అభివృద్ధి చెందిన ప్రాంతాలకి సాగునీరు, పరిశ్రమలు మెట్రో రైల్వే లైన్లు, ప్రభుత్వ కార్యాలయాలు, ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూట్స్, వైద్య ఆరోగ్య కేంద్రాలు లక్షల కోట్లు ఖర్చు చేయడం దుర్మార్గమన్నారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి వికేంద్రీకరణకు అధిక ప్రాధాన్యత ఇచ్చి రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం మెట్ట ప్రాంతాల సాగునీటి ప్రాజెక్టులు అయిన హంద్రీనీవా, తెలుగు గంగ, ఎస్ఆర్‌బిసి పూర్తి చేస్తే 20.76 లక్షల ఎకరాలకు సాగునీరు, 2 కోట్ల మంది ప్రజలకు త్రాగునీరు ఇవ్వచ్చుని, రాబోయే బడ్జెట్లో సంవత్సరానికి 10వేల కోట్లు చొప్పున 3 సంవత్సరాలలో మెట్ట ప్రాంతాల సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయాలని అభివృద్ధి వేదిక డిమాండ్ చేస్తున్నదన్నారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ రెడ్డి మాట్లాడుతూ అన్ని పార్టీలు పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ కేంద్రముతో కుమ్మక్కై ప్రజలకు అన్యాయం చేస్తుందన్నారు. మేధావులు, ప్రజలు, పారిశ్రామికవేత్తలు, రాజకీయ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, విద్యార్థి, యువజన నాయకులను కలుపుకొని అందరి సహకారంతో ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ సమావేశంలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఎంవి శ్యాంప్రసాద్, ఉపాధ్యక్షులు కే కుమార్ రెడ్డి, ఆర్ఎస్‌యు అఖిల భారత అధ్యక్షులు వి.రవిశంకర్ రెడ్డి, ఏఐసీసీ కోఆర్డినేటర్ ఎస్ ఏ సత్తార్, బీఎస్పీ రాష్ట్ర నాయకులు సగిలి గుర్రప్ప, వ్యాన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వైవి శివ, సిఆర్‌వి ప్రసాద్ రావు, ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర నాయకులు జయవర్ధన్, పిఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు, తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.





# లారీని ఢీ కొట్టిన ట్రావెల్స్ బస్సు



విజయవాడ, నవంబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి: విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై నందిగామ శివారు అనాసాగరం వద్ద మంగళవారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు లారీని ఢీకొంది. ఈ ఘటనలో 8 మందికి తీవ్ర గాయాలయ్యాయి. నందిగామ శివారు అనాసాగరం బైపాస్ వద్ద లారీని ట్రావెల్స్ బస్సు ఓవర్‌టేక్ చేస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. హైదరాబాద్ నుంచి శ్రీకాకుళం వెళ్తున్న ఈ బస్సులో మొత్తం 20 మంది ప్రయాణీకులున్నట్లు సమాచారం. క్షతగాత్రులను శ్రీకాకుళం, ఒడిశా ప్రాంతాలకు చెందిన ప్రయాణీకులుగా గుర్తించారు. పోలీసులు వెంటనే ఘటనాస్థలానికి వెళ్ళి క్షతగాత్రులను నందిగామ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స నిమ్తిం విజయవాడకు పంపించారు. బసు , లారీని క్రేన్‌తో తొలగించి జాతీయ రహదారిపై ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు.



# వందేమాతరం చిత్రరూప ప్రదర్శన అద్భుతం

## ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ

విజయవాడ, నవంబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి: వందేమాతరం గేయానికి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఏర్పాటుచేసిన చిత్ర రూప ప్రదర్శన అద్భుతంగా ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్షీ ్మశ అన్నారు. స్థానిక కలెక్టరేట్‌లో వందేమాతరం చిత్ర రూప ప్రదర్శనను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర సమరానికి స్ఫూర్తినిచ్చిన వందేమాతర గేయాన్ని చిత్రరూపంలో తీసుకురావటం అభినందనీయమన్నారు. భారతజాతికి స్వాతంత్ర నినాదమైన "వందేమాతరం" సారాంశాన్ని చిత్రరూపం ద్వారా యువతకు సులభంగా తెలియజేయవచ్చన్నారు. వందే మాతరంలోని భావం మన సంస్కృతిని ప్రతిబింబిస్తుందని, నిత్య స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు. సృజనాత్మకతతో చిత్రాలను రూపొందించిన భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు రేగుళ్ల మల్లికార్జునరావును కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్య శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు
నెం. 99/2025-26/ఏ.టి.ఓ/ తేది: 14.11.2025
పనిపేరు: విజయనగరం జిల్లా గరివిడి మండలంలో గల వెటర్నరీ సైన్స్ కళాశాలకు త్రాగునీటి సౌకర్యాలు కల్పించడం కొరకు. అంచనా విలువ: రూ. 9.90 లక్షలు. టెండరు డాక్యుమెంటు లభించు తేది: 20.11.2025, ఉ.11.00గం.ల నుండి 27.11.2025 మ.3.00గం.ల వరకు. తదుపరి వివరాలను ఇ-మార్కెట్ ప్లేస్ www.apeprocurement.gov.in లో చూడగలరు. ఫోన్ నెం: 9100120747.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు, గ్రా.నీ.స & పారిశుధ్య విభాగం, విజయనగరం.
DIPR.NO. 18077/CL/ADVT/1/1/2022-23 తేది: 18.11.2025

### ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో రెండో రౌండ్‌కు

# సాత్విక్, చిరాగ్ జోడీ



**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియన్ ఓపెన్ 2025 సాత్విక్‌చిరాగ్ జోడీ రెండో రౌండ్‌కు చేరుకుంది. ఇదే సమయంలో ట్రీసా, గాయత్రి జోడీ నిష్క్రమించింది. మంగళవారం సిడ్నీలో జరిగిన బిడబ్ల్యూఎఫ్ వరల్డ్ టూర్ సూపర్ 500 ఈవెంట్ అయిన ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో సాత్విక్‌సాయిరాజ్ రాంకిరెడ్డి-చిరాగ్ శెట్టి దూసుకెళ్లారు. టాప్ సీడ్ భారత ద్వయం చైనీస్ తైపీకి చెందిన చాంగ్ కోచి-పో లివీలను 48 నిమిషాల్లో 25-23, 21-16 తేడాతో ఓడించి, చైనీస్ తైపీకి చెందిన మరో జంట సు చింగ్ హెంగ్ మరియు వు గువాన్ జున్‌తో రౌండ్ ఆఫ్ 16 పోరుకు సిద్ధమైంది.అయితే, మహిళల డబుల్స్‌లో, నాల్గవ సీడ్ భారత జంట ట్రీసా జాలీ-గాయత్రి గోపీచంద్ ఇండోనేషియాకు చెందిన ఫెబ్రియానా ద్విపుజి కుసుమ-మెలిసా ట్రియాస్ పుష్పితసరి చేతిలో వరుస గేమ్‌లలో ఓడిపోయారు. ఇండోనేషియాకు చెందిన ఈ మ్యాచ్ 40 నిమిషాల్లో 21-10, 21-14 తేడాతో గెలిచింది. మూడున్నర నెలల తర్వాత భారతీయులకు ఇది మొదటి ఈవెంట్. హాంకాంగ్ సూపర్ 500 మరియు చైనా మాస్టర్స్ సూపర్ 750 లలో వరుసగా ఫైనల్స్ కు చేరుకున్న ప్రపంచ 3వ ర్యాంకర్ సాత్విక్-చిరాగ్, ప్రారంభ గేమ్ ప్రారంభంలో 2-6 తేడాతో వెనుకబడ్డారు, తైవాన్ జంట 16-14 వరకు స్వల్ప ఆధిక్యాన్ని కొనసాగించింది. భారత జోడీ 19-17తో ఆధిక్యంలోకి వెళ్లేందుకు ఆట చివరి వరకు కొనసాగింది.

### మహిళల కబడ్డీ ప్రపంచ కప్‌లో

# విజయంతో భారత్ ఆరంభం

**న్యూఢిల్లీ:** మహిళల కబడ్డీ ప్రపంచ కప్ 2025లో థాయిలాండ్‌పై అద్భుతమైన విజయంతో భారత్ తన ప్రచారాన్ని ప్రారంభించింది. బంగ్లాదేశ్‌లోని మీర్‌పూర్‌లో మంగళవారం థాయిలాండ్‌ను 65-20 తేడాతో భారత్ జట్టు ఓడించింది. 2025 మహిళల కబడ్డీ ప్రపంచ కప్ టోర్నమెంట్‌ను ముందుగా బీహార్‌లోని రాజ్‌గిర్‌లో నిర్వహించాలని నిర్ణయించి, తరువాత అక్కడ నుండి హైదరాబాద్‌కు తరలించారు. మళ్లీ భారత్‌లో పలుమార్లు వాయిదా పడిన తర్వాత టోర్నమెంట్‌ను మీర్‌పూర్‌కు తరలించారు. మీర్పూర్‌కు తరలింపుతో 2025 మహిళల కబడ్డీ ప్రపంచ కప్ భారతదేశం వెలుపల జరిగిన మొట్టమొదటి క్రీడగా నిలిచింది. 13 సంవత్సరాల తర్వాత మహిళల కోసం కబడ్డీ ప్రపంచ కప్ నిర్వహించడం ఇదే మొదటిసారి. 2012లో బీహార్‌లోని పాట్నాలో జరిగిన ఫైనల్‌లో ఇరాన్‌ను ఓడించి, భారత్ మహిళల ప్రపంచ కప్‌ను గెలుచుకుంది. థాయిలాండ్‌ను ఓడించిన తర్వాత, భారత్ ఇప్పుడు రాబోయే రెండు రోజుల్లో తమ గ్రూప్ ఎ మ్యాచ్‌లలో బంగ్లాదేశ్ (నవంబర్ 19), జర్మనీ (నవంబర్ 20), మరియు ఉగాండా (నవంబర్ 21)తో తలపడనుంది. ఈ టోర్నమెంట్‌లో మొత్తం 11 దేశాలు పోటీపడుతున్నాయి. ఆతిథ్య బంగ్లాదేశ్, చైనీస్ తైపీ, ఇరాన్, కెన్యా, నేపాల్, పోలాండ్ మరియు జాంజిబార్ ఇతర దేశాలు పోటీపడుతున్నాయి.



# వరల్డ్ కప్‌లో జర్మనీకి అర్హత

### 6-0తో స్లోవేకియా ఓటమి

**న్యూఢిల్లీ:** స్లోవేకియాను 6-0 తేడాతో ఓడించి జర్మనీ ఫిఫా ప్రపంచ కప్ 2026 కి అర్హత సాధించింది. చివరి క్వాలిఫైయర్‌లో స్లోవేకియాను ప్లేఆఫ్‌లోకి పంపడం ద్వారా జర్మనీ వచ్చే ఏడాది ప్రపంచ కప్‌కు చోటు సంపాదించుకుంది. నాలుగుసార్లు ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచిన ఈ జట్టు గత రెండు ప్రపంచ కప్‌లలో మొదటి రౌండ్‌లోనే నిష్క్రమించి, 15 పాయింట్లతో గ్రూప్‌లో అగ్రస్థానంలో నిలిచింది, స్లోవాక్‌లు 12 పాయింట్లతో రెండవ స్థానంలో నిలిచాయి. అగ్రస్థానాన్ని కైవసం చేసుకోవడానికి జర్మన్లు, ఎటువంటి అవకాశాన్ని వదిలిపెట్టకుండా ప్రారంభంలోనే నియంత్రణ సాధించే ప్రయత్నం చేశారు. 18వ నిమిషంలో అన్‌మార్క్డ్ నిక్ వోల్టెమేడ్ జర్మనీ తరపున గత మూడు మ్యాచ్‌లలో వరుసగా నాలుగో గోల్‌తో ఆధిక్యంలోకి వెళ్లాడు. సెర్జ్ గ్నాబ్రీ బాక్స్‌లోకి దూసుకెళ్లే సమయంలో స్లోవేకియా కీపర్ మార్టిన్



దుబ్రావ్కా 25వ స్థానంలో అడ్డుకున్నాడు. నాలుగు నిమిషాల తర్వాత గ్నాబ్రీ లియోన్ గోరెట్జ్కా పాస్‌ను పరిపూర్ణంగా అందుకొని గోల్ చేసి 2-0తో స్కోరునుసాధించాడు. ఫ్లోరియన్ విర్ట్జ్36వ ఆటగాడితో లెరాయ్‌సేన్‌ను దుబ్రావ్కాను దాటించి ఆటనుముగించాడు. ఐదు నిమిషాల తర్వాత విర్ట్జ్ వింగర్‌కు మరో అసిస్ట్ అందించి తన రెండవ గోల్‌ను సాధించాడు. విరామం తర్వాత రిడిల్ బాకు మరియు టీనేజర్ అస్సాన్ ఔద్రాగో ఒక్కొక్కరు గోల్ చేశారు.



# ఉమెన్ క్రికెట్ ఫైర్

### ఆక్షన్‌కు కసరత్తు పూర్తి

### స్మృతి రికార్డు ధర రూ.3.50 కోట్లు

**న్యూఢిల్లీ:** మహిళల క్రికెట్‌కు కొత్త ఊపునిచ్చిన ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపిఎల్) నాలుగో సీజన్‌కు సిద్ధమవుతోంది. ఈ మెగా టోర్నమెంట్ నాలుగో ఎడిషన్ జనవరి 7 నుంచే ప్రారంభం కానుంది. ఈసారి ఐదు ఫ్రాంచైజీలు తమ రిటెన్షన్ జాబితాలను సమర్పించగా, టోర్నమెంట్ తేదీలు, వేదికలపై నిర్వాహకులు కసరత్తు పూర్తి చేశారు. దీనికి సంబంధించి వేలంలో ఫ్రాంచైజీలు మొత్తం రూ.15 కోట్లు ఖర్చు చేయనున్నారు. స్లాబ్స్ ప్రకారంఒక క్రికెటర్‌కు గరిష్టంగా రూ.3.5 కోట్లు చెల్లించే అవకాశం ఉంది. ప్రపంచ కప్‌లో అద్భుతంగా ఆడిన టీమిండియా సభ్యురాలు స్మృతి మంధానను ఆర్‌సీబీ రికార్డు ధర రూ.3.50 కోట్లకు రిటైన్ చేసుకుంది. వరల్డ్ కప్‌లో ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ దీప్తి శర్మను యూపీ వారియర్స్ విడుదల చేయడం ఆశ్చర్యపరిచింది. ఇక ఒక ఫ్రాంచైజీ ఐదుగురు ఆటగాళ్లను రిటైన్ చేసుకుంటే,వారి పర్స్‌నుంచి రూ.9.75 కోట్లు తీసివేస్తారు. నలుగురిని చేస్తే రూ.8.75 కోట్లు, ముగ్గురిని చేస్తే రూ.7.75 కోట్లు, ఇద్దరిని రిటైన్ చేస్తే రూ.6 కోట్లు కట్ అవుతుంది. ఈసారి వేలంలో ఎక్కువ డబ్బుతో బరిలోకి దిగుతున్న జట్టు యూపీ వారియర్స్. ఈ జట్టు కేవలం శ్వేత షెరావత్‌ను (రూ.50 లక్షలు) మాత్రమే రిటైన్ చేసుకుంది. అందుకే వారి పర్స్‌లో అత్యధికంగా రూ.14.5 కోట్లు మిగిలి ఉన్నాయి. వేలంలో కీలక ఆటగాళ్లను కొనుగోలు చేసే అవకాశం యూపీ వారియర్స్‌కు ఎక్కువగా ఉంది. రెండో స్థానంలో గుజరాత్ జెయింట్స్ నిలిచింది. బెత్ మూనీ (రూ.3.5 కోట్లు), యాష్ గార్డ్‌నర్ (రూ.2.5 కోట్లు)ను రిటైన్ చేసుకొని, తమ పర్స్‌లో రూ.9 కోట్లు మిగుల్చుకుంది. ఢిల్లీ క్యాపిటల్స్ కీలక ఆటగాళ్లను అట్టిపెట్టుకుంది. జెమీమా రోడ్రిగ్స్, షెఫాలీ వర్మ, మెరైన్ కాప్, అన్నబెల్ సదర్లాండ్‌ను చెరో రూ.2.2 కోట్లకు, అలాగే నిక్కీ ప్రసాద్‌ను రూ.50 లక్షలకు రిటైన్ చేసుకుంది. ఈ రిటెన్షన్ తర్వాత ఢిల్లీ పర్స్‌లో రూ.6.75 కోట్లు మిగిలి ఉన్నాయి. మరోవైపు ఆర్‌సీబీ జట్టు స్మృతితో సహా, రిచా ఘోష్ (రూ.2.75 కోట్లు), ఎలిస్సా పెర్రీ (రూ.2 కోట్లు), శ్రేయాంక పాటిల్‌ను (రూ.60 లక్షలు) రిటైన్ చేసుకుంది. ఆర్‌సీబీ పర్స్‌లో రూ.6.15 కోట్లు మిగిలాయి. ఇక, అన్ని జట్ల కంటే తక్కువ డబ్బుతో వేలంలోకి దిగుతున్న జట్టు ముంబై ఇండియన్స్. ఈ జట్టు నాట్ సీవర్ బ్రంట్, హర్మన్‌ప్రీత్ కౌర్, హేలీ మ్యాథ్యూస్, అమన్‌జోత్ కౌర్, జి. కమలినితో సహా మొత్తం 5 ఆటగాళ్లను రిటైన్ చేసుకుంది. దీంతో వారి పర్స్‌లో కేవలం రూ.5.75 కోట్లు మాత్రమే మిగిలి ఉన్నాయి.

# వరల్డ్ బాక్సింగ్ కప్‌లో హితేష్, పవన్ సంచలన విక్టరీ

**న్యూఢిల్లీ:** ప్రపంచ బాక్సింగ్ కప్ ఫైనల్స్‌లో భారత్ బాక్సర్ హితేష్ గులియా సంచలన విజయం సాధించాడు. మాజీ ప్రపంచ ఛాంపియన్‌ను ఓడించాడు. ఫైనల్స్‌లో తొమ్మిది మంది భారతీయుల్లో తొమ్మిది మంది సెమీఫైనల్‌కు చేరుకున్నారు. పవన్ బార్త్వాల్ (55 కిలోలు) మరియు హితేష్ గులియా (70 కిలోలు) టోర్నమెంట్‌లో రెండు అతిపెద్ద ఫలితాలను అందించారు. ప్రపంచ బాక్సింగ్ కప్ బ్రెజిల్ బంగారు పతక విజేత అల్టిన్‌బెక్ నూర్సుల్తాన్‌ను పవన్ ఓడించాడు. వెయిట్ కేటగిరీలో రెండవ సీడ్ అయిన నూర్సుల్తాన్‌ను నెట్టి క్లీన్ ఓపెనింగ్‌లను ఎంచుకున్నాడు. అలాగే హితేష్ రెండుసార్లు ఒలింపియన్, మాజీ ప్రపంచ ఛాంపియన్ సెవాన్ ఒకజావాను ఓడించి, స్ప్లిట్‌డెసిషన్ బౌట్‌లో విజయం సాధించాడు. వీరిద్దరితో పాటు సుమిత్ (75 కిలోలు), నవీన్ (90 కిలోలు), మరియు జదుమణి సింగ్ (50 కిలోలు) సాధించిన విజయాలు భారతదేశం రెండు సెషన్లలో పతక స్వీప్‌ను పూర్తి చేశాయి. హితేష్, ఒకజావా మధ్య రాత్రి జరిగిన మార్క్యూ బౌట్‌లో అత్యంత నాటకీయ ఫలితాలలో ఒకటిగా 3:2 తేడాతో విజయం సాధించింది. ఇద్దరు బాక్సర్లు ప్రారంభంలోనే జాగ్రత్తగా వ్యవహరించి ఓపెనింగ్‌లను అడ్డుకున్నారు, కానీ 2వ రౌండ్ చివరిలో హితేష్ నుండి వచ్చిన శక్తివంతమైన హుక్ అతనికి ప్రారంభంలోనే ఆధిక్యాన్ని ఇచ్చింది. 3వ రౌండ్‌లో ఒకజావా దూకుడుగా



ఎదురుదెబ్బ తగిలింది, కానీ మొదటి రెండు రౌండ్లలో హోమ్ ఫేవరెట్ క్లీన్ వర్క్ అతనికి పతకాన్ని ఖాయం చేసింది. అంతకుముందు 75 కిలోల క్వార్టర్ ఫైనల్స్‌లో సుమిత్ దక్షి ణ కొరియాకు చెందిన కిమ్ హైయోన్‌టేపై 5:0 తేడాతో విజయం సాధించి పవన్ ఆధిక్యాన్ని

# ఆరు రోజుల లాభాలకు బ్రేక్

### నష్టాల్లో ముగిసిన స్టాక్ సూచీలు




**ముంబయి, నవంబరు 18:** వరుసగా ఆరు రోజులు లాభాల్లో ర్యాలీ తీసిన దేశీయ స్టాక్ మార్కెట్లకు మంగళవారం బ్రేకులు పడ్డాయి. ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గుచూపడంతో సూచీలు నష్టాల్లో ముగిశాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 277.93 పాయింట్లు నష్టపోయి 84,673.02 వద్ద స్థిరపడింది. మరోవైపు, ఎన్ఎస్ఈ నిఫ్టీ 103.40 పాయింట్లు కోల్పోయి 25,910.05 వద్ద ముగిసింది. ఉదయం సెషన్ ఫ్లాట్‌గా ప్రారంభమైనప్పటికీ, కొద్దిసేపటికే అమ్మకాల ఒత్తిడి పెరగడంతో మార్కెట్లు నెగెటివ్ జోన్‌లోకి జారుకున్నాయి. ఇటీవల మార్కెట్లు పుంజుకోవడంతో ఇన్వెస్టర్లు లాభాలను స్వీకరించారని, దీనికి బలహీన అంతర్జాతీయ సంకేతాలు తోడయ్యాయని విశ్లేషకులు తెలిపారు. అమెరికా ఫెడ్ వడ్డీ రేట్లను డిసెంబర్‌లో తగ్గిస్తుందన్న అంచనాలు క్షీణించడం, డాలర్ బలపడటం వంటి కారణాలతో మార్కెట్ సెంటిమెంట్ దెబ్బతింది. దీంతో ఐటీ, మెటల్, రియల్టీ షేర్లు నష్టపోయాయి. అయితే, ప్రైవేట్ బ్యాంకులు కొంతమేర మార్కెట్లకు మద్దతుగా నిలిచాయి. ఈ వారం వెలువడనున్న అమెరికా ఉద్యోగ గణాంకాల కోసం ఇన్వెస్టర్లు ఎదురుచూసారు. ఫెడ్ పాలసీ నిర్ణయాలపై ఈ డేటా ప్రభావం చూపనుంది. భవిష్యత్తులో ఇండోయూఎస్ వాణిజ్య ఒప్పందంలో పురోగతి, దేశీయ కంపెనీల ఆర్థిక ఫలితాలు మార్కెట్లకు మద్దతునిస్తాయని నిపుణులు భావిస్తున్నారు. ఈరోజు ట్రేడింగ్‌లో దాదాపు అన్ని రంగాల సూచీలు నష్టపోయాయి. నిఫ్టీ ఐటీ సూచీ అత్యధికంగా 1.10 శాతం పతనం కాగా, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఆటో, ఎఫ్ఎంసీజీ రంగాలు కూడా నష్టాలను చవిచూశాయి. టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, బజాజ్ ఫిన్‌సర్వ్, బజాజ్ ఫైనాన్స్, టీసీఎస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లు నష్టపోగా, భారతీ ఎయిర్‌టెల్, యాక్సిస్ బ్యాంక్, ఏషియన్ పెయింట్స్ షేర్లు లాభపడ్డాయి. బ్రాడర్ మార్కెట్లలోనూ అమ్మకాల ఒత్తిడి కనిపించడంతో మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు ఒక శాతం మేర నష్టపోయాయి.

# తగ్గిన బంగారం, వెండి ధరలు

### అంతర్జాతీయంగా ఔన్స్ బంగారం 4033 డాలర్లు

**ముంబయి, నవంబరు 18:** అమెరికా ఫెడ్ రిజర్వు వడ్డీరేట్ల తగ్గింపు సమీప కాలంలో ఉండకపోవచ్చని చేసిన వ్యాఖ్యలతో ఒక్కసారిగా బులియన్ మార్కెట్‌లో ధరలు తగ్గాయి. ఐదు రోజుల్లోనే తులం బంగారంలో ఐదువేలు తగ్గాయి. అంతర్జాతీయంగా కూడా ఔన్స్ బంగారం విలువలు 4033 డాలర్లు పెరగకుండా కట్టడి అయ్యాయి. డాలర్ రూపాయి మారకం విలువల్లో డాలర్ పటిష్టం కావడం, ఫెడ్ రిజర్వు రేట్‌కట్‌పై ఆశలు సన్నగిల్లడమే ఇందుకు కారణమని బులియన్ వర్తకులు చెపుతున్నారు. 24 కేరట్ల బంగారందరలు గ్రాముకు 12,366గా నడిచింది. 22 క్యారెట్లు 18 క్యారట్ల ధరలు కూడా అలాగే క్షీణించాయి. ఢిల్లీ, ముంబయి, కోల్‌కత్తా, బెంగళూరు, చెన్నైలలో ఇదేవిధంగా ప్రతిబింబించాయి. చెన్నైలో 24 కేరట్లు 12,437 రూపాయలు, ఇతర మెట్రో నగరాలలో కూడా ఇదే తరహా అటూ ఇటూగా నమోదయ్యాయి. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో పదిగ్రాముల బంగారంధర రూ.1.25 లక్షలు పలుకుతుంటే 22 కేరట్లు 1.14 లక్షలువద్ద ఉంది. ఇటు వెండి కూడా కిలో ఒక్కింటికి 1.56 లక్షలరూపాయలు పలుకుతోంది. ఈనెల 13న పదిగ్రాముల పసిడిధరలు 1.30 లక్షలవద్ద ఉంది. ఐదురోజుల్లోనే ఐదువేల మేర తగ్గింది. వెండి కిలో కూడా రూ.1.70 లక్షలవరకూ ఉండేది అప్పటితోపోలిస్తే ఇపుడు రూ.15 వేలు తగ్గింది. ఔన్స్ బంగారం 4200 డాలర్లుంటే ఇపుడు 4033గా నడుస్తోంది. వెండి ప్రస్తుతధర ఔన్స్ ఒక్కింటికి 49 డాలర్లుగా ఉంది.






# దేశాభివృద్ధికి 9,9,6 విధానమే శ్రేష్ఠం

### ఇన్ఫోసిస్ నారాయణ మూర్తి కొత్త లెక్కలు

**బెంగళూరు, నవంబరు 18:** ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు ఎన్.ఆర్. నారాయణ మూర్తి మరోసారి పని సంస్కృతిపై వ్యాఖ్యలు చేసి దేశవ్యాప్త చర్చకు నాందిపలికారు. గతంలో భారత యువత వారానికి 70 గంటలు పనిచేయాలని చెప్పి సంచలనం సృష్టించిన ఆయన, ఈసారి చైనాలో ఒకప్పుడు అమల్లో ఉన్న 996 పని విధానాన్ని ఉదహరించారు. దేశాభివృద్ధి వేగవంతం కావాలంటే యువత ఎక్కువ గంటలు పనిచేయడం తప్పనిసరి అని ఆయన అభిప్రాయపడ్డారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన 79 ఏళ్ల మూర్తి చైనా అనుసరించిన కఠోర పనివిధానం వల్లే ఆ దేశం ఆర్థికంగా వేగంగా పురోగమించిందని గుర్తు చేశారు. చైనా టెక్ కంపెనీలలో ఒకప్పుడు ప్రాచుర్యంలో ఉన్న 996 విధానం అంటే ఉద్యోగులు ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు, వారానికి ఆరు రోజుల పాటు పనిచేయడం. అంటే, వారానికి మొత్తం 72 గంటల పని అన్నమాట. తయారీ రంగంలో భారత్ చైనాను అధిగమించగలదా అన్న ప్రశ్నకు ఆయన బదులిస్తూ అది సాధ్యమే కానీ, అందుకు అసాధారణమైన నిబద్ధత అవసరమని స్పష్టం చేశారు. ప్రస్తుతం చైనా ఆర్థిక వ్యవస్థ మనకంటే ఆరు రెట్లు పెద్దది. మనం 6.57 శాతం వృద్ధి రేటుతో పర్వాలేదనిపించినా, వారితో పోటీ పడాలంటే ప్రతి ఒక్కరూ అసాధారణంగా కృషి చేయాలని ఆయన వివరించారు. వర్క్‌లైఫ్ బ్యాలెన్స్ గురించి ఆలోచించే ముందు యువత తమ కెరీర్‌ను నిర్మించుకోవడంపై దృష్టి పెట్టాలని మూర్తి పునరుద్ఘాటించారు. ప్రతి పౌరుడు, అధికారి, రాజకీయ నాయకుడు, పారిశ్రామికవేత్త ఇలా ప్రతి ఒక్కరూ తమకు తాము ఉన్నత ప్రమాణాలు నిర్దేశించుకున్నప్పుడే భారత్ చైనాను అందుకోగలదని ఆయన అన్నారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No.1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.

## సింహాచలేశుని దర్శించుకున్న

# హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ



సింహాచలం, నవంబర్ 19, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ మంగళవారం సింహాచలంలో శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానాన్ని సందర్శించారు. ఆయనతో పాటు ప్రముఖ సినీ దర్శకుడు బోయపాటి శ్రీను ప్రొడ్యూసర్ రామ్ ఆచంట, కోటి పరుచూరితో కలసి సింహాచలేశుని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు, అర్చకు స్వాములు వారికి ఘన స్వాగతం పలికారు. ఆలయానికి చేరుకున్న నందమూరి బాలకృష్ణకు, దర్శకుడు బోయపాటి శ్రీనుకు ఆలయ డిప్యూటీ 10వ పేజీలో

## కే(ఫే)క్ కథలు చెప్పకండి..

# విద్యార్థుల వెతలు చూడండి..!

### విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడితే క్రిమినల్ చర్యలకు వెనకాడను : ఐటీడీఏ పీవో తిరుమణి శ్రీపూజ హెచ్చరిక -రాజేంద్రపాలెం ఆశ్రమ డిప్యూటీ వార్డెన్ సస్పెన్షన్.. హెచ్‌ఎంకు షోకాజ్ నోటీసు





కొయ్యూరు, నవంబర్ 18, ప్రభాతవార్త

తనకు 'కే(ఫే)క్' కథలు చెప్పవద్దని, విద్యార్థుల ఆరోగ్య వెతలపట్ల దృష్టి సారించాలని, లేదంటే క్రిమినల్ చర్యలకైనా వెనకాడబోనని ఐటీడీఏ పీవో తిరుమణి శ్రీ పూజ ఆశ్రమ పాఠశాలల సిబ్బందిని ఉద్దేశించి తీవ్ర స్థాయిలో హెచ్చరించారు. మండలంలోని రాజేంద్రపాలెం గిరిజన సంక్షేమ బాలికల వసతి గృహం విద్యార్థినులు కలుషిత నీరు తాగడం వలనో? లేక ఫుడ్ పాయిజన్ వలనో? 10వ పేజీలో

## మావోయిస్టు అగ్రనేత హెడ్మా

# హతం

### మారేడుమిల్లి అడవుల్లో పోలీసులకు, మావోలకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో ఆయనతో పాటు మరో ఐదుగురు కూడా...



10లో



## విశాఖ జిల్లా కోర్టులు, సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టులకు గ్రేడ్-1

# అదనపు ప్రభుత్వ న్యాయవాదిగా కన్నూరు అప్పలనాయుడు నియామకం



(ప్రభాతవార్త-విశాఖపట్నం)

విశాఖపట్నం జిల్లా కోర్టులు, సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టులకు గ్రేడ్-1 అదనపు ప్రభుత్వ న్యాయ వాదిగా.. న్యాయవాది కన్నూరు అప్పల నాయుడు నియమితులయ్యారు. ఈ నియామ కానికి సంబంధించిన అధికారిక ప్రకటనను ప్రభుత్వం విడుదల చేసింది. కన్నూరు అప్పల నాయుడు తన కొత్త బాధ్యతలలో భాగంగా విశాఖపట్నం జిల్లా కోర్టులు, సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టుల పరిధిలో ప్రభుత్వం తరఫున వివిధ సివిల్, ఇతర న్యాయపరమైన కేసుల్లో వాదనలు వినిపించనున్నారు. ప్రభుత్వ ప్రయోజనాల పరిరక్షణకు అనుగుణంగా న్యాయపరమైన వ్యవహారాల్లో తగిన చర్యలను చేపట్టనున్నారు. అనకాపల్లి జిల్లా, 10వ పేజీలో

# పలువురికి ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

### ఆరు కుటుంబాలకు చెందిన పేదలకు అండగా నిలిచిన ఎమ్మెల్యే



10లో

# ఎంతటి వారిరైనా వదిలిపెట్టం

### ఆవు మాంసం ఎగుమతిపై గంటా



ఆనందపురం, నవంబర్ 18, ప్రభాతవార్త

అక్రమంగా ఆవు మాంసాన్ని ఎగుమతి చేసిన నిందితులతో పాటు వారి వెనక ఎవరున్నా వదిలిపెట్టేది లేదని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు హెచ్చరిం చారు. శొంఠ్యాం సమీపంలోని దిబ్బడి పాలెం శ్రీమిత్రా మెరైన్ కోల్డ్ స్టోరేజ్‌ను మంగళవారం ఆయన సందర్శించారు. కోల్డ్ స్టోరేజ్‌లోని కొంత భాగాన్ని లీజుకు తీసుకున్న తెలంగాణాకు చెందిన మిష్ ఓవర్సీస్ సంస్థ ఎగుమతి చేస్తున్న మాంసం కంటైనర్‌లో ఆవు మాంసం కూడా కలిసి ఉందని తనిఖీల్లో బయటపడిందన్నారు. 189 టన్నుల మాంసం నుంచి ఆరు శాంపిల్స్ తీసుకుని పరీక్షలకు పంపగా.. 87 టన్నుల ఆవు మాంసంగా గుర్తిం చారని చెప్పారు. జన్మనిచ్చిన తల్లితో సమానంగా చూసే దేశంలో గోవధను మహాపాపంగా పరిగణిస్తామని.. హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా వ్యవహరించిన వారి వెనుక ఉన్న అరాచక శక్తుల నిగ్గు తేలుస్తామని తెలియజేశారు. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఈ ఉదంతంపై సీరియస్‌గా ఉన్నారని.. మిష్ ఓవర్సీస్ సంస్థ యజమానులను ఇప్పటికే అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. కోల్డ్ స్టోరేజ్ లీజుకు ఇచ్చినప్పుడు తమ ప్రాంగణంలో ఏం వ్యవహారాలు జరుగుతున్నాయో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని శ్రీ మిత్రా మెరైన్ కోల్డ్ స్టోరేజ్ యాజమాన్యానికి సూచించారు. సంఘ విద్రోహ శక్తులు నమ్మబలికి పేలుడు పదార్థాలు ఇలా నిల్వ ఉంచితే ఏం చేశారని ప్రశ్నించారు. బాపట్ల ఎమ్మెల్యేతో ఈ కోల్డ్ స్టోరేజ్ యజమానికి కొంత పరిచయం ఉండడంతో.. వారిద్దరూ కలిసి ఉన్న ఫోటోలు వైరల్ చేశారన్నారు. కోల్డ్ స్టోరేజ్ లోపల సందర్శించి పరిశీలించారు. ఎసిపి అప్పలరాజు, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, ఘట్టమనే సుభాష్ చంద్రబోస్, శాఖారి శ్రీనివాస్, తాట్రజు అప్పారావు, బి.ఆర్.బి. నాయుడు, మహంతి శివాజీ, గంట్రెడ్డి స్వామి నాయుడు, బలిరెడ్డి మల్లిఖార్జునరావు, ఎర్ర రాజు, కె. శ్రీకాంత్ రాజు, పాల్గొన్నారు.

# మహిళలు స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలపై పురోగతి సాధించాలి

### రాష్ట్ర మహిళా కమిషన్, చైర్మన్, డా.రాయపాటి శైలజ



విశాఖపట్నం, నవంబర్ 18, ప్రభాతవార్త

మహిళలు స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలపై పురోగతి సాధించాలని రాష్ట్ర మహిళా కమిషన్, చైర్మన్, డా. రాయపాటి శైలజ పేర్కొన్నారు. మంగళవారం మధ్యాహ్నం, ఆంధ్ర యూనివర్సిటీ బాస్కెట్బాల్ కోర్టు ప్రక్కన గల శ్రీ రామినేని కోదండరామయ్య సెమినార్ హాల్ నందు దుర్గాబాయి దేశ్ ముఖ్ విమెన్ సెంటర్ ఫర్ స్టడీస్ ఆధ్వర్యంలో మహిళల భద్రతను నిలబెట్టడం, విశాఖపట్నం విజయానికి బెంచ్‌మార్కింగ్, భవిష్యత్తును నిర్ధారించే అంశాలపై సెమినార్ నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాష్ట్ర మహిళా కమిషన్, చైర్మన్ డా. రాయపాటి శైలజ మాట్లాడుతూ, ఇటీవల నేషనల్ కమిషన్ ఫర్ విమెన్ నిర్వహించిన సర్వే లో 'నారి 2025' విశాఖపట్నం జిల్లాకు సేఫెస్ట్ సిటీ అని ర్యాంకింగ్ రావడం సంతోషదాయకమన్నారు. ఇదే విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఇటీవల జరిగిన సీఐఐ సమిట్‌లో చెప్పారన్నారు. ఈ సేఫ్టీ ర్యాంకింగ్ పొజిషన్‌ను ఇక్కడితోనే ఈ సంవత్సరానికే వదిలేయకుండా, కంటిన్యూ అవ్వాలంటే ఏం చేయాలనే దానిపై అన్ని యూనివర్సిటీస్‌లలో ఉన్న విమెన్ సెంటర్ ఫర్ స్టడీస్ తో కొలాబరేట్ అయ్యి ఎలా చేస్తే మనం దీన్ని కేవలం వైజాగ్ కే కాకుండా ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న అన్ని జిల్లాలలో కూడా వర్తింప చేయాలనే ఒక మిషన్‌తో విమెన్ కమిషన్ ఒక ప్రోగ్రాం స్టార్ట్ చేయడం జరిగిందన్నారు. డా.దుర్గాబాయి దేశ్ ముఖ్ విమెన్ సెంటర్ ఫర్ స్టడీస్ వారితో కలిసి ఫస్ట్ ప్రోగ్రాం ఈ రోజు ఇక్కడ నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ మరియు పోలీస్ కమిషనర్ వారి నిరంతర కృషితో ఈ ర్యాంకింగ్స్ వచ్చింది, రేపు వీళ్లు మారిపోతే ఆ ర్యాంకింగ్ తగ్గకూడదని, సిస్టమ్స్ అనేది ప్లేస్‌లో ఉండాలి 10వ పేజీలో

# మోహన్ రెడ్డిని సత్కరించిన ఆలయ నిర్వాహకులు



10లో

# తాగునీటి సరఫరాలో నీటి నాణ్యతా పరీక్షలు నిత్యం నిర్వహించాలి

### నీటి పంపింగ్ స్టేషన్ల నిర్వహణను మెరుగుపరచండి : జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్



విశాఖపట్నం, నవంబర్ 18, ప్రభాతవార్త

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో వున్న అన్ని నీటి సరఫరా పంపింగ్ స్టేషన్ల నిర్వహణను మెరుగుపరచాలని, ప్రజలకు నిత్యం అందిస్తున్న తాగునీటి సరఫరాలో నీటి నాణ్యతా పరీక్షలు పంపింగ్ స్టేషన్లలో నిత్యం నిర్వహించేలా చర్యలు చేపట్టాలని జీవీఎంసీ నీటి సరఫరా ఇంజనీర్లకు కమిషనర్ ఆదేశించారు. మంగళవారం ఆయన జోన్-6 గాజువాక సుందరయ్య కాలనీలో గల 10 ఎమ్. జి.డి .కెపాసిటీ పంపింగ్ స్టేషన్ ను జీవీఎంసీ ప్రధాన ఇంజనీరు పి.వి.వి.సత్యనారాయణ రాజు, జోనల్ కమిషనర్ బి.ఆర్.ఎస్.శేషాద్రి లతో కలిసి పరిశీలించారు. ఈ పరిశీలనలో కమిషనర్ ముందుగా పంపింగ్ స్టేషన్ అంతా కలియతిరిగి స్కాడా (స్కాడా-సూపర్వైజరి కంట్రోల్ అండ్ డాటా అక్విజిషన్ ) స్టేషన్, పంపు ఆపరేషన్ సిస్టం, పవర్ కంట్రోల్ రూమ్, వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్, వాటర్ సప్లై పంపింగ్ స్టేషన్ మ్యాప్‌లను పరిశీలించిన అనంతరం 10 ఎమ్.జి.డి. కెపాసిటీ పంపింగ్ స్టేషన్‌కు చేరుతున్న నీరు కెపాసిటీ, ఫిల్టర్ అనంతరం విడుదలవుతున్న నీటి కెపాసిటీ, వాటి నాణ్యత, గాజువాక తాగునీటి సరఫరా ప్రక్రియ తదితర వివరాలను పిపిటి ద్వారా ఇంజనీరింగ్ నీటి సరఫరా అధికారుల వివరించగా కమిషనర్ క్షుణ్ణంగా వాటిని పరిశీలించి పలు విషయాలపై 10వ పేజీలో



## సిగిరెట్ ఇవ్వలేదని దాడి

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

సిగరెట్ ఇవ్వలేదని ఓ వ్యక్తిపై దాడి జరిగినట్టు మంగళవారం కంచరపాలెం పోలీసులకు ఫిర్యాదు అందింది. పోలీసుల సమాచారం మేరకు ధర్మానగర్ ప్రాంతానికి చెందిన గండేపల్లి ప్రసాద్(50) అనే వ్యక్తి సోమవారం రాత్రి 9 గంటల సమయంలో ఇంటికి సమీపంలోని ఆటోలో కూర్చుని సిగరెట్ కాల్చితుండగా అదే ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి వచ్చి అతనిని సిగరెట్ ఇమ్మని అడిగాడు. కనీసం రెండు దమ్ములు కాల్చుకొని ఇచ్చేస్తానని ప్రసాద్ కాలుస్తున్న సిగరెట్టును అడగగా, అతను నిరాకరించాడు. దీంతో సిగరెట్ అడిగిన వ్యక్తి, ప్రసాదుపై పిడిగుద్దులతో దాడి చేయడంతో స్పృహ కోల్పోయి పడిపోయాడు. గాయాలతో కిందపడి ఉన్న ప్రసాద్ ను స్థానికులు గుర్తించి సమీపంలోనే ఆసుపత్రికి తరలించారు. బాధితుడు ప్రసాద్ ఫిర్యాదు మేరకు కంచరపాలెం సిఐ కే రవికుమార్ దర్యాప్తు చేస్తున్నారు.

## భార్య ఆత్మహత్యకు కారణమైన భర్త అరెస్ట్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



భార్య ఆత్మహత్యకు కారణమైన భర్తను పోలీసుల అరెస్టు చేశారు. ఘటనకు సంబంధించి కంచరపాలెం పోలీసులు తెలిపిన వివరాల మేరకు, కంచరపాలెం పరిధిలోని మురళి నగర్ రామాలయం వీధి సమీపంలో నివాసం ఉంటున్న అమలాపురం ప్రాంతానికి చెందిన బొక్క రమా భవాని ( 33)కి, మురళీ నగర్ ప్రాంతానికి చెందిన బంధువైన కారు డ్రైవర్ బి. శ్రీనివాస్ (36 )తో 2020లో అన్నవరంలో పెద్దల సమక్షంలో వివాహమైంది. ప్రస్తుతం వీరికి నాలుగేళ్ల కవలలు ఉన్నారు. అయితే ఇటీవల కాలం నుండి భర్త వేధింపులు ఎక్కువ కావడంతో ఆదివారం అర్ధరాత్రి భర్త సమక్షంలోనే భవాని ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. విషయం తెలిసిన ఆమె బంధువులు కంచరపాలెం పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న కంచరపాలెం సిఐ కె.రవికుమార్ స్థానికుల నుండి వివరాలు సేకరించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్ కు తరలించి భర్త శ్రీనివాస్‌పై కేసు నమోదు చేశారు. ఈ తరుణంలో సోమవారం సాయంత్రం అతని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా, న్యాయమూర్తి రిమాండ్ విధించారు. తల్లి ఆత్మహత్య చేసుకోవడం, తండ్రి జైలుకు వెళ్లడంతో కవల పిల్లలు ఇద్దరు అనాధలు అయిపోయారని స్థానికులు విచారం వ్యక్తం చేస్తున్నారు. సిఐ కే రవికుమార్ నేతృత్వంలో కంచరపాలెం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## తిరుమల శ్రీవారి సేవలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ



విశాఖపట్నం, నవంబర్18,ప్రభాతవార్త:

ఈ రోజు ఉదయం తెల్లవారు జామున తిరుమల శ్రీ వారి సన్నిధిలో తోమాల సేవలో పాల్గొని స్వామి వారికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ మొక్కులు చెల్లించుకున్నారు. ప్రజలు అందరూ బాగుండాలని ప్రజలతో పాటు రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం కృషిచేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ వేంకటేశ్వర స్వామిని వేడుకున్నారు.

## 46 వార్డు జిఎంసి శానిటేషన్ కార్మికులకు దుస్తులు పంపిణీ చేసిన కటుమూరి సతీష్

విశాఖపట్నం, నవంబర్18,ప్రభాతవార్త:



విశాఖ మహా విశాఖ నగరపాలక సంస్థ జీవీఎంసీ 46 వార్డు పరిధిలో అదితి సచివాలయం వద్ద,శానిటేషన్ కార్మికులకు జీవీఎంసీ డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్ ముఖ్య అతిథిగా విచ్చేసి శానిటేషన్ కార్మికులకు మహిళలకు చీరలు, మగవాళ్ళకి బట్టలు టవల్స్ మరియు వారు చేస్తున్న చెత్త పారవేయడానికి బండ్లు, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జివిఎంసీ ఎన్నో ఎన్నో ఏళ్ల నుంచి కుటుంబం కోసం పని చేస్తూ ప్రజల కోసం, పనిచేస్తున్న జీవీఎంసీ శానిటేషన్ కార్మికులకు మనమందరం రుణపడి ఉండాలన్నారు. ఎండనకా వానకా రాత్రులు పగల తేడా లేకుండా నిరంతరం ఎంతటి కాలువైన ఎలాంటి మురికి నీటిలోనైనా దిగి ప్రజల కోసం సేవ చేస్తున్న ఈ శానిటేషన్ కార్మికులకు మనం ఎంత చెప్పినా తక్కువే అని, ఇంట్లో నుంచి ప్రజలు తడి చెత్త పొడి చెత్త ఇదే ఈ శానిటేషన్ కార్మికులు దాన్ని తీసుకొని వేరువేరు భాగాల్లో చేసి దాన్ని లాక్కొని ఒక నిర్మాషణ ప్రదేశంలో పారవేస్తారని,ఇలాంటి కార్మికుల కోసం మనం ఏమిచ్చినా తక్కువే, ఏం చేసినా తక్కువే అన్నారు.మన ప్రజల కోసం వాళ్ళ ప్రాణాలు అర్పించి నిరంతరం విధుల్లో కొనసాగుతున్న శానిటేషన్ కార్మికులు, అలానే ప్రజలు కూడా శానిటేషన్ వర్కర్లకు సహాయం చేయాలని, వాళ్ళకి తోడుగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో, జీవీఎంసీ కో ఆప్షన్ నెంబర్ సేనాపతి అప్పారావు, వార్డు అధ్యక్షులు బలిరెడ్డి గోవిందరాజు, కె. చిన్నా, ఎన్ కృష్ణ,దూది నరసింగరావు, ఎన్ ఈశ్వరరావు, కోటా రామారావు, శానిటేషన్ ఇన్స్పెక్టర్ సత్యం సూపర్వైజర్ రామారావు, వార్డు సిఓ వరలక్ష్మి సచివాలయం శానిటేషన్ సెక్రటరీలు, శ్రీను, కిరణ్ భాను, రేష్మ, వార్డు ఆర్పీలు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## 86వ వార్డు దువ్వాడలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ



గాజువాక,నవంబర్ 19,ప్రభాతవార్త

జీవీఎంసీ 86వ వార్డులో ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం వార్డు అధ్యక్షులు చేగొండి శ్రీనివాస రావు ఆధ్వర్యంలో దువ్వాడ నందు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు వద్ద నుండి సంతకాలు సేకరించారు. వెలుగుల పరశురాముడు,భూపతిరాజు శ్రీనివాసరాజు, చిట్టి బాలకృష్ణ, శ్రీనివాస్ పట్నాయక్, గుండాను రాజు,వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

## గాజువాక టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే పల్లాతో 'నేను నా కార్యకర్త'

గాజువాక,నవంబర్19,ప్రభాతవార్త



ఏపీ టీడీపీ అధ్యక్షులు,గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుతో 'నేను నా కార్యకర్త' కార్యక్రమం జరిగింది. గాజువాక టీడీపీ కార్యాలయంలో మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస రావుతో జరిగిన 'నేను నా కార్యకర్త కార్యక్రమం'లో గాజువాక నియోజకవర్గం శిష్ఠ కరణ సాధికార సమితి కన్వీనర్, 71వ వార్డు క్లస్టర్ ఇంచార్జ్ ప్రభాకరరావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు. ప్రభాకరరావు శ్రీనివాస్ మాట్లాడుతూ క్రింది స్థాయి నుంచి కార్యకర్తల సమస్యలు గురించి అడిగి ఎమ్మెల్యే పల్లా తెలుసుకున్నారు. ఇలాంటి కార్యక్రమం పెట్టడం వలన కార్యకర్తలు మరింత ఉత్సాహంగా పని చేస్తారని అన్నారు. ఇంత మంచి కార్యక్రమం పెట్టడం, గాజువాక నియోజకవర్గం నుంచి మొదలవడం చాలా ఆనందంగా ఉందన్నారు. తన సమస్యలను,తన శిష్ఠ కరణ కులం యొక్క సమస్యలు చెప్పడం జరిగిందని అన్నారు. ఎంతో , ఓపిక, సహనంగా విని అన్ని సమస్యలు తీరుస్తానని చెప్పడం జరిగింది.ఇలాంటి క్రమశిక్షణ గల పార్టీలో ఇలాంటి వినయ, విధేయతలు చూపిస్తున్న నాయకుని అడుగు జాడల్లో పని చేస్తున్నందుకు చాలా గర్వపడుతున్నానని గాజువాక నియోజకవర్గం శిష్ఠ కరణ సాధికార సమితి కన్వీనర్, 71వ వార్డు క్లస్టర్ ఇంచార్జ్ ప్రభాకరరావు శ్రీనివాసరావు తెలిపారు.

## రాబోయే లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కరించే లక్ష్యంతో కృషి చేయాలి

### జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆర్. సన్యాసినాయుడు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



రాబోయే లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కరించే లక్ష్యంతో కృషి చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆర్. సన్యాసినాయుడు అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ న్యాయ సేవాధికార సంస్థ, ఆదేశానుసారం జిల్లా న్యాయసేవాధికార సంస్థ, ఛైర్మన్-కం-జిల్లా ప్రధాన న్యాయమూర్తి చిన్నంశెట్టి రాజు సూచన మేరకు ఆయన మంగళవారం రాబోయే జాతీయ లోక్ అదాలత్ (13-12-2025)లో గరిష్ట సంఖ్యలో కేసులను సిరపరచే లక్ష్యంతో పోలీసు అధికారులు, ఎక్సైజ్ , ట్రాఫిక్ పోలీసు అధికారులతో కలిసి న్యాయ సేవ సదన్, జిల్లా న్యాయసేవాధికార సంస్థ, విశాఖపట్నంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సన్యాసి నాయుడు మాట్లాడుతూ, ఈ జాతీయ లోక్ అదాలత్‌లో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, ఎక్సైజ్ కేసులు, బ్యాంకు రికవరీ, మోటార్ యాక్సిడెంట్ క్లెయిమ్స్, ఫ్యామిలీ, సివిల్ తదితర కేసులను సామరస్యంగా పరిష్కరించవచ్చును. పోలీస్ స్టేషన్లలో పెండింగ్‌లో ఉన్న కంపౌండబుల్ కేసులు, ఎక్సైజ్ కేసులను గుర్తించి పార్టీలకు నోటీసులు జారీ చేయాలి. ఎక్సైజ్ శాఖ అధికారులు తమ జ్యూరిస్డిక్షన్లో కేసులను లోక్ అదాలత్‌కు బదిలీచేసేలా సహకరించాలి. పారాలీగల్ వాలంటీర్లు, ప్రజా న్యాయసేవకుల సహాయంతో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో విస్తృత ప్రచారం చేయాలి" అని సూచించారు. ఈ లోక్ అదాలత్‌లో గత లోక్ అదాలత్‌ల కంటే ఈసారి ఎక్కువ కేసులు పరిష్కరించే లక్ష్యంతో అందరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పోలీసు, ఎక్సైజ్ అధికారులు మరియు ట్రాఫిక్ పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## 30వ వార్డు టీడీపీ అధ్యక్షులు రమణని పరామర్శించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

విశాఖపట్నం, నవంబర్ 18, ప్రభాతవార్త



అనారోగ్యంతో వెల్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న స్టేట్ డైరెక్టర్, 30వ వార్డు టిడిపి అధ్యక్షులు సీఎం రమణని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ సోమవారం పరామర్శించారు. రమణ ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకునే విధంగా మెరుగైన వైద్యం అందజేయాలని వెల్స్ హాస్పిటల్ యాజమాన్యానికి తెలిపారు. కార్యక్రమంలో పలువురు కూటమి నేతలు పాల్గొన్నారు.

## వీ.సీ.ఎస్.సీ కార్యాలయాన్ని ప్రారంభించిన సీపీ శంఖబ్రత బాగ్చి

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



నగర పోలీసు కమీషనర్, సెక్యూరిటీ కౌన్సిల్ (విసిఎస్సి) సొసైటీ ఛైర్మన్ డా.శంఖబ్రత బాగ్చి, వీసీఎస్సీ బృందంతో కలిసి పోలీసు కమీషనరేట్ లో సొసైటీ ఫర్ విశాఖపట్నం సెక్యూరిటీ కౌన్సిల్ నూతన సెక్రటేరియట్ కార్యాలయాన్ని ప్రారంభిం చారు. ఈ సొసైటీ ఫర్ విశాఖపట్నం సెక్యూరిటీ కౌన్సిల్ కార్యాలయం నుండి నగర పోలీసులు, వీసీఎస్సీ ప్రతినిధులు కలిసి సంయుక్తముగా విశాఖ మహా నగరం అభివృద్ధికి, పలు సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందనీ ఈ సందర్భంగా సిపి బాగ్చి తెలిపారు.?ఈ సందర్భంగా ఆయన విసిఎస్సి ముఖ్య ఉద్దేశాలను విధంగా వివరించారు. నగర ప్రజలు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సవాళ్లను పరిష్కరించడానికి, నివారించడానికి ఏడీసీపీ ట్రాఫిక్‌తో కలిసి తగు ప్రణాళిక రూపొందించి, నగరంలో బెటర్ ట్రాఫిక్ ఫ్రీ ఫ్లో, నగరంలో పబ్లిక్‌తో కలిసి ట్రాఫిక్ సమస్యలను గుర్తించి ఈ డిసెంబర్ 31 లోగా పరిష్కరిం చడం జరుగుతుందన్నారు. నగరవ్యాప్తంగా సైబర్ సెక్యూరిటీ, మహిళలు అండ్ పిల్లల భద్రత, మరియు మాదకద్రవ్యాల వ్యతిరేక ప్రచారాలపై అవగాహన కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. పోలీసు శాఖ సహకారంతో అల్ప సామాజిక-ఆర్థిక వర్గాల ప్రజలతో కలిసి ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేయడం, కమ్యూనిటీ భద్రతను బలోపేతం చేసే సహకార ప్రయత్నాలలో విసిఎస్సి తో చేతులు కలపడానికి పారిశ్రామిక వాటాదారులను ప్రోత్సహించడం, వారిని భాగస్వామ్యం చేయడం జరుగుతుందన్నారు. యువత అభ్యున్నతి కోసం పాఠశాలలు, కళాశాలలు ఇతర విద్యా సంస్థలతో కలిసి పోలీసు కమిషనర్ నవ సమాజ నిర్మాణం, మార్పు వంటి కార్యక్రమాలు చేపట్టి యువతకు అవగాహన కల్పించడం,నగరంలోని సమస్యాత్మక, మారుమూల ప్రాంతాలలో ప్రజలతో ముఖాముఖీ కార్యక్రమాలు ఏర్పాటు చేసి, ఆయా ప్రాంతాలలో సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరిస్తారు..కమ్యూనిటీ భద్రత, వాటాదారుల సహకారం ,పౌర భాగస్వామ్యం పై దృష్టి సారించిన క్రియాశీలక కార్యక్రమాల ప్రాముఖ్యతను కమీషనర్ నొక్కి చెప్పారు. తద్వారా విశాఖపట్నంను మరింత సురక్షితమైన మరియు దృఢమైన నగరంగా మార్చాలనే ఆశయాన్ని స్పష్టంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసిపి-1 మణికంఠ, డి.సి.పి-2 మేరీ ప్రశాంతితో పాటుగా ఏ.డి.సి.పి లు, ఏ.సి.పిలు, నగర వీసీఎస్సీనాయకత్వ బృందం కృష్ణ బాలాజీ, ఈ.ధీరజ్, ఆర్.ఎల్. నారాయణ, ఎం.లక్ష్మి, శ్రీధర్ కోసరజు, సీమా సిక్రీ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సిఐఐ సమ్మిట్ విజయం తట్టుకోలేక అసత్య ప్రచారాలు



విశాఖపట్నం, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త

సిఐఐ సమ్మిట్ విజయవంతం కావడంతో తట్టుకోలేక వైసిపి అసత్య ప్రచారాలు చేస్తుందని టీఎన్ఎస్ఎఫ్ విశాఖ జిల్లా అధ్యక్షులు రతన్ కాంత్ మండిపడ్డారు. సీఐఐ భాగస్వామ్య సదస్సు విజయాన్ని చెడగొట్టడానికి తప్పుడు ప్రచారాలు జరగుతున్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు భారీ స్థాయిలో పెట్టుబడులు, ఉద్యోగాలు వచ్చే ఈ సమయంలో ప్రతిపక్షం ప్రజల దారి మళ్లించే ప్రయత్నాలు చేస్తోందని ఆయన పేర్కొన్నారు. సమ్మిట్‌లో భారీ పెట్టుబడులు -భారీ అవకాశాలు వస్తాయన్నారు. ఈ సదస్సులో మొత్తం రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడి ప్రతిపాదనలు, సుమారు 16 లక్షల ఉద్యోగ అవకాశాలు సృష్టించే అవకాశం ఉందని రతన్ కాంత్ తెలిపారు. పెట్టుబడులు ముఖ్యంగా పోర్టులు, ఇండస్ట్రియల్ కారిడార్లు, లాజిస్టిక్స్, ఇన్ఫ్రాస్ట్రక్చర్, ఐటీ, ఎనర్జీ రంగాల్లో ఉండనున్నాయని తెలిపారు. అంతర్జాతీయ స్థాయి పాల్గొనటం సమ్మిట్‌కు 4971 మంది ప్రతినిధులు, 30 దేశాలు, 300 కంపెనీలు పాల్గొనడం రాష్ట్రానికి గౌరవకరమని ఆయన అభిప్రాయపడ్డారు. ఇది ఆంధ్రప్రదేశ్ పెట్టుబడుల మ్యాప్‌లో మళ్లీ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నట్లు అన్నారు. యువజన శ్రామిక శాఖ, పరిశ్రమ శాఖ కలిసి సదస్సు విజయవంతం కావడానికి విస్తృత ఏర్పాట్లు చేసినట్లు రతన్ కాంత్ పేర్కొన్నారు. పెట్టుబడులకు అనుకూల వాతావరణం కల్పించడం ముఖ్య కారణమని అన్నారు. గత ప్రభుత్వంపై తేవ్రమైనా విమర్శలు చేసారు గత ప్రభుత్వ కాలంలో పెట్టుబడి వాతావరణం బలహీనపడటం, విద్యుత్ కొరత, లా అండ్ ఆర్డర్ లోపాలు పరిశ్రమలను దూరం చేశాయని విమర్శించారు.ప్రస్తుత ప్రభుత్వం ఆ సమస్యలను పరిష్కరించి పెట్టుబడిదారులకు విశ్వాసం కల్పించిందన్నారు. సీఐఐ సదస్సు ద్వారా వచ్చిన పెట్టుబడి ప్రతిపాదనలు త్వరలోనే గ్రౌండ్ లెవెల్ ప్రాజెక్టులుగా మారే అవకాశం ఉందని, ఈ పెట్టుబడులు యువతకు భారీ అవకాశాలు తెస్తాయని తెలిపారు.

## సింహాచలేశుని దర్శించుకున్న..

9వ పేజీ తరువాయి ..



ఎగ్జిక్యూటివ్ సింగం రాధా, సహాయ కార్యనిర్వహణాధికారి కె.తిరు మలేశ్వర రావు, స్వాగతం పలికారు. ఆలయ అర్చక స్వాములు నాదస్వర, వేద మంత్రాల మధ్య బాల కృష్ణను, బోయపాటి శ్రీను ను దేవస్థానం లోపలికి తోడ్కొని వెళ్లారు. కప్ప స్తంభ ఆలింగనం, ప్రత్యేక దర్శనం చేసుకున్నారు. అనంతరం ఆలయ ప్రధాన అవరణ అయిన బేడా మండపం చుట్టూ ప్రదక్షిణ చేశారు. నందమూరి బాలకృష్ణ, బోయపాటి శ్రీను శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి మూల విరాట్టును దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం, ఆలయ వేద పండితులు బాలకృష్ణకు, బోయపాటి శ్రీనుకు వేద ఆశీర్వచనము ఇచ్చారు. ఆ తర్వాత, స్వామివారి శేష వస్త్రంతో వారిని సత్కరించి, గౌరవించారు. అనంతరం డీఈఓ సింగం రాధా, ఏఈఓ కె. తిరుమలేశ్వరరావు, పర్యవేక్షణ అధికారి బి. సత్య శ్రీనివాసు సంయుక్తంగా బాలకృష్ణకు స్వామివారి జ్ఞాపికను మరియు ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ, స్వామివారి దర్శనం చేసుకోవడం ఆనందంగా ఉందని, లోకకల్యాణం కోసం సింహాచలేశ్వరుడిని ప్రార్థించినట్లు తెలిపారు.

## పలువురికి ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

(ప్రభాతవార్త-విశాఖపట్నం)

వివిధ సమస్యలతో బాధపడుతున్న పేద కుటుంబాలకు చెందిన పలువురికి సోమవారం విశాఖ నగర జనసేన పార్టీ కార్యాలయంలో వివాహ ఖర్చులు, ఆసుపత్రి ఖర్చులు, వాహనం మరమ్మతులు నిమిత్తం రూ. 40 వేలును దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ చేతులమీదుగా ఆర్థికసహాయం అందజేశారు. 36వ వార్డుకు చెందిన హరీష్ (ఆటో మరమ్మతు నిమిత్తం)కు, 36వ వార్డుకి చెందిన బషీర్ ( హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం)కు, 30 వార్డుకి చెందిన రాజయ్య (హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం)కు, 39వ వార్డుకు చెందిన జరినాబేగం (కుమార్తె వివాహ నిమిత్తం)కు, 37వ వార్డుకు చెందిన రితిక (వైద్య ఖర్చుల నిమిత్తం)కు, 37వ వార్డు కు చెందిన సాహిల్ (వైద్య ఖర్చుల నిమిత్తం)కు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్థికసహాయం పొందిన వారితో పాటు ఆయా వార్డులకు చెందిన కూటమి వార్డ్ కార్పొరేటర్, వార్డ్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కే(ఫే)క్ కథలు చెప్పకండి..

9వ పేజీ తరువాయి ..

అస్వస్థకుగురై చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. ఈ సంఘటన రాష్ట్రమంతా సంచలనం అవడంతో మంగళవారం మండలానికి విచ్చేసిన పాడేరు ఐటీడీఏ పీవో తిరుమణి శ్రీ పూజ రాజేంద్రపాలెం బాలికల ఆశ్రమ పాఠశాలలను సందర్శించి, హెచ్ఎం గోపాల్, డిప్యూటీ వార్డెన్ జ్యోతిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులు అస్వస్థకు గురవుడానికి గల కారణాలను ఆరా తీశారు. పాఠశాలలో ఆ ముందు రోజు పెట్టిన ఆహారం, తాగునీరు అందిస్తున్న విధానం అడిగి తెలుసుకుని, స్టోర్ రూమ్, వంట గదులను, మంచినీటి కుళాయిలను స్వయంగా పరిశీలించి, క్లోరినేషన్ పై ఆరా తీశారు. కుళ్లిపోయిన ఉల్లిపాయలు స్టోర్ రూమ్ లో ఉండటంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పూటకు ఒక మాట ఆడవద్దని, విద్యార్థుల ప్రాణాలపట్ల నిర్లక్ష్యం వహిస్తే క్రిమినల్ చర్యలకైనా వెనకాడబోనన్నారు. అటుపై కేజీబీవీ ని సందర్శించి, ప్రత్యేక అధికారిణి పరిమళతో మాట్లాడి అపరిశుభ్రతపై అసహనం వ్యక్తం చేశారు. అటుపై రాజేంద్రపాలెం పిహెచ్సి ని సందర్శించి విద్యార్థులను పరామర్శించారు. బాధిత విద్యార్థినులకు అందుతున్న వైద్య చికిత్స పై వైద్యాధికారులు స్నేహలత, జగదీష్ నాయక్, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కాగా బాలికల ఆశ్రమ పాఠశాల డిప్యూటీ వార్డెన్ జ్యోతిని సస్పెండ్ చేస్తూ, హెచ్ఎం గోపాల్ కు షోకాస్ నోటీసులు ఇవ్వనున్నట్టు తెలిసింది. కాగా ఈ పి ఓ పర్యటనలో తాసిల్దార్ ప్రసాద్, ఏ టి డబ్ల్యూ ఓ క్రాంతి కుమార్, ఆర్ ఐ రాజన్న దొర, వీఆర్వో సత్యనారాయణ, మాజీ ఎంపీపీ గొలిసింగి, స్థానిక సర్పంచ్ పీట సింహాచలం, పంచాయతీ కార్యదర్శి మౌనిక కమల,నేతలు కొర్రు రామమూర్తి, పోటుకూరి సన్యాసిరావు, పలువురు స్థానికులు పాల్గొన్నారు.

## పోలీస్ కమిషనరేట్‌లో సందర్శకుల వెయిటింగ్ హాల్‌ను ప్రారంభించిన సీపీ శంఖబ్రత బాగ్చి

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి పోలీసు కమీషనరేట్ లో కొత్తగా నిర్మించిన సందర్శకుల వెయిటింగ్ హాల్‌ను ప్రారంభిం చారు. పోలీసు కమిషనర్ కార్యాలయానికి వచ్చే సందర్శ కులు ఇబ్బంది పడకుండా, వేచి ఉండుటకు కమీషనరేట్ నందు ప్రత్యేకము గా ఒక గది అందుబాటులో ఉండాలని గతంలో సీపీ బాగ్చి ఇచ్చిన అదేశాల మేరకు సంబంధిత అధికారులు నూతనముగా ఒక గదిని ఏర్పాటు చేయగా మంగళవారం సదరు సందర్శకుల వెయిటింగ్ హాల్‌ను ప్రారంభించారు. డిసిపి-1 మణికంఠ, డి.సి.పి-2 మేరీ ప్రశాంతితో పాటుగా ఏ.డి.సి.పి లు, ఏ.సి.పిలు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## విశాఖ జిల్లా కోర్టులు, సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టులకు గ్రేడ్-1..

9వ పేజీ తరువాయి ..

కశింకోట మండలం, పాత కన్నూరుపాలెం గ్రామానికి చెందిన అప్పలనాయుడు 2006-2009 బ్యాచ్ కి చెందిన ఆయన ఆంధ్రా విశ్వ విద్యాలయంలో లా విద్యను పూర్తిచేసి, అనంతరం విశాఖపట్నం జిల్లా కోర్టులో న్యాయవాదిగా తన వృత్తిని ప్రారంభించారు. గత 16 సంవత్సరాలుగా వివిధ కోర్టుల్లో న్యాయవాదిగా సేవలందిస్తూ అనేక రకాల కేసుల ను విజయ వంతంగా నిర్వహించారు. న్యాయవృత్తిలో సివిల్, క్రిమినల్, కన్జ్యూమర్ వివాదాలు, డీఆర్‌టీ, కమర్షియల్ కేసులు, ఆర్బిట్రేషన్ అంశాలు తదితర రంగాల్లో విశిష్ట నైపుణ్యం కలిగి ఉండటం వల్లనే అప్పల నాయుడు న్యాయవాదుల వర్గంలో విశేష గౌరవాన్ని పొందారు. అనేక సంస్థలు, వ్యక్తులు వీరి ద్వారా న్యాయ సేవలను పొందడం జరిగింది. విద్యార్థి దశలోనే డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీలో పార లీగల్ వాలంటీర్‌గా చేరి పేద ప్రజలకు న్యాయసహాయం అందించడంలో ముందుండేవారు. అడ్వకేట్‌గా ప్రాక్టీస్ ప్రారంభించిన తర్వాత లీగల్ ఎయిడ్ కౌన్సిల్‌గా, ప్యానల్ అడ్వకేట్‌గా, లీగల్ ఎయిడ్ క్లినిక్ సభ్యుడిగా, అనేక నేషనల్ లోక్ అదాలత్ బెంచ్‌లలో మెంబర్‌గా సేవలందించారు. విశాఖపట్నం బార్ అసోసియేషన్‌లో మూడుసార్లు సభ్యుడి గా, ఒకసారి ట్రెజరర్‌గా పనిచేసిన అప్పలనాయుడు న్యాయవాదుల సంక్షేమం, బార్ అసోసియేషన్ కార్యక్ర మాల్లో కీలక పాత్ర పోషించారు. న్యాయవాదులతో సమన్వయం, సేవాభావం, నిబద్ధత ఆయనను ప్రత్యేకంగా నిలబెట్టాయి. అప్పలనాయుడు నైపుణ్యం, న్యాయపరమైన అవగాహన, సేవాభావం, ప్రజల పట్ల ఉన్న అంకిత భావం వంటి అంశాలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ఈ కీలక పదవికి ఆయనను ఎంపిక చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ న్యాయపరమైన వ్యవహారాల వేగవంతమైన పరిష్కారం కోసం ఆయన సేవలు ఉపయోగపడతాయని అభిప్రాయపడ్డారు. కన్నూరు అప్పలనాయుడు నియామకంపై విశాఖపట్నం న్యాయవాదుల వర్గం సంతోషం వ్యక్తం చేస్తూ పెద్ద ఎత్తున అభినందనలు తెలియజేశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.కే. శ్రీనివాస్, కార్యదర్శి ఎల్.పి.నాయుడు, బార్ కౌన్సిల్ వైస్‌చైర్మన్ ఎస్ కృష్ణమోహన్, బార్ కౌన్సిల్ సభ్యులు పి.నర్సింగ రావు, కె.రామ జోగేశ్వరరావు, బైపా అరుణ్ కుమార్ తదితరులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.ఎస్.నాయుడు, గవర్నమెంట్ ప్లీడర్ బుగత సత్యనారాయణ, సీనియర్ న్యాయవాదులు కె.ఎస్.ఎస్. నారాయణ, గొంపా సత్యనారాయణ, జి.పార్వతీశ్వరరావు, ఎస్. నారాయణ, రెడ్డి కృష్ణమూర్తి, కరణం త్రినాథ్ సంతోష్, అప్పలనాయుడు లా బ్యాచ్ మేట్స్, టిడిపి రాష్ట్ర జిల్లా లీగల్ సెల్ సభ్యులు, అనేక మంది న్యాయవాదులు, ఆయన శ్రేయోభిలాషులు తదితరులు కూడా అప్పలనాయుడు గారి నియామకాన్ని అభినందిస్తూ ఆయన సేవలు ప్రభుత్వానికి మరింత మద్దతు ఇస్తాయని, కొత్త పదవిలో అప్పలనాయుడు ప్రభుత్వం ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవడంతో పాటు ప్రజలకు న్యాయం అందించడంలో మరింత ముందుండాలని న్యాయవాదుల సంఘాలు, ప్రజా ప్రతినిధులు అభిలషించాయి.

## మావోయిస్టు అగ్రనేత హెడ్మా..

రంపచోడవరం, నవంబర్ 18, ప్రభాతవార్త:

మావోయిస్టు అగ్రనేత హెడ్మా పోలీసు ఎన్కౌంటర్లో మృతి చెందాడు. మారేడుమిల్లి అటువైపు ప్రాంతంలో మంగళవారం ఉదయం 6 నుండి 7 గంటల మధ్య పోలీసులు మావోలు మధ్య ఎదురు కాల్పులు జరిగాయి ఈ ఎదురు కాల్పులలో హెడ్ మాతో పాటు ఆయన భార్య రాజి మరొక నలుగురు మావోయిస్టులు మృత్యు వాత పడ్డారు. హెడ్మా తలపై రూ.కోటి రివార్డు ఉంది. అనేక దాడులలో పోలీసులపై విరుచుకుపడి పదుల సంఖ్యలో పోలీసుల ప్రాణాలు తీసిన హెడ్మా కోసం పోలీసులు గత కొంతకాలంగా గట్టి నిఘా పెట్టారు. మారేడుమిల్లికి అతి సమీపంలో టైగర్ జోన్ వద్ద జరిగిన ఎన్కౌంటర్లో హెడ్మా చనిపోవడంతో మావోయిస్టు ఉద్యమానికి కోలుకోలేని దెబ్బ తగిలింది. ఎన్కౌంటర్ నుండి మరొక 15 మంది మావోలు తప్పించుకున్నట్లు అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ప్రకటించారు. తప్పించుకున్న మావోలు కోసం అడవి ప్రాంతంలో ముమ్మరంగా గాలిస్తున్నట్లు ఎస్పీ చెప్పారు. ఎన్కౌంటర్ జరిగిన ప్రాంతంలో దొరికిన హెడ్మా డైరీలో కీలక సమాచారం లభించడంతో పోలీసులు రాష్ట్రవ్యాప్తంగా దాడులు చేసి 40 మంది వరకు మావోలను అదుపులోకి తీసుకున్నారు. ఎడ్మా అతను భార్య రాజీ (రాజక్క) మరొక నలుగురు మావోయిస్టులు మృతదేహాలను రంపచోడవరం ఏరియా ఆసుపత్రికి తరలించారు. మావోయిస్టు గెరిల్లా దాడులకు వ్యూహ కర్తగా, కమాండర్‌గా ఉన్న హెడ్మా మరణ వార్త రాష్ట్రం వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. అల్లూరు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్, ఇంటిలిజెన్స్ ఐజి మహేష్ చంద్రలడ్డ మారేడుమిల్లి వచ్చి పరిస్థితి సమీక్షించారు. ఎన్కౌంటర్ జరిగిన ప్రాంతంలో రెండు ఏకే 47లు, రెండు రివర్ వర్లు, సింగిల్ బోర్ గన్ను ఒకటి, పది ఫ్లాష్ కెమెరాలు, ఫీజు వైర్లు, కటింగ్ బ్లేడ్లు, కిట్టు బ్యాగులు స్వాధీనం చేసుకున్నట్లు ఇంటెలిజెన్స్ ఐజి మహేంద్ర సింగ్ లడ్డ తెలిపారు.

## తాగునీటి సరఫరాలో నీటి నాణ్యతా పరీక్షలు నిత్యం నిర్వహించాలి

9వ పేజీ తరువాయి ..

చర్చించారు. ప్రజలకు నిత్యం అందించే నీటి సరఫరా కు సంబంధించి అన్ని పంపింగ్ స్టేషన్ల లో నీటి నాణ్యతా పరీక్షలు నిర్వహిస్తూ నీటి నాణ్యతా ప్రమాణాలను నిత్యం పాటించేలా చర్యలు ఇంజనీర్లు చేపట్టాలన్నారు. నీటి నాణ్యత పరీక్షలను స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ పద్ధతిలో చేపట్టాలని, నిత్యం శాంపిల్స్ జరపాలని, ల్యాబ్ లకు పంపించాలని సంబంధిత రికార్డులో ఆయా వివరాలను నమోదు జరిగేలా చర్యలు చేపట్టాలని నీటి సరఫరా విభాగం ఇంజనీర్లకు కమిషనర్ ఆదేశిం చారు. పంపింగ్ స్టేషన్ల నిర్వహణలో చేపడుతున్న అన్ని ప్రక్రియలను తెలుసుకునేందుకు వార్డు ఎమినిటీస్ కార్యదర్శులకు శిక్షణను ఇచ్చి వారికి నీటి సరఫరా నిర్వహణ ప్రక్రియలో పూర్తి అవగాహనను కల్పించాలన్నారు. స్కాడ స్టేషన్ నిర్వాహక ఏజెన్సీ ప్రతినిధి రమేష్ ,కార్యనిర్వాహక ఇంజనీర్ శ్రీనివాస్, సహాయక వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్, ఉప కార్యనిర్వాహక ఇంజనీరు శ్రీనివాస్, అసిస్టెంట్ ఇంజనీర్, వార్డ్ ఎమినిటీస్ కార్యదర్శి పాల్గొన్నారు.

## మోహన్ రెడ్డిని సత్కరించిన ఆలయ నిర్వాహకులు

(నక్కపల్లి, ప్రభాతవార్త)

కార్తీక మాసం సందర్భంగా హెటిరో సంస్థ డైరెక్టర్ మోహన్ రెడ్డిని మండలంలోని ఉపమాక శివాలయాన్ని మంగళవారం దర్శించుకున్నారు. ఈ మేరకు ఆలయ నిర్వాహకులు, గ్రామ పెద్దలు ఆయనకు స్వాగతం పలికారు. ఛైర్మన్, రాజ్యసభ సభ్యులు డాక్టర్ బండి పార్థసారథి రెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులు భక్తులు కోరిక మేరకు శివాలయంకు రంగులు, ఎస్ఎస్ గ్రిల్స్ ఏర్పాటు చేశారని పిఎసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజి అన్నారు. కార్తీకమాసం సందర్భంగా ఆలయ ఆవరణలో నిర్వహించిన మూడు సోమవారంలు అన్న సమారాధనకు పులిహోర బియ్యం మొత్తం అందించడమే కాకుండా నాలుగో సోమవారం సుమారు 5000 మందికి అన్నసమారాధన నిర్వహించేందుకు హెటిరో సహకరించిందని చెప్పారు. ఆలయానికి వచ్చి ఆయనకు బుజ్జి ఆధ్వర్యంలో డైరెక్టర్ మోహనరెడ్డి ఘనంగా సత్కరించి స్వామి వారి చిత్రపటాన్ని అంద జేశారు. కొప్పిశెట్టి జగదీశ్వరరావు, హరి,నరిసే దయానంద్, వంగలపూడి నాని, అర్చకస్వామి సంతోష్ ఉన్నారు.

## మహిళలు స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలపై..

9వ పేజీ తరువాయి ..

ఎందుకంటే రేపు ఎవరు మారినా కూడా డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషన్ లో దీన్ని కంటిన్యూ చేయాలంటే మనం ఏమైనా ఒక సిస్టమాటిక్ అప్రోచ్ అనేది తీసుకురావాలన్నారు. జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ ఆడపిల్ల పుట్టిన దగ్గర నుండి వృద్ధాప్యం వచ్చేవరకు బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అందుకోసం ముందుగా పుట్టిన ప్రతి ఆడపిల్లకు చదువు నేర్పించవలసిన అవసరం ఉందని, ఆరోగ్యంగా బ్రతికితే భవిష్యత్తు హెల్తీగా ఉంటుందని, తద్వారా గర్భిణీ స్త్రీలు, శిశు మరణాలు తగ్గుతాయి అన్నారు. పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ మాట్లాడుతూ మహిళలు అర్ధరాత్రి ఒంటరిగా తిరగ గలిగే భద్రత ఉన్నప్పుడు అదే మహిళలకు సెక్యూరిటీగా ఉంటుందన్నారు. ప్రజల క్షేమమే పోలీస్ వ్యవస్థకు కళ్ళు చెవులుగా ఉంటాయన్నారు. మహిళల సంక్షేమం కోసం 27.7 పనిచేయడం జరుగుతుందన్నారు. ఆన్ లైన్ మోసాలకు గురికాకుండా మహిళలు పోలీసుల సహాయం తీసుకోవాలన్నారు.


CLASSIFIEDS

VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ MANISHA PRAVIN NAWADKAR W/O PRAVIN HANAMANT NAWADKAR previously called MANISHA NAWADKAR R/O E 59/1, E SECTOR, DOLPHIN HILLS, VIZAG now changed my name from MANISHA NAWADKAR to MANISHA PRAVIN NAWADKAR . Henceforth I will be called as MANISHA PRAVIN NAWADKAR for all purposes. (Ro.No. 30661)

★ I, PRAVIN HANAMANT NAWADKAR S/O HANAMANT BAPU NAWADKAR previously called PRAVIN NAWADKAR R/O E 59/1, E SECTOR, DOLPHIN HILLS, VIZAG now changed my name from PRAVIN NAWADKAR to PRAVIN HANAMANT NAWADKAR . Henceforth I will be called as PRAVIN HANAMANT NAWADKAR for all purposes. (Ro.No. 30657)

★ I, SHAIK MADHEENA S/O SHAIK KALEESHA, previously called SHAIK MADEENA R/O 1-102/1, SARADA NAGAR, NARSIPATNAM, ANAKAPALLI, now changed my name from SHAIK MADEENA to SHAIK MADHEENA . Henceforth I will be called as SHAIK MADHEENA for all purposes. (Ro.No. 30733)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

# రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు కిలో సాయిరాంకు ఘన సత్కారం



అరకులోయ, నవంబర్ 18, ప్రభాతవార్త

రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు కిల్లో సాయిరాం ను మంగళవారం అరకులోయ నియోజకవర్గం కు చెందిన కూటమి నాయకులు, కార్యకర్తలు, వివిధ సంఘాల నాయకులు ఘనంగా సత్కరించారు. ఆంధ్ర ప్రదేశ్ ఎస్టి కమిషన్ సభ్యునిగా నూతనంగా నియామకమైన కిలో సాయిరాం విజయవాడ తుమ్మలపల్లి కళ క్షేత్రం వద్ద జరిగిన ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొని ప్రమాణ స్వీకారం చేసి అరకులోయకు చేరుకున్నారు. ఈ నేపథ్యంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, వివిధ సంఘాల నాయకులు రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు కిల్లో సాయిరాంను మర్యాదపూర్వకంగా కలుసుకొని, ఆయనను దుస్సాలువతో సన్మానించి పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఉత్తరాంధ్ర అరకులోయ గిరిజన ప్రాంతం నుండి కిల్లో సాయిరాం ని కూటమి ప్రభుత్వం రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యునిగా నియమించడం ఎంతో ఆనందంగా ఉందని ఈ సందర్భంగా నాయకులు కార్యకర్తలు పేర్కొన్నారు. రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు కిల్లో సాయిరాం మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని, సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గిరిజన చట్టాలు, హక్కులను కాపాడుతానన్నారు. మాజీ ఎంపీటీసీ కిల్లో కుమారు, కొర్రా సుబ్బారావు, గరం పూర్ణ, కొర్ర దేవా, పూజారి మాణిక్యం ,కొర్ర జగబందు, పాంగి రవి, పూజారి లక్ష్మి నారాయణ, కిల్లో గాసి, భగవాన్, రామారావు, సద్దు, ఆనందరావు, లక్ష్మణ్, విజయ్, కుమార్, సీతారాం, అర్జున్, దశరధి, లక్ష్మణ్, అరకువాలీ క్లస్టర్ ఇంచార్జ్ కిల్లో మోహన్ దాస్ పాల్గొన్నారు.

# పురుషోత్తపట్నంలో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన గుండాల ఎంపీటీసీ

ఏటపాక, నవంబర్ 18, ప్రభాతవార్త



భద్రాచలం పట్టణానికి చెందిన నేతాజీ హాస్పిటల్ ఆధ్వర్యంలో పురుషోత్తపట్నం గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయం నందు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఎంపీటీసీ గొంగడి వెంకట రామిరెడ్డి రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు.? ఈ సందర్భంగా గొంగడి వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ, పేద ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఇటువంటి బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టిన నేతాజీ హాస్పిటల్ నిర్వాహకులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం, ల్యాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ శ్రీనివాసరావు గద్దం మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతంలోని నిరుపేద ప్రజలకు సైతం కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో, ఆధునాతన వైద్య సదుపాయాలతో భద్రాచలం పట్టణంలో నేతాజీ హాస్పిటల్‌ను స్థాపించినట్లు తెలిపారు. తమ హాస్పిటల్‌లో ల్యాప్రోస్కోపిక్ సర్జరీలను అతి తక్కువ ఖర్చుతో అందిస్తున్నామని పేర్కొన్నారు. ల్యాప్రోస్కోపిక్ సర్జరీలు చేయించుకోవడం వలన తక్కువ నొప్పి, తక్కువ కోత, త్వరగా కోలుకోవడం వంటి అనేక ప్రయోజనాలు ఉంటాయని వివరించారు. చిన్న, పెద్ద తేడా లేకుండా అన్ని రకాల ల్యాప్రోస్కోపిక్ శస్త్ర చికిత్సలు తమ హాస్పిటల్‌లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో సుమారు 100 మందికి ఉచితంగా షుగర్ పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. తమ హాస్పిటల్‌లో 24 గంటలు ఆర్థోపెడిక్ మరియు ల్యాప్రోస్కోపిక్ వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని డాక్టర్ శ్రీనివాసరావు గద్దం తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ జక్కిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మల్లంపేటి నర్సింహారెడ్డి ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సొసైటీలో బంగారు రుణ సౌకర్యం ఏర్పాటుకు సహకరించండి..



రాజవొమ్మంగి, నవంబర్ 18, ప్రభాతవార్త

రాజవొమ్మంగి సొసైటీలో రైతులకు బంగారం ద్వారా రుణం తీసుకొనే సౌకర్యం కల్పించాలని రాజవొమ్మంగి సొసైటీ చైర్మన్ ముప్పన కేశవ్ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్మన్ తుమ్మల రామస్వామిని కోరారు. మంగళవారం కాకినాడ కార్యాలయంలో రామస్వామిని కేశవ్ కలిసి వినతిపత్రం ఇచ్చారు. బంగారంపై రుణం వల్ల మైదాన ప్రాంతాలకు వెళ్లే అక్కరపడే ఇబ్బందులను కేశవ్ ఆయనకు వివరించారు. రుణ ప్రాదాన్యతను తెలిపారు. త్వరలోనే గోల్డ్ లోన్ సౌకర్యం రాజవొమ్మంగి సొసైటీకి మంజూరు చేసి నిధులు విడుదల చేస్తామని రామస్వామి హామీ ఇవ్వడం జరిగిందని కేశవ్ అన్నారు.

# విద్యార్థుల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించం..!

## ఏపీ ట్రైకర్ డైరెక్టర్ కూడా కృష్ణారావు

కొయ్యూరు, నవంబర్ 18 ప్రభాతవార్త



గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల విద్యార్థుల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తే ప్రభుత్వానికి చెడ్డ పేరు తేవద్దని బిజెపి పాడేరు నియోజకవర్గ ఇన్చార్జ్ రాష్ట్ర ట్రైకర్ డైరెక్టర్ కూడా కృష్ణారావు సూచించారు. మండలంలోని రాజేంద్రపాలెం గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో కలుషిత తాగు నీరు కారణంగా అస్వస్థతకు గురై రాజేంద్రపాలెం పిహెచ్‌సిలో వైద్యచికిత్స పొందుతున్న విద్యార్థినులను ఆయన మంగళవారం పరామర్శించారు. విద్యార్థినుల ఆరోగ్య విషయమై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన సంక్షేమ ఆశ్రమాలలో ఇటీవల విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్న విషయం ఆందోళన కలిగిస్తోందన్నారు. సంబంధిత శాఖ అధికారులు స్పందించకపోతే ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే విధంగా ప్రవర్తిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. అనంతరం పాఠశాలను సందర్శించి విద్యార్థినులు ఎందువల్ల అనారోగ్యం పాలయ్యారనే విషయమై పాఠశాల హెచ్‌ఎం, వార్డెన్‌తో పాటు ఏఎన్ఎంలను అడిగి తెలుసుకున్నారు. వసతి గృహంలో కిచెన్ పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. స్థానిక సర్పంచ్ సింహాచలం, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పద్మరాజు, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు రాజు, సొసైటీ డైరెక్టర్ చంద్రరావు, పార్టీ సీనియర్ నేతలు చక్రరావు, ఉషా, త్రినాథ్ సత్యనారాయణ దేవుడు లక్ష్మణ్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. హౌసింగ్ ఏఈ కార్యాలయానికి వెళ్లి ఇళ్ల నిర్మాణాల వేగవంతంపై సూచనలు సలహాలు అందించారు.మండలంలో ప్రధానమంత్రి జన్ మన్ యోజన పథకంలో మంజూరైన ఇళ్ల నిర్మాణాల వేగవంతానికి చర్యలు చేపట్టాలని బిజెపి పాడేరు నియోజకవర్గ ఇన్చార్జి, రాష్ట్ర ట్రైకర్ డైరెక్టర్ కృష్ణారావు గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే గోకులం పథక స్థితిగతులపై వెటర్నరీ డాక్టర్ రాజేష్‌ని అడిగి తెలుసుకున్నారు.

# సైబర్ నేరాలపై పోలీసుల అవగాహన

అరకు రూరల్, నవంబర్ 18, ప్రభాతవార్త



అరకులోయ మండలం లోని కొత్తబల్లుగుడ గిరిజన సంక్షేమ బాలిక ఆశ్రమ పాఠశాలలో మంగళవారం అరకు లోయ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్ హిమగిరి నేతృత్వంలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సైబర్ నేరాల కు ఎవరు మోసపోవద్దని, సైబర్ నెరాళ్లు అనేక లింకులు, వాట్సాప్ మెసేజ్ లు, ఓటిపి మెసేజ్‌లు ఇలా అనేక రకాలుగా ఫోన్‌లో మెసేజ్ లు పంపిస్తూ ఉంటారని చెప్పారు. అయితే అలాంటివన్నిటి చాలా జాగ్రత్తగా మసులుకోవాలని, అలాంటి లింకులపై క్లిక్ చేయవద్దని చెప్పారు. సైబర్ నేరాల గురించి తల్లిదండ్రులకు, బంధువులకు కూడా తెలియజేయాలన్నారు. అలాగే విద్యార్థులు ఎవరూ డ్రగ్స్ వంటి దుశ్చర్యలకు పాల్పడి జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. గంజాయి లాంటి మాదక ద్రవ్యాలకు, మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ లక్ష్య సాధనను ఏర్పరుచుకొని, ఆ దిశగా నడుచుకోవాలని అన్నారు. అదే విధంగా డ్రగ్స్‌కి దూరంగా ఉంటూ మంచి మార్గంలో నడుచుకుంటూ ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. నాటుసారా, గంజాయి లాంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులకు అలాగే గ్రామస్తులకు కూడా తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఐ జి గోపాలరావు మాట్లాడుతూ అరకు వేలి మండల పరిధిలో ప్రత్యేక పోలీస్ టీం లు నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నాయని చెప్పారు. విద్యార్థులు మంచి నడవడికగా నడుచుకోవాలని, మంచి మార్గంలో నడుచుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# పారిశుధ్యంపై ప్రజాప్రతినిధులకు శిక్షణ

రాజవొమ్మంగి, నవంబర్ 18, ప్రభాత వార్త



ప్రజలకు సురక్షిత త్రాగునీరు అందించడానికి ప్రజాప్రతినిధులు, కార్యదర్శులు కృషి చేయాలని ఎంపిడిఓ లోకుల యాదగిరీశ్వర రావు అన్నారు. రాజవొమ్మంగి మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచులు, ఉపసర్పంచులు, పంచాయితీ కార్యదర్శులకు మంగళవారం ఎంపిపి గోము వెంకటలక్ష్మి అధ్యక్షతన శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా ఎంపిపి వెంకటలక్ష్మి మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో చెత్త లేకుండా ఆదర్శంగా తయారు కావడానికి ప్రజాప్రతినిధులు, పంచాయితీ కార్యదర్శులు సమైక్యంగా కృషి చేయాలన్నారు. గ్రామంలో ఉన్న త్రాగునీటి పథకాలను ఎప్పటికప్పుడు క్లోరినేషన్ చేయాలని ఎంపిడిఓ అన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపి గోము వెంకటలక్ష్మి, ఎంపిడిఓ లోకుల యాదగిరీశ్వరరావు, సర్పంచులు లోతా రాజ్యలక్ష్మి, బీడీ శివ, బొర్రా బుజ్జమ్మ, సవిరాల చంద్రుడు, దాసరి నాగేశ్వరరావు, కించు వెంకటలక్ష్మి, ఉపసర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలి..

**చిన్నారులు ఎంత మంది చనిపోయారో ప్రభుత్వం దగ్గర సమాచారమే లేదు.. అపరిశుభ్రంగా దారెల - ఆరుగురు చనిపోయినా ఇప్పటివరకు వైద్య శిబిరం కూడా పెట్టని వైనం.. జెడ్పీ చైర్ పర్సన్ సుభద్ర, అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం, ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు భాగ్యలక్ష్మి.. డి.కుమ్మరపుట్టులో గర్భశోకంతో బాధపడుతున్న తల్లలను పరామర్శించి పరిస్థితిని అడిగి తెలుసుకున్న వైఎస్ఆర్సిపి నేతలు..అక్కడ పరిస్థితిపై కలెక్టర్‌కు నివేదన**



ముంచంగి పుట్టు నవంబర్ 18, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లాలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలని ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర, అరకు శాసనసభ్యులు రేగం. మత్స్య లింగం, ఎస్టిసెల్ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు కొట్టగుల్లి. భాగ్యలక్ష్మి డిమాండ్ చేశారు. జిల్లాలో చిన్నారుల మృత్యు ఘోష గురించి కూటమి ప్రభుత్వం వద్ద కనీసం సమాచారం కూడా లేకపోవడం దురదృష్టకరమని ఆక్షేపించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం దారెల పంచాయతీ పరిధిలోని ఆరుగురు చిన్నారులు చనిపోయిన నేపథ్యంలో వైఎస్ఆర్సిపి నేతలంతా మంగళవారం డి. కుమ్మరపుట్టు గ్రామంలో పర్యటించారు. అక్కడ బిడ్డలను కోల్పోయిన తల్లులతో పరిస్థితిని అడిగిన అనంతరం మీడియాతో మాట్లాడారు. ఎంతమంది చిన్నారులు చనిపోయారో ఇప్పటి వరకు ప్రభుత్వం వద్ద కనీసం సమాచారం కూడా లేదని గిరిజనుల ప్రాణాలు అంటే ఎంత చులకన భావన ఉందో అర్థం అవుతుందన్నారు. కనీసం జిల్లా అధికారులకు గాని అక్కడున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బందికి గాని ఏ గ్రామంలో ఎంత మంది చనిపోయారో? ఎందుకు చనిపోయారన్న విషయంపై సమాచారం లేకుండా ప్రభుత్వానికి నివేదికలు ఇచ్చారంటే అటు ప్రభుత్వము ఇటు ప్రభుత్వ వ్యవస్థ ఎంత నిర్లక్ష్య ధోరణి అనుసరిస్తుందో స్పష్టంగా తెలుస్తుందన్నారు. దారెల పంచాయతీ పరిధిలో ఆరుగురు చిన్నారులు చనిపోతే నిన్నటి వరకు కేవలం ముగ్గురే చనిపోయారని చెప్పిన ప్రభుత్వ అధికారులు ఈరోజు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు దారెలకు వస్తున్నారని తెలిసి చనిపోయిన వారు ఆరుగురని నివేదికగా తీసుకురావడం ప్రభుత్వం తీరు ఎలా మనమంతా అర్థం చేసుకోవచ్చున్నారు. జిల్లా వైద్యాధికారులకు చిన్నారుల మరణంపై సమాచారం లేకపోయినా ప్రభుత్వానికి అన్ని వివరాలు ఇచ్చేసామని తమకు చెప్పడం వెనక ఆదివాసీల ప్రాణాలపై నిర్లక్ష్య ధోరణి మనకు తెలుస్తుందన్నారు. దారెల పంచాయతీ పరిధిలోని డి.కుమ్మరపుట్లో ఇద్దరు, తలింబ, డొక్రిపుట్టు, చీకుచింత ఒక్కొక్కరు మరొక గ్రామంలో ఇంకొక చిన్నారి ప్రాణాలు కోల్పోయారని వీరంతా కూడా రెండు నుంచి నాలుగు నెలల లోపు వారేనని పేర్కొన్నారు.

## వాస్తవాలను ప్రభుత్వం దాచిపెడుతుంది..

అల్లూరి సీతారామరాజు జిల్లా వైద్యాధికారి నిమోనియా సమస్యలతో చిన్నారులు చనిపోతున్నారన్న మాటలతో తాము ఏకీభవించడం లేదని వారు పేర్కొన్నారు. సాధారణంగా అత్యల్ప ఉష్ణోగ్రతలు ఉన్న ప్రాం తాలకు కాకుండా ప్రత్యేకంగా ఈ ప్రాంతానికి మాత్రమే ఇలా ఎక్కువగా జరగడం వెనుక ఒక నిమోనియా సమస్య మాత్రమే కాకుండా ఇతర ఇతర సమస్యలతో చిన్నారులు చనిపోతున్నారని వైఎస్ఆర్సిపి నేతలు అనుమానం వ్యక్తం చేశారు. దీనిని బయట పెట్టకుండా ప్రభుత్వం వాస్తవాలను దాచిపెడుతుందని ఆరోపించారు.

## జిల్లా నుంచి 24 మంది కేజీహెచ్‌లో చికిత్స......

అల్లూరి సీతారామరాజు జిల్లాలోని పాడేరు ఐటీడీఏ పరిధిలో 11 మండలాల నుంచి 24 మంది చిన్నారులు కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్నారని అంటే జిల్లాలో ఆరోగ్య పరిస్థితి ఇంత తీవ్ర స్థాయిలో క్షీణిస్తున్న సరే కూటమి ప్రభుత్వానికి కనీసం చీమకుట్టినట్టైనా లేకపోవడం దురదృష్టకరమని లిసుభద్ర , మత్స్య లింగం, భాగ్యలక్ష్మి అన్నారు.

## ఇవి ప్రభుత్వ హత్యలే..

ఊపిరాడక ఇబ్బంది పడుతున్న చిన్నారులను వెనువెంటనే గిరిజనులు స్థానిక పిహెచ్సిలో గాని వారి సూచన మేరకు సిహెచ్ లకు జిల్లా ఆసుపత్రులకు తీసుకొచ్చిన బిడ్డలను కోల్పోతున్నారంటే ప్రభుత్వం సరైన రీతిలో వారికి చికిత్స అందించడం లేదని వారు ఆరోపించారు. ముగ్గురు కూడా హాస్పిటల్లోనే చనిపోవడం పైనా ప్రభుత్వానికి తప్పుడు నివేదికలు ఇస్తున్నారన్నారు. ప్రభుత్వమే ఆ మాదిరిగా నివేదికలు ఇవ్వమందా? అధికారులు ప్రభుత్వాన్ని తప్పుదారు పట్టిస్తున్నారా? అన్న విషయంపై ఇప్పటివరకు స్పష్టత లేదన్నారు.

## బిడ్డల కోల్పోయిన తల్లులకు ప్రభుత్వం క్షమాపణ చెప్పి పరిహారం అందించాలి..

ఇదివరకటిలా కాకుండా గిరిజనులు సమస్య వచ్చిన వెంటనే స్పందించి ఆసుపత్రికి తీసుకెళ్లినా ప్రభుత్వ నిర్లక్ష్య కారణంగా మృతి చెందిన చిన్నారుల తల్లులకు కూటమి ప్రభుత్వం వెంటనే క్షమాపణ చెప్పాలని వారికి పరిహారం చెల్లించాలని ఈ సందర్భంగా సుభద్ర, మత్స్యలింగం, భాగ్యలక్ష్మి డిమాండ్ చేశారు.

## కలెక్టర్‌కు వివరాలతో కూడిన నివేదిక అందజేత..

దారెల పంచాయతీతో పాటు అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఇప్పటివరకు చనిపోయిన చిన్నారుల వివరాలు, కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న 24 మంది పిల్లల సమాచారంతో కూడిన నివేదికను కలెక్టర్ దినేష్ కుమార్‌కు జెడ్పీ చైర్పర్సన్ సుభద్ర, ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు భాగ్యలక్ష్మి అందజేశారు. వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలని కోరారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పద్మ రెడ్డి, అరబీరు జగబందు, వైస్ ఎంపీపీ సిరిగం భాగ్యవతి, ఎంపిటిసి సుబ్బలక్ష్మి , సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షులు రమేష్, ఎంపిటిసి కమల, మాజీ సర్పంచులు జయదేవ్, ధనుంజయ్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మండల గిరిజన ఉద్యోగుల సంఘ కార్యవర్గం ఏకగ్రీవం

గూడెంకొత్తవీధి, నవంబర్ 18, ప్రభాతవార్త



మండలంలోని అఖిలభారత గిరిజన ఉద్యోగుల సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు లోచల రామకృష్ణ,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సాగిన పూర్ణచంద్రరావు,మండల పూర్వ అధ్యక్షులు ముర్ల వెంకటరమణ మరియు సంఘ పెద్దలు ముక్కలి కామేశ్వరరావుల ఆధ్వర్యంలో మంగళవారం మండల గిరిజన ఉద్యోగ సంఘ కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘ సభ్యులందరూ మండల గౌరవ అధ్యక్షులుగా శ్రీ పాతును రామరాజు, మండల అధ్యక్షులుగా దొండా వెంకట కాళేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా చెర్రేకి వెంకటేశ్వర్లు,ప్రధాన కార్యదర్శి కొర్ర మల్లేశ్వరరావు,సంయుక్త కార్యదర్శి మర్రి సత్యనారాయణ మరియు కోశాధికారి రెడ్డి వెంకటేశ్వర్లు లను సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అన్నారు.ఈ సందర్భంగా సంపూర్ణ కార్యవర్గాన్ని అన్ని శాఖల సమన్వయంతో అతి త్వరలోనే ప్రకటిస్తామని, మండల ఉద్యోగ ఉపాధ్యాయ మేలు కై సర్వదా కృషి చేస్తామని నూతన కార్యవర్గం తెలియపరచారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో వివిధ శాఖల ఉద్యోగ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నిఘా పెట్టాం.. మట్టుపెట్టాం





రంపచోడవరం నవంబర్ 18 ప్రభాతవార్త.

చతిస్గడ్ రాష్ట్రంలో పోలీస్ నిఘాతో ఉక్కిరిబిక్కిరి అయిన మావోలు షెల్టర్ తీసుకునేందుకు ఆంధ్ర వైపు వచ్చినట్లు పోలీసులకు పక్కా సమాచారం ఉన్నట్లు ఇంటిలిజెంట్ ఐజి మహేష్ చంద్రలడ్డ తెలిపారు. మంగళవారం ఉదయం రంపచోడవరంలో మంగళవారం రాష్ట్ర ఇంటిలిజెంట్ డీజీ మహేష్ చంద్రలడ్డ విలేకరులతో మాట్లాడారు. గత రెండు నెలలుగా నిఘా పెంచి మావోల కదలికలను నిశితంగా గమనిస్తున్నట్లు వెల్లడించారు. మావోలు పట్టణాలలో షెల్టర్ తీసుకునేం దుకు ప్రయత్నించారని అన్నారు. గత రెండు రోజులుగా అందుతున్న పక్కా సమాచారంతో అల్లూరి జిల్లా పోలీసులు మారేడుమిల్లి అటవీ ప్రాంతాన్ని జల్లెడ పట్టడం మొదలుపెట్టారని అన్నారు. మంగళవారం ఉదయం 6 నుండి 7 గంటల మధ్యలో మావోలు ఎదురుపడ్డారని ఎన్కౌంటర్లో ఆరుగురు మృత్యువాత పడ్డారని అన్నారు. మృతుల్లో మావోయిస్టు అగ్రనేత సెంట్రల్ కమిటీ కమాండర్ హెడ్మా అతని భార్య రాజీ, మరో నలుగురు మావోయిస్టులు చనిపోయినట్లు తెలిపారు. పదిహేను మంది మావోయిస్టులు తప్పించుకున్నట్లు తెలిపారు. తమకు లభించిన సమాచారంతో విజయవాడ కాకినాడలో భారీ సంఖ్యలో మావోయిస్టులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. హెడ్మా దాదాపు 30 సార్లు పోలీసులపై జరిగిన దాడులలో కీలక పాత్ర పోషించారని ఇంటెలిజెన్స్ ఐజి తెలిపారు. హెడ్మా చేసిన దాడులలో అనేకమంది పోలీసులు ప్రాణాలు కోల్పోయారని అన్నారు. యువతను తప్పుద్రోవ పట్టించి సాయుధ పోరాటం వైపు హెడ్మా మళ్ళిస్తున్నారని అన్నారు. పోలీసుల మోస్ట్ వాంటెడ్ జాబితాలో హెడ్మా ఉన్నారని అన్నారు. ఆంధ్ర బోర్డర్‌కు వచ్చి మళ్లీ మావోయిస్టు ఉద్యమాన్ని పునరుద్ధరించేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. పక్కా సమాచారంతో నిఘా పెంచి మావోయిస్టులను ఎదుర్కొంటున్నట్లు లడ్డ చెప్పారు.

# జాతీయస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో సత్తా చాటిన సుశాంత్

రాజవొమ్మంగి, నవంబరు 18, ప్రభాతవార్త




ఒరిస్సాలో జరిగిన అండర్ 19 జాతీయస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో 120 కేజీల విభాగంలో రాజవొమ్మంగి ఏకలవ్య కళాశాలలో చదువుతున్న విద్యార్థి వారాత్రి సుశాంత్ బంగారు పతకం సాధించి సత్తా చాటారు. అనంతగిరి గ్రామానికి చెందిన వీరి తల్లిదండ్రులు వారాత్రి సురేష్ తల్లి వారాత్రి రత్నకుమారి వ్యవసాయ కూలి పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. జాతీయస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలో తమ కుమారుడు బంగారు పతకం సాధించడం చాలా సంతోషంగా ఉందని తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేసారు. అనంతగిరి గ్రామస్తులు, వాల్మీకి సంఘ నేతలు సుశాంత్ కు జిల్లా వాల్మీకి సంఘం నాయకులు గొర్లె. చిన నారాయణ, కార్యదర్శి రాళ్ళగడ్డ. అర్జున్., ఉద్యోగసంఘం అధ్యక్షులు డూలి. డేవిడ్ రాజు, ఆదివాసి హక్కుల వేదిక అధ్యక్షులు బోండ్ల వరప్రసాద్ అభినందనలు తెలియజేసారు.

# గిరి గ్రామాలకు చెక్ డాం నిర్మాణంతో ఘరానా మోసం

**రైతులకు అవసరంలేని వైపు నిర్మించి సొమ్ము చేసుకున్న గుత్తేదారుడు -చలించని ఇరిగేషన్ అధికారులు**



గూడెం కొత్తవీధి,నవంబర్ 18 (ప్రభాతవార్త)

మండలంలోని జర్రెల నిట్ట మామిడిపాలెం గ్రామ పరిధిలో చేపట్టిన చెక్‌డ్యామ్ నిర్మాణంలో పలు ఆసక్తికరమైన అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. రైతులకు నీరందేలా ఉండాల్సిన చెక్‌డ్యామ్ కాలువను అసలు అవసరం లేని వైపుకు మళ్లించడం రైతుల్లో తీవ్ర ఆవేదనకు దారి తీసింది. గ్రామస్తుల వివరాల ప్రకారం,రైతుల పొలాలకు నీరు చేరే వైపున డ్యామ్ పంట కాలువలు నిర్మించాల్సి ఉండగా,గుత్తేదారులు రోడ్డుకు దగ్గరగా ఉన్న కారణంగా మెటీరియల్ తేలికగా అందుబాటులో ఉండే ప్రాంతానికే నిర్మాణం మార్చినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయంలో గ్రామ పెద్దలు, గిరిజన రైతులు పలుమార్లు అధికారులు,కాంట్రాక్టర్లకు సమస్యను తెలియజేసినా ఎటువంటి స్పందన రాలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ముఖ్యంగా, స్థానిక భౌగోళిక పరిస్థితులు, రైతుల అవసరాలు బాగా తెలిసిన స్థానిక కాంట్రాక్టర్లు అయితే ఇలా చేయరని, నర్సీపట్నం ప్రాంతానికి చెందిన కాంట్రాక్టర్లు కావడం వల్ల గ్రామస్తుల మాట పట్టించుకోకుండా నిర్మాణం కొనసాగించారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.దీనిపై సంబంధిత ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యం, అనుమానాస్పద మౌనం రైతుల్లో అసహనానికి కారణమైంది. “మాకు నీళ్లు రావడమే లక్ష్యం%ా% కానీ డ్యామ్ నిర్మిస్తున్నది ఎవరి కోసమో అర్థం కావడంలేదు” నిర్మాణం అవసరం లేని వైపున కాలువ గోడలు చేపట్టడంతో డ్యామ్ పూర్తయినా నీరు రైతుల పొలాలకు చేరే అవకాశం లేదని రైతులు చెబుతున్నారు.గ్రామ ప్రజలు చెక్‌డ్యామ్ దోవ మార్చి, అసలు ఉద్దేశాన్ని నిలబెట్టి, రైతులకు ఉపయోగపడే విధంగా మళ్లీ పనులు చేపట్టాలని మండల అధికారులను కోరుతున్నారు. రైతులకు ఉపయోగపడే వైపున మార్పులు చేసి కాలువలను తిరిగి నిర్మించడం వల్ల రైతులకు ప్రయోజనం ఉంటుందని కావున రైతుల అభిలాషకు అనుగుణంగా పంట కాలువ నిర్మాణం చేపట్టాలని గ్రామ పెద్ద స్థానిక నాయకులు అడపా విష్ణుమూర్తి అధికారులను కోరారు.

# దారెల పంచాయతీ గ్రామాలను సందర్శించిన అల్లూరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డి.కృష్ణమూర్తి నాయక్

**గ్రామాల్లో చిన్నారులు రోగులు అనారోగ్యంతో బాధపడుతూ వైద్యం వందకు మరణిస్తే సహించేది లేదు -గ్రామస్థాయిలోనే రోగులను గుర్తించి చికిత్స అందించాలి -వైద్యులు, వైద్య సిబ్బంది, క్షేత్రస్థాయి సిబ్బంది, పర్యవేక్షణ సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వర్తించాలి -విధి నిర్వహణలో ఆసత్వం ప్రదర్శిస్తే సిబ్బందిపై శాఖపరమైన చర్యలు తప్పవు -అల్లూరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డి.కృష్ణమూర్తి నాయక్ -కిలగాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆకస్మికంగా తనకి**

ముంచంగిపుట్టు నవంబర్ 18, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం పరిధి కిలగాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం అకస్మికంగా తనిఖీ చేసినట్టు అల్లూరి సీతారామరాజు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.డి కృష్ణమూర్తి నాయక్ తెలియజేసారు. అనంతరం కిలగాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి దారెల పంచాయితీ పరిధి కుమ్మరిపుట్టు, తలింబ, చీకుచింత గ్రామాలలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సందర్శించి ఇంటింటికి వెళ్లి ఇటీవల మృతి చెందిన శిశువుల తల్లిదండ్రులు, కుటుంబ సబ్యులతో మాట్లాడి విచారణ జరిపారు. ఐదు మంది శిశువుల మరణానికి గల కారణాలను ప్రత్యేక వైద్య బృందం ద్వార సేకరించడం జరిగిందని, పూర్తీ వివరాలని ఉన్నతాధికారులకు నివేదించనున్నట్టు తెలియజేసారు. గ్రామాలలో చిన్నారులు, రోగులు అనారోగ్యంతో బాదపడుతూ వైద్యం అందక మరణిస్తే సహించేది లేదని అన్నారు. గ్రామ స్థాయిలోనే రోగులను గుర్తించి చికిత్సలు అందించాలని లేదా వైద్య సిబ్బంది పర్యవేక్షణలో మెరుగైన వైద్యం కొరకు ఇతర ఉన్నతాసుపత్రులకు తరలించి చికిత్సలు జరిపించాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధి గ్రామాలలో ఇంటింటి సందర్శనలు నిర్వహించే క్షేత్ర స్థాయి సిబ్బంది, పర్యవేక్షణ సిబ్బంది అంకిత భావంతో తమ విధులను నిర్వర్తించాలని విధినిర్వహణలో ఆలసత్వం ప్రదర్శించే సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. పి.హెచ్.సి పరిధి వైద్య సిబ్బందితో టీమ్ లను ఏర్పాటుచేసి దారెల పంచాయితీ పరిధి గ్రామాలలో వారం రోజుల పాటు వైద్య శిభిరాలను నిర్వహించాలని వైద్యాధికారికి ఆదేశించడం జరిగింది. కుమ్మరిపుట్టు, తలింబ, చీకుచింత గ్రామాలలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఇంటింటికి వెళ్లి అందుబాటులో ఉన్న బాలింతలను, చిన్నారులను, గర్భిణిలను పరిశీలించారు. వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. శీతాకాలంలో న్యుమోనియా వ్యాధి వ్యాప్తిచెందే అవకాసం ఉన్నదని, కావున అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాల లోపు చిన్నపిల్లల్లోను, వృద్ధులలో మరియు రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న వారిలో వ్యాధి వ్యాప్తిచెందే అవకాసం ఎక్కువగా ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని, శిశువులకు చలి గాలులలో తిప్పరాదని, శరీరం మొత్తం గుడ్డలతో కప్పి ఉంచాలని, అనారోగ్య సమస్యలు వచ్చిన వెంటనే సమీప ఆసుపత్రి వైద్యాదికారులను సంప్రదించాలని గ్రామస్తులకు సూచించారు. అనంతరం కిలగాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సందర్శించి అన్ని వార్డులను మరియు ప్రసూతి గదిని పరిశీలించడం జరిగింది. వైద్యం కొరకు వచ్చిన రోగులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించడం జరిగింది. పి.హెచ్.సి పరిధి గ్రామాలలో క్షేత్ర స్థాయి సిబ్బంది సందర్శనలు, అందిస్తున్న వైద్య సేవల గూర్చి వైద్యాధికారికి అడిగి తెలుసుకున్నారు. పి.హెచ్.సి పరిధిలోని కాన్పునకు సిద్దంగా ఉన్న గర్భిణి స్త్రీలను వారం రోజులముందుగా గర్భిణి స్త్రీల వసతి గృహంనకు తరలించి సుఖప్రసవాలు జరుగునట్టు చర్యలు తీసుకోవాలని ఆన్నారు. పి.హెచ్.సిలో సుఖ ప్రసవాలు అధికంగా జరిపించాలని సూచించారు. తల్లిపాల ప్రాముఖ్యత గూర్చి, వ్యాధి నిరోధక టీకాల గూర్చి, పౌష్టికాహారం గూర్చి ముమ్మరంగా అవగాహన కలిపించాలని అన్నారు. శీతాకాలంలో న్యుమోనియా వ్యాధి వ్యాప్తిచెందే అవకాసం ఉన్నదని, కావున అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాల లోపు చిన్నపిల్లల్లోను, వృద్ధులలో మరియు రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న వారిలో వ్యాధి వ్యాప్తిచెందే అవకాసం ఎక్కువగా ఉన్నందున క్షేత్ర స్థాయి సిబ్బంది గ్రామ స్థాయిలో అవగాహన కలిపించాలని ఆదేశించారు. అనంతరం ల్యాబ్ ను పరిశీలించి రోజువారిగా నిర్వహిస్తున్న రక్త పరీక్షలను పరిశీలించారు. ఇప్పటివరకు నమోదైన మలేరియా కేసుల వివరాలను, మలేరియా రోగులకు అందించిన చికిత్స గూర్చి అడిగి తెలుసుకున్నారు.పి.హెచ్.సిలో అందుబాటులో ఉన్న మందులను పరిశీలించారు మలేరియా, డయేరియా, టైఫాయిడ్ మరియు ఇతర వ్యాధులకు సంబంధించిన అత్యవసర మందులను, అన్నిరకాల వ్యాధినిరోధక వ్యాక్సిన్‌లు ముందస్తు ఇండేంట్లను పంపి సరిపడా మందులను రప్పించి అందుబాటులో ఉంచుకోవాలని ఫార్మసిస్ట్‌కు సూచించడం జరిగింది అందుబాటులో ఉన్న అన్ని రికార్డులను పరిశీలించారు. ఈ సందర్సనలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. డి కృష్ణమూర్తి నాయక్ పి.హెచ్.సి వైద్యాధికారి శ్యాంప్రసాద్ మరియు వైద్య సిబ్బంది పాల్గున్నారు.

# మత్తుపదార్థాల నియంత్రణపై అవగాహన కార్యక్రమం

**పాడేరులో నశముక్త్ భారత్ అభియాన్ -వ్యసనాల నిర్మూలనకు ప్రజల భాగస్వామ్యం అవసరం :జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్**



పాడేరు,నవంబర్18,ప్రభాతవార్త:

వ్యసనాల నిర్మూలనకు ప్రజల భాగస్వామ్యం అవసరం అని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ అన్నారు. మత్తు పదార్థాల వినియోగాన్ని సమూలంగా అరికట్టడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ‘నశముక్త్ భారత్ అభియాన్’ కార్యక్రమాన్ని పురస్కరించుకుని, అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్‌లో మంగళవారం విస్తృత అవగాహన కార్యక్రమాలు, ప్రతిజ్ఞ, ర్యాలీ నిర్వహించబడ్డాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గౌరవనీయులు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ, మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టేందుకు ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం చేపట్టిన పలు కార్యక్రమాల గురించి వివరించారు. ఈ వ్యసనాల నిర్మూలనకు ప్రజల భాగస్వామ్యం ఎంత ముఖ్యమని అన్నారు. జిల్లా కలెక్టర్ ర్యాలీని ప్రారంబించి వైద్య విద్యార్థులు, సిబ్బంది మొదట అంబేద్కర్ బొమ్మ కూడలి వద్ద మానవహారంగా ఏర్పడి, మత్తు వ్యతిరేక సందేశాన్ని చాటారు. డాక్టర్ హేమలత దేవి గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరిండెంట్ అయినటువంటి డాక్టర్ హేమలత దేవి మాట్లాడుతూ, యువత ముఖ్యంగా అప్రమత్తంగా ఉండాలని, వారు ఎలాంటి పరిస్థితుల్లోనూ చెడు మార్గాల వైపు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. యువశక్తిని దేశ నిర్మాణానికి ఉపయోగించాలన్నారు. ?జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ, మత్తు పదార్థాల వినియోగం సమాజానికి ఎంతో కీడు చేస్తుందని, దీనివల్ల కేవలం వ్యసనపరులు మాత్రమే కాక, వారి కుటుంబాలు కూడా తీవ్ర ఇబ్బందులకు గురవుతాయని, దీనితో పాటు రకరకాల ఆరోగ్య సమస్యలు వస్తాయని పేర్కొన్నారు. డాక్టర్లు, మెడికల్ అండ్ హెల్త్ సిబ్బంది, డ్రగ్ డీ-అడిక్షన్ సెంటర్ స్టాఫ్, ఎంబిబిఎస్ విద్యార్థులు ఉత్సాహంగా ప్రతిజ్ఞ మరియు ర్యాలీలో పాల్గొని, మత్తు పదార్థాల రహిత సమాజం కోసం కృషి చేస్తామని సంకల్పం తీసుకున్నారు. కార్యక్రమంలో డిప్యూటీ సూపరిండెంట్, జనరల్ మెడిసిన్ హెచ్ఓడి డాక్టర్ సురేశ్వర్ రెడ్డి, ఇతర విభాగ అధిపతులు, డిప్యూటీ సూపరిండెంట్ డాక్టర్ నరసింహారావు, డాక్టర్ ఎరయ్య, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ గంగరాజు, మెంబర్స్, ఈగల్ బృదాం, నర్సింగ్ సిబ్బంది, పోలీసు శాఖ నుండి ఈగల్ టీం సిఐ పాల్గొన్నారు.

# పర్యాటక ప్రాంతంలో షాపులు అద్దెకు లాటరీ ద్వారా ఎంపిక.. పి.ఓ స్మరణ్ రాజ్



రంపచోడవరం, నవంబరు 18, ప్రభాతవార్త

ఐ.పోలవరం పర్యాటక ప్రాంతంలోని రెండు షాపులకు లాటరీ పద్ధతి ద్వారా అర్హులు అయిన వారికీ కేటాయించడం జరిగిందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బచ్చు స్మరణ్ పేర్కొన్నారు. మంగళవారం సాయంకాలం స్థానిక ఐటీడీఏ సమావేశపు హాలులో రంపచోడవరం మండలం ఐ.పోలవరం పర్యాటక ప్రాంతంలోని రెండు షాపులకు దరఖాస్తు చేసుకున్న గిరిజనులకు లాటరీ ద్వారా రెండు షాపులకు కేటాయించడం జరిగిందన్నారు. ఈ షాపులకు మొత్తం 14 మంది గిరిజన యువతి యువకులు దరఖాస్తులులో ఐదుగురు దరఖాస్తులు విత్ డ్రా చేసుకోవడం జరిగిందని అదేవిధంగా మిగిలిన 9 మందికి ఎటువంటి అవకతలకు తావు లేకుండా లాటరీ ద్వారా బిత్తిరి మనోజ్ కు, చెదల లావణ్య కీర్తిరెడ్డి ఇద్దరు కూడా రాజవొమ్మంగి మండలానికి చెందిన గిరిజనులకు ఈ షాపులు కేటాయించడం జరిగిందని ప్రాజెక్ట్ అధికారి తెలిపారు.

## గ్రంథాలయంలో విద్యార్థులకు పోటీలు.!



నక్కపల్లి, ప్రభాతవార్త

మండలంలోని చినదొడ్డి గల్లు శాఖ గ్రంథాల యంలో 58వ జాతీయ గ్రంథాల వారోత్సవాలు పురస్కరించుకొని, సోమవారము గ్రంథాలయాధికారి కే.జనార్ధన్ ఆధ్వర్యం లో పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బాలాజీ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను, మేధస్సు ను, వెలికి తీసేందుకు ఈ పోటీలు ఎంతగానో ఉపయోగ పడతాయని బాలాజీ అన్నారు. జూనియర్స్ ఈ భాగంలో 6,7 తరగతుల విద్యార్థులకు గ్రంథాలయాలు వాటి ఉపయోగాలు సీనియర్ విభాగంలో 8,9,10 తరగతుల విద్యార్థులకు సెల్ ఫోన్లు ఎంతవరకు అవసరము అనే అంశాలపై పోటీలు నిర్వహించారు.

## ప్రభుత్వ భూమిని కాపాడేదెవరు..

### ఎన్నో సంవత్సరాల నుండి పోరాటం చేస్తున్నా తప్ప అధికారులు సహకరించడం లేదు...

ఎలమంచిలి, నవంబర్ 18, ప్రభాతవార్త:



మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డు 21వ వార్డు సంబంధించిన చెరువు భూ ఆక్రమనకు జరిగిందని భూమికి సంబంధించిన వివరాలు కొరకు పలుమార్లు అధికారులు సంప్రదించగా చూసి చూడనట్లు వ్యవహరి స్తున్నారని దీనిని గ్రామంలో ప్రతి ఒక్కరు కూడా చెరువు ఆక్రమపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు రెవెన్యూ అధికారులు మాకు సంబంధం లేదు. ఇది మున్సిపాలిటీ పరిధిలోకి వస్తుంది కాబట్టి మున్సిపల్ అధికారులను సంప్రదించండి అని రెవెన్యూ అధికారులు చెబుతున్నారు దీనిపై అధికారులు స్పందించకపోతే మూడు గ్రామాల ప్రజలు ఆమరణ నిరాహార దీక్షకు కూర్చుంటామని పెద్దపల్లి గ్రామస్తులు ముక్తకంఠంతో తెలియజేశారు. మంగళవారం పెద్దపల్లి గ్రామంలో గ్రామస్తులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పెద్దపల్లి గ్రామస్తులు దాసరి కుమార్, కోడిగుడ్ల రమణ, బొడ్డు శ్రీనివాసరావు, దంట్ల వెంకటస్వామి, బొడ్డు శివ, బొడ్డునాగేశ్వరరావు, బొడ్డు శ్రీనివాసరావు (రమణ),మాట్లాడుతూ ఎన్నో సంవత్సరములుగా ఈ చెరువు కోసం పోరాటం చేస్తున్నామని, మా గ్రామంలో నివసించే యువకులు ఏదైనా క్రీడలకు ఎంపికై కావాల్సి ఉంటే ఈ స్థలం ఎంతో అనువైనదని ఇక్కడ తర్ఫీదు తీసుకుని పోటీలకు వెళ్లే అవకాశం ఉందని, వేరే ప్రాంతం వెళ్లకుండా ఇక్కడే వ్యాయామం క్రీడలకు మంచి అనువైన స్థలమని ఇది ప్రభుత్వ స్థలం కాబట్టి దీనికోసం మేము పోరాడుతున్నామని దీనికి అందరూ సహకరించాలని ముక్తకంఠంతో కోరారు. దీనిపై జనవాని కార్యక్రమంలో కూడా ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ సహాయాన్ని కూడా కోరుతామని అన్నారు. గ్రామంలో గల చెరువు రెండు గ్రామాలకు ఎంతో ఉపయోగపడుతుందని. ప్రస్తుతం ఇది ప్రస్తుతం ఇది క్రీడా స్థలానికి ఉపయోగిస్తే ఈ రెండు గ్రామాలలో గల యువకులు క్రీడల్లో కూడా రాణిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి గ్రామానికి చెందిన బొడ్డపు గణేష్, బోడ్డపు అశోక్ కుమార్, మరిసా గణేష్, రాయవరపు సత్తిబాబు,గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.

## 58వ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు క్విజ్ వక్తృత్వం పోటీలు...

ఎలమంచిలి నవంబర్ 18 ప్రభాతవార్త:



58వ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా పట్టణంలోని శాఖా గ్రంథాలయం శుక్రవారం ఆనంద్ ఆధ్వర్యంలో పట్టణంలో గల కళాశాల స్థాయి, హై స్కూల్ స్థాయి విద్యార్థినీ విద్యార్థులకు క్విజ్ పోటీలు, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలిపించిన వారికి వారసవారం ముగింపు రోజు బహుమతి ప్రధానం చేస్తామని ఆనంద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భూటాన్‌లో భారత విజయం

### నాలుగు స్వర్ణాలతో అంతర్జాతీయ వేదికపై వెలిగిన జ్యోతి

చోడవరం, నవంబర్ 18, ప్రభాతవార్త



భూటాన్‌లో ఈ నెల 14 నుంచి 17 వరకు జరిగిన సంయుక్త భారతీయ ఖేల్ ఫౌండేషన్ నిర్వహించిన అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ ,అథ్లెటిక్స్ పోటీల్లో ఏపీకి చెందిన అనకాపల్లి జిల్లా రోలుగుంట ప్రభుత్వ పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయిని, ప్రముఖ క్రీడాకారిణి పి.వి. ఎం. నాగజ్యోతి అద్భుత ప్రతిభతో మొత్తం నాలుగు బంగారు పతకాలు సాధించి రాష్ట్ర ప్రతిష్టను మరింత పెంచారు. అంతర్జాతీయ వేదికపై ఒక వెలుగు వెలిగారు.సుమారు 10 దేశాల నుంచి క్రీడాకారులు పాల్గొన్న ఈ ప్రతిష్టాత్మక అంతర్జాతీయ పోటీల్లో నాగజ్యోతి అసాధారణ నైపుణ్యాన్ని ప్రదర్శించి భారత పతాకాన్ని గర్వంగా ప్రపంచ వేదికపై ఎగురవేశారు. ఈమె 60 మీటర్ల పరుగులోనూ, 100 మీటర్ల పరుగులో నూ, డిస్కస్ త్రో లోనూ, పవర్ లిఫ్టింగ్ లోను విజేతగా నిలిచి నాలుగు బంగారు పతకాలను సొంతం చేసుకుంది. ఈమెకు భూటాన్ దేశ ప్రముఖులు తో అతిథులు స్వయంగా బంగారు పతకాలు అందజేసి ప్రశంసలు కురిపించారు. నాగజ్యోతి ఇప్పటికే నేపాల్, సింగపూర్, మలేషియా తదితర విదేశీ వేదికల్లో జరిగిన అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్, రన్నింగ్ పోటీల్లో అనేక బంగారు పతకాలు సాధించిన ప్రతిభావంతురాలు. తాజా గా నాలుగు బంగారు పతకాలు ఆమె విజయగాథలో మరో స్వర్ణ అధ్యాయంగా నిలిచాయి.ఈ మహత్తర విజయంతో విద్యా రంగం, క్రీడా రంగం రెండింటిలోనూ ప్రతిభ చాటిన నాగజ్యోతి పేరు మరోసారి వెలుగొందింది. భవిష్యత్తులో మరిన్ని అంతర్జాతీయ వేదికలపై దేశానికి, రాష్ట్రానికి గౌరవం తీసుకురావాలని ఆమె ఆకాంక్ష వ్యక్తం చేశారు.

## సహకార సంఘాలు దేశ అభివృద్ధికి సాధనాలు



చోడవరం, నవంబర్ 18, ప్రభాతవార్త:

స్థానిక ఉషోదయ డిగ్రీ కళాశాలలో మంగళవారం విశాఖ కోపరేటివ్ బ్యాంక్ ఆధ్వర్యంలో సహకార వసస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో విశాఖ కోఆపరేటివ్ బ్యాంక్ ఇన్చార్జ్ డైరెక్టర్ ఏ.జే. స్టాలిన్, జి.జనార్ధన రావు, జోనల్ మేనేజర్ ఆర్.తిరుమల రావు, బ్రాంచ్ మేనేజర్ జి.సాయి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సహకార స్ఫూర్తి మెరుగైన సమాజాన్ని నిర్మిస్తుందని తెలుగు రాష్ట్రాల్లో విశాఖ కో-ఆపరేటివ్ బ్యాంక్ తన బ్రాంచ్ ద్వారా ఖాతాదారులకు విశేషమైన సేవలు అందిస్తుందని తెలియజేశారు. అంతర్జాతీయ సహకార సంవత్సర సందర్భంగా డిగ్రీ విద్యార్థినీ విద్యార్థులకునిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ఎస్.మాధురి (బిఎస్సి కంప్యూటర్స్) టి. లిఖిత (బిఎస్సి కెమిస్ట్రీ) జి.తేజస్విని (బిఎస్సి అగ్రికల్చర్) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందారు. విద్యార్థులందరికీ ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉషోదయ విద్యాసంస్థల డీన్ ఎస్.వి.వాసు ప్రిన్సిపాల్ ఎస్.ఎన్ .నాయుడు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## డ్రగ్స్ ని పూర్తిగా నిర్మూలనకు అందరు సమిష్టిగా పోరాడాలి..

### ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, ప్రగడ నాగేశ్వరరావు...

ఎలమంచిలి, నవంబర్ 18, ప్రభాతవార్త:



నియోజకవర్గ మునగపాక గ్రామంలో మంగళవారం డ్రగ్స్ నిర్మూలన కోరుతూ పోలీస్ శాఖ నిర్వహిస్తున్న అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నుండి శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం వరకు చేపడుతున్న సైకిల్ ర్యాలీని నియోజకవర్గం మునగపాక గ్రామంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ డ్రగ్స్, మాదకద్రవ్యాల నిర్మూలనకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత ఎంతో కృషి చేస్తున్నారని, దానికి అనుగుణంగానే డ్రగ్స్ , మాదకద్రవ్యాల నిర్మూలనకు క్యాబినెట్ ఒక సంఘం ఏర్పాటు చేసి ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేశారని, ఈగల్ టీం అనే వ్యవస్థ ఏర్పాటు చేసి గంజాయి, డ్రగ్స్, విక్రయిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నారని డ్రగ్స్ నిర్మూలించే దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అడుగులు వేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరావు మాట్లాడుతూ డ్రగ్స్, మాదక ద్రవ్యాల నిర్మూలన కు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అడుగులు వేస్తుందని, దీనికి ఎవరు సహకరించిన ఉపేక్షించేది లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారని, విద్యార్థులు యువత ఇటువంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు దూరంగా ఉండే గ్రామాలలో చైతన్యం కల్పించే డ్రగ్స్ నిర్మూలన కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, సర్కిల్ ఇన్స్పెక్టర్ ధనుంజయరావు, మునగపాక ఎస్సై, ఎలమంచిలి రూరల్ ఎస్సై ఉపేంద్ర, విద్యార్థులు యువత పాల్గొన్నారు.

## వైద్య సేవలు పొందుతున్న సొసైటీ డైరెక్టర్‌ను పరామర్శ



రాజవొమ్మంగి, నవంబరు 18, ప్రభాతవార్త

ప్రమాదవశాత్తు గాయపడి కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యసేవలు పొందుతున్న రాజవొమ్మంగి సొసైటీ డైరెక్టర్ విశంశెట్టి చిట్టెమ్మ ను మంగళవారం మండల సొసైటీ చైర్మన్ ముప్పన కేశవ్, సీతపల్లి బాపనమ్మ ఆలయ కమిటీ డైరెక్టర్ కాళ్ళకూరి సుందరం పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొన్నారు. త్వరగా కోలుకోవాలన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి - డి ఐ జి

మాకవరపాలెం నవంబర్ 18 ప్రభాతవార్త



ప్రజలు అవగాహన పెంచుకొని సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గోపీనాథ్ జెట్టి(ఐపీఎస్) అన్నారు. ఈమేరకు మంగళ వారం అనకాపల్లి ఎస్పీ తుహిన్ సిన్హా(ఐపిఎస్)తో కలిసి మాకవరపాలెం పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించిన ఆయన ఈ సందర్భంగా కలిసిన విలేకరులతో ఆయన మాట్లాడుతూ అత్యంత ప్రమాదకరంగా మారిన సైబర్ నేరాలపై ప్రజలకు పోలీసులు అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. "సంకల్పం" అనే కార్యక్రమంలో రేంజ్ పరిధిలోని 200 కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. 13,700 గ్రామ పంచాయతీ లలో 5వేల విద్యా సంస్థలలోనూ సంకల్ప కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. "అభ్యుద యం" కార్యక్రమం ద్వారా ప్రజలలో అవగాహన కల్పించి చైతన్యవంతులను చేయుటకు, సైకిల్ యాత్ర చేపట్టినట్లు డిఐజి తెలిపారు. రేంజ్ పరిధిలో గంజాయి రవాణాలను అరికట్టడంలో పోలీస్ ముఖ్యపాత్ర పోషించిందన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో గంజాయి సాగు చేసే భూముల్లో ప్రత్యామ్నాయ పంటలు వేసుకునేలా వారిలో చైతన్యం తీసుకురావడం జరిగిందన్నారు.ఏజెన్సీ 11మండలాలలో గంజాయి సాగు తగ్గుముఖం పట్టిందన్నారు. మాకవరపాలెం పోలీస్ స్టేషన్ పరిసరాలను, స్టేషన్ రికార్డులను పరిశీలించి, సంతృప్తిని వ్యక్తపరిచారు. స్టేషను పరిసరాలను పరిశీలించిన డిఐజి పోలీస్ సిబ్బందితో నేరుగా ఒక్కొక్కరితో మాట్లాడా రు. పోలీస్ స్టేషన్ పరిధిలో పనిచేసే సిబ్బందికి వ్యక్తిగతంగా, వృత్తి పరంగా ఎటువంటి ఇబ్బందులు ఉన్నా యంటూ ఆరా తీశారు. సిబ్బందికి ఎటువంటి ఇబ్బందులు,అవసరం ఉంటే నేరుగా తనకు తెలియజేయ వచ్చు అన్నారు. గోపీనాథ్ జెట్టి, అనకాపల్లి ఎస్పీలకు, మాకవరపాలెం పోలీస్ స్టేషన్ సిబ్బంది స్వాగతం పలి కారు. నర్సీపట్నం డి.ఎస్.పి శ్రీనివాసరావు, నర్సీపట్నం రూరల్ సీఐ రేవతమ్మ, మాకవరపాలెం ఎస్సై దామో దర్ నాయుడు, గొలుగొండ ఎస్సై రామారావు, నాతవరం ఎస్సై తారకేశ్వరరావు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## స్పీకర్ ఆదేశాల మేరకు నూకాలమ్మ ఆలయ పనుల పర్యవేక్షణ

నర్సీపట్నం,నవంబర్ 18,ప్రభాతవార్త



స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆదేశాల మేరకు నర్సీపట్నం నూకాలమ్మ అమ్మవారి ఆలయ పునర్నిర్మాణ పనులను మంగళవారం ఆలయ కమిటీ చైర్మన్ కొరుప్రోలు శ్రీనివాస్, కమిటీ సభ్యులతో కలిసి క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జరుగుతున్న పనులను పర్యవేక్షించిన ఆయన, మేస్త్రీలకు పలు సూచనలు, సలహాలు అందించారు.అనంతరం కొరుప్రోలు శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ గతంలో 2019లో స్పీకర్ అయ్యన్నపాత్రుడు చేతుల మీదుగా ఆలయ శంకుస్థాపన జరిగిందని, ఆ సమయంలో అయ్యన్నపాత్రుడు కుటుంబం అమ్మవారి ఆలయానికి రూ.10 లక్షలు విరాళంగా అందజేశారని గుర్తు చేశారు. అయితే గత ప్రభుత్వం హయాంలో ఆలయ నిర్మాణం అస్తవ్యస్తంగా జరిగిందని, నాణ్యత లేని సిమెంట్, ఇటుకలతో వాస్తు లేకుండా నిర్మించారని ఆవేదన వ్యక్తం చేశారు. భక్తుల మనోభావాలు దెబ్బతినేలా గతంలో పనులు జరిగాయని విమర్శించారు. సీఎంఆర్ సంస్థ వారు ఇచ్చిన 10 లక్షల రూపాయలకు లెక్క పత్రం లేకుండా గత ప్రభుత్వం పాలకులు నిధులు కాజేశారని ఆరోపించారు. ప్రస్తుతం స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రత్యేక చొరవతో మరల వారి కుటుంబ సభ్యులు 10 లక్షల రూపాయలు విరాళం అందజేసి 40 లక్షల రూపాయలు దేవదాయ శాఖ వారి నుండి నిధులు సమకూర్చారు అని తెలిపారు. స్పీకర్ ఆదేశాల మేరకు కొత్త కమిటీ పర్యవేక్షణలో ఆలయ పునర్నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఎక్కడా నాణ్యతలో రాజీ పడకుండా, పటిష్టంగా ఆలయాన్ని నిర్మిస్తున్నామని చెప్పారు.అమ్మవారి రాబోయే కొత్త అమావాస్య పండుగ నాటికి ఆలయ నిర్మాణం పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తెచ్చేలా ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తున్నామని శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నర్సీపట్నం గ్రంథాలయంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

నర్సీపట్నం,నవంబర్ 18,ప్రభాతవార్త



నర్సీపట్నం శాఖా గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గ్రంథాలయాధికారి పి.దమయంతి ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర అన్న అంశం మీద వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో వివిధ ఇంటర్మీడియట్ కళాశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు పాల్గన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ కళాశాలకు చెందిన అధ్యాపకులు కూడా పాల్గన్నారు. ఈ కార్యక్రమాన్ని విశ్రాంత వ్యాయామ ఉ పాధ్యాయుడు పి.ప్రభాకర్ పర్యవేక్షించారు. ఈ నెల 19న జరగనున్న రంగవల్లి పోటీ కార్యక్రమానికి విద్యార్థినిలు హాజరు కావాలని గ్రంథాలయాధికారి దమయంతి తెలిపారు.

## విద్యార్థులు విద్యాభ్యాసం ద్వారా భవితకు బాటలు వేసుకోవాలి

### జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్




పాయకరావుపేట, నవంబర్ 18, ప్రభాతవార్త :

విద్యార్థులు విలువలతో కూడిన విద్యాభ్యాసం ద్వారా భవితకు బాటలు వేసుకోవాలని జనసేన పార్టీ సీనియర్ నాయకులు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్ సూచించారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా పట్టణంలోని గ్రంథాలయంలో గ్రంథాలయ ఇన్చార్జి అధికారి వి.లక్ష్మణరావు ఆధ్వర్యంలో పట్టణంలోని పలు పాఠశాలలు,కళాశాలల విద్యార్థులకు 5వ రోజు మంగళవారం నిర్వహించిన భగవద్గీత పఠనం పోటీలను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్,జనసేన పార్టీ నాయకులు తోట నగేష్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రధానంగా గ్రంథాలయాలకు వచ్చి విజ్ఞానాత్మకతతో కూడిన చారిత్రాత్మక గ్రంథాల పఠనం ద్వారా విద్యాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన పోటీలలో పాల్గొన్న చిన్నారులు పఠించిన భగవద్గీత శ్లోకాలను విన్న ఆయన తన్మయం చెందారు.ఈ సందర్భంగా భగవద్గీత పఠనం పోటీల్లో పాల్గొన్న విద్యార్థులను జనసేన పార్టీ సీనియర్ నాయకులు తోట నగేష్ ఆనందించారు. ఈ కార్యక్రమంలో ఆర్వి రత్నం మాస్టారు,యస్. సీతారామయ్య, ఎన్ టి సీతారామ మూర్తి,జనసేన నాయకులు జగతా శ్రీధర్,బిజెపి నాయకులు వేముల వెంకటేశ్వరరావు, ఇంజరుపు సూరిబాబు, మూర్తి,సహా పలు పాఠశాలలు, కళాశాలల ఉపాధ్యాయులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## సైకిల్ యాత్ర ప్రజా ఉద్యమంగా మారింది : డీఐజీ గోపీనాథ్ జెట్టి

అనకాపల్లి, నవంబర్ 18, ప్రభాతవార్త

అభ్యుదయ సైకిల్ యాత్ర ప్రజా ఉద్యమంగా మారడం హర్షణీయమని డీఐజీ గోపీనాథ్ జెట్టి అన్నారు. "డ్రగ్-ఫ్రీ అనకాపల్లి" వైపు మరో దృఢ అడుగు %-% అభ్యుదయ సైకిల్ ర్యాలీ మంగళవారం అనకాపల్లిలో ఆయన జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, జిల్లా ఎస్పీ తుహీన్ సిన్హా, ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణతో కలిసి ప్రారంభించారు. పట్టణంలోని ఎన్టీఆర్ బెల్లం మార్కెట్ యార్డ్ వద్ద మాదకద్రవ్యాల నిర్మూలన లక్ష్యంగా డ్రగ్స్ అవేర్ నెస్ కార్యక్రమంలో భాగంగా భాగంగా "అభ్యుదయ సైకిల్ ర్యాలీ"ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధికారులు, ప్రజలు విస్తృతంగా పాల్గొనగా, డ్రగ్స్ ప్రమాదాలపై విపులమైన అవగాహన కల్పించారు. డైట్ కాలేజ్, ఆదిత్య కాలేజ్ విద్యార్థులు ఆకట్టుకునే స్కిట్ ప్రదర్శించి ప్రజల్లో చైతన్యం నింపారు. ఈ సందర్భంగా డీఐజీ గోపీనాథ్ మాట్లాడుతూ గత 4 నెలల్లో 20,000 కంటే ఎక్కువ యాంటీ-డ్రగ్స్ కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ అవగాహన ఇంకా పెరగాల్సి ఉందని తెలిపారు. గత ఏడాది 2,500 మంది అరెస్టు, 77 మందికి 20 ఏళ్ల జైలు శిక్ష విధించబడిందని వివరించారు. "ప్రతి ఇంటికి – ప్రతి వ్యక్తికి డ్రగ్ ఫ్రీ సందేశం చేరడమే మా లక్ష్యం" అని అన్నారు. సమాజం, పౌరులు, కుటుంబాలు కలిసి పని చేస్తే డ్రగ్ మాఫియాను పూర్తిగా నిర్మూలించగలమని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ మాట్లాడుతూ డ్రగ్స్ మాత్రమే కాదు, సోషియల్ మీడియా సహా ఏ అలవాటు అయినా అడిక్షన్‌గా మారకూడదని విద్యార్థులను హెచ్చరించారు. "మీ భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉంది" అని ఆమె పేర్కొన్నారు. ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ డీఐజీ వినూత్న ఆలోచనతో ఈ యాత్ర ఐదు జిల్లాలలో ఒక నెలపాటు కొనసాగుతోందని తెలిపారు. గత 1.5 సంవత్సరాల్లో 3,500 స్కూళు /గ్రామాల్లో "సంకల్పం" కార్యక్రమం ద్వారా అవగాహన కల్పించామని చెప్పారు. డ్రగ్స్‌పై సమాచారం ఇవ్వడానికి 112 లేదా 1972 నంబర్లకు కాల్ చేయాలని సూచించారు. "సమాచార దాతల వివరాలు పూర్తిగా రహస్యంగా ఉంచబడతాయి" అని హామీ ఇచ్చారు. అభ్యుదయం సైకిల్ యాత్ర పాయకరావుపేట నుండి ఇచ్ఛాపురం వరకు సాగుతుందని తెలిపారు. పోలీసులతో పాటు సమాజం, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు కలిసి పనిచేయడం అత్యంత కీలకమని అన్నారు. "డ్రగ్ మాఫియా నుంచి యువతను రక్షించడం అందరి బాధ్యత" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహనరావు, డీఎస్పీలు ఎం.శ్రావణీ, ఈ.శ్రీనివాసులు, ఇన్స్పెక్టర్లు లక్ష్మీ, గఫూర్, ప్రేమ్ కుమార్, వెంకట నారాయణ, అశోక్ కుమార్, స్వామినాయుడు, సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు, విద్యాసంస్థల నుంచి భారీగా విద్యార్థులు పాల్గొన్నారు.




## చోడవరం శాఖ గ్రంథాలయంలో ఐదవ రోజు వారోత్సవాలు

చోడవరం, నవంబర్ 18, ప్రభాతవార్త:



చోడవరం శాఖ 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు ముందుగా గ్రంథాలయ పితామహుడు పద్మశ్రీ అయ్యంకి వెంకటరమణయ్య చిత్రపటానికి పూలమాలలు వేశారు ఈ సందర్భంగా శాఖా గ్రంథాలయ అధికారిని జోగేశ్వరి మాట్లాడుతూ భారత జాతీయ ఉద్యమ కాలంలో విజ్ఞానవంతులను చేసి రాజకీయ పరిజ్ఞానాన్ని, జాతీయ భావాలను పెంపొందించే విధంగా చేయడంలో గ్రంథాలయ ఉద్యమం విశేషంగా సాయపడిందని తెలియజేశారు ఆంధ్రప్రదేశ్లో జరిగిన ఈ ఉద్యమానికి గ్రంథాలయ పితామహుడు పద్మశ్రీ అయ్యంకి వెంకటరమణయ్య, గాడి చర్ల హరి సర్వోత్తమరావు, అయ్యదేవర కాళేశ్వరరావు, పాతూరి నాగభూషణం మొదలైన పెద్దలు విశేష కృషి చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. శాఖ గ్రంథాలయంలో చిత్రలేఖన పోటీలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎక్స్ ఎం పి టి సి ప్రభాకర్, కందర్ప సత్యనారాయణ, ఉపాధ్యాయుల శ్రీనివాస్, పాఠకులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఆధార్ క్యాంప్‌లను సద్వినియోగం చేసుకోవాలి: రుత్తల నాగన్నదొర



నక్కపల్లి ,నవంబరు18,ప్రభాతవార్త

మండలంలో ప్రాథమిక, ఉన్నతపాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు తమయొక్క ఆధార్‌లో తేడాలుంటే తల్లిదండ్రుల సమక్షంలో ఆధార్ సెంటరుకి వెళ్ళి సరిచేయించుకోవాలని అదనపు మండల విద్యాశాఖాధికారి రుత్తల నాగన్నదొర అన్నారు. స్థానిక బాలురు, గురుకుల పాఠశాల, గొడిచర్ల హైస్కూల్స్ లో విద్యార్థులకోసం ప్రత్యేకంగా సోమవారం నుండి ఆధార్ నమోదు సెంటర్లను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.ఈ అవకాశాన్ని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకునేలా ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలన్నారు. మంగళవారం ప్రిన్సిపాల్ ఉషారాణి ఆధ్వర్యంలో గురుకుల పాఠశాలలో జరిగే ఆధార్ క్యాంప్ ను నాగన్నదొర పరిశీలించారు. మొత్తం నేటివరకు 70 మందికి ఆధార్ సవరణలు చేపట్టడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఆధార్ డిజిటల్ అసిస్టెంట్ సీ.హెచ్.నవ్యదీప్తి పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో చిత్రలేఖనం పోటీలు

(నక్కపల్లి,ప్రభాతవార్త)



మండలంలోని చినదొడ్డిగల్లు శాఖ గ్రంథాల యంలో మంగళవారము గ్రంథాలయాధికారి కే. జనార్ధన్ ఆధ్వర్యంలో, 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు పురస్కరించుకొని పాఠశాల ల విద్యార్థులకు పర్యావరణ- పరిరక్షణ, పరిసరాలు పరిశుభ్రతపై చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. నక్కపల్లి శాఖ గ్రంథాలయంలో గ్రంథాల అధికారి గోవిందరావు ఆధ్వర్యంలో విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు.

## చలిమంట దుప్పటికి అంటుకొని రెండు పాకలు దగ్ధం.. వృద్ధుడుకి గాయాలు





రాజవొమ్మంగి, నవంబరు 18, ప్రభాతవార్త

తంటికొండ పంచాయితీ డి. మల్లవరం గ్రామ పొలాల్లో పంటలు కాపలా గా పాకలో నివాసం ఉంటున్న కోర్రు బోడయ్య (60) సం. సోమవారం రాత్రి మంచం క్రింద నిప్పులు కుంపటి పెట్టుకొని నిద్రించాడు. దుప్పటికి మంట అంటుకోవడం గాయాలతో కేకలు వేసుకొంటూ బయటపడ్డాడు. ఈ ప్రమాదంలో రెండు పాకలు దగ్ధం అయ్యాయి. నడవలేని స్థితిలో ఉన్న బోడయ్య చేతులు, కాళ్ళు గాయాలతో రాజవొమ్మంగి పి. హెచ్. సి లో మంగళవారం వైద్య సేవలు పొందారు. రాజవొమ్మంగి తహసీల్దారు అల్లు సత్యనారాయణ ఆదేశాలతో ఆర్. ఐ శాంతకుమారి, వీఆర్వో గొర్లె సూర్యకాంతం ప్రమాద వివరాలను సేకరించారు.

## నాలుగు గ్రామ మహిళా సమాఖ్యలుకు జరగని ఆడిట్ :ఎల్.సి అప్పారావు



రాజవొమ్మంగి, నవంబరు 18, ప్రభాత వార్త

మండలంలో నాలుగు గ్రామ సమైఖ్యలకు సంభందించిన ఏడాది పాటు 2024.25 సం. ఆర్థిక లావాదీవీలు ఆడిట్ అధికారులకు నేటికీ ఇవ్వలేదని లీగల్ కో ఆర్డినేటర్ అప్పారావు అన్నారు. జడ్డంగి. 1, జడ్డంగి. 2, జడ్డంగి. 3, గొబ్బిలమడుగు గ్రామ మహిళా సంఘాలు రికార్థుల వివరాలు ఆడిట్ వారికి ఇవ్వలేదని లీగల్ కో ఆర్డినేటర్ బి.అప్పారావు మంగళవారం అన్నారు. అడ్డతీగల, గంగవరం, వై. రామవరం, రాజవొమ్మంగి కలిపి నాలుగు మండలాల్లో 209 గ్రామ మహిళా సంఘాల్లో 205 సంఘాల రికార్డులు ఆడిట్ జరిగిందని, రాజవొమ్మంగి మండలంలో నాలుగు సంఘాలు మాత్రమే ఆడిట్ జరగలేదన్నారు. ఆడిట్ వారికి గ్రామ సమైక్యలు జమా ఖర్చులు, ఆదాయ వ్యయాలు, పాస్ బుక్, క్యాష్ బుక్ ఇలా 11 రకాల రికార్డుల ఆడిట్ చేయాలని వివరించారు. ఈకార్యక్రమంలో సీసిలు గణపతి, సూర్యనారాయణ, లింగమ్మ, చిలకమ్మ, రామకృష్ణ, సిబ్బంది రాజశేఖర్ పాల్గొన్నారు.

## అరకులోయలో ఘనంగా ఆర్య వైశ్య కార్తీక వన భోజనాలు

అరకులోయ,నవంబర్ 18, ప్రభాతవార్త



అరకులోయ మండలం లోని కొత్తవలస ఉద్యానవన కేంద్రంలో మంగళవారం స్థానిక ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆర్యవైశ్య కార్తీక వన భోజన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. అరకులోయ నియోజకవర్గం పరిధిలోని అరకులోయ, అనంతగిరి మండలాలకు చెందిన ఆర్యవైశ్యులు కార్తీ వన భోజన కార్యక్రమంలో కుటుంబ సమేతంగా పాల్గొని రోజంతా ఆనందంగా గడిపారు. నిత్యం వ్యాపార లావాదేవీలు తో బిజీబిజీగా ఉండే ఆర్య వైశ్యులు ఒక్కరోజు పాటు తమ కార్యకలాపాలను పక్కనపెట్టి కుటుంబాలతో ఆర్య వైశ్య కార్తీక వన భోజన కార్యక్రమంలో పాల్గొని ఉత్సాహంగా గడిపారు. వన భోజన కార్యక్రమంలో మహిళలు ఆడిన కబడ్డీ పోటీలు అందరినీ ఉత్సాహపరిచాయి. అలాగే స్టేజి మీద చిన్నారులు వేసిన వేషధారణలు, నృత్యాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## వాల్మీకి సంఘం సహాయం అందజేత

రాజవొమ్మంగి, నవంబరు 18, ప్రభాతవార్త



ఏ.బి కాలని గ్రామానికి చెందిన దూరిపల్లి చిన్నబ్బాయి కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి చికిత్స పొందుతూ మరణించడం జరిగింది. మృతు ని భార్య, గంగ, కుమారుడు ప్రవీణ్ లకు రూ.5 వేలు నగదుని జిల్లా వాల్మీకి సంఘం తరుపున రాజవొమ్మంగి మండల కమిటీ కార్యదర్శి దూరిపల్లి దొరబాబు, సభ్యులు ముంగారి నాని సురేష్‌లు మంగళవారం అందించారు. ఆర్థిక సహాయం దహన కార్యక్రమాలలో ఎంతో ఉపయోగపడుతున్నాయని గ్రామస్తులు తెలియజేసారు. ఈ ఆర్థిక సహాయ కార్యక్రమం వాల్మీకి సంఘం మాత్రమే నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో రాజవొమ్మంగి మండల కార్యదర్శి దూరిపల్లి దొరబాబు, అమీనాబాద్ గ్రామ కమిటీ సభ్యులు ముంగారి నాని సురేష్, గిడ్డల ఆనందరావు, దూరిపల్లి రత్నరాజు, ముంగారి ఏసుబాబు, జమితి లోవరాజు, పాస్టర్ శ్యామ్యూల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రైతుల ఖాతాలో అన్నదాత సుఖీభవ నగదు జమ కార్యక్రమం

గూడెం కొత్తవీధి,నవంబర్ 18 (ప్రభాతవార్త ):

మండలంలోని రైతు సేవా కేంద్రాలలో రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా తీసుకొన్న పిఎం కిసాన్ అన్నదాత సుఖీభవ పై రైతు సేవ కేంద్రాలలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని గూడెం కొత్త వీధి మండల వ్యవసాయ అధికారి తెలిపారు.నేడు అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ నగదును రైతులు ఖాతాలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం జమ చేస్తున్నాదని మండల వ్యవసాయ అధికారి గిరి బాబు అన్నారు.మండల ప్రజా ప్రతినిధులు,కూటమి నాయకులు,పీసా నాయకులు, మండల గ్రామస్థాయి నాయకులు,రైతులు 19వ తేదీ బుధవారం మధ్యాహ్నం రెండు గంటలకు పీఎం కిషన్, అన్నదాత సుఖీభవ నగదు జమ చేస్తున్నందున మీ పరిధి రైతుసేవ కేంద్రలలో సచివాలయం నందు ప్రత్యక్ష ప్రసార కార్యక్రమంలో పాల్గొనాలని నాయకులకు అధికారులకు ప్రజలకు ఆయన కోరారు.

# డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ సందీప్ రెడ్డికి ఘన వీడ్కోలు

## సమర్థుడు , సేవా దృక్పథం మానవత్వం కలిగిన వ్యక్తి :జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్



పాడేరునవంబర్18,ప్రభాతవార్త:

సమర్థుడు, సేవా దృక్పథం, మానవత్వం కలిగిన వ్యక్తి డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ పీవీ సందీప్ రెడ్డి అని జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ పీవీ సందీప్ రెడ్డి వీడ్కోలు సత్కార సమావేశం మంగళవారం కాఫీ హౌస్ సమావేశ మందిరం నందు జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథి గా జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మార్మల్లి వైరామవరం నుంచి చాలా దూరం ఉన్న పీవీటీజీ విలేజెస్ కి క్షేత్ర సాయి సందర్శనం చేసినప్పుడు గిరిజనుల వంటింట్లో సుమారు ఒక వారానికి సరిపడా సరుకులు ఉండటం చూసామని, కూరగాయలు మరియు ఆకుకూరలు లేవని తెలిపారు. వాళ్లది చాలా సాధారణమైన జీవితం అని, జీవిత చక్రం వారం రోజులు ఉంటుందని మళ్లీ వారానికి ఎన్ఆర్‌జిఎస్ ఫండ్స్ లోంచి డబ్బు పడితే సంతకు వెళ్లి సరుకులు తెచ్చుకుంటారని తెలియజేశారు. అలాంటి జీవనశైలి కలిగి ఉన్న వారి దగ్గరికి వెళ్లి చెట్లు చాలా విలువైనవి అవి ఆక్సిజన్ ఇస్తాయని, చెట్లు నరక వద్దని, నేల సంరక్షణ గురించి మన సాధారణ పద్ధతిలో తెలియజేస్తే వాళ్ళకి అర్థం కాదని తెలిపారు. వాళ్ల జీవన సైలిని అర్థం చేసుకుంటూ, జీవన ప్రమాణాలు అభివృద్ధి చేస్తూ అటవీ పరిరక్షణపై గిరిజనులకు అర్థమయ్యే పద్ధతిలో తెలియజేయాలని స్పష్టం చేశారు. పక్షులు, జంతువులు అటవీకి ప్రమాదకరం కాదని, మానవుడే అటవీకి ప్రమాదకరమని పేర్కొన్నారు. మొదటిసారి డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ పీవీ సందీప్ రెడ్డి కలిసినప్పుడు ఇక్కడున్న పరిస్థితుల, గిరిజనుల జీవన విధానాలు పై చర్చించాము అని తెలిపారు. జిల్లాలో రహదారుల కు అత్యవసర పరిస్థితి ఉన్న గ్రామాలలో ఫస్ట్ ఫారెస్ట్ క్లియరెన్స్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. జిల్లాను అభివృద్ధి వైపు నడపడం లో దృఢ సంకల్పంతో కేస్ బై కేస్ ఫారెస్ట్ క్లియరెన్స్ ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. జిల్లాలో దూరంగా ఉన్న తెలియలేని 20 నుంచి 30 గ్రామాలు ఆర్వో ఎఫ్ ఆర్ అమలుకాని పక్షంలో అటవీకి పరిరక్షణ చేస్తూ, ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలు ఇవ్వడం జరిగింది అంటే అది కేవలం డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ మానవతా దృక్పథం అని తెలియజేశారు. జిల్లాలో చాలా మటుకు ఇద్దరం కలిసి అటవీ క్లియరెన్స్ సమస్యలు తొలగించామని తెలియజేశారు. అటవీ పరిరక్షణతో పాటు జిల్లా అభివృద్ధికి తోడ్పడిన డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ పీవీ సందీప్ రెడ్డినీ అభినందించారు. వనం మనం కార్యక్రమంలో అటవీ శాఖ తో కలిసి, వివిధ శాఖలు మరియు జిల్లా యంత్రాంగం లక్షకుపైగా మొక్కలు నాటామని తెలియజేశారు. వింటర్ ఫస్టియర్ చలి ఉత్సవంలో పీవీ సందీప్ రెడ్డి తను వంతు కృషి మరియు సహకారం కార్యక్రమం నిర్వహించడంలో ఎంతో ఉందని పేర్కొన్నారు. ఇలాంటి మంచి ఆఫీసర్ బదిలీ కావడంతో జిల్లాకు తీవ్ర నష్టమని తెలిపారు. తనతో గడిపిన జ్ఞాపకాలు పదిలంగా ఉంటాయని, ఉజ్వల భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలియజేశారు. డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ సందీప్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ అన్ని విధాల సహాయ సహకారాలు అందించారని ఆయనకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఏ సమస్యనైనా చాలా సమర్థవంతంగా సృజనాత్మక ఆలోచనలతో పరిష్కరించే వారిని తెలిపారు. మన జిల్లాకు గత సంవత్సరం సూర్య నమస్కారాల్లో, చలి ఉత్సవాలకు గొప్ప పేరు తీసుకురావడం ఆయన కృషి, పట్టుదలకు ఉదాహరణలు అని పేర్కొన్నారు. వివిధ శాఖలకు ప్రతి వారపు సమావేశాలు నిర్వహించి సమస్యలు తెలుసుకొని పరిష్కరించడానికి మార్గాలు సూచించేవారని తెలియజేశారు. జిల్లా కలెక్టర్ వారి సూచనల తో అటవీ క్లియరెన్స్ సమస్యలను రూల్స్‌కి భిన్నం కాకుండా, గిరిజనుల అభివృద్ధి తోడ్పడుతూ పరిష్కరించగలిగామని కొన్ని ఆడారు. ఈ కార్యక్రమంలో పాడేరు డివిజన్ అటవీ శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# నషా ముక్త్ భారత్ అభియాన్ అవగాహన

పాడేరు,నవంబర్18,ప్రభాతవార్త:



పాడేరు గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్, నషా ముక్త్ భారత్ అభియాన్ ఐదేళ్లు పూర్తైన సందర్భంగా ప్రత్యేక అవగా హనా కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. భారత ప్రభు త్వం సామాజిక న్యాయ మరియు సాధికారత మంత్రిత్వ శాఖ ప్రారంభించిన ఈ జాతీయ కార్యక్రమం 2020 నుండి అమలులో ఉండి, యువతలో మాదకద్రవ్యాల వినియోగాన్ని తగ్గించడం, మత్తు పదార్థాల దుర్వినియో గాన్ని నివారించడం, సమాజంలో అవగాహన పెంపొందించడం ప్రధాన లక్ష్యాలుగా పనిచేస్తోంది. ముఖ్యంగా విద్యాసంస్థల్లో యువతను “డ్రగ్ లేని భారతదేశం” కోసం మార్గదర్శకులుగా తీర్చిదిద్దడం ఈ కార్యక్రమంలో ప్రధాన భాగం. ఈ కార్యక్రమం కాలేజీ సెమినార్ హాల్‌లో నిర్వహించబడింది. విద్యార్థులు, బోధనా మరియు అభ్యాసేతర సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. కాలేజ్ ప్రిన్సిపాల్ డా.వి.చిట్టబ్బాయి సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ గిరిజన మరియు గ్రామీణ ప్రాంతాల్లో మాదకద్రవ్యాల ప్రభావాన్ని అరికట్టడం ఎంత ముఖ్యమో వివరించారు. మత్తుపదార్థాలు ఆరోగ్యం, విద్య, కుటుంబం మరియు వ్యక్తి భవిష్యత్తుపై చూపే దుష్ప్రభావాలను వివరించి, విద్యార్థులు జాగ్రత్తగా ఉండి తమ గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. కోఆర్డినేటర్ డా.డి.గణేష్ ప్రధాన మాట్లాడుతూ గత ఐదేళ్లలో నషా ముక్త్ భారత్ అభియాన్ యొక్క లక్ష్యాలు, కార్యక్రమాలు, గ్రామస్థాయి అవగాహన, యువత భాగస్వామ్యం, కౌన్సెలింగ్ కేంద్రాల ఏర్పాటు వంటి చర్యలను వివరించారు. మత్తు పదార్థాల ప్రమాదాలు, వ్యసనం యొక్క ప్రారంభ లక్షణాలు, అందుబాటులో ఉన్న హెల్ప్‌లైన్ సర్వీసులు, మరియు యువత పాత్ర వంటి అంశాలపై స్పష్టమైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య ఆకర్షణగా అన్ని విద్యార్థులు, బోధనా మరియు అభ్యాసేతర సిబ్బంది డ్రగ్ ఫ్రీ ఇండియా ప్రతిజ్ఞ స్వీకరించారు. నషా ముక్త్ భారత్ అభియాన్ లక్ష్యాలకు కాలేజ్ వర్గం ఇచ్చిన మద్దతును ఈ ప్రతిజ్ఞ స్పష్టంగా ప్రతిబింబించింది. చివర్లో విద్యార్థులతో చిన్న చర్చా కార్యక్రమం జరిగాక, వారు తమ గ్రామాలలో మరియు సమాజంలో సందేశాన్ని ప్రచారం చేయడానికి ముందుకు రావాలని సంకల్పం వ్యక్తం చేశారు. కాలేజ్ మొత్తం సిబ్బంది సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు.

# ఉపాధి హామీ పథకంలో ప్రణాళికలు : ఏపీడీ శ్రీనివాస విశ్వనాధ్

రంపచోడవరం, నవంబర్ 18 ప్రభాతవార్త



ఆర్థిక సంవత్సరం 2026-27కు సంబంధించి రంపచోడవరం క్లస్టర్ పరిధిలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించి గ్రామాలలో ఉపాధి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామనిద్వామా అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఈతాకి. శ్రీనివాస విశ్వనాధ్ తెలిపారు. గిరిజన గ్రామాల అభివృద్ధి కోసం గత నెల అక్టోబర్ 2 నుండి జరుగుతున్న ఈ ప్రణాళికల తయారీలో ప్రజలు, ప్రజాప్రతినిధులు పాల్గొని వారి వారి సూచనలు, సలహాలు ఇవ్వాలని డ్వామా ఏపీడీ కోరారు. గత ఆర్థిక సంవత్సరంలో 13,83,900 పని దినములలో ఉపాధి ప్రణాళికలు తయారు చేయగా రానున్న ఆర్థిక సంవత్సరం 15,24,775 పనిదినాలు లక్ష్యంతో ప్రణాళికలు తయారు చేస్తున్నామని అన్నారు. దీనిలో భాగంగా గిరిజన రైతులకు ఆర్థికంగా ఉపయోగపడే ఉద్యాన పంటలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడంతో పాటుగా భూమి అభివృద్ధి పనులు, చిన్న నీటి పారుదల పునరుద్ధరణ, వరద నియంత్రణ, గ్రామీణ అనుసంధానాలు, భూగర్భ జల పునరుద్ధరణ, గ్రామీణ పారిశుధ్య నిర్వహణ, ప్రభుత్వ సంస్థల అభివృద్ధి తదితర 41 రకాల ప్రాజెక్ట్ పనులు గిరిజనుల అవసరాల మేరకు ప్రణాళికలు తయారుచేయడమవుతుందని ఏపీడీ శ్రీనివాస విశ్వనాధ్ తెలిపారు. ప్రస్తుతం ఉపాధి పనులు పారదర్శకంగా జరుగుతున్నాయని గ్రామీణ శ్రామికులకు రూ.300 తక్కువ లేకుండా పనికి తగ్గ రోజువారీ వేతనం అందేవిధంగా అన్ని చర్యలు చేపట్టామని ఏపీడీ శ్రీనివాస విశ్వనాధ్ అన్నారు.

# మొక్కలు సాగు చేస్తున్న రైతులతో అవగాహన:.

పాడేరు,నవంబర్18,ప్రభాతవార్త:



అమృత వెల్ఫేర్ సొసైటీ వారి ఆధ్వర్యంలో మంగళవారం పాడేరు మండలంలోని సేరు బయలు గ్రామంలో జోద్ద రిసోర్స్ సెంటర్లో పాడేరు మండలంలోని మందు మొక్కలు సాగు చేస్తున్న రైతులతో సమావేశం ఏర్పాటు చేసారు.ఈ సమావేశమునకు అమృత సంస్థకు సహకరిస్తున్న నేషనల్ మెడిసినల్ ప్లాంట్స్ బోర్డ్ వారి ప్రతినిధులు చిరంజీవి, అఖిల్ పాల్గొనడం జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా ఫారెస్ట్ రేంజర్ ఆఫీసర్ దేవీ రాజేశ్వరి మండలం హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ ఔషధ, సుగంధ మొక్కల బోర్డు నుండి విజయకుమార్ పాల్గొనడం జరిగింది. కార్యక్రమంలో నేషనల్ మెడిసినల్ ప్లాంట్స్ బోర్డు వారు వారి సంస్థ తరుపునుంచి మందు మొక్కలు సాగుకు చేస్తున్న కార్యక్రమాలు మరియు పండించిన మందు మొక్కలకు గల మార్కెటింగ్ అవకాశాలను వివరంగా రైతులకు తెలియజేసారు.ఈ మందు మొక్కలు సాగు చేయడం ద్వారా రైతులకు అదనపు ఆదాయం పొందవచ్చునని దీని అంతర పంట సాగు చేస్తూ ఆదాయంతో పాటు వాతావరణం, బయోడైవర్సిటీని కాపాడుకోవడానికి అవకాశాలు ఉన్నాయని చెప్పడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ ఔషధ మరియు సుగంధ మొక్కల బోర్డు వారు తరుపున సాగు చేస్తున్న రైతులకు డ్రైయింగ్ యార్డ్ మరియు స్టోరేజ్ గోడౌన్లు నిర్మాణానికి కావాల్సిన ప్రోత్సాహకాలను కల్పిస్తున్నట్లు తెలియజేయడం జరిగినది. దీనిని రైతులందరూ వినియోగించుకోవాలని వివరించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న దేవి రాజేశ్వరి రైతులకు పట్టాలు ఇచ్చిన ఆర్.ఒ.ఎఫ్.ఆర్ భూములల్లో ఈ సాగు చేయడం ద్వారా రైతులకు లబ్ధి చేకూరుతుందని చెప్పారు. నేషనల్ మెడిసినల్ ప్లాంట్స్ బోర్డ్ వారు మందు మొక్కల నర్సరీని అమృత సంస్థ ద్వారా అమలు చేస్తూ పెంచిన మొక్కల్ని రైతులకు వారి పొలాల్లో నాటుకొనుటకు, పర్యావరణాన్ని కాపాడుకొనుటకు, వాతావరణ కాలుష్యం అరికట్టుకొనుటకు, మరియు ఆదాయం పొందే విధంగా ఈ నర్సరీ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా అమృత సంస్థ పాడేరు మండలం లోని రైతులకు భూమి అభివృద్ధిలో భాగంగా మందు మొక్కలు మరియు ఔషధ మొక్కలను సాగు చేసుకునే విధంగా రైతులకు తగిన శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేసి వారిని ప్రోత్సాహించే విధంగా సంస్థ కృషి చేస్తుందని తెలియజేయడం జరిగినది. అమృత సంస్థ నుండి ప్రోగ్రాం కోఆర్డినేటర్ రవికుమార్, రోజీ, కోఆర్డినేటర్లు బాలకృష్ణ, సునీల్, చిన్నమ్మి పాల్గొన్నారు. కార్యక్రమంలో పాడేరు మండలంలోని అమృత సంస్థ పనిచేయుచున్న గ్రామాల నుండి 60 మంది రైతులు పాల్గొన్నారు



# భక్తులకు అన్నసమారాధన

పాడేరు,నవంబర్18,ప్రభాతవార్త

పాడేరు శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ వారి ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ మరియు పాడేరు శాసనసభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఆదేశాల మేరకు ఆలయంలో అన్న సమారాధన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ వంజంగి కాంతమ్మ ఒక రైస్ బ్యాగ్ మరియు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్న సమారాధన కార్యక్రమానికి సుదీర్ఘ ప్రాంతం నుంచి గిరిజన వేలవేలుపు మన్యం ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ అమ్మవారిని దర్శించుకొని అధిక సంఖ్యలో భక్తులు సమాధాన కార్యక్రమానికి విచ్చేసి అన్న ప్రసాదం స్వీకరించారు. సుదీర్ఘ ప్రాంతం నుండి వచ్చినటువంటి భక్తులు అన్న ప్రసాదం స్వీకరించి ఎంతో చక్కగా వారానికి మూడు రోజులు ఆదివారం, మంగళవారం శుక్రవారం నిర్వహిస్తున్నటువంటి ఆలయ కమిటీ వారిని అభినందించారు. మాజీ జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ వంజంగి కాంతమ్మ. ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటిబాబు. ఆలయ కమిటీ సభ్యులు చల్ల రామకృష్ణ బోనంగి వెంకటరమణ కిల్లు చంద్ర మోహన్ కుమార్ కొనతాల సతీష్ లకే రత్నబాయి, అమ్మవారి సేవకులు జంపారంగి సత్తిబాబు మోద స్వరూప ఆలయ కమిటీ గుమస్తాలు గూడెపు సూర్య ప్రకాష్ ఏ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నేడు అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ నిధులు విడుదల

## జిల్లాలో 1,44,222 మంది రైతులకు వర్తింపు -జిల్లావ్యాప్తంగా రూ.101.14 కోట్లు రైతుల ఖాతాల్లో జమ: జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

పాడేరు,నవంబర్18,ప్రభాతవార్త:



అన్నదాత సుఖీభవ- పిఎం కిసాన్ పథకం కింద జిల్లావ్యాప్తంగా రూ.101.14 కోట్ల నిధులు 1,44,222 మంది రైతుల ఖాతాల్లో నేడు జమ కానున్నట్లు జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ తెలిపారు. అరకువాలీ నియోజక వర్గంలో రూ. 38.95 కోట్లు, పాడేరు నియోజక వర్గంలో రూ.33.94 కోట్లు, రంపచోడవరం నియోజక వర్గంలో 28.23 కోట్లు, వెరసి మొత్తం: రూ.101.14 కోట్లు 2వ విడత అన్నదాత సుఖీభవ, 21వ విడత కిసాన్ నిధులు విడుదల కానున్నట్లు తెలిపారు. నవంబర్ 19వ తేదీ బుధవారం మధ్యాహ్నం 01.00 గంటకు స్థానిక కాఫీ హౌస్‌లో జరిగే అన్నదాత సుఖీభవ- పిఎం కిసాన్ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు పాల్గొని నిధులు విడుదల చేస్తారని కలెక్టర్ తెలిపారు.

# గృహ నిర్మాణాల కోసం దరఖాస్తు చేసుకోండి: కొప్పిశెట్టి

(నక్కపల్లి, ప్రభాతవార్త)



పాయకరావుపేట నియోజకవర్గం 2029 వరకు ఇల్లు నిర్మించుకునే లబ్ధిదారులు తమ వివరాలను సచివాలయాల్లో నమోదు చేసుకోవాలని పాయక రావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి పీఎంఈవై కింద ?1,20,000, గ్రామీణ ఉపాధి పథకం ద్వారా 50,000 అందిస్తున్నట్టు తెలిపారు. ఈ నెల చివరి వరకు నమోదుకు అవకాశం ఉన్నందున, ఇల్లు నిర్మించుకోవాలనుకునే లబ్ధిదారులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. కూటమి నాయకులు కూడా హౌసింగ్ కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి పెట్టి, గ్రామాల్లో ప్రజలకు పూర్తి స్థాయి అవగాహన కల్పించాలని కొప్పిశెట్టి వెంకటేష్ సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు. గింజలా లక్ష్మణారావు. పిఎసిఎస్ అధ్యక్షులుదార్ల కృష్ణ, నెల్లిపూడి సర్పంచ్ సురేష్ వర్మ, కొండబాబు, గరికిన నూకరాజు, తదితరులు పాల్గొన్నారు.

# బోర్డులు తొలగింపు

నక్కపల్లి, ప్రభాతవార్త




నక్కపల్లి జాతీయ రహదారి పక్కనే ఉన్న కాగిత జాతీయ రహదారి పక్కన నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటుచేసిన టీ టైమ్ బోర్డులను హైవే నిర్వాహకులు మంగళవారం తొలగించారు. టీ టైం ఏర్పాటు విషయంలో చెట్లు తొలగించడంపై నక్కపల్లి పోలీసులకు టోల్ ప్లాజా నిర్వాహకులు, మేనేజర్ కృష్ణ స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసినదే.! ఈ మేరకు నిబంధనలను అతిక్రమించి చెట్లు నరికి వేయడమే కాకుండా టీ టైం ఏర్పాటుపై సంబంధించిన బోర్డులను హైవే సిబ్బంది తొలగించారు.

# వార్షిక ప్రణాళికలపై సమీక్ష

(నక్కపల్లి, ప్రభాతవార్త )



మండలంలోని నాలుగు రోజుల పాటు 8మండలాల వెలుగు సిబ్బందికి వార్షిక ప్రణాళిక 2026- 27 సంవత్సరంనకు ఏ విధంగా తయారు చేయాలి అనే అంశంపై శిక్షణా కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో డిపిఎంలు వెంకట రమణ, వరప్రసాద్, ఏపీఎం కళ్యాణి లు ప్రణాళికలపై పలు సూచనలు చేశారు. ఈ నాలుగు రోజుల పాటు మోడల్ మండలంగా ఎంపిక చేసిన నక్కపల్లి మండలంలో మోడల్ గా వార్షిక ప్రణాళిక ,గ్రామ సంఘం అధ్యక్షులుతో పాటు సిబ్బంది అందరూ కలిసి భాగస్వామ్య పద్ధతిలో తయారు చేసుకొని గ్రామ సంఘం లక్ష్యం ఏర్పాటు చేసుకుని ,ఆదిశ గా బడ్జెట్ తయారు చేసుకోవాలని డిపిఎం వరప్రసాద్, వెంకట రమణ శిక్షణ ఇచ్చారు. ఏపిఎం శ్రీనివాస్ ఉన్నారు.

# కమిటీ వివరాలను తహశీల్దార్‌కు అందజేత

నక్కపల్లి, ప్రభాతవార్త



మండలంలోని రాజయ్యపేట వద్ద నెలకొల్పబోతున్న బల్క్ డ్రగ్స్ పార్క్ విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల దృష్టికి రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత, జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్‌ల సారధ్యంలో కలిసేందుకు ఏర్పాటైన కమిటీ సభ్యులు వివరాలను దీక్షా శిబిరం వద్ద తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తి కి మంగళవారం అందజేశారు. ఆయన కలిసిన వారిలో జడ్పిటిసి గోసల కాసులమ్మ, ఎరుపల్లి నగేష్, గోసల స్వామి, పిక్కి నూకరాజు, కోదండరావ్ ,సత్తయ్య, బొంది చిన్న తల్లి, జామి అప్పలరాజు, కారే వెంకటేష్, చొక్కా కాశి ఉన్నారు.

# వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు

ఆనందపురం, నవంబర్ 18, ప్రభాతవార్త:



జాతీయ గ్రంధాలయ వారోత్సవాలలో భాగంగా ఆనందపురం శాఖా గ్రంధాలయం లో మంగళవారం ఉన్నత పాఠశాల విద్యా ర్థులకు వ్యాసరచన, చిత్రాలేఖనం, దేశభక్తి గేయాలు పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా లైబ్రేరియన్ అప్పారావు మాట్లాడు తూ సీనియర్, జూనియర్ కేటగిరిలాగా విద్యార్థులకు పోటీలు నిర్వహించామని ఆఖరి రోజున బహుమతులను అందజేస్తామని చెప్పారు. ఉపాధ్యాయులు త్రినాథరావు, సునీత పాల్గొన్నారు.

# అనంతుని దీపోత్సవం ఏర్పాట్లును పరిశీలించిన సి.పి.శంఖాబ్రత బాగ్చీ

పద్మనాభం, నవంబరు 18, ప్రభాతవార్త



పద్మనాభంలో ఈ నెల 19న జరగనున్న అనంతపద్మనాభస్వామి కొండ మెట్ల దీపోత్సవం ఏర్పాట్లును మంగళవారం రాత్రి విశాఖనగర పోలీసు కమీషనర్ శంఖాబ్రతబాగ్చీ పరిశీలించారు. ఆయన దీపోత్సవం జరిగే కొండ మెట్లును సందర్శించి అధికారులతో మాట్లాడారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగుండా పటిష్ఠంగా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. కొండమెట్లపై అనారోగ్యానికి గురైన భక్తులకు సత్వరమే వైద్యసేవలను అందించాలని వైద్యాధికారులకి సూచించారు. మెట్లకిరువైపుల ఎండికొమ్మలను, ఆకులను దూరంగా తొలగించాలని ఆలయ ఆదికారులను అదేశించారు. అలాగే ఉత్సవంలో డ్రోనుల పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలని ఆన్నారు. అనంతరం కొండపైన ఉన్న అనంతునిని ఆయన దర్శించుకొని పూజలు చేసారు.భక్తులు రాకపోకలపై సమీక్షించారు. కొండపైన బిక్షగాళ్లను కనిపించకుండా చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కె.రాంబాబు, డిసిపి మణికంఠ, ఏసిపి ఎస్.అప్పలరాజు, ఏడిసిపి ప్రవీణకుమార్, సి.ఐ.శ్రీధర్, ఎస్.ఐ.జామి సురేష్, నాయకులు దామోదరరావు, ఎర్రినాయుడు,తాలాడ పద్మనాభం,నాగు,ఎండిఒ కె.రూపేష్, ఏ ఈ జగన్మోహన్ పాల్గొన్నారు.

# ఆనందపురం కేజీబీవీ ఆకస్మిక తనిఖీ

## విద్యార్థినులతో కలిసి భోజనం చేసిన గంటా



ఆనందపురం, నవంబర్ 18, ప్రభాతవార్త:

భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మంగళవారం ఆనందపురం కేజీబీవీ హైస్కూల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థినిలకు అందిస్తున్న భోజనం నాణ్యత గురించి ఆరా తీశారు. భోజన పదార్థాలను పరిశీలించడమే కాకుండా విద్యార్థినిలతో కలిసి భోజనం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన పదార్థాలతో భోజనం వడ్డిస్తున్నారా? లేదా? అని విద్యార్థినిలను అడిగి తెలుసుకున్నారు. హైస్కూల్ లో తరగతి గదులు, డైనింగ్ హాల్ ఇతర సదుపాయాలు చూశారు. స్థానిక నాయకుడు ఘట్టమనేని సుభాష్ చంద్రబోస్ స్వచ్ఛందంగా హైస్కూల్ కు అవసరమైన అన్ని మౌలిక సౌకర్యాలను కల్పిస్తున్నారని ఉపాధ్యాయులు ఎమ్మెల్యేకు తెలిపారు. హైస్కూల్ లో ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకు రావాలని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాగమణి, నాయకులు లోడగల వెంకటరావు లొడగల వెంకటరమణ, స్కూల్ చైర్మన్ కోరుకుండా శివాజీ తదితరులు పాల్గొన్నారు.

# కోమటి శ్రీనుకు అభినందనల వెల్లువ

గాజువాక,నవంబర్ 19,ప్రభాతవార్త



విశాఖ వై.యస్.ఆర్.సి.పీ ఉపాధ్యక్షునిగా నియమితులైన కోమటి శ్రీనివాస రావును 87వ వార్డు కు చెందిన కణితి నాయిబ్రాహ్మణ సంఘం సభ్యులు ఘనంగా సత్కరించారు. మంగళవారం ఆయన నివాసంలో శాలువ కప్పి,పుష్ప గుచ్ఛాన్నిచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కోమటి శ్రీను మాట్లాడుతూ తనపై పార్టీ నమ్మకంతో పదవి ఇచ్చినందుకు పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని,కార్యకర్తలకు ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉంటానని,తనకు పదవి వచ్చేందుకు సహకరించిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో వడ్లపూడి ఈశ్వరావు,కణితి శ్రీనివాస రావు, కణితి అప్పలరాజు, కణితి సూరిబాబు, కణితి రాము, కణితి శంకరరావు, వడ్లపూడి రాజు, కణితి నగేష్, పెంటారావు, కొండలరావు, కణితి గోవిందరావు, కణితి అప్పలరాజు (చిట్టీ రాజు), వడ్లపూడి పద్మ, వడ్లపూడి దుర్గ, వడ్లపూడి అచ్చి యమ్మ,కింతాడ పూర్ణ,కణితి విజయ, రాము, రాజేష్, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు భాషా సంస్కృతులను కాపాడడం యువత కర్తవ్యం

గాజువాక,నవంబర్ 19,ప్రభాతవార్త :



తెలుగు భాషా సంస్కృతులను కాపాడడం యువత కర్తవ్యం అని కళా రత్న సుంకర చలపతిరావు అన్నారు. మల్కాపురం శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా మంగళవారం కవి సమ్మేళనాన్ని ఆయన ప్రారంభిస్తూ - తెలుగు రాష్ట్రాలలోని యువత తెలుగు రచనలపై దృష్టి పెట్టాలని అన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన విశాఖ జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బి. కుమార్ రాజు మాట్లాడుతూ - కవులకు ఆదరణ కలిగించడం కోసం అన్ని గ్రంథాలయాలలోనూ కవి సమ్మేళనాలను నిర్వహిస్తున్నామని అన్నారు. తెలుగు రచనలను కొనుగోలు చేయడానికి ప్రాధాన్యతనిస్తున్నామని అన్నారు. అనంతరం హృద్యంగా కవి సమ్మేళనం జరిగింది. అద్దంకి రాఘవాచార్యులు కాళిదాసు రచించిన మేఘసందేశం లోని పద్యాల పైన ప్రత్యేక ప్రసంగం చేశారు. డా.దేవులపల్లి పద్మజ చిట్ ఫండ్ చిత్రాలు,రావులపల్లి రామలక్ష్మి జయహో,మనోరంజిని జోహార్లు, శైలజ తెలుగు భాష గొప్పతనం,వైదా ఈశ్వరరావు అమ్మ,టి. రామ్మూర్తి కొత్త తరం తల్లి అనే కవితలను హృద్యంగా పాడారు. చెల్లూరి శాంబమూర్తి “కవితల లోని రకరకాలు”, కె.వి. నరసింహం “అడుగు పెట్టాను ఆర్తితో” కొయిలాడ బాబు “విశాఖ చరితం నవరసభరితం”, బి.సత్యానందరావు “విశాఖ ఉక్కు”, శ్యామల రావు తెలుగు సాహిత్యం, గ్రంథాలయ కార్యదర్శి బి. కుమార్ రాజు “సిటీ ఆఫ్ డెస్టినీ”సుంకర చలపతిరావు “అధికారం” అనే కవితలను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం జిల్లా నోడల్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి,గ్రంథాలయాధికారి వి. అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శానిటేషన్ సిబ్బంది సేవలు ఎంతో విలువైనవి

## -68వ వార్డ్ కార్పొరేటర్ గుడివాడ అనూష లతీష్

గాజువాక,నవంబర్ 19,ప్రభాతవార్త



జీవీఎంసీ 68వ వార్డులో శానిటేషన్ మహిళా కార్మికులకు ప్రతి ఒక్కరికి మూడు చీరలు, మూడు తువ్వాళ్ళ, అదే విధంగా పురుష శానిటేషన్ కార్మికులకు డ్రెస్ క్లాత్ తువ్వాళ్లు అందజేసారు. వార్డులో మంగళవారం జరిగిన కార్యక్రమంలో వార్డ్ కార్పొరేటర్ గుడివాడ అనూష లతీష్, రాష్ట్ర వైకాపా సంయుక్త కార్యదర్శి గుడివాడ లతీష్ లు పాల్గొని పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అనుష లతీష్ మాట్లాడుతూ “నగర పరిశుభ్రత కోసం శ్రమించే శానిటేషన్ సిబ్బంది సేవలు ఎంతో విలువైనవి. వారి శ్రేయస్సు, గౌరవం, అవసరాలపై దృష్టి పెట్టడం ఎంతో అవసరం” అని అన్నారు. ఈ కార్యక్రమంలో సానిటరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 50వ వార్డు శానిటేషన్ సిబ్బందికి యూనిఫామ్ అందజేత



మాధవధార, నవంబర్ 19,ప్రభాతవార్త

జీవీఎంసీ 50వ వార్డు పరిధిలో జీవీఎంసీ అవుట్సోర్సింగ్ శానిటరీ సిబ్బందికి మంగళవారం శానిటరీ ఇన్స్పెక్టర్ బొడ్డేపల్లి సుధాకర్‌తో కలిసి 50వ వార్డు కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్ యూనిఫామ్ అందించారు. పారిశుధ్య కార్మికులు ప్రజల ఆరోగ్యం కోసం ఎంతగానో పాటు పడుతున్నారని కొనియాడారు. వారికీ ఎప్పటికప్పుడు జీవీఎంసీ యూనిఫామ్, పనిముట్లు ఇస్తుందని వాటిని వినియోగించి సేవలు అందించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు సనపల శ్రావణ్ కుమార్,వార్డు శానిటరీ సూపర్వైజర్స్ సింహాచలం, గణేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# సమాజహితానికి కవుల పాత్ర కీలకం

సింహాచలం, నవంబర్ 19,ప్రభాతవార్త



సమాజహితానికి కవుల పాత్ర కీలకంగా మారిందని ప్రముఖ రచయిత ఇందూ రమణ అన్నారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు పురస్కరించుకొని మంగళవారం అడివివరం శాఖా గ్రంథాలయంలో నిర్వహించిన కవి సమ్మేళనం నకు విచ్చేసి కవితలను విశ్లేషించారు. స్థానిక జెడ్పీ హైస్కూలు తెలుగు ఉపాధ్యాయిని పద్మావతి, అఆఇఈలు, ఎక్కాలు (గేయకవిత), సచివాలయ ఉద్యోగి ఎ. శ్రీనివాస్ (మొగ్గవన్న భారతి), కోరాడ నరసింహారావు (కవిత్వం ఆదరించింది), మిద్ది అప్పారావు (మన గ్రంథాలయం) ఇందూ రమణ (పుస్తకం తెచ్చిన మార్పు) సి హెచ్ ఎస్ ఎన్ రాజు (ఆడది) దుర్గాప్రసాద్ కవితా గానం చేశారు. కవితలను ఇందూ రమణ విశ్లేషించారు. అనంతరం పాటలు పోటీలు నిర్వహించారు. లైబ్రేరియన్ ఎన్ వి నరసింహం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పాటల పోటీలకు న్యాయ నిర్ణేతలుగా కోరాడ నరసింహారావు పాలేపు బంగారు చిట్టి, మొదకొండమ్మ వ్యవహరించారు. అనంతరం కవులను ఘనంగా సత్కరించారు.

# యుజిడి పనులకు శంకుస్థాపన

ఆరిలోవ, నవంబర్ 18,ప్రభాతవార్త




జీవీఎంసీ 13వ వార్డు భగత్ సింగ్ నగర్‌లో మంగళవారం యుజిడి పనులకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు హాజరై ఆయన చేతుల మీదుగా పూజా కార్యక్రమాలతో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ 20 లక్షల రూపాయలు జీవీఎంసీ నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభిస్తున్నామని, పనులను సత్వరమే ప్రారంభించి, సకాలంలో పూర్తి చేయాలని అధికారులు అయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ, వార్డు అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు, వార్డు ప్రధాన కార్యదర్శి తురకపూడి బాలస్వామి, మహిళా అధ్యక్షురాలు మజ్జి రమణి, పార్టీ సీనియర్ నాయకులు పాత్రికొండ ధర్మారావు, యువత అధ్యక్షులు వడిసెల శ్రీను, పిఐ.బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

19-11 pg 9.qxd:19-11 pg 9.qxd 1/1/02 7:29 AM Page 1



# అందం కోసం ఆందోళనా?



ముఖానికి ఏ ఫేషియల్ చేయిస్తే బాగుంటుంది? ఫలానా క్రీము రాస్తే తెల్లగా కనిపిస్తానేమో! కళ్లకు కాటుక కాస్త తక్కువ అవ్వడం వల్లే ఫంక్షన్‌లో నేను అందంగా కనిపించ లేదు. కొంచెం హెయిర్ స్టైల్ మార్చుకుంటే బాగుండేది ఫోటోలో ఇంకా బాగా కనిపించ దాన్ని... అన్నయ్య ..

ఎంగేజ్ మెంట్కి పెళ్లికి మధ్యలో నేను బరువు పెరిగిపోయాను అందుకే అందరూ నన్నే వింతగా చూస్తున్నారు... ఇలా అమ్మాయిలు ప్రతి పరిశీలన భూతద్దంలో చూసి 'బ్యూటీ యాంగ్జైటీ'కి గురవ్వొద్దంటున్నారు నిపుణులు. అదేపనిగా ఆలోచించడం వల్ల అనారోగ్య సమస్యలూ వచ్చే అవకాశం ఉంటుందంటున్నారు. శారీరక రూపం గురించి ఎక్కువగా ఆలోచిస్తే మనలో ప్రతికూల ప్రవర్తనలకు అవకాశం ఉంటుందట. దీనికారణంగా తరచూ అద్దం ముందు నిలబడి అందాన్ని చూసుకోవడం, ఇతరులతో నా మనల్ని పోల్చుకోవడం. సమాజంలోకి ధైర్యంగా వెళ్లలేకపోవడం జరుగుతుంది. ఇలా చేయడం వల్ల నలుగురిలో కలవలేక మానసిక ఆందోళన, చికాకు స్థిర మొదలవుతాయి. కొన్నిసార్లు ఇది. బాడీ డిస్మోర్ఫిక్ డిజార్డర్(బీడీ) వంటి తీవ్ర పరిణామాలకు దారితీసింది. భవిష్యత్తులో సామాజిక, వృత్తి జీవితాలపైనా దీని ప్రభావం పడుతుంది. అంతేకాదు, బ్యూటీ యాంగ్జైటీలో డైటింగుల పేరుతో పస్తులుండటం వల్ల శారీరక రుగ్మతలు పెరుగుతున్నాయని చెబుతున్నారు. దీన్ని అధిగమించాలంటే... రోజూ సరిపడా ఆహారం తింటూనే క్రమం తప్పకుండా వ్యాయామం, ధ్యానం వంటివి చేయాలి.

# జాబ్‌లో గ్యాప్ వచ్చిందా !

**రాధ ఏడు నెలల పాపకు తల్లి. డెలివరీకి ముందు ఓ ఐటీ కంపెనీలో ఉన్నత హోదాలో ఉద్యోగం చేసేది. ప్రసవనంతర సెలవు తర్వాత ఈ మధ్యే ఆఫీసుకి వచ్చింది. వర్క్ అంతా కొత్తగా అనిపిస్తోంది. అన్నేళ్ల అనుభవం ఏమైందో అని ఆందోళన తనలో మొదలైంది.**

రాణి పరిస్థితి దీనికి భిన్నం. తను అనారోగ్యంతో 3నెలలు విరామం తీసుకోవాల్సి వచ్చింది. దీంతో పని మొత్తం గందరగోళంగా అనిపిస్తోంది. మళ్లీ మొదటి నుంచి మొదలు పెట్టాలేమో అనే ప్రశ్న తనని సందిగ్ధంలో పడేసింది. ఇది వీరి సమస్యే కాదు, వివిధ రంగాల్లో పనిచేసే ఎంతోమంది మహిళలు ఈ సవాళ్లను ఎదుర్కొంటున్నవారే. మహిళలు కెరియర్‌లో రాణించాలంటే ఇలాంటి ప్రతికూల పరిస్థితుల్లోనే తమ ఆలోచనా విధానాన్ని మార్చుకోవాలి అంటున్నారు నిపుణులు.




- విరామం తర్వాత జాబ్‌లోకి వచ్చినప్పుడు 'నేను మళ్లీ మొదటి నుంచి మొదలు పెడుతున్నా' అనే భావనతో కాకుండా 'గతంలో కంటే ఇప్పుడు మరింత మెరుగ్గా పనిచేయగలను. ఇది నాకు తెలిసిన పనే అనే పాజిటివ్ ఆలోచనతో ఉండాలట. దీనివల్ల వారిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని అంటున్నారు.
- తొలిరోజుల్లో ఎవరెవరు ఎలా పనిచేస్తున్నారు. ఎంత వేగంగా చేస్తున్నారు. ఆఫీసులో ఎలాంటి మార్పులు జరగయో తెలుసుకోవడం ముఖ్యం. జరిగిన మార్పులకు అనుగుణంగా వెంటనే నేనూ పుంజుకోవాలి అనుకుంటే ఒత్తిడి పెరిగే అవకాశం ఉంది. అందుకే పని వాతావరణాన్ని గమనించి నెమ్మదిగా వేగం పెంచుకుంటే సరి.
- కొన్నిరోజులు ఈజీ టాస్క్ లతో మొదలు పెట్టి నెమ్మదిగా పని పెంచుకుంటూ వెళ్లాలి. సందేహాలు వస్తే మెంటార్ లేదా సీనియర్ల సలహాలు తీసుకుంటే మేలు. రోజులో చేయాల్సిన పనులు టుడూ లిస్ట్‌లో రాసుకుని అనుకున్న సమయానికి పూర్తిచేసేలా చూసుకోవాలి.
- వారంలో చివరిరోజు... ఆరురోజులలో చేసిన పనులకు రివ్యూ రాసుకోవాలి. కొత్తగా నేర్చుకున్న విషయాలు, పూర్తి చేసిన పనులను నోట్ చేసుకోవాలి. ఏ పనిలో వెనుకబడి ఉన్నారో చూసుకుని వాటిపై కాస్త దృష్టి సారిస్తే మేలు. ఈ నియమాలు పాటిస్తే గ్యాప్ వచ్చినా వర్క్ కొత్తగా అనిపించదు. ప్రశాంతంగా సాగిపోతుంది. □

# కేన్సర్‌తో పోరాడి ఎవరెస్ట్ ఎక్కింది..



**పర్వతారోహణఅంటే ఇష్టమున్న చాలామంది కల ఎవరెస్ట్ అధిరోహించడం! దీనికి శారీరకంగానే కాదు.... మానసికం గానూ సిద్ధం కావాలి.అలాంటిది క్యాన్సర్‌తో పోరాడి... బలహీనపడ్డా ఆ కలలను నెరవ58 ఏళ్ల వయసులో ఈ సాహసం చేసి... విజయం సాధించారామె.**

'ఆటలు ఆడతావు. మారథాన్స్‌లో పాల్గొంటారు. వ్యాయామాలు చేస్తావు. నీకు క్యాన్సరేంటి?' చాలామంది నిర్ధారణ అయ్యాక అడిగిన ప్రశ్న ఇది. నిజానికి మా అమ్మానాన్న లిద్దరూ వైద్యులే. చిన్నప్పట్నుంచీ రొమ్ములో గడ్డలా ఉండేది. 'అదెలాగూ పెరగట్లేదు కదా! పర్లేదులే భయపడకు' అని అమ్మ ధైర్యం చెప్పేది. దాంతో నేనూ పట్టించుకోలేదు. మాది విశాఖపట్నం. చిన్నప్పట్నుంచీ ఆటల్లో చురుకు. ఇంటర్ పూర్తివ్వగానే పెళ్లైంది. మావారు ఉమేష్ నేవీలో పనిచేసి, కెప్టెన్‌గా రిటైర్ అయ్యారు. నేనూ 16 ఏళ్లపాటు ఉపాధ్యాయురాలిగా పనిచేశా. మా బాబు ఆశిష్ మర్చంట్ నేవీ ఉద్యోగి. కోడలు గర్భవతి అని 2017లో ఉద్యోగం మానేశా. వాళ్లతో ఎక్కువ సమయం గడపొచ్చు అనుకుంటే.. రొమ్ములో గడ్డ పెరగడం గమనించా. ఆసుపత్రికి వెళ్తే కేన్సర్. మరింత వ్యాపించొద్దంటే శస్త్రచికిత్స చేసి రొమ్ము తొలగించాలి అన్నారు వైద్యులు.



**చనిపోతే మేలుకున్నా ...** క్యాన్సర్ అని వినగానే డిప్రెషన్‌లోకి వెళ్లిపోయా. నాకే ఎందుకు వచ్చింది అనుకున్నా. అయినా ఎదుర్కోవాలి అని శస్త్రచికిత్స చేయించుకున్నా. ఇంట్లో వాళ్లకే ధైర్యం చెప్పా. తీరా రేడియేషన్ ప్రభావంతో కుడివైపు శరీరమంతా నల్లగా మారిపోయింది. కీమో థెరపీ చేయించుకునేటప్పుడు ఈ హింస కన్నా ప్రాణం పోతే బాగుండు అనిపించిన రోజులూ ఉన్నాయి. ఆ సమయంలో వంట, మొక్కల పెంపకం, చిత్రలేఖనం వంటి వ్యాపకాలపై ఎక్కువ దృష్టిపెట్టా. నాకు డిస్కవరీ ఛానెల్ చూడటమంటే ఇష్టం ఓసారి ఎవరెస్ట్ ట్రెకింగ్ ప్రోగ్రామ్ చూసినప్పుడు ఆసక్తి కలిగింది. నాకు 56 ఏళ్లు. ఇంట్లోవాళ్లకి చెబితే 'ఈ వయసులో, నీ ఆరోగ్యానికి ఇవన్నీ అవసరమా' అన్నారు. అయి వదలలేదు. కోరగా కోరగా రెండేళ్లకు సరేనన్నారు.

**గర్వంగా ఉంది...** అయిదు నెలలు సాధన చేశాక చేయగలననిపించింది. 12వేల అడుగుల ఎత్తులో ఉండే ఉత్తరాఖండ్ లోని 'దయారా బుగ్యాల్‌నీ అధిరోహించా. ఆ ఆత్మవిశ్వాసంతో ఎవరెస్ట్‌కి సిద్ధమయ్యా. కొంతదూరం వెళ్లేసరికి విపరీతమైన దగ్గు. వైద్యులను సంప్రదిస్తే పర్వతాల మీద జంతు విసర్జితాలే కారణమన్నారు. కొన్ని జాగ్రత్తలతో తిరిగి మొదలుపెట్టా. రోజుకు 9గం. చొప్పున ఎక్కి.. ఈ అక్టోబరు 20 నాటికి పూర్తిచేశా. ఈ పర్యటనలో చాలామంది విదేశీయులు... 85, 90 ఏళ్ల వాళ్లనీ కలిశా. ఈ వయసులోనూ ఎక్కుతున్న వాళ్లని చూసి ఆశ్చర్య మేసింది. నాకు పొడవైన జుట్టుండేది. క్యాన్సర్ నయమైన కొత్తలో గుండుతో ఉన్న నన్ను చూసి నా స్నేహితులు ధైర్యం చెప్పారు. గ్రాండ్ మదర్ కాంటెస్ట్‌లో పాల్గొనేలానూ చేశారు. ఆ పోటీలో గుండుతోనే ఆ పాల్గొని, రెండో స్థానంలో నిలిచా. అప్పుడు నాకు అండగా నిలిచిన స్నేహితులు ఇప్పుడు కూడా విజయం నీతోపాటు మాది కూడా' అంటుంటే చాలా గర్వంగా ఉంది. 40 ఏళ్ల దాటిన వాళ్లంతా తప్పనిసరిగా ఏడాదికోసారి వైద్యచికిత్సలు చేయించుకోవాలి. □

# రక్షించు స్వామి !

జనపథంలో ప్రచారంలో ఉన్న కథనాన్ని అనుసరించి.. మహాభారత యుద్ధం ప్రారంభం కావాలి ముందు కురుక్షేత్రం ఎంతో ప్రశాంతంగా ఉండేది. అలాంటి చోట ఓ పెద్ద చెట్టు మీద ఓ పిచ్చుక పిల్లలతో జీవిస్తోంది. అంత వరకూ ఎలాంటి అలజడీ లేని ఆ ప్రదేశంలో యుద్ధానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. సమర సమయం దగ్గరపడుతుండగా.. పాండవ, కౌరవ సైన్యాలు ఇరువైపులా బారులు తీరి నిలబడ్డాయి. దాంతో సైనికుల కోలాహలం, ఏనుగుల ఘీంకారాలు, గుర్రాల సకిలింపులు, యుద్ధభేరీల శబ్దాలు, వీరుల శంఖనాదాలతో ఆ ప్రాంతం దద్దరిల్లిపోతోంది. ఈ కోలాహలంతో చెట్టు మీది పిచ్చుక పిల్లలు భయంతో వణికిపోయాయి. అది చూసిన తల్లి పిచ్చుక పిల్లల్ని అక్కున చేర్చుకుంది. శ్రీకృష్ణుణ్ణి తలచుకుని మమ్మల్ని ఈ ఆపద నుంచి రక్షించు స్వామీ అంటూ ప్రార్థించింది. పిచ్చుక మొర ఆలకించిన కృష్ణుడు రథం దిగి వచ్చి.. పిచ్చుక వంక చూస్తూ భయపడకు. నీకు రక్ష సదా ఉంటుంది. ఇక్కడ యుద్ధం జరిగినప్పటికీ నీకూ నీ పిల్లలకూ ఎలాంటి ఆపద రాదు అని ధైర్యం చెప్పి అనునయించాడు. అప్పుడే అటుగా వెళ్తున్న ఏనుగు మెడలో ఉన్న మణిహారం తీసి పిచ్చుకగూడున్న చెట్టు కొమ్మ వేలాడదీశాడు. "చూడూ.. ఈ మణి ఇక్కడ ఉంటే ఎవరూ ఇటు రారు, నువ్వూ, నీ కూనలూ సురక్షితంగా ఉంటారు" అని అభయమిచ్చాడు. 18 రోజులు యుద్ధం జరిగినప్పటికీ పిచ్చుకకు, దాని సంతానానికి ఏ ఆపదా రాలేదు, భగవంతుడు మనుషులనే కాదు, సకల జీవజాలం అనుక్షణం కాపాడుతుంటాడని

# గుండెకు మేలు చేసే పానీయం



మార్కెట్లో దొరికే కూల్డ్రింక్స్ తాగటం క్షేమం కాదని వైద్యులు హెచ్చరిస్తుంటారు. అలాగని పానీయాలను మానేయాల్సిన అవసరం లేదు. ఇంట్లోనే అనేక రకాలుగా చేసుకోవచ్చు. దానిమ్మ గింజలతో ఇలా ప్రయత్నించి చూడండి.. పుదీనాదానిమ్మ ఇన్‌స్టంట్ జ్యూస్ కోసం దానిమ్మ గింజలు 2 కప్పులు, తాజా పుదీనా చారెడు పంచదార కప్పు, నిమ్మరసం 2 చెంచాలు తీసుకోవాలి. ఎలా చేయాలంటే అడుగు భాగం మందంగా ఉన్న పాత్రలో రెండు కప్పుల నీళ్లు, దానిమ్మ గింజలు, పుదీనా, పంచదార వేసి సన్న సెగ మీద పావుగంట తర్వాత సెగ తీయాలి. చల్లారాక వడకట్టి నిమ్మరసం జతచేయాలి. దీన్ని తడి లేని సీసాలో పోసి రిఫ్రిజిరేటర్‌లో భద్రం చేసుకోవాలి. తాగదలచినప్పుడు.. ముప్పావు గ్లాసు నీళ్లలో రెండు చెంచాల పుదీనాదానిమ్మ ఇన్‌స్టంట్ జ్యూస్, ఒక్క స్పూన్ సబ్జా గింజలు, చిటికెడు ఉప్పు, రెండు మూడు పుదీనా ఆకులు జతచేశారంటే చక్కటి రంగూ, రుచి ఉన్న పానీయం తాగి ఆనందించవచ్చు. గుండెకు మేలు చేస్తుంది. □

# 'ప్లే డేట్'లకు వెళ్లండి ..

**ఈ కాంక్రీట్ జంగల్ నగరాల్లో... గజిబిజి జీవనశైలిలో ఒడు దొడుకులన్నీ తట్టుకుని నిలబడాలంటే...**

తల్లిదండ్రులిద్దరూ ఉద్యోగాలు చేయాల్సిందే. సమయంతో పరుగులు పెట్టాల్సిందే. దానిలో భాగంగానే ప్రాజెక్టులూ, లక్ష్యాలూ, డెడ్‌లైన్లూ అంటూ సెలవు రోజుల్లోనూ ఇంటి నుంచే సేవలు అందించేవారు పెరుగుతున్నారు. మరి మీ అవసరం సంస్థలకేనా... మీ పిల్లల సంగతేంటి? వాళ్ల పెంపకం, కోరికల గురించి ఎప్పుడన్నా ఆలోచించారా? మీరు వాళ్లతో కలసి ఆడాలనీ, మాట్లాడాలనీ, సమయం గడపాలని ఎంతగా కోరుకుంటారో తెలుసా? వాళ్లకి సమయం కేటాయించలేకపోతున్నాం అని మీరు తెచ్చిపెట్టే బొమ్మలూ, గ్యాడ్జెట్లూ, వాళ్ల ఆశల్ని తీర్చలేవు. మీ ప్రేమాను రాగాల్ని వారికి దగ్గర చేయలేవు.



అందుకే వారానికి ఒక్కసారైనా ప్లే డేట్ కు వెళ్లమంటున్నారు నిపుణులు. పనులన్నీ పక్కనపెట్టి వాళ్లతో ఆడి పాడమంటున్నారు. ఇది పిల్లలతో బంధాన్ని బలపరచడమే కాదు... మీ ఒత్తిడిని దూరం చేస్తుంది. రోజంతా కుదరకపోతే ఉదయం, సాయంత్ర వేళల్లో అయినా దీన్ని ప్రయత్నించ మంటున్నారు. ఇద్దరు, ముగ్గురు పేరెంట్స్ కలిసి ప్లాన్ చేసుకున్నా మంచిదే. ఓ చిన్న గెట్ టుగెదర్లానూ ఉంటుంది. □

# తెర

## 'మఫ్టీ పోలీస్' ప్రేక్షకుల ముందుకు !




యాక్షన్ కింగ్ అర్జున్ ఐశ్వర్య రాజేష్'లఇన్వెస్టిగేటివ్ పర్సనల్ డ్రామా .."మఫ్టీ పోలీస్" ఈనెల 21న..ప్రేక్షకుల ముందుకు!! శ్రీలక్ష్మి జ్యోతి క్రియేషన్స్ ఎ. ఎన్. బాలాజీ ద్వారా తెలుగు విడుదల!! యాక్షన్ కింగ్ అర్జున్ సర్జ ఐశ్వర్య రాజేష్ ల పోలీస్ ఇన్వెస్టిగేటివ్ పర్సనల్ డ్రామా "తీయవర్ కులై నడుంగ" తెలుగులో "మఫ్టీ పోలీస్"గా ఈనెల 21న ప్రేక్షకుల ముందుకు రానుంది. దినేష్ లక్ష్మణన్ దర్శకత్వంలో జియస్టార్ ఆర్ట్స్ బ్యానర్ పై జి. అరుల్ కుమార్ నిర్మించిన ఈ తమిళ చిత్రాన్ని... తెలుగులో "మఫ్టీ పోలీస్" పేరుతో ప్రముఖ నిర్మాత ఎ. ఎన్. బాలాజీ...శ్రీలక్ష్మి జ్యోతి క్రియేషన్స్ ద్వారా విడుదల చేస్తున్నారు!!

## NBK111లో నయనతార



.గాడ్ ఆఫ్ ది మాసెస్ నందమూరి బాలకృష్ణ, గోపీచంద్ మలినేని, వెంకట సతీష్ కిలారు, వృద్ధి సినిమాస్ హిస్టారికల్ ఎపిక్ NBK111 లో హీరోయిన్ గా నయనతార వరుస బ్లాక్‌బస్టర్‌ల దూసుకెళ్తున్న గాడ్ ఆఫ్ ది మాసెస్ నందమూరి బాలకృష్ణ, వీరసింహారెడ్డి సంచలన విజయం తర్వాత బ్లాక్‌బస్టర్ మేకర్ గోపీచంద్ మలినేనితో మరోసారి చేతులు కలిపారు. ఈ ఇద్దరి కొలాబరేషన్ లో హిస్టారికల్ ఎపిక్ ఎన్‌బీకే111 చిత్రాన్ని ప్రతిష్టాత్మక వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై ప్రస్తుతం పాన్ ఇండియా ప్రాజెక్ట్ 'పెద్ది' సినిమా చేస్తున్న నిర్మాత వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్నారు. గోపీచంద్ మలినేని తొలిసారిగా హిస్టారికల్ డ్రామాలోకి అడుగు పెడుతున్నారు. కమర్షియల్ బ్లాక్‌బస్టర్స్ రూపొందించే తన ప్రత్యేక మాస్ టచ్‌ను ఒక భారీ చారిత్రక కథలో మిళితం చేస్తూ, నందమూరి బాలకృష్ణను ఇప్పటివరకు చూడని ఒక కొత్త అవతార్ చూపించబోతున్నారు.

## విశాల్ 'మకుటం' షూట్ పూర్తి..



వెర్సటైల్ హీరో విశాల్ స్వీయ దర్శకత్వంలో 'మకుటం' చిత్రం రాబోతోంది. సూపర్ గుడ్ ఫిల్మ్స్ బ్యానర్ మీద ఆర్ బి చౌదరి 99వ చిత్రంగా రానున్న ఈ ప్రాజెక్ట్‌కి రవి అరసు కథను అందించారు. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించిన పోస్టర్లు, గ్లింప్స్ సంచలనంగా మారాయి. ఇక తాజాగా ఈ మూవీకి సంబంధించిన అప్డేట్ ఇచ్చారు. వరుసగా 17 రోజుల పాటు నిర్విరామంగా షూటింగ్ చేసినట్టుగా ప్రకటించారు. ఈ మేరకు చిత్రయూనిట్ నుంచి ఓ ప్రెస్ నోట్‌ని కూడా రిలీజ్ చేశారు. ఎమోషన్స్, విజువల్ గ్రాండియర్, బ్రీత్ టేకింగ్ యాక్షన్‌లతో ఈ క్లైమాక్స్‌ను నెవ్వర్ బిఫోర్ ఎవ్వర్ ఆఫ్టర్ అనేలా చిత్రీకరించాం. విశాల్ స్వీయ దర్శకత్వంలో వస్తున్న ఈ మొదటి సినిమాలో ఆయన పర్ఫామెన్స్ అదిరిపోతుంది. ఇక దిలీప్ సుబ్బరాయన్ వంటి స్టంట్ కొరియోగ్రాఫర్‌తో ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌లో ఈ క్లైమాక్స్ యాక్షన్ సీక్వెన్స్‌ను చిత్రీకరించాం. 'మకుటం' మూవీకి జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తుండగా.. ఎన్.బి. శ్రీకాంత్ ఎడిటర్‌గా పని చేస్తున్నారు. దురైరాజ్ కళా దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు. ప్రఖ్యాత సినిమాటోగ్రాఫర్ రిచర్డ్ ఎం. నాథన్ కెమెరామెన్‌గా వ్యవహరిస్తున్నారు. త్వరలోనే ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు.

## నాదగౌడ దర్శకత్వంలో కొత్త చిత్రం



ప్రశాంత్ నీల్ ప్రజెంట్స్ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణంలో కీర్తన్ నాదగౌడ దర్శకత్వంలో కొత్త చిత్రం గ్రాండ్‌గా లాంచ్ ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్, బ్లాక్ బస్టర్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కొలాబరేషన్ లో యంగ్ స్టర్స్ తో కలసి సరికొత్త హర్రర్ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. కీర్తన్ నాదగౌడ దర్శకత్వంలో నవీన్ యెర్నేని, వై రవిశంకర్ నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని ప్రశాంత్ నీల్ సమర్పిస్తున్నారు. సూర్య రాజ్ వీరబత్తిని, హనురెడ్డి, ప్రీతి పగడాల ఈ చిత్రంలో ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రం పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. చిత్ర యూనిట్ సభ్యులు పూజకార్యక్రమంలో పాల్గొన్నారు.

## '12ఏ రైల్వే కాలనీ' అద్భుతంగా ఉంది : అల్లరి నరేష్



'12ఎ రైల్వే కాలనీ ' పొలిమేరలు దాటి ధమాకా సౌండ్ ఇవ్వాలని కోరుకుంటున్నాను: డైరెక్టర్ హరీష్ శంకర్ హీరో అల్లరి నరేష్ అప్ కమింగ్ థ్రిల్లర్ '12ఎ రైల్వే కాలనీ' ఎక్సయిటింగ్ ప్రమోషనల్ కంటెంట్‌తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. నూతన దర్శకుడు నాని కాసరగడ్డ దర్శకత్వం లో, శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాసా చిట్టూరి నిర్మించారు. పవన్ కుమార్ సమర్పణలో పొలిమేర మూవీ సిరీస్‌తో పాపులరైన డాక్టర్ అనిల్ విశ్వనాథ్ షోరన్నర్‌గా పనిచేస్తున్నారు. ఆయన ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, డైలాగ్స్ రాశారు. కామాక్షి భాస్కర్ల హీరోయిన్ గా నటిస్తున్నారు. నవంబర్ 21న ఈ సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ గ్రాండ్‌గా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ప్రీరిలీజ్ ఈవెంట్ లో హీరో అల్లరి నరేష్ మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. 64 సినిమాలు చేశాను. రిలీజ్ డేట్ దగ్గర పడుతుంటే టాక్ ఏంటి, ఓపెనింగ్స్ ఏమిటి ? ఎలాంటి రివ్యూస్ వస్తాయనే టెన్షన్‌గా ఉంటుంది. డైరెక్టర్ హరీష్ శంకర్ మాట్లాడుతూ... ఈ సినిమా ట్రైలర్ చూడగానే డైరెక్టర్ నాని గురించి మాట్లాడాలని పించింది. ట్రైలర్ ఎక్స్ట్రార్డినరీగా ఉంది. మ్యూజిక్ డైరెక్టర్ భీమ్స్ మాట్లాడుతూ.. నరేష్‌కి థాంక్యూ. 2011 నుంచి ఆయనతో జర్నీ చేస్తున్నాను. ఇన్ని పాటలు చేయడానికి ఒక పాట ప్రాణం పోతుంది. హీరోయిన్ కామాక్షి మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. ఈ సినిమాకు పని చేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. నేను డాక్టర్‌గా ప్రాక్టీస్ చేస్తూనే మొదల్గా యాక్టర్‌గా ప్రయత్నించాను. అనిల్ విశ్వనాథ్ మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. హరీష్ గారికి విజయ్ గారికి విఐ ఆనంద్ గారికి అందరికీ థాంక్యూ. డైరెక్టర్ నాని మాట్లాడుతూ... మా నాన్న గారు క్యారెక్టర్ ఆర్టిస్ట్. ఇలాంటి పెద్ద వేదికల మీద మాట్లాడాలని ఆయన కోరిక. కానీ 2014లో ఆయన చనిపోయారు. నేను డైరెక్ట్ అవ్వడానికి 15 ఏళ్లు పట్టింది.

## 'రాజు వెడ్స్ రాంబాయి'కి ప్రశంసలు



అఖిల్ రాజ్, తేజస్వి జంటగా నటిస్తున్న సినిమా "రాజు వెడ్స్ రాంబాయి". ఈ చిత్రాన్ని ఈటీవీ విన్ ఒరిజినల్స్ ప్రొడక్షన్ ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తోంది. "రాజు వెడ్స్ రాంబాయి" చిత్రాన్ని డా.నాగేశ్వరరావు పూజారి సమర్పణలో డోలాముఖి సుబల్టర్న్ ఫిలింస్, మాన్ సూన్స్ టేల్స్ బ్యానర్స్ పై వేణు ఊడుగుల, రాహుల్ మోపిదేవి నిర్మిస్తున్నారు. సాయిలు కంపాటి దర్శకత్వం వహిస్తున్నారు. నవంబర్ 21న "రాజు వెడ్స్ రాంబాయి" సినిమాను వంశీ నందిపాటి ఎంటర్‌టైన్ మెంట్స్, బన్నీ వాస్ వర్క్స్ బ్యానర్స్ పై వంశీ నందిపాటి, బన్నీ వాస్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొస్తున్నారు. హీరో అఖిల్ రాజ్ మాట్లాడుతూ.. యాక్టర్ కావాలి అనేది నా డ్రీమ్. ఇంటర్ చదివిన తర్వాత ఇండస్ట్రీకి వచ్చాను. మీడియాలో యాంకర్, ఫొటోగ్రాఫర్ గా వర్క్ చేశాను. యూట్యూబ్ షార్ట్ ఫిలింస్ చేశాను. వాటిలో సఖియా, ఏవండోయ్ ఓనర్ గారు వంటి షార్ట్ ఫిలింస్ మంచి పేరు తీసుకొచ్చాయి. విందుభోజనం అనే మూవీ చేశాను. తేజస్వినీ మంచి కోస్టార్. ప్రతి సీన్ చేసే ముందు మేము ప్రిపేర్ అయ్యేవాళ్లం. హెల్దీ డిస్కషన్ ఉండేది. నా జర్నీ 2019లో బిగిన్ అయ్యింది. ఆ ఇయర్ ఒక షార్ట్ ఫిలింలో నటించాను. ఆ తర్వాత కమిటీ కుర్రోళ్లు సినిమాకు ఆడిషన్ ఇచ్చాను. నేను పుట్టి పెరిగింది రాజమండ్రిలో. "రాజు వెడ్స్ రాంబాయి"లో తెలంగాణ యాసలో మాట్లాడేందుకు మా డైరెక్టర్ సాయిలు సపోర్ట్ చేశారు. ఆయనకు ఈ కథ జరిగే ఊరి వాళ్లు ఎలా మాట్లాడుతారో పూర్తిగా తెలుసు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త

## వంద అడుగుల్లో పాతిపెట్టిన వైసీపీ దయ్యాలు బయటకు వస్తాయి :చీపురుపల్లి ఎమ్మెల్యే కళా వెంకట్రావు

చీపురుపల్లి సెప్టెంబర్ 18 ప్రభాతవార్త

అవినీతి అక్రమ సంపాదనకు అలవాటు పడిన జగన్ అండ్ కంపెనీ లను 100 అడుగుల లోతులో పాతిపెట్టిన డబ్బులు చూసేసరికి ఆత్మలు బయటకు వస్తాయని చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు ఎద్దేవా చేశారు. చీపురుపల్లి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పరిపాలన జరిపిన ఐదు సంవత్సరాలలో రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారన్నారు. గడిచిన గత ఐదేళ్ల వైసిపి పాలనలో జంగిల్ రాజు పాలన జరిగిందని అన్నారు. ఆటవిక పాలనతో ప్రజలను తప్పుతో పట్టించి ధన అర్జన ధ్యేయంగా వైసిపి జరిపిన పాలనకు ప్రజలు స్వస్తి పలికారు అన్నారు. పెద్దల నానుడు ప్రకారం ఆడ దెయ్యాన్ని 16 అడుగులు, మగ దెయ్యాన్ని 12 అడుగులు పాతి పెట్టాలి అనే నానుడికి నిదర్శంగా వైసిపి అండ్ కంపెనీ దయ్యాన్ని 100 అడుగులు పాతి పెట్టాలని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. 100 అడుగులు పాతిపెట్టిన డబ్బు కట్టలు వాసన చూసేసరికి వైసిపి దెయ్యాలు మళ్లీ బయటకు వస్తాయని ఆయన ఎద్దేవా చేశారు. తెలుగుదేశం పార్టీ నాయకులు రౌతు కామ నాయుడు ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగన రామారావు, గరివిడి మండలం మాజీ ఎంపీపీ పైల బలరాం, మాజీ ఆర్ఇసి ఎస్ చైర్మన్ ధర్నాల రామచంద్రుడు, గరివిడి నాయకులు సురేష్, చీపురుపల్లి మండలం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## 20 అడుగుల సర్వీస్ రోడ్డును నిర్మించండి..

చీపురుపల్లి నవంబర్ 18 ప్రభాతవార్త

చీపురుపల్లి పట్టణ పరిధిలో నిర్మిస్తున్న రైల్వే బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి రిక్షా కాలనీ కొత్త అగ్రహారం తదితర ప్రాంతాలకు 20 అడుగుల సర్వీస్ రోడ్డును ఏర్పాటు చేయాలని స్థానికులు చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావును కోరారు. చీపురుపల్లి లోని రైల్వే బ్రిడ్జి నిర్మాణం పనుల వద్ద ఎమ్మెల్యే కళా వెంకట్రావు వాహనాన్ని స్థానికులు నిలుపుదల చేశారు. పేదలు ధనికులు వ్యత్యాసం చూస్తూ పేదల ఇళ్లను కూలదోసి ధనికుల ఇళ్లను ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ఇరుకు రహదారిని ఏర్పాటు చేస్తున్నారంటూ పలువురు స్థానికులు ఎమ్మెల్యేకు మొరపెట్టుకున్నారు. ఎమ్మెల్యే వాహనాన్ని నిలుపుదల చేస్తూ స్థానికులు సమస్యలను వివరించినప్పటికీ ఎమ్మెల్యే కళా వెంకట్రావు కార్యాలయానికి రావాలని సమస్యను చెప్పాలని వివరించారు. వినతి పత్రాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే కళా వెంకట్రావు మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి జరుపుతారని హామీ ఇచ్చారు. స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు రౌతు కామనాయుడు, ఇజ్జిరోతు రాంబాబు, పలువురు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## మెరకముడిదాంలో గ్రంథాలయ వారోత్సవాలు



మెరకముడిదాం,నవంబర్ 18 ప్రభాతవార్త

మండలంలో మెరకముడిదాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు భాగంగా మంగళవారం గ్రంథాలయ గ్రంథాలయ వారోత్సవాలు మెరకముడిదాం నవంబరు (విశాలాంధ్ర) మండలంలో మెరకముడిదాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు మంగళవారం నిర్వహించారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థినీ విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, వృక్తుత్వ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు పరిశి నాయుడు, లైబ్రేరియన్ ఏ. బుచ్చం నాయుడు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ సిబ్బందికి ప్రజల పట్ల మర్యాద సేవా దృక్పథం తప్పనిసరి : కలెక్టర్ రాంసుందర్ రెడ్డి

బొబ్బిలి, నవంబర్ 18 ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి మంగళవారం బొబ్బిలి మండలంలోని సాయినగర్ సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడి పనితీరు, ప్రజలకు అందుతున్న సేవలను పరిశీలించారు. సచివాలయంలో సిబ్బంది హాజరు, వివిధ శాఖల సేవల అమలు, రికార్డు నిర్వహణ, ప్రజలు పొందే సంక్షేమ పథకాల స్థితిగతులపై ఆరా తీశారు. కలెక్టర్ మాట్లాడుతూ, సచివాలయ సిబ్బందికి సేవా దృక్పథం తప్పనిసరి అని, ప్రజల పట్ల మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని సూచించారు. సమయపాలన పాటించాలని ఆదేశించారు. సచివాలయ స్థాయిలో చిన్నపాటి నిర్లక్ష్యమే ప్రజలకు పెద్ద ఇబ్బందులు కలిగించే అవకాశం ఉన్నందున, ప్రతి ఉద్యోగి తన బాధ్యత పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. సేవలు అందజేయడంలో ఎలాంటి లోపాలు ఉన్నా వెంటనే సరిదిద్దాలని, ప్రజలు సమయానికి, పారదర్శకంగా సేవలు అందించడంపై దృష్టి పెట్టాలని ఆదేశించారు.

## గ్రామకంఠం హక్కు పత్రాల మంజూరుపై అభ్యంతరాల స్వీకరణ



మెరకముడిదాం, నవంబర్ 18 ప్రభాతవార్త

మండలంలో గరుగుబిల్లి గ్రామంలో మంగళవారం గ్రామ కంఠం, విస్తరించిన గ్రామ కంఠంలో ఉన్న ఖాళీ స్థలాలకు హక్కు పత్రాలు ఇవ్వడానికి ఏమైనా అభ్యంతరాలు ఉంటే స్వీకరించడానికి గ్రామంలో గ్రామ సభ నిర్వహించారు. సర్పంచ్ ఆవాల అప్పలనాయుడు ఆధ్వర్యంలో జరిగిన స్వామిత్వ గ్రామ సభలో అభ్యంతరాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఇ.గౌరి నాయుడు, ప్రత్యేక అధికారి చందక గోవిందరావు, ఎంపీటీసీ చిరంజీవి నాయుడు, వరపుల శంకర్రావు పంచాయతీ కార్యదర్శి గోర్నాయుడు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పాల ఉత్పత్తులు గ్రామీణ ప్రాంతాల వారికి చేరువ చేసేందుకే రూరల్ పార్లర్లు

విశాఖ డైరీ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్



మెరకముడిదాం, నవంబర్ 18 ప్రభాతవార్త

మండలంలో గర్భాం, మెరకముడిదాం గ్రామాల్లో మంగళవారం విశాఖ డైరీ రూరల్ పార్లర్ లను ఆ సంస్థ చైర్మన్ ఆడారి ఆనందరావు ప్రారంభించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు విశాఖ డైరీ పాల ఉత్పత్తులు చేరువ చేసేందుకు ఈ రూరల్ పార్లర్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈ పాల ఉత్పత్తులను ఉపయోగించుకొని అంతా ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. గర్భాంలో చందక రవణమ్మ రూరల్ డైరీ పార్లర్ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తాడ్డి వేణుగోపాల రావు, తాడ్డి సన్యాసినాయుడు, చందక సాంబమూర్తి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## నీలమ్మవలస జలపాతాన్ని పరిశీలించిన డి ఆర్.డి.ఏ.: పిడి సుధారాణి



పాచిపెంట, నవంబర్ 18 ప్రభాతవార్త

పాచిపెంట మండలం నీలంవలస గ్రామ సమీపంలో జలపాతాను పార్వతీపురం మన్యం జిల్లా డిఆర్డిఏ పిడి ఎం.సుధారాణి డిఆర్డిఏ సిబ్బంది తో కలసి మంగళవారం పరిశీలించారు. ఆమె పర్యాటకులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆమె మాట్లాడుతూ పర్యటకులకు సౌకర్యాలు మహిళా లబ్దిదారులను గుర్తించి రుణం మంజూరు చేసి షాప్ షాప్ పెట్టించాలని వెలుగు ఏపీఎం రెడ్డి శ్రీరాములుకు సూచించారు. గ్రాముస్తులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి రహదారి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కోరారు. పర్యాటకులను ఆకర్షించే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రమాదాలు జరగకుండా పర్యాటకులకు అవగాహన కల్పించాలని కోరారు.జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు పాచిపెంట మండలంలో అన్ని జలపాతాలు పర్యాటకులను ఆకర్షించే విధంగా చర్యలు తీసుకోవాలని ఉపాధి, వెలుగు అధికారులకు సూచించారు. ఎంపిడిఓ బివిజె పాత్రో, డిఆర్డిఎ డిపిఎంలు జయశ్రీ, ధర్మారావు, రాజ్యలక్ష్మి, శ్రీనివాసరావు, బంగారమ్మ, స్త్రీ నిధి ఏజీఎం కామరాజు వెలుగు ఏపీఎం శ్రీరాములు పాల్గొన్నారు.

## వెంగలరాయ సాగరంలో చేపపిల్లలు విడుదల



మక్కువ నవంబర్ 18 ప్రభాతవార్త

వెంగలరాయసాగర్ రిజర్వాయర్లో చేప పిల్లలను మంత్రి గుమ్మిడి సంధ్యారాణి మంగళ వారం విడిచిపెట్టారు. మత్స్యకార కుటుంబాల జీవనోపాధి, ఆర్థికాభివృద్ధి కోసం ప్రాజెక్టులో 4 లక్షల చేప పిల్లల విడుదల చేపామన్నారు. ప్రాజెక్టులో చేపలు విడిచిపెట్టి వాళ్ళ కుటుంబాలకు ఉపాధి కల్పించాం అన్నారు. మోటారు సైకిళ్లు, మోపెడ్, చేపలు నిల్వలకు ఐస్ బాక్స్, వలలు వంటివి సబ్సిడీపై ఇచ్చి, కూటమి ప్రభుత్వం వారిని ప్రోత్సహిస్తుంది. మంత్రిమాట్లాడుతూ వెంగలరావు సాగరాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ వైశాలి, మండల పార్టీ అధ్యక్షుడు వేణుగోపాల నాయుడు, ప్రాజెక్ట్ చైర్మన్ మత్స గోవిందరావు నియోజక వర్గ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## గరివిడి పశువైద్య విద్యార్థుల లఘు చిత్రానికి జాతీయ అవార్డు



గరివిడి నవంబర్,18 ప్రభాతవార్త

గరివిడి పశువైద్య కళాశాల విద్యార్థులు వన్ హెల్త్ అంశంపై రూపొందించిన లఘు చిత్రానికి జాతీయ స్థాయిలో తృతీయ బహుమతి లభించింది. దేశంలో అనేక కళాశాలలు పాల్గొన్న ఈ పోటీల్లో గరివిడి పశువైద్య కళాశాలకు చెందిన ఫిలిప్ వరుణ్ స్వీయ రచన,దర్శకత్వం వహించిన (షార్ట్ వీడియో గ్రఫీ)లఘు చిత్రం అవార్డు సొంతం చేసుకొంది. భారత వైద్య మండలి (ఐసిఎంఆర్), వెటర్నరీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా(వి.సి.ఐ), సొసైటీ ఆఫ్ మహారాష్ట్ర యానిమల్ అండ్ ఫిషరీస్ సైన్స్ కళాశాల(ఎంఏఎఫ్ఎస్యు) నేతృత్వంలో, తిరుపతి శ్రీ వేంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీ ఆధ్వర్యంలో వన్ యూత్ కాంక్లేవ్-2025 పేరిట వర్చువల్గా నిర్వహించిన పోటీల్లో గరివిడి పశువైద్య విద్యార్థులు ప్రదర్శించిన లఘుచిత్రానికి తృతీయ బహుమతి లభించింది. విద్యార్థులు అవార్డు సాధించి గరివిడి కీర్తిని జాతీయ స్థాయిలో ఇనుమడింప జేశారు. మానవ ఆరోగ్యం,జంతు ఆరోగ్యం,పర్యావరణ ఆరోగ్యం మూడు ఒక్కటే అనే ఇతివృత్తంతో సాగిన లఘు చిత్రం జీవ వైవిధ్య వ్యవస్థ లను ఐకోపించి చేయడం లక్ష్యముగా సాగి ఫిలిప్ అనిపించుకుంది. మణికంఠ, తరుణ్, హేమ్నా, మృదుల రాగిణి లు తమ తమ హావభావాలతో సజీవంగా నటించి అవార్డు సొంతం చేసుకున్నారు. తమ కళాశాల విద్యార్థులు లఘు చిత్రానికి జాతీయ స్థాయిలో అవార్డు లభించడం పట్ల కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ మక్కెన శ్రీను, ప్రజారోగ్య విభాగ అధికారి డాక్టర్ అనీ సుప్రియ, విద్యార్థి కార్యక్రమాల విభాగ అధికారి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ హర్షం వ్యక్తం చేసి అభినందించారు. విద్యార్థుల ప్రతిభను వారు కొనియాడారు.

## రబీ డ్రై షోయింగ్

ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రబంధకులు (డి. పి.యం)యం.శ్రావణ్ కుమార్ నాయుడు

గరుగుబిల్లి, నవంబర్ 18, ప్రభాతవార్త



గరుగుబిల్లి మండలం గిజబ గ్రామంలో రబి డ్రై సోయింగ్ బాగంగా, పంట మార్పిడి విధానంలో రబీలో మినుములతో పాటు కంది, ఆముదం, సజ్జ, జొన్న, గోరుచిక్కుడు, గోంగూర, ముల్లంగి, గోంగూర మొదలగు పంటలు రైతులు మిరియాల హరిబాబు, మండల అనసూర్య, భవానీ, శ్రీను మొత్తం 2.30 ఎకరాల విస్తీర్ణంలో పంటలు వెయు కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో పెట్టుబడులు తగ్గించడానికి, భూమిని సారవంతం చెందడానికి, పురుగులు తెగుళ్లు రాకుండా ఉండడానికి, పంటల అధిక దిగుబడులు సాధించడానికి పంట మార్పిడి విధానం ఏకైక మార్గం అన్నారు. ఈకార్యక్రమంలో ఎన్ఎఫ్ఏ శారద, యూనిట్ ఇంచార్జీ ప్రసాద్, వెంకట నాయుడు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## కోనూరు శివాలయంలో అన్నసమారాధన

గరివిడి నవంబర్,18 ప్రభాత వార్త

మండలంలోని కోనూరులో గల శివాలయంలో కార్తీకమాసం సందర్భంగా నిర్వహించిన అన్న సమారాధనలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నాన్ని ఆరగించారు. ఆలయ ధర్మ కర్త జిఏఎన్ రాజు, సర్పంచ్ బూడి శ్రీరాములు నాయుడు, మాజీ సర్పంచ్ వెంపడాపు రమణ మూర్తి, పాల్గొన్నారు.మహిళలు పెక్కు సంఖ్యలో పాల్గొని శివుడిని ఆరాధించారు. అభిషేకాలు చేసి తమ భక్తి ప్రపత్తు లను చాటుకున్నారు.

## పౌష్టికాహారంతోనే చిన్నారులకు మెరుగైన ఆరోగ్యం

గరివిడి నవంబర్,18 ప్రభాతవార్త



పౌష్టికాహారంతోనే బాలబాలికలకు మెరుగైన ఆరోగ్యం సమకూరుతుందని గరివిడి ఐసిడిఎస్. సిడిపిఓ. ఎన్.ఆరుద్ర అన్నారు. బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా మండలంలోని అర్తమూరు ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. వ్యక్తి గత పరిశుభ్రత,సమతుల్య ఆహారంతో పిల్లల ఆరోగ్యం మెరుగ్గా ఉంటుందన్నారు. శ్రద్ధగా చదవాలని, బాల్య వివాహాలకి దూరంగా ఉండాలని ఆమె సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.రామారావు, ఐసిడిఎస్ సూపర్ వైజర్లు మల్లాజ్యోషుల జ్యోతి, ఎస్.భారతి, పాఠశాల ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## శాఖ గ్రంథాలయంలో దేశభక్తి గేయ పోటీలు : లైబ్రరీయన్

సాలూరు నవంబర్ 18 ప్రభాతవార్త



సాలూరు పట్టణ వేద సమాజంలో ఉన్న గ్రంథాలయంలో లైబ్రరీయన్ రాధ ఆధ్వర్యంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా మంగళవారం దేశభక్తి గీతాల పోటీలు నిర్వహించారు. అలాగే పాఠశాల విద్యార్థినీలు ఇందులో పాల్గొని దేశభక్తి గేయాలు ఆలపించారు.అనంతరం లైబ్రరీయన్ మాట్లాడుతు ఈ వారం రోజులు పుస్తక ప్రదర్శన ఇంకా పుస్తక పఠన గురించి అలాగే పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు చిత్రలేఖనం,వక్తృత్వ క్విజ్ ఇంకా క్రీడలు మొదలగు కార్యక్రమాలు ఉంటాయన్నారు.అంతేకాకుండా చివరిరోజు అక్షరాస్యత దినోత్సవంతో గ్రంథాలయ వారోత్సవాలు ముగిస్తాయని తెలియజేశారు. విద్యార్థులు,గ్రంథాలయం పఠనా శ్రోతలు పాల్గొన్నారు.

## 15 లీటర్ల నాటుసారాతో వ్యక్తి అరెస్ట్



కురుపాం, నవంబర్18ప్రభాతవార్త

15 లీటర్ల నాటు సారాతో ఉన్న వ్యక్తి కిపట్టుకొని అరెస్ట్ చేసినట్లు నీలకంఠపురం ఎస్ఐ నీలకంఠారావు తెలిపారు. మంగళవారం కురుపాం మండలం పెద్దగొత్తిలి పంచాయితీలో గల సప్పగొత్తిలి గ్రామంలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించగా ఆ గ్రామానికి చెందిన బిడ్డిక సుగన్న, అనే వ్యక్తి 15 లిటర్స్ నాటు సారాతో పట్టుబడినట్లు తెలిపారు. అతనిపై కేస్ నమోదు చేసి, నాటుసారాని అదుపులోకి తీసుకొని రిమాండ్కి తరలించినట్లు ఆయన తెలిపారు. ఆయనతో పాటు ట్రైనీ ఆర్ఎస్ఐ, సిబ్బంది పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం - పెద్దింటి పూర్ణచంద్రరావు



గరుగుబిల్లి నవంబర్ 18 తర్వాత వార్త

గరుగుబిల్లి మండల కేంద్రంలో గరుగుబిల్లి పిఏసి వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రమును మండల పార్టీ అధ్యక్షులు మర దాన నారాయణ స్వామి ఆధ్వర్యంలో పిఏసిఎస్ అధ్యక్షులు పెద్దింటి పూర్ణచంద్ర సమక్షంలో ప్రారంభించారు. మండల వ్యవసాయ అధికారి టి.జోష్ణ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలు 12 కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. కొనుగోలు కేంద్రంలో రైతు మద్దతు ధర ఏ గ్రేడు రూ.2389, సాధారణ ధాన్యం ధర 2369 రూపాయలు క్వింటాకు ఇవ్వడం జరుగుతుందన్నారు. పిఏసిఎస్ అధ్యక్షులు పెద్దింటి పూర్ణచంద్రరావు మాట్లాడుతూ రైతులు పండించిన పంటను శుభ్రంగా బాగు చేసి నాణ్యతతో కేంద్రానికి పంపించిన యెడల ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర వస్తుందని, కొనుగోలు చేసేటప్పుడు ఎటువంటి దళారులకు మోసపోవద్దు అని అన్నారు. రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి మర డాన తవిటి నాయుడు, బీసీ సెల్ అధికార ప్రతినిధి మర్రపు పురుషోత్తమ నాయుడు, ఎంపీపీ ఉరిట రామారావు, సర్పంచులు ఎంపీటీసీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చేయిచేయి కలిపి... గుంతను పూడ్చి



మక్కువ నవంబర్ 18 ప్రభాతవార్త

మండల కేంద్రం నుండి దుగ్గేరు వెళ్ళే ప్రధాన రహదారిలో మావుడి వెంకటరావు రైస్ మిల్లు దగ్గర గత కొంత కాలంగా గొయ్యి ఏర్పడింది. ఈ గుంత దగ్గర వాహన దారులు నిత్యం ప్రమాదాలకు గురవుతున్నారు. ప్రమాదాలను గమనించిన స్థానిక సన్నిధానం స్వాములు స్వచందంగా మంగళ వారం పొద్దున్న గోతిని పూడ్చారు. స్వాములు గొయ్యి పూడ్చడం పట్ల వాహన దారులు హర్షం వ్యక్తం చేశారు.



## సెంచూరియన్లో నైపుణ్య శిక్షణలకు దరఖాస్తుల ఆహ్వానం

నెల్లిమర్ల, నవంబర్ 18, ప్రభాతవార్త

సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో వివిధ రకాల నైపుణ్య శిక్షణలకు సంబంధించి దరఖాస్తులను ఆహ్వానిస్తొన్నట్టు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మహంతి తెలిపారు. మంగళ వారం ఆయన తనను కలసిన విలేఖరులతో మాట్లాడుతూ నెల రోజుల నుండి మూడు నెలల కాల పరిమితి గల ఈ కోర్సులలో కొన్నింటికి ఉచితంగాను, మరి కొన్ని కోర్సులకు నామ మాత్రపు రుసుముతో శిక్షణ ఇవ్వబడుతొందన్నారు. డ్రాపవుట్, పదో తరగతి, ఇంటర్మీడియట్ , డిగ్రీ, బి.టెక్/ ఎం.టెక్ అర్హత కలిగిన విద్యార్థులకు వివిధ రకాల అడ్వాన్స్ డ్ డిప్లమో కోర్సులను ఆహ్వానిస్తొన్నట్టు తెలిపారు. పదో తరగతి విద్యార్థులకు డ్రైవింగ్, ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, వెల్డర్, సెల్ ఫోన్ రిపైర్,ల్యాబ్ టెక్నిషియన్ వంటి కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. అలాగే ఇంటర్మీడియట్ విద్యార్థులకు లాప్ టాప్ రిపైర్, సోలార్ ప్లాంట్ టెక్నీషియన్, నెట్ వర్కింగ్ అసిస్టెంట్, డిటిపి. ఫోర్ వీలర్ సర్వీసింగ్ తదితర కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. అలాగే డిగ్రీ విద్యార్థులకు ఫోరెన్సిక్ విభాగంలో కెవైసీ ప్లాంట్, క్రైమ్ సీన్ ఫొటోగ్రాఫీ అండ్ వీడియోగ్రాఫి, ఫింగర్ ప్రింట్ అనాలిసిస్ వంటి కోర్సులు ఉన్నాయన్నారు. ఇదిలా ఉండగా ఇంజనీరింగ్ విద్యార్థులకు అడ్వాన్స్ డ్ డిప్లమో కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. వాటిలో సెమికండక్టర్ అండ్ ఎలక్ట్రానిక్స్, ఆర్కిటెక్చర్, ఇంజనీరింగ్ అండ్ కన్ స్ట్రక్షన్, ఏరో స్పేస్ అండ్ యుఎవి, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్, ఆటోమేటివ్, బ్లాక్ చైన్, క్లౌడ్ టెక్నాలజీ, ఎలక్ట్రిక్ వెహికల్స్ అండ్ బిఎంఎస్, మైనింగ్, ప్రాప్ట్ ఇంజనీరింగ్ వంటి రంగాలో డిప్లమో కోర్సులు ఉన్నాయని వివరించారు.

## బినామీలపై చర్యలు తీసుకోవాలి..జిందాల్ అవినీతిపై దర్యాప్తు చేయాలి.

శృంగవరపుకోట,నవంబర్18,ప్రభాతవార్త..



బినామీలుపై చర్యలు తీసుకోవాలని జిందాల్ అవినీతిపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేపట్టాలని జిల్లా రైతు సంఘం ఉపాధ్య క్షుడు చల్లా జగన్ తెలిపారు. మండలంలోని బొడ్డవరలో నిర్వహిస్తున్న జిందాల్ నిర్వాసితుల నిరసన నిరాహారదీక్షల కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ భూములు లేకపోయినా అప్పట్లో కొంతమంది వ్యక్తులు జిందాల్ సంస్థ అధికారులతో చేతులు కలిపి అక్రమంగా 12మంది బినామీల పేర్లు సృష్టించి సుమారు రూ.36లక్షల తీసుకున్నారని అంతేకాకుండా ఆర్ఆర్ ప్యాకేజీ కింద సంస్థ నుంచి ప్రతీ నెల వేలల్లో జీతం భత్యాలు అందుకుంటున్నారని ఆరోపించారు. మొత్తం జిందాల్ సంస్థ అవినీతిపై సీబీఐ దర్యాప్తు చేయించాలని అప్పుడే నిజాలు బయటకు వస్తాయన్నారు.రైతులకు న్యాయం చేసేవరకు జిందాల్ పై పోరాటం సాగిస్తామన్నారు.

## నషా ముక్త్ భారత్ అభియాన్ " దేశవ్యాప్త ప్రచారం : కమీషనర్



సాలూరు నవంబర్ 18 ప్రభాతవార్త

భారతదేశాన్ని మాదకద్రవ్యాల వ్యసనం నుండి విముక్తి చేసే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా చేపట్టిన "నషా ముక్త్ భారత్ అభియాన్" ప్రోగ్రామని కమీషనర్ టి.టి. రత్నకుమార్ క్లారిటీ ఇచ్చారు.మంగళవారం కమీషనర్ ఆధ్వర్యంలో మున్సిపల్ ఆఫీస్ ఆవరణలో అధికారులు సిబ్బంది ఈ ప్రోగ్రాం నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతు దేశంలో ప్రజలు అలాగే ముఖ్యంగా యువత మాదకద్రవ్యాల అలవాటుకు బానిసై తమ జీవితాలు నాశనం చేసు కుంటున్నారన్నారు.అలాగే మానసిక ఆరోగ్య సమస్యలు, దీర్ఘకాలిక వ్యాధులు,సామాజిక సమస్యలు ఇంకా జీవనోపాధిని కోల్పోయి చివరికి ప్రాణాలు కూడా కోల్పోతున్నారని స్పష్టం చేశారు. శానిటరీ ఇన్స్పెక్టర్ ఎల్.బాలకృష్ణ,మేనేజర్ శివప్రసాద్ సచివాలయ సెక్రటరీలు శానిటరీ సూపర్వేజర్లు,పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు

## విశాఖ డైరీ పార్లర్ను ప్రారంభించిన చైర్మన్ ఆనందరావు



దత్తిరాజేరు నవంబర్ 18 ప్రభాతవార్త

మండలంలోని పెదమానాపురం కూత వేటు దూరంలో జాతీయ రహదారి ఆనుకొని వి సన్యాసిరావువిశాఖ డైరీ షాపును ఆ సంస్థ చైర్మన్ ఆడారి ఆనందరావు మంగళవారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు విశాఖ డైరీ పాల ఉత్పత్తుల సేవ చేసేందుకు రూరల్ పార్లర్ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు పాల ఉత్పత్తులు ప్రజలందరూ విశాఖ డైరీ సేవలను ఉపయోగించుకొని అంత ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో మేనేజర్ రామచంద్రరావు సింహాద్రి నాయుడు వేణుగోపాల్ సూపర్వైజర్లు పాల ఉత్పత్తి సంఘం సర్పంచులు ఆరవత్పత్తిదారులు పాల్గొన్నారు.

## ఇల్లు మంజూరుకు హౌసింగ్ అధికారులు సర్వే

హౌసింగ్ ఏఈ అఖిల్ నాయుడు, వర్క్ ఇన్స్పెక్టర్ భాస్కరరావులు -ఈనెల 30వ తేదీలోగా దరఖాస్తులు అందజేయాలి



గరుగుబిల్లి, నవంబర్ 17, ప్రభాతవార్త

ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ పథకం 2.0 కింద ఇంతవరకు ఇల్లు లేని వారికి ఇల్లు మంజూరు నిమిత్తం గ్రామ పంచాయ తీల పరిధిలో మండల గృహ నిర్మాణ శాఖ అధికారులతో పాటు గ్రామ సచి వాలయాల ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఉమ్మడిగా సర్వే నిర్వహిస్తున్నారు. ఈమేరకు మండల పరిధిలోని ఆయా గ్రామ పంచాయతీల్లో స్థలము ఉండి ఇల్లు లేని వారు దరఖాస్తులు అందజేసిన మేరకు పక్కా గృహాలు మంజూరు నిమిత్తం సర్వే చేపట్టడం జరుగుతుందని మండల గృహ నిర్మాణ శాఖ ఏఈ వంగపండు అఖిల్ నాయుడు, వర్క్ ఇన్స్పెక్టర్ మరిశర్ల భాస్కరరావులు తెలిపారు. పక్కా గృహాలు కావలసినవారు భార్య, భర్తల ఆధార్ జిరాక్స్ కాపీలతో పాటు బ్యాంక్ అకౌంట్, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు, కుల ధ్రువీకరణ, ఆదాయ ధ్రువీకరణ పత్రాలతో పాటు ఆధార్ కార్డుకు లింకు అయిన మొబైల్ నెంబర్ ను అందజేయాలన్నారు. అదే విధముగా ఇల్లు మంజూరు నిమిత్తం గ్రామ సచి వాలయంలో అదే విధంగా మండల కేంద్రంలోని గృహ నిర్మాణ శాఖ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయ డం జరుగుతుందని పేర్కొన్నారు.

## క్రీడలు స్నేహ పూర్వకంగా ఆడాలి



కురుపాం, నవంబర్18ప్రభాతవార్త

క్రీడలు స్నేహపూర్వకంగా ఆడాలని ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్యే తోయిక జగదీశ్వరి అన్నారు .మంగళవారం అండర్ - 14 జిల్లా స్థాయి బాల బాలికల క్రీడా ఎంపికలను ప్రారంభించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తోయిక జగదీశ్వరి అన్నారు. మంగళ వారం గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో హెచ్ గ్రౌండ్ క్రీడా మైదానంలో ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్-14, జిల్లా స్థాయి బాలబాలికల వాలీబాల్ క్రీడా ఎంపికలను ప్రారంభించారు. ముందుగా రిబ్బన్ కట్ చేసి, వాలీబాల్ సర్వీస్ చేసి క్రీడా ఎంపికలను ప్రారంభించారు. బాల బాలికలు స్నేహపూర్వకంగా ఎంపికలో పాల్గొనాలని అన్నారు. ఈ పోటీల్లో ఉమ్మడి జిల్లాలోని నాలుగు డివిజన్లు( విజయనగరం, పార్వతీపురం, బొబ్బిలి, చీపురుపల్లి)లో గల పాఠశాలల నుండి బాల బాలికలు పాల్గొంటున్నారని తెలిపారు. జిల్లా స్థాయిలో ఎంపికైన జట్లు గుంటూరు జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొంటారనిన్నారు. ఏఎంసీ చైర్పర్సన్ కడ్రక కళావతి, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్, ఎంఈఓ-2 భీముడు, తహసిల్దార్ శేఖరం, బిజెపి ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు నిమ్మక సింహాచలం, బిజెపి మండల కన్వీనర్ కడ్రక అప్పలస్వామి, మాజీ కన్వీనర్ పాడి సుదర్శన్ రావు, స్కూల్ గేమ్స్ సెక్రెటరీ కె నాగమణి, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం కార్యదర్శి పి చంద్రమోహన్, పార్వతీపురం డివిజన్ ఇంచార్జ్ వైకుంఠరావు, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం గౌరవాధ్యక్షులు వాసుదేవరావు, కురుపాం నియోజకవర్గ గేమ్స్ ఇంచార్జ్ మాధవరావు, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు ఎన్ మాధవరావు, సురేష్, గిరి, మురళి, దొరబాబు, కురుపాం, గుమ్మలక్ష్మీపురం వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడీ కేంద్రాల పరిశీలన

దత్తరాజేరు నవంబర్ 18 ప్రభాతవార్త

మండలంలోని ఐ.సిడిఎస్ పి.డి టి విమలారాణి చినకాద గడసాం టీ బూర్జువలస 5అంగన్వాడి కేంద్రాలను మంగళవారం పరిశీలించారు. ముందుగా పిల్లలు హాజరు రికార్డులను పరిశీలించారు ఫ్రీ స్కూల్ పిల్లలుకు పిపి వన్ పి పి టు యొక్క రోజువారి పంపించే ఆదర్శ సేల యొక్క సిలబస్ పిల్లలకి చెప్పాలని ఆమె తెలిపారు పిల్లల్లో మేధాశక్తిని పెంపొందించే విధంగా నేర్పించాలన్నారు గర్భిణీ బాలింతలకు ఫీడింగ్ క్రమం తప్పకుండా ఇవ్వాలన్నారు ఆమె వెంట సూపర్వైజర్లు శకుంతల ఇంద్రభవానీ అంగన్వాడి కార్యకర్తలుపాల్గొన్నారు

## తారకరామ తీర్థ సాగర్ నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలి : ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ బంగార్రాజు

నెల్లిమర్ల నవంబర్ 18 ప్రభాతవార్త



తారకరామ తీర్థ సాగర్ రిజర్వాయర్ నిర్మాణంలో భాగంగా సరిపల్లి గ్రామానికి చెందిన నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలని ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగారు రాజు జిల్లా కలెక్టర్ రామసుందర్ రెడ్డిని కోరారు. నిర్వాసిత రైతులు, సారిపల్లి గ్రామ పెద్దలతో కలిసి ఆయన మంగళవారం జిల్లా కలెక్టర్ కలిసి వినతిపత్రం అందజేశారు. రిజర్వాయర్ సర్ ప్లస్ కాలువ నిర్మాణానికి సేకరించిన 15.40 ఎకరాల భూమికి సంబంధించి రైతులకు రావాల్సిన నష్టపరి హారం చెల్లింపులను తక్షణమే చేయాలని ఆయన కలెక్టర్ సూచించారు. కలెక్టర్ను కలిసిన వారిలో బంగారు రాజుతో పాటు టిడిపి సీనియర్ నాయకుడు గేదెల రాజారావు, బోను మహంతి ఆదినారాయణ, సారిపిల్లి బాబురావు, సారిపల్లి గోపాల మూర్తి, ఆల్తి ప్రకాష్ రావు, సారిపల్లి నాగరాజు, బోను మహంతి ప్రభాకర్ రైతులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ను విజయవంతం చేయండి : మెజిస్ట్రేట్ ఏ.విజయరాజ్ కుమార్



గజపతినగరం, నవంబర్ 18,ప్రభాతవార్త

వచ్చే నెల 13వ తేదీన జరగనున్న జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని స్థానిక ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఏ. విజయ్ రాజ్కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక కోర్ట్ ప్రాంగణంలో బార్ అసోసియేషన్ న్యాయవాదులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, దీర్ఘకాలికంగా పరిష్కారం కానీ కేసులను, ఈ లోక్ అదాలత్లో పరిష్కారమయ్యేలా న్యాయవాదులు తమ వంతు ప్రయత్నం చేయాలని సూచించారు. కక్షిదారులకు రాజీయే రాజమార్గం అని తెలియ చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ న్యాయవాదులు ఉప్పలపాటి రమేష్రాజు, గండి విద్యాసాగర్, లక్ష్మణరావు, సాయి శేఖర్, రాంబాబు, శీరవాసు, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో సంస్థాగతంగా బలమైన పార్టీ తెదేపానే రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చింతల

రామభద్రపురం, నవంబర్ 18,ప్రభాతవార్త



దేశంలోనే ఏ రాజకీయ పార్టీకి సంస్థాగతంగా లేని కమిటీలతో కోటి మంది దాటి సభ్యులతో బలంగా ఉన్న రాజకీయ పార్టీ తెలుగు దేశం పార్టీయేనని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి చింతల రామక్రిష్ణ అన్నారు. మంగళవారం ఉదయం స్థానిక మండల పార్టీ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన మండల పార్టీ అధ్యక్షుడు, కమిటీ, అనుబంధ విభాగాల నాయకులను ఘనంగా సత్కరించారు. ముఖ్యఅతిథిగా హాజరైన రామక్రిష్ణ మాట్లాడుతూ దివంగత అన్న నందమూరి తారక రామా రావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలోనే కాదు దేశంలోనే గ్రామ కమిటీల నుండి రాష్ట్ర కమిటీల వరకు ఎన్నుకుంటూ జాతీయ పార్టీలను మించి పటిష్టమైన పార్టీగా గుర్తింపు పొందిందని అన్నారు. పార్టీ ఆదేశానుసారం గ్రామ,మండల కమిటీలను,క్లస్టర్,బూత్ ఇన్చార్జిలను నియమించి శాషనసభ్యులు బేబీనాయన ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేసారని వారందరికీ అభినందనలు తెలిపారు. నూతన కమిటీతో పాటు నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షుడు పప్పల దాలినాయుడు, వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి నడిపల్లి రాజేష్, మండల తెలుగుయువత అధ్యక్ష, కార్యదర్శులు కొయ్యాన శ్రీను,బెవర సురేష్,మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు చొక్కాపు రమలను సత్కరించారు. స్థానిక సర్పంచ్ రవ్వా ఈశ్వరరావు, కొత్తరేగ,కోటశిర్లాం, సోంపురం, తారాపురం సర్పంచ్లు చొక్కాపు మురళి,తాడ్డి శ్రీనివాసరావు,చొక్కాపు అప్పలనాయుడు,బెవర సీతారాం మండల నాయకులు సిరిపురపు శ్రీనివాసరావు,యోగినాయుడు లచ్చిపాత్రుని అప్పన్న,పల్ల చంద్రరావు,నల్ల కూర్మారావు స్థానిక నాయకులు,యువత పాల్గొన్నారు.

## విజ్ఞాన భారతి పాఠశాలలో ఘనంగా సప్తశక్తి సంఘం కార్యక్రమం

కురుపాం నవంబర్18 ప్రభాతవార్త

కురుపాం విజ్ఞాన భారతి ప్రైమరీ పాఠశాలలో'సప్తశక్తిసంగం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు . మంగళవారం విజ్ఞాన భారతి ద్వారా యోజన చేయబడిన సప్త శక్తి సంఘం 155 మాతమూర్తుల సమక్షములో ఘనంగా నిర్వహించారు. సప్త నారీ శక్తులు శ్రీ, వాక్కు, స్మృతి, మేధ, దృతి, క్షమ, కీర్తి రూపంలో విద్యార్డులు వేషధారణ భాషణం చేశారు. మ్యుఖ్య వక్తలయిన గౌటారి సంతోషి , బోటు స్వాతి కుటుంబ విలువలు, పర్యావరణం గూర్చి మహిళలకు వివరించారు. ప్రధాన వక్త, సన్మాన గ్రహీత డాక్టర్ అజ్జాడ భాగ్యశ్రీ నైతిక విలునలు, జీవన విలువలు, హిందు పండగలు గురించి వివరించారు.

శ్రీకాకుళం వార్త



## సాఫ్ట్‌వేర్ ఉద్యోగి కిరణ్ కుమార్ దాతృత్వం



సంతబొమ్మాళి, నవంబర్ 18 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం, ఆకులతివానిపేట గ్రామానికి చెందిన ఇచ్ఛాపురం తవిటన్న కుమారుడు ఇచ్ఛాపురం యోగి గత కొద్ది కాలంగా బోన్ క్యాన్సర్ అనే ప్రాణాంతక వ్యాధితో బాధపడుతున్నాడు. అతని శస్త్రచికిత్సకు 25 లక్షల రూపాయలు అవుతుందని వైద్యులు తెలిపారు. మనబడి వెల్ఫేర్ అసోసియేషన్, వల్లేవలస ద్వారా విషయం తెలుసుకున్న అమెరికాలో నివాసం ఉంటున్న సాఫ్ట్వేర్ ఉద్యోగి శీర్ల కిరణ్ కుమార్, యోగి వైద్యానికి పదివేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. కిరణ్ చేసిన సహాయానికి కుటుంబ సభ్యులు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మనబడి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు రెడ్డి సూరిబాబు మాస్టర్,గేదెల శివారెడ్డి, ఇప్పిలి అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

పాతపట్నం, నవంబర్ 18 ప్రభాతవార్త:



పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలో సోమవారం సాయంత్రం జనసేన నాయకులు, సుడా ఛైర్మన్ కొరికాన రవికుమార్, భవాని దంపతుల ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి మహా పడిపూజ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేరళ రాష్ట్రం నుంచి అయ్యప్ప స్వామి దేవాలయ అర్చకులు యం.యన్ రేజికుమార్ నంబూది హాజరై మేళతాళాల నడుమ స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలతో మహా పడి పూజా మహోత్సవాన్ని ప్రారంభించారు. పాతపట్నం పరిసర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో అయ్యప్ప స్వామి దీక్ష చేస్తున్న భక్తులు, స్థానిక ప్రజలు ఈ పూజలో పాల్గొన్నారు. విద్యుత్ అలంకరణ నడుమ ఆర్కెస్ట్రాలో భజన పాటలు, శరణుఘోషలతో అత్యంత వైభవంగా ఈ పడి పూజా మహోత్సవాన్ని నిర్వహించారు. అయ్యప్ప స్వామి పూజ కోసం వేసిన ఆలయ నిర్మాణపు సెట్, పూల అలంకరణలు, లైట్ సెట్టింగ్‌లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కొరికాన రవికుమార్ భవాని మాట్లాడుతూ అయ్యప్ప స్వామిపై అంకితభావంతో ఈ మహా పడిపూజను నిర్వహించామని, నియోజకవర్గ ప్రజలు అష్టైశ్వర్యాలు, సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవితం సాగించాలని స్వామి వారిని ప్రార్థించామని వారు తెలియజేశారు. పూజానంతరం భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ మహాపడి పూజా మహోత్సవానికి ఎమ్మెల్యే మామిడి గోవిందరావు, బీజేపీ జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు, కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మేలు రకం పశువులతోనే అధిక ఆదాయం



కోటబొమ్మాళి, నవంబర్ 18 ప్రభాతవార్త:

స్వయం సహాయక సంఘ సభ్యులు మేలి రకమైన పశువులు కొనుగోలు చేసి తద్వారా అధిక ఆదాయం సంపాదించి కుటుంబ జీవన ప్రమాణ స్థాయి పెంచుకోవాలని పశు సంవర్ధకశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ లోకనాథం అన్నారు. మండల సమైక్య కార్యాలయంలో 517 జీవోపై పశుసంవర్ధక శాఖ సిబ్బంది మరియు వెలుగు సిబ్బందికి మంగళవారం సమన్వయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. సమావేశంలో పశువులు ఇన్సూరెన్స్ మరియు కొనుగోలులో పాటించవలసిన ప్రమాణాలు గుర్చి అసిస్టెంట్ డైరెక్టర్ మరియు వెటర్నరీ డాక్టర్స్ కిరణ్ ప్రజ్ఞ చైతన్య వివరించారు. గ్రామ స్థాయిలో పశుసంవర్ధక శాఖ సిబ్బంది మరియు వెలుగు సిబ్బంది సమన్వయంతో పని చేసినట్లయితే పశుసంపద పెరిగి కుటుంబ ఆదాయం పెరుగుటకు ఉపయోగకరంగా ఉంటుందని వివరించడం జరిగింది. అసిస్టెంట్ డైరెక్టర్ పశుసంవర్ధక శాఖ లోకనాథం, వెటర్నరీ డాక్టర్స్ కిరణ్, ప్రజ్ఞ చైతన్య, ఏపీఎం టి.సూర్యనారాయణ, మండల సమైక్య సెక్రటరీ బి.అన్నపూర్ణ, సీసీలు, సచివాలయ వెటర్నరీ అసిస్టెంట్లు, వివోఏలు పాల్గొన్నారు.

## అమ్మవారి కాలనీలో మంచినీటి పైప్‌లైన్‌కు మరమ్మతులు



రాజాం, నవంబర్ 18, ప్రభాతవార్త

**వార్త ప్రభావం**

రాజాంలోని అమ్మవారి కాలనీలో ప్రధాన మంచినీటి పైప్ లైన్ లీక్ అవ్వడంతో మంచినీళ్ల సరఫరా సరిగ్గా జరగకపోవడంతో ఇటీవల వార్త దినపత్రికలో వెలువడిన కథనానికి మున్సిపల్ అధికారులు సత్వరమే స్పందించి మరమ్మతులకు గురైన ప్రధాన మంచినీటి పైప్ లైన్‌ను సరి చేసే క్రమంలో చర్యలు చేపడుతున్నారు.

## ఘనంగా కుంకుమ పూజలు



కంచిలి, నవంబర్ 18 ప్రభాతవార్త

కంచిలి మండలం మఖరాంపురం గ్రామంలో గల షిరిడి సాయి మందిరంలో కుంకుమ పూజలు చేశారు. మంగళవారం సుబ్రహ్మణ్యం స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా మహిళలచే ప్రత్యేక పూజలతో పాటు హోమం, కుంకుమ పూజలు కూడా జరిపారు. ఈ కార్యక్రమంలో కవిటి ఎంపీపీ కడియాల పద్మ కూడా పాల్గొన్నారు.

## నేడు అన్నదాత సుఖీభవ నిధులు విడుదల

### జిల్లాలో 1,22,260 మంది రైతులకు వర్తింపు -జిల్లావ్యాప్తంగా రూ.83.87 కోట్లు రైతుల ఖాతాల్లో జమ : జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి

వీరఘట్టం, నవంబర్ 18 ప్రభాతవార్త



అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ పథకం కింద జిల్లావ్యాప్తంగా రూ.83.87 కోట్ల నిధులు 1,22,260 మంది రైతుల ఖాతాల్లో నేడు జమ కానున్నట్లు జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి మంగళవారం తెలిపారు. పాలకొండ నియోజకవర్గంలో రూ. 22.75 కోట్లు, కురుపాం నియోజకవర్గంలో రూ.26.94 కోట్లు, పార్వతీపురం నియోజక వర్గంలో రూ.17.20 కోట్లు, సాలూరు నియోజకవర్గంలో రూ.16.98 కోట్లు వెరసి మొత్తం రూ.83.87 కోట్లు నిధులు విడుదల కానున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పాచిపెంట మండల కేంద్రంలోని మార్కెట్ యార్డు ఆవరణలో జరిగే కార్యక్రమంలో పాల్గొని నిధులు విడుదల చేస్తారని అన్నారు. సాలూరు నియోజక వర్గంలోని ఏఎంసి ప్రాంగణంలో, పార్వతీపురం నియోజకవర్గంలోని అడ్డపుశిలలో, పాలకొండ నియోజక వర్గంలోని వీరఘట్టం ఏఎంసి ప్రాంగణంలో జరిగే అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు పాల్గొని నిధులు విడుదల చేస్తారని కలెక్టర్ తెలిపారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



కంచిలి, నవంబర్ 18 ప్రభాతవార్త:

స్థానిక కంచిలి శాఖ గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా మంగళవారం విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలను జిల్లా పరిషత్ హై స్కూల్ వైస్ చైర్మన్ (మాజీ) ఎం.లత, సిబ్బంది చంద్ర మోహన్, లక్ష్మిలు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమం గ్రంథాలయ అధికారి ఎం.ధర్మారావు ఆధ్వర్యంలో నిర్వహించారు.

## విద్యార్థులకు పాటల పోటీలు



పాతపట్నం, నవంబర్ 18 ప్రభాతవార్త :

పాతపట్నం శాఖా గ్రంథాలయం ఆధ్వర్యంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా మంగళవారం పాటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మహేంద్ర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మెట్ట ఆంజనేయులు ముఖ్య అతిథిగా నిర్వహించగా 18 మంది విద్యార్థులు ఈ పోటీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పాటలు, సంగీతం మనిషి యొక్క సృజనాత్మను వెలికి తీస్తాయని, మానసిక ఆనందానికి సంగీతం ఎంతో దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత గ్రంథాలయాధికారి కాళ్ళ రాజు, శాఖా గ్రంథాలయ అధికారిణి డి.సాయమ్మ, సహాయకులు గుడియా సోమేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కురుడు పాఠశాలలో 14మంది జాతీయ నాయకులు విగ్రహాలు అవిష్కరణ



కోటబొమ్మాళి, నవంబర్ 18 ప్రభాతవార్త:

మండలం కురుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పలువురు దాతల సహాయంతో ఏర్పాటు చేసిన 14 మంది జాతీయ నాయకులు విగ్రహాలను జిల్లా విద్యా శాఖాధికారి ఎ.రవిబాబు మంగళవారం ప్రారంబించారు. ఆయన మాట్లాడుతు ఇంతమంది నాయకులు విగ్రహాలు ఏర్పాటు చేయటం ఈ పాఠశాలలోనే చూసానని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అచ్చుతరావు దొర, నాళ్ళ ఆదినారాయణ, జి.నర్సింగరావు, టెక్కలి విద్యాశాఖాదికారి విలియన్స్‌తో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజా దర్బార్



పాతపట్నం, నవంబర్ 18 ప్రభాతవార్త:

పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు క్యాంపు కార్యాలయంలో మంగళవారం ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజల సమస్యలను ఎమ్మెల్యే గోవిందరావు నేరుగా అడిగి తెలుసుకున్నారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## నేడు ఫుడ్ స్టాల్స్, ఆటో నిర్వాహకులతో సమావేశం

సీతంపేట, నవంబర్ 18 ప్రభాతవార్త

సీతంపేట ఐటిడిఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్టీఆర్ అడ్వెంచర్ పార్కులో అద్దె ప్రాతిపదికన ఫుడ్ స్టాల్స్ ఏర్పాటు చేసుకొని నిర్వహించుటకు ఆటో నిర్వాహణకు దరఖాస్తులు చేసుకున్న నిర్వాహకులు బుధవారం ఉదయం 10 గంటలకు ఎన్టీఆర్ అడ్వెంచర్ పార్కుకు హాజరు కావాలని ఐటీడీఏ ఇన్‌చార్జ్ పీవో పవార్ స్వప్నిల్ జగన్నాథ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్టీఆర్ అడ్వెంచర్ పార్క్ లోపల ఫుడ్ స్టాల్స్, సీతంపేటకు వచ్చే పర్యాటకులను ఆటోలో తిప్పుటకు ఆసక్తి కలిగిన ఆటో నిర్వాహకులు హాజరు కావాలని తెలిపారు.

## న్యాయమూర్తి చొరవతో బాలికకు విముక్తి

### రెండేళ్లుగా చీకటి గదిలోనే బాలిక .. బాహ్య సమాజంపై భయంతో ఇంటిలో పెట్టి తాళం వేసిన తల్లి



ఇచ్ఛాపురం, నవంబర్ 18 ప్రభాతవార్త:

అది నిత్యం రద్దీగా ఉండే జంక్షన్. రాత్రి పగలు తేడా లేకుండా జనసంచారంతో ఉండే ప్రాంతం. అటువంటి చోట పక్క ఇంటికి కూడా తెలియకుండా రెండేళ్లుగా ఓ బాలిక చీకటి గదిలోనే మగ్గిపోతుంది. మానసిక పరిస్థితి బాగోలేని ఓ తల్లి సమాజంలో జరుగుతున్న ప్రస్తుత సంఘటనల దృష్ట్యా తండ్రి లేని ఆ పాపకు రక్షణగా నిలవాలని బయటకు వెళ్లనీయకుండా ఇంటిలోనే బంధించి ఉంచింది. విషయం బయటకు పొక్కడంతో ఏకంగా జూనియర్ సివిల్ జడ్జి రంగంలోకి దిగి బాలికకు విముక్తి కల్పించి స్టేట్ హోంకు తరలించారు.



వివరాల్లోకి వెళితే పట్టణ పోలీస్ స్టేషన్ పరిధి 16వ వార్డు రైల్వేస్టేషన్ జంక్షన్ వద్ద ఉళ్ల భాగ్యలక్ష్మి నివాసం ఉంటుంది. 2007లో కటక్‌కు చెందిన నర్సింహరాజుతో వివాహం జరిగింది. 2009లో మౌనిక అనే అమ్మాయి జన్మించింది. పదేళ్ల క్రితం భర్త చనిపోవడంతో భాగ్యలక్ష్మి ఇచ్ఛాపురంలోనే ఉంటుంది. కూతురుని ఓ ప్రైవేట్ పాఠశాలలో చదివించింది. అప్పటి నుంచి మానసికంగా వేదన చెందుతున్న తల్లి కూతురుని బయటకు పంపితే ఎవరైనా ఏమైనా చేస్తారేమోనని భయంతో ఇంటిలోనే ఉంచసాగింది. 2022లో స్కూల్ మాన్పించి అప్పటి నుంచి ఇంటిలోనే పెట్టసాగింది. ప్రభుత్వం నుంచి వస్తున్న వితంతు పింఛనుతోనే కుటుంబం జీవనం సాగిస్తోంది. తల్లి బయటకు వెళితే ఇంటికి తాళం వేసి వెళ్లేది. విషయం గమనించిన అంగన్వాడీ కార్యకర్త ఐసిడిఎస్ పీఓకు సమాచారం ఇచ్చారు. వెంటనే రక్షణ కోసం స్థానిక జూనియర్ సివిల్ జడ్జి పి.ఫరీష్‌కుమార్ దృష్టికి తీసుకు వెళ్లారు. తహశీల్దార్ వెంకటరావు, ఎంఈఓ అప్పారావు, అంగన్వాడీ సిబ్బంది, వైస్‌చైర్‌పర్సన్ మరియు వార్డు కౌన్సిలర్ ఉలాల భారతి దివ్య మహిళ ప్యానెల్ న్యాయవాది ప్రేమలత పట్నాయక్ ఇంటి వద్దకు చేరుకున్నారు. తలుపులు తీసి చీకట్లో ఉన్న తల్లి బిడ్డను బయటకు తీసుకు వచ్చారు. వీరిద్దరికీ కౌన్సిలింగ్ ఇచ్చారు. తల్లిని విశాఖపట్నం ఆసుపత్రికి తరలించారు. కుమార్తెను స్టేట్‌హోంకు తరలించారు. తల్లికి పూర్తిగా నయమయ్యాక మళ్లీ కుటుంబం ఒక చోటకు వచ్చేలా కౌన్సిలింగ్ అందించారు.

## రొయ్యల రైతులతో అవగాహన కార్యక్రమం





ఆమదాలవలస, నవంబర్ 18 (ప్రభాతవార్త)

స్థానిక కృషి విజ్ఞాన కేంద్రంలో రొయ్యల రైతులతో అవగాహన కార్యక్రమం మంగళవారం జరిగింది. కేంద్ర మత్స్య సాంకేతిక సంస్థ విశాఖపట్నం సంయుక్తంగా చేపలు రొయ్యల పెంపకదారులకు యాంటీబయోటిక్స్ వాడకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కే.భాగ్యలక్ష్మి మాట్లాడుతూ మితిమీరిన మందుల వాడకం వలన కలిగే దుష్ప్రభావాలు వ్యవసాయ అనుబంధ రంగాలతో పాటు మానవుల ఆరోగ్యంపై కూడా ఉంటుందని నాణ్యమైన చేప రొయ్య ఉత్పత్తులను వినియోగదారులకు అందించాలని తెలిపారు. కేంద్ర మత్స్య సాంకేతిక సంస్థ ప్రధాన శాస్త్రవేత్త బి.మధుసూదనరావు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుతం రొయ్యల చేపల పెంపకంలో ఉన్న వ్యాధుల యాజమాన్యం యాంటీబయాటిక్స్ వాడటం వలన కలిగే నష్టాలు అంతర్జాతీయ మార్కెట్లో ఈ యాంటీబయోటిక్స్ వాడటం వలన ఏర్పడిన ఒడిదుడుకలను వివరించారు. వీటితో పాటు చేపల రొయ్యల వ్యాధుల యాజమాన్యంలో యాంటీబయోటిక్స్‌కు ప్రత్యామ్నాయ పద్ధతుల గురించి కూడా వివరించారు. కేంద్రంలో జరుగుతున్న పరిశోధన ఫలితాలను రైతులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో సి ఐ ఎఫ్ టి శాస్త్రవేత్త డాక్టర్ అహ్మద్ బాషా, కెవికె మత్స్య శాస్త్రవేత్త డాక్టర్ సిహెచ్ బాలకృష్ణ, రొయ్యల చేపల రైతులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ

కంచిలి, నవంబర్ 18 ప్రభాతవార్త



కంచిలి మండలం కేశరపడ పంచాయతీకి చెందిన వైఎస్సార్ సీపీ సీనియర్ కార్యకర్త ఇప్పిలి జానకిరామయ్య మాతృమూర్తి ఇప్పిలి వీరమ్మ (80) ఇటీవల స్వర్గస్తులయ్యారు. అలాగే కంచిలి పంచాయతీకి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు పాండవ శేఖర్ మాతృమూర్తి పాండవ కృష్ణవేణి (78) ఇటీవలే స్వర్గప్రాప్తి పొందారు. కొల్లూరు పంచాయతీకి చెందిన వైఎస్సార్‌సీపీ కుటుంబసభ్యులు కోన కురేసులు (67) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వాళ్ల చిత్రపటాలకు నివాళులు అర్పించి, ఆయా కుటుంబీకులను కంచిలి మండల ఎంపీపీ పైల దేవదాస్ రెడ్డి, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు వజ్జ మృత్యుంజయరావు, మాజీ పీఏసీఎస్ ఛైర్మన్ దుర్గాసి ధర్మారావు, జెసిఎస్ కన్వీనర్ కొనపల సురేష్, ఉపాధ్యక్షులు తలగాన తిరుపతి రావు, సర్పంచ్ ప్రతినిధులు కప్పల యుగంధర్, పైల లక్ష్మీనారాయణ, వంకల దుర్యోధన, అశోక్, ఇప్పిలి నీలయ్య, కాయ నూకయ్య, పూతిర్ల ధర్మరాజు తదితరులు పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## పెట్టుబడుల దిశను మార్చే చారిత్రాత్మిక చంద్రబాబుకే సాధ్యం

సీతంపేట, నవంబర్ 18 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడుల దిశను మార్చే చారిత్రత్మిక వేదిక విశాఖ నిలిచిందని టిడిపి ఇన్‌చార్జ్ పడాల భూదేవి స్పష్టం చేశారు. మంగళవారం తన కార్యాలయంలో నియోజకవర్గస్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెట్టుబడులు ఒక ప్రాంతానికే కాకుండా మూడు ప్రాంతాలకు సమాంతర వెళ్లడం ప్రభుత్వ వికేంద్రీకరణ నిబద్ధతకు నిదర్శనం అన్నారు. పెట్టుబడులు హబ్‌గా మార్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మంత్రి నారా లోకేష్ వ్యూహాత్మకంగా చేసిన కృషి ఈ సదస్సు ప్రతిఫలంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.


## మరీ ఇంత నిర్లక్ష్యమా...!



వీరఘట్టం, నవంబర్ 18 ప్రభాతవార్త

అసలు ఇంతకీ పంచాయతీ అధికారులు ఉన్నారా...లేదా నిద్రపోతున్నారా...వీరఘట్టం మేజర్ పంచాయతీ సర్పంచ్ గౌరమ్మ ఇంటికి కూత వేటు దూరంలోవున్న కల్వర్టు పాడై రాకపోకలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుంటే పంచాయతీకి కనీసం చీమ కుట్టినట్లయినా కనిపించట్లేదు. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా నాలుగు నెలల నుండి ఇదే తంతు. పప్పల వీధి, సొండి వీధి, లెంక వీధి, కొండవీధిలకు మధ్యలో ఉన్న కల్వర్టు శిధిలమై పూర్తిగా పాడయ్యింది. దీని కారణంగా నాలుగు చక్రాలు వాహనాలు అటుగా వెళ్లేందుకు వీల్లేకుండా పోయింది. ఈ కల్వర్టు పూర్తిగా పాడవడంతో అనేక ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. ఇందులో ప్రమాదవశాత్తు కొందరు పడిపోయిన పరిస్థితులు కూడా లేకపోలేదు. ఇదే విషయాన్ని పంచాయతీ అధికారులకు ప్రజల పలుమార్లు విన్నవించిన ఇదిగో అదిగో అంటున్నారే తప్ప పని మాత్రం చేసిన దాఖలాలు కనిపించడం లేదు. దీంతో ప్రజలు అనేక ఇక్కట్లుకు గురై ప్రమాదాలకు తావు తీస్తుంది ఇప్పటికైనా పంచాయతీ అధికారులు కల్పించుకొని తక్షణమే ఈ కల్వర్టును మరమ్మతులు చేయించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## నషాముక్త్ భారత్‌పై ర్యాలీ



ఆమదాలవలస, నవంబర్ 18 (ప్రభాతవార్త)

ఆమదాలవలస ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో నష ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. అందులో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ బి.శ్యామసుందర్ విద్యార్థిని విద్యార్థులచే నషాముక్త్ భారత్ ప్రతిజ్ఞ చేయించారు. కె.రాజారావు మాట్లాడుతూ నేటి యువత మత్తు పదార్థాలకు బానిసలై తమ జీవితాలను పాడు చేసు కోవడమే కాకుండా, సమాజానికి, తల్లిదండ్రులకు తీరని లోటు చేస్తున్నారని అందుచే మనమందరం నడుం బిగించి మత్తు పదార్థాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. డ్రగ్స్ రహిత భారతదేశంగా రూపొందించాలని సూచించారు. జాతీయ సేవా పథకం అధికారి జలుమూరు రవిబాబు విద్యార్థినీ విద్యార్థులతో పలు నినాదాలు చేశారు. మత్తు పదార్థాలకు బానిసలు కాకండి అంటూ భారీ ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు, రోటరీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## మాతృత్వం ఒక వరం...దత్తత ఒక మార్గం



కోటబొమ్మాళి, నవంబర్ 18 ప్రభాతవార్త:

బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా మంగళవారం కోటబొమ్మాళి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో ఐసిడిఎస్ సిడిపిఓ సిహెచ్ హైమావతి ఆధ్వర్యంలో కోటబొమ్మాళి, సంతబొమ్మాళి మండల పరిధిలో పనిచేస్తున్న అంగన్వాడి కార్యకర్తలు సూపర్వైజర్లతో దత్తతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా బాలల రక్షణ విభాగం కౌన్సిలర్ డి.సీతారాములు మాట్లాడుతూ చట్ట పరమైన దత్తత వల్ల కలిగే ప్రయోజనాలు తెలియజేస్తూ అనాధికార దత్తత చట్టరిత్యా నేరమని తెలియజేస్తూ దత్తతపై అవగాహన కల్పించడమైందని గ్రామస్థాయిలో ఏర్పాటు చేసిన బాల రక్షణ కమిటీలు మరియు బాల్య వివాహాల నిరోధక కమిటీలు గ్రామస్థాయిలో బలోపేతం చేయవలసిన అవసరం ఉన్నదని అప్పుడే గ్రామస్థాయి నుండి బాల్య వివాహాల నిర్మూలించడం జరుగుతుందని తెలియజేస్తూ బాల్య వివాహాలు వలన కలిగే అనర్థాలు గురించి తెలియజేస్తూ చట్ట పరమైన చర్యలపై అవగాహన కల్పించడమైనది. బాలల హక్కులు వారోత్సవాల సందర్భంగా సమాజంలో బాలల హక్కుల ఉల్లంఘన జరగకుండా చూసుకోవలసిన బాధ్యత మన అందరిపై ఉన్నదని తెలియజేస్తూ ఎక్కడైనా బాలల హక్కుల ఉల్లంఘన జరిగినట్లయితే టోల్ ఫ్రీ నెంబర్ 1098కి సమాచారం అందించినట్లయితే సమస్య పరిష్కారముర్గం అవుతుందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ అంగన్వాడీ సిబ్బంది చైల్డ్ హెల్ప్ లైన్ కౌన్సిలర్ ఎం.సునీత తదితరులు హాజరయ్యారు.

## శాఖా గ్రంథాలయంలో వ్యాసరచన చిత్ర లేఖన పోటీలు

సీతంపేట, నవంబర్ 18 ప్రభాతవార్త

58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా 5వ రోజు మంగళవారం విద్యార్థులకు వ్యాస రచన, చిత్ర లేఖనం పోటీలు స్థానిక శాఖా గ్రంథాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు జి.పార్వతి, స్కూల్ అసిస్టెంట్లు ఎం.శివకుమార్, ఫాణిగ్రాహి, నీలవేణి, గౌరీశంకర్, జి.భారతి గ్రంథాలయ అధికారి బబ్బురు గణేష్ బాబు సహాయకుడు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అన్నదాత సుఖీభవ పథకం అమలయ్యేలా చర్యలు చేపట్టండి

### ఎమ్మెల్యే మామిడి గోవిందరావు



పాతపట్నం, నవంబర్ 18 ప్రభాతవార్త:

అన్నదాత సుఖీభవ పథకం రెండో విడత నిధులు ఈ నెల 19న జమ చేయనున్న నేపథ్యంలో ఎమ్మెల్యే మామిడి గోవిందరావు మంగళవారం తమ క్యాంపు కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే గోవిందరావు మాట్లాడుతూ అధికారులకు పలు సూచనలు చేశారు. కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ నిధులు కూడా 19న విడుదల చేయనున్న నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటాతో కలిపి మొత్తం రూ.7 వేల రూపాయలు రైతులకు అందించనున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి రైతుకూ అన్నదాత సుఖీభవ పథకం లబ్ధి అందాలని అన్నారు. అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం రెండో విడత అమలు కార్యక్రమం పండుగ వాతావరణంలో జరగాలని అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అన్నదాత సుఖీభవ పథకం అర్హత ఉన్నవారు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే విధానాన్ని సులభతరం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్



ఆమదాలవలస, నవంబర్ 18 (ప్రభాతవార్త)

పేదలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్ నిలుస్తుందని ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ సతీమణి, మాజీ ఎంపీపీ కూన ప్రమీల అన్నారు. ఆమదాలవలస మండలం శైలాడ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న కుమ్మరిపేట గ్రామానికి చెందిన గొంటి రమేష్ కుటుంబానికి రూ.51వేలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మంగళవారం పంపిణీ చేశారు. రమేష్‌కు ఇటీవల అనారోగ్యం కారణంగా చికిత్స నిర్వహించడంతో వారి కుటుంబానికి ఈ చెక్కును పంపిణీ చేసినట్లు తెలియజేశారు. వైద్య పరంగా చాలా కుటుంబాలకు ఆదుకోవడానికి సీఎం రిలీఫ్ ఫండ్ కొండంత భరోసా కల్పిస్తుందన్నారు. నియోజకవర్గంలో ఎన్నో కుటుంబాలకు వైద్య ఖర్చుల కోసం విడతల వారీగా పంపిణీ చేసినట్లు తెలియజేశారు. రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, నూకరాజు, సనపల డిల్లేశ్వరరావు, మాజీ సర్పంచ్ జోగి చంద్రశేఖర్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.


## ప్లాస్టిక్ కవర్లు వద్దు... గుడ్డ సంచులే ముద్దు



సంతకవిటి, నవంబర్ 18 ప్రభాతవార్త:

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మామిడిపల్లిలో ప్లాస్టిక్ వినియోగం వలన కలిగే అనర్థాలను పాఠశాల విద్యార్థులకు. పర్యావరణ మిత్ర అవార్డు గ్రహీత. సారధి శ్రీ విజయ కోదండ ఆశ్రమం అధ్యక్షులు టిటివి రమణమూర్తి మాట్లాడుతూ పాలిథిన్ బ్యాగులను వాడకుండా గుడ్డ సంచులు మాత్రమే వాడాలని ఈ ప్లాస్టిక్ వలన అనేక అనర్థాలు కలుగుతాయని పాలతిన్‌లో ఉన్న మైక్రో ప్లాస్టిక్ కణాలు మన ఆహారంలో చేరి క్యాన్సర్ కారకం అవుతుంది. అలాగే పాలిథిన్ అనేది భూమిలో కొన్ని వేల సంవత్సరాలైనా శాశ్వతంగా ఉండిపోతాయి. ఇవి నేలను నీటిని గాలిని కాలుష్యం చేస్తుంది. సముద్రాల్లోనికి చేరిన ప్లాస్టిక్ పర్యావరణానికి తీవ్ర నష్టాన్ని కలుగచేస్తుంది. పాలథిన్ బ్యాగు కాల్చినప్పుడు వెలువడే డయాక్సిన్ అనే విషవాయువు గాల్లో చేరి ఆ గాలిని పీల్చినవారు క్యాన్సర్ బారిన పడక తప్పదు. అలాగే ఎముకలు మెత్తబడి కీళ్ల వ్యాధులకు గురవుతారు. కావున ప్రతి ఒక్కరం ఈ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బంకి పార్వతి, గడే అప్పలనాయుడు, కామేశ్వరరావు, పిచ్చిక నాగేశ్వరరావు, చించిలాపు జనార్దన రావు, మాణిక్యం చిన్నారావు, వి.ఆదినారాయణ, మండల గోవింద నాయుడు, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కలిసిన టీడీపీ నాయకులు




కొత్తూరు, నవంబరు 18 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, పల్లా శ్రీనివాసరావుని మంగళవారం విశాఖపట్నంలోని వారి కార్యాలయంలో పాతపట్నం నియోజకవర్గం, కొత్తూరు మండలానికి చెందిన మండల నాయకత్వం కలిసి, స్థానిక సమస్యలపై కూలంకషంగా చర్చించారు. కొత్తూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అగతముడి మాధవరావు నేతృత్వంలో రాష్ట్ర అధ్యక్షుడికి ఒక సమగ్ర వినతిపత్రాన్ని సమర్పించింది. కొత్తూరు మండల ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు, ముఖ్యంగా వ్యవసాయం, మౌలిక వసతులు, ఇతర నిత్యవసరాల ఇబ్బందులను పల్లా శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లారు. మండలంలో పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలు, రాబోయే కార్యక్రమాల గురించి కూడా నేతలు రాష్ట్ర అధ్యక్షుడికి వివరించారు.కొత్తూరు మండల ప్రజల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారి స్తామని, వాటి పరిష్కారం కోసం పార్టీ తరుపున సంబంధిత అధికారుల తో చర్చిస్తామని అధ్యక్షుడు బృందానికి హామీ ఇచ్చారు. మండల అధ్యక్షుడు అగతముడి మాధవరావుతో పాటు, వ్యవసాయ సహకార సంఘం సమితి అధ్యక్షులు మాతల గాంధీ, మాజీ కొత్తూరు మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సమితి అధ్యక్షులు అగతముడి అరుణ్ కుమార్, సర్పంచ్ నూలు వీరభద్రస్వామి, ఎంపీటీసీ బూరాడ నీలంనాయుడు, బూరడ మోహనరావు, విశ్వనాథుల షణ్ముఖరావు, బుజ్జి, బర్రి గోవిందరావు, అదపాక శంకరావు, రౌతు అనంతరావు, రౌతు బాలరాజు, ముగితి లక్ష్మణరావు, ముగితి కృష్ణారావు, మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ, పిన్నింటి మన్మధరావు పాల్గున్నారు.

## వైఎస్ జగన్‌తో రెడ్డి శాంతి భేటీ

### పాతపట్నం సమస్యలు, పార్టీ బలోపేతంపై చర్చ



కొత్తూరు, నవంబరు 18 ప్రభాతవార్త

వైఎస్ఆర్‌సీపీ పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డిని మంగళవారం తాడేపల్లిలోని పార్టీ క్యాంపు కార్యాలయంలో వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర క్రమశిక్షణా కమిటీ సభ్యులు, పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి కలిశారు. పాతపట్నం నియోజకవర్గ పరిధిలోని ముఖ్యమైన అంశాలు మరియు ప్రజల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేసే దిశగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, వైఎస్ఆర్‌సీపీ సంస్థాగత పటిష్టతకు తీసుకోవల్సిన చర్యల గురించి జగన్ మోహన్ రెడ్డి వారికి పలు సూచనలు చేశారు. ముఖ్యంగా రాష్ట్రంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్‌సీపీ చేపట్టిన కోటి సంతకాల ప్రజా ఉద్యమంపై సమావేశంలో ప్రధానంగా చర్చించారు. ఈ ప్రజా ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లేందుకు మరియు తదుపరి చేపట్టాల్సిన కార్యాచరణపై జగన్ మోహన్ రెడ్డి స్పష్టమైన ఆదేశాలు, సూచనలు చేశారు. ఈ ముఖ్యమైన సమావేశంలో రీజనల్ కోఆర్డినేటర్ కురసాల కన్నబాబు, శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణ దాస్, శ్రీకాకుళం పార్లమెంట్ పరిశీలకులు కుంభా రవిబాబు కూడా పాల్గొన్నారు.